# అభ్యుదయ కవిత్వంలో ప్రతీక

పరిశోధన :-
సి. కామేశ్వరీ దేవి

పర్యవేక్షణ :-
డా. సి. ఆనందారామం

హైదరాబాదు విశ్వవిద్యాలయం
పిహెచ్. డి. పట్టంకొరకు సమర్పించిన
సిద్ధాంత వ్యాసం

1990

# SYMBOL IN THE PROGRESSIVE POETRY

A THESIS

SUBMITTED TO THE UNIVERSITY OF HYDERABAD

FOR THE AWARD OF PH.D. DEGREE

by

**C. KAMESWARI DEVI**

DEPARTMENT OF TELUGU
SCHOOL OF HUMANITIES
UNIVERSITY OF HYDERABAD
HYDERABAD

**March, 1990**



# అభ్యుదయ కవిత్వంలో ప్రతీక



# DECLARATION

I, C. Kameswari Devi declare that this thesis entitled "ABHYUDAYA KAVITWAM LO PRATIKA" (SYMBOL IN THE PROGRESSIVE POETRY) is prepared by me on the basis of my own independent research work done under the guidance of Dr.(Mrs.) C. Ananda Lakshmi, Reader in Telugu, Department of Telugu, University of Hyderabad, Hyderabad, and this thesis has not previously formed the basis for the award of any other degree or diploma to me.

C. Kameswari Devi.

Dated: 6-3-90

C. KAMESWARI DEVI

**Dr.(Mrs.) C. ANANDA LAKSHMI**
Reader in Telugu
Department of Telugu
University of Hyderabad
Hyderabad

# CERTIFICATE

This is to certify that this Thesis entitled "ABHYUDAYA KAVITWAM LO PRATIKA" (SYMBOL IN THE PROGRESSIVE POETRY) submitted for the award of Ph.D. Degree is a record of research work done by C. Kameswari Devi during the period of her study as Research Scholar under my supervision.

Dated: 6-3-90

Dr. C. ANANDA LAKSHMI

గుప్తార్థప్రకాశిక కర్త మహామహోపాధ్యాయ బుధమణి)
శ్రీ కల్లూరి వెంకటరామశాస్త్రి గారి తర్వాత మావంశంలో తెలుగు అధ్యయనం జరగలేదని జీవరసాయన శాస్త్రవేత్తలైన మావారు శ్రీ కల్లూరి సుబ్బారావు గారి ఆవేదనే నా ఈ పరిశోధనకి కొంతవరకూ ఆధారం.

నా ఆలోచనకి చేయూతనిచ్చి ఆద్యంతం పర్యవేక్షకురాలిగా ప్రతి చిన్నవిషయాన్ని అత్యంతశ్రద్ధతో చర్చిస్తూ, నాకు తెలియని ఎన్నో సాహిత్యాంశాలు తెలియజేస్తూ, గ్రంథాలు సమకూరుస్తూ, నా పరిశోధనా సమయంలో సృజనాత్మకరచనను ప్రక్కకు పెట్టి, విమర్శరంగంలో ఆసక్తి పెంచుకొని పత్రికలు, ప్రసారాలమీద పరిశోధన చేస్తున్న ప్రఖ్యాత రచయిత్రి డా॥ శ్రీమతి సి. ఆనందారామం గారికి,

ఎక్కడ కలిసినా మీ పరిశోధన ఎంతవరకూ వచ్చిందంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఉత్సాహపరచిన ఆచార్యులు కొత్తపల్లి వీరభద్రరావుగారికి,

ఏ పరిశోధనాంశాన్ని ఎన్నుకోవాలన్న కవిత్వమా - వచనమా! అని సతమత మవుతోంటే కవిత్వమే మీకు అనుకూలమైనదంటూ పరిశోధనాంశాన్ని సూచించి ఆద్యంతం ప్రోత్సహించిన యూనివర్సిటీ డీన్ ఆచార్యులు జి.వి. సుబ్రహ్మణ్యంగారికి,

సందేహాలని నివృత్తి చేయడమే కాకుండా నాకు దొరకని గ్రంథాలు సమకూర్చి సహాయకారులుగా ఉన్న తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్యులు కె.కె. రంగనాథాచార్యులుగారికి

సంస్కృతంలో ఏ సందేహమొచ్చినా వివరంగా చెబుతూ ప్రోత్సాహమిచ్చిన ఆచార్యులు రవ్వా శ్రీహరి గారికి. తెలుగుశాఖ అధ్యాపక బృందానికి,

ఆసక్తిగా నా పరిశోధన గురించి తెలుసుకుంటూ హిందీ సాహిత్యం లో వచ్చిన ప్రతీక వివరాలు తెలియజేస్తూ నాకు సహకరించిన డా॥ శశిముదిరాజ్, డా॥ మాజ్దాహాన్ బేగం గార్లకు.

కనిపించినప్పుడెల్లా విషయానికి సంబంధించిన కొత్త కోణాలు తెలియజేసే డా॥ రవీంద్రరెడ్డి గారికి, నా సహపరిశోధకులు రామలింగేశ్వరుడు, నాగరాజు, ఈ గ్రంథం వ్రాత ప్రతిని తయారు చేయడమే కాకుండ కొన్ని మార్పులు, చేర్పులు సూచిస్తూ అత్యంత శ్రద్ధగా నా పరిశోధన అక్షర రూపం దాల్చడానికి సహకరించిన శ్రీ యస్. వెంకటేశ్వర్లు గారికి

కృతజ్ఞతలు —

కామేశ్వరిదేవి.

# పరిశోధన - ప్రణాళిక

అభ్యుదయకవిత్వం "సాహిత్యం సమాజానికి" అన్న ప్రాతిపదిక మీద వస్తుంది. అది వస్తువుకి సంబంధించింది. ప్రతీక అభివ్యక్తీకరించడం శిల్పానికి సంబంధించింది. ప్రతీక సామాజిక చేతనతో కూడినది. అభ్యుదయ కవుల ఆలోచన సమాజాన్ని చైతన్యం చేయడం. అలంకారాదులకన్నా స్థూలమైన విషయాన్ని సూక్ష్మంగా (ప్రజలకు విషయం) కూడా మరెన్నోలా ప్రతీకలతో అభ్యుదయకవులు ఏవిధంగా వ్యక్తీకరించగలిగారో పరిశోధించడమే ఈ సిద్ధాంత గ్రంథ లక్ష్యం.

మొదట అధ్యాయంలో అభ్యుదయకవిత్వ ఆరంభ వికాసాలు శోభామాత్రంగా పరిచయం చేసుకుంటూ కాల్పనిక కవిత్వం పూర్వరంగంలోనే అభ్యుదయ భావాలు గల గురజాడని ప్రజాకవిగా గుర్తించడం జరిగింది.

రెండవ అధ్యాయంలో (ప్రతీక-చరిత్ర), వర్గీకరణ, ప్రయోజనం, ప్రతీకతీర్పుడీ విధానం, ప్రాక్పాశ్చాత్యులకి గల భేదం, అలంకారాదులలో ప్రతీకకు గల ప్రత్యేకత చర్చించడం జరిగింది.

మూడవ అధ్యాయంలో అభ్యుదయకవిత్వంలో కవుల కవితాదృష్టి ఎన్నివిధాలుగా వ్యక్తమయిందో, ఆ అభివ్యక్తికి ప్రయోగించిన ప్రతీకలు, వాటి భావాన్ని ఎలా పఠితకు అందించడంలో సార్థకమయ్యాయో వివరించడానికి ప్రయత్నించాను.

నాల్గవ అధ్యాయంలో యుగకర్త శ్రీశ్రీ అభ్యుదయ

కవులని ప్రభావితం చేసిన వాదాలు, అభ్యుదయకవులు సమాదరించిన కొన్ని ప్రత్యేక ప్రతీకలు, ప్రత్యేకాంశాలు తెలియజేశాను. మహాప్రస్థానం ఏవిధంగా తర్వాత అభ్యుదయకవులని ప్రభావితం చేసిందో వివరించడం జరిగింది.

ఐదో అధ్యాయంలో అభ్యుదయకవుల కావ్యాలను మార్క్సిస్టు దృక్పథం, మార్క్సిస్టు చైతన్యం, భావవిప్లవం వీటి పరిధిలో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ ఆ కావ్యాల లోతులు సమీక్షించడం జరిగింది.

ఆరవ అధ్యాయంలో అభ్యుదయకవుల ప్రతీక ఎంతవరకూ భావవ్యక్తీకరణకు సాధనమయిందో తెలియజేశాను.

అనుబంధాలలో (1) ప్రతీకల పట్టికలు

(2) విప్లవ సంరంభాన్ని ధ్వనించే కొన్ని విశిష్ట పదబంధాలు

(3) శివుడి నటరాజ నాట్య భంగిమ

(4) ఫ్రెంచి ప్రతీక వాద ప్రణాళిక

(5) హిందీ సాహిత్యంలో ప్రతీక, చేర్చడం జరిగింది.

# విషయసూచిక


ఒకటవ అధ్యాయం:-

1. అభ్యుదయకవిత్వం – ఆరంభవికాసాలు 1–42

   1. అభ్యుదయకవిత్వం ఆరంభం 1
   2. గురజాడ ప్రజలకవి 7
   3. కాల్పనికత – అభ్యుదయకవిత్వపూర్వరంగం 11
   4. అభ్యుదయకవిత్వానికి ముందు ప్రపంచ పరిస్థితులు 17
   5. అఖిలభారత అభ్యుదయరచయితల సంఘం. 20
   6. అభ్యుదయం: అభ్యుదయ రచన: మార్క్సిస్టు దృక్పథం 23

   జ్ఞాపికలు 38–42

రెండవ అధ్యాయం:-

2. ప్రతీక 43–103

   1. ప్రతీక 43
   2. ప్రతీక స్వరూప స్వభావాలు 46
   3. ప్రతీక వర్గీకరణ 51
   4. ప్రతీకలు ఎలా ఏర్పడతాయి 58
   5. ప్రతీక ప్రత్యేకత – ప్రయోజనం 65
   6. ప్రతీక ప్రాచ్యదృక్పథం 69
   7. ప్రతీక పాశ్చాత్య దృక్పథం 79

8. ప్రతీక సామ్యాభేదాలు

(i) అలంకారాలు 84

(ii) ధ్వని 92

(iii) భావచిత్రం 94

(iv) ప్రతీకాత్మక ప్రబంధం 96

(v) ప్రస్తావం 97

జ్ఞాపికలు 99-103

మూడవ అధ్యాయం:-

3. అభ్యుదయకవిత - ప్రతీక ప్రయోగం ~~135-190~~ 104

(1) మహాప్రస్థానం (2) నయాగరా (3) రుధిరజ్యోతి

(4) భువనఘోష (5) అగ్నిధార (6) రుద్రవీణ

(7) అగ్నిశిఖ (8) త్ర్యపమావాక్ (9) ఉదయిని

(10) పలపంజా (11) అనంతం (12) నాగొడవ

(13) భిక్షాపాత్ర (14) తెలంగాణా (15) సర్పయాగం

(16) సంఘర్షణ. (17) వజ్రాయుధం..

1. వర్గ సంఘర్షణ 104

జ్ఞాపికలు 135-138

2. ప్రబోధం 138

జ్ఞాపికలు 187-189

(i) వీరగాధాకథనం 190

జ్ఞాపికలు 196

3. సమసమాజం 197

జ్ఞాపికలు 211-212

4. అంతర్జాతీయ దృక్పథం 213

జ్ఞాపికలు 228

5. పరిపాలనా వ్యవస్థపై వ్యతిరేకత 229-290

(i) బ్రిటిష్ 229

జ్ఞాపికలు 243

(ii) నిజాం 244

జ్ఞాపికలు 276-280

(iii) పెట్టుబడి దారీ వర్గం 281

జ్ఞాపికలు 290

నాల్గవ అధ్యాయం:-

4. అభ్యుదయకవులపై యుగకర్త: శ్రీశ్రీ:

మహాప్రస్థాన ప్రభావం 291-325

జ్ఞాపికలు 318-325

ఐదవ అధ్యాయం:-

5. అభ్యుదయకవితా తత్వంలోని మార్క్సిస్టు దృక్పథం 326-366

జ్ఞాపికలు 364-366

ఆరవ అధ్యాయం

6. ముగింపు 368-370

## అనుబంధాలు


1. ప్రతీకల పట్టికలు 1 — 15
2. విప్లవ సంరంభాన్ని ధ్వనించే కొన్ని విశిష్ట పదబంధాలు 16 — 21
3. శివుడి నటరాజ నాట్యభంగిమ. 22
4. ఫ్రెంచి ప్రతీకవాద ప్రణాళిక 23-24
5. హిందీ సాహిత్యంలో ప్రతీక 25 — 29

ఉపయుక్త గ్రంథ సూచిక 30 - 37

# 1

# అభ్యుదయ కవిత్వం – ఆరంభ వికాసాలు

## 1 అభ్యుదయ కవిత్వ ఆరంభం:-

అభ్యుదయ కవిత్వం తెలుగు సాహిత్యంలో హఠాత్తుగా ఊడిపడిందేమీ కాదు. సాహిత్యరంగంలో ఏనాడూ ఏ మార్పూ ఒక్కసారిగా జరగదు. సామాజిక పరిణామ గతిని వెనువేసుకొంటూ సాహిత్యానిదే అలాంటి ఒక పరిణామ క్రమంలో మార్పు చెందుతూ వస్తుంది. రాజులకు, రాణులకు, వారి శృంగారాలకు, విరహవేదనకు పరిమితమై ప్రబంధ సౌధాంతరాళాల్లోంచి, సాహిత్యం బయటపడి ప్రకృతిలోకి వచ్చి, కాల్పనిక, జాతీయ, దేశభక్తి భావాలలో భావనాలోకంలో విహరించింది. భావకవితాయుగంలో రాజులను రాణులను వదులుతున్నా "హేయములు క్లీబములు- జుగుప్సాయుతములు/ రమ్యములు కావు శిల్పదూరంబులగును"(1) అనే కృత్రిమ వాతావరణంలోంచి బయటపడలేక పోయారు భావకవులు. నిజానికి సాహిత్యంలో రామణీయకమంటే ప్రతిపాదించిన ఏ విషయమైనా రమణీయంగా చిత్రించడం అని అర్థం. అంతేకాని సాహిత్యంలో రమణీయవస్తువులను మాత్రమే చిత్రించాలని కాదు. అత్యంత ప్రధానమైన ఈ సాహితీశిల్పాన్ని భావకవులు సరిగా అన్వయించుకోలేక పోవడంవల్లనే "అగ్గిపుల్లా, కుక్కపిల్లా, సబ్బుబిళ్ళ, కాదేదీ కవిత కనర్హం" అని విరుచుకు పడవలసి వచ్చింది అభ్యుదయ కవులు.

తెలుగు సాహిత్యంలో భారతానికున్న ప్రామాణికత మరే కావ్యానికీ రాలేదు. దానికి హేతువు విమర్శకులు

మతం, సంప్రదాయం, నీతిబోధలు వగైరా ఎన్ని చెప్పుకొన్నా (2) (నన్నయ చెప్పుకొన్నాడు శ్రీకృష్ణ పారమ్యాన్ని ఉద్బోధించాలి అని) అసలు కారణం సామాజిక అస్తిత్వం. రామాయణ భారత గాథలు ఆనాటికీ ఈనాటికీ జనహృదయాలకు అత్యంత సన్నిహితంగా వచ్చేయి, వస్తున్నాయి. అందుకు కారణం ఈ గాథలకు మూలమైన జానపద గేయాలు జనజీవితాన్ని చీల్చుకు రావడమే. రామాయణ భారత కర్తలుగా భావించబడుతున్న ఋషుల జీవిత గాథలు పరిశీలించినా వారు సాధారణ జనంలోంచి వచ్చినట్టే తోస్తుంది. (బోయ అయిన వాల్మీకి బెస్త పడుచు కొడుకు వేదవ్యాసుడు) ఇలా మతాతీతంగా జనజీవితంలోంచి వచ్చిన గాథల చుట్టూ, కాలక్రమాన ఎవరి అవసరాలను అనుసరించి వాళ్ళు మార్పులు, చేర్పులు చేసుకొంటూ పోయారు. అత్యంత ప్రాచీన కాలానికి చెందిన ఈ గాథల మతాతీత స్వరూపాన్ని ఊహించడం అసాధ్యమే అయినా విశ్లేషణాత్మకంగా పరిశీలిస్తే అర్థమవుతుంది.

భారత అస్తిత్వానికి కారణం ఈ సామాజిక అస్తిత్వాన్ని తర్వాత కవులు గుర్తించక పోవడంతో సంస్కృత పద బాహుళ్యభరితమైన ప్రౌఢశైలిని, అలంకార ప్రదర్శనని, మరికొందరు వర్ణనా నైపుణ్యాన్ని, ఇంకా కొందరు చమత్కార ప్రయోగాన్ని ఆశ్రయిస్తూ సమాజంతో సంబంధం లేని ఒట్టి కవులుగా మిగిలిపోయేరు. ఒక్క వేమన లాంటి కవులు మినహాయిస్తే (3) వారి సాహిత్యం వాద

ప్రతివాదాలకి పండితలోకంలో పీఠం వేసుకొని సామాజిక జీవితపు పొలిమేరల్లోకి సహితం రావేక పోయింది. ఆశ్రయమిచ్చిన రాజులకి మాత్రమే పరిమితమైంది సాహిత్యం.

ప్రబంధయుగంలో (4) పలువిధాల ప్రకటితమైన శృంగారం దక్షిణాంధ్రయుగం నాటికి శ్రుతిమించి రాగానపడి అనుకరణాలు ఎక్కువై అథోగతిలోనే సాగిపోయింది. వీరేశలింగం వంటి సంఘసంస్కరణోద్యమకర్త "సరస్వతీ నారద విలాపము" వ్రాయవలసిన ఆవశ్యకాన్ని ఆనాటి సాహిత్యం కలిగించింది, అడుగంటి పోతున్న సాహిత్యోకళాత్మక విలువలను, సాహిత్యం పెడదారి పట్టి పోతున్నదన్న అంశాన్ని, గుర్తించి అనేక ప్రహసనాలు, ప్రక్రియలు, రచించి సామాజికోద్ధరణకి సాహిత్యాన్ని ఊతగా తీసుకొని సామాజిక చైతన్యాన్ని తెల్పించేరు శ్రీ పంతులుగారు.

"సంఘసంస్కరణోద్యమంతో పాటు సాహిత్య కేదారమున ఎన్నో క్రొత్త అంట్లను నాటిన భవిష్యద్ద్రష్ట" వీరేశలింగం గారు. అటు రాయప్రోలు, ఇటు గురజాడ (6) ఇంచుమించుగా ఒకే కాలంలో భిన్న ధోరణులలో తమ కలాలను నవ్యసాహిత్య రీతులలో నడిపించేరు. రాయప్రోలు గురజాడలు ఆధునిక కవిత్వంలో (మార్గ-దేశి) రెండు శాఖలకు మార్గదర్శకులని పేరొన్నారు (7) ఈ విభజన కేవలం శైలిని బట్టి, బహిర స్వరూపాన్ని బట్టి చేసినట్లు తోస్తుంది. మొత్తం మీద వీరేశలింగం గారి నుంచి

ఆంధ్ర సాహిత్యం ఆంగ్ల సాహిత్యంతోనే పరిపుష్టి పొంది ముందుకు నడిచింది. ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల నిర్మాణ రీతుల్నే కాక ఆ సాహిత్యంలోని అంతః స్ఫూర్తిని కూడా యథాతథంగా తెలుగులోకి దించుకోవడం ఒక మార్గమైంది. రాయప్రోలు, కృష్ణశాస్త్రి, దువ్వూరి, నాయని, ప్రభృతులు ఈ మార్గాన్ని అనుసరించేరు. నిర్మాణ వైఖరి మాత్రమే గ్రహించి చుట్టూ ఉన్న సమాజం నుంచి స్ఫూర్తి పొందడం మరొక మార్గం. ఆ కాలంలో గురజాడ ఒక్కరే ఈ మార్గంలో పయనించేరు. (8)

భారతం నాడు కావ్య వస్తువుకు ఉన్న విలువ ప్రబంధ యుగంలో రీతికి ఇవ్వడం జరిగింది. మారుతున్న సమాజంలో మానవ జీవితపు విలువలని గుర్తించి తిరిగి కావ్య వస్తువుకి సముచిత స్థానం ఇవ్వడం గురజాడలోనే కనిపిస్తుంది. అభ్యుదయ కవిత్వానికి ముందు తెలుగు కవులలో, సామాజిక చైతన్యం, అన్యాయానికి ఎదురు తిరగాలనే భావ సంచలనం గురజాడలోనే చూస్తాం. గురజాడ మొట్టమొదటి ఆధునిక కవి కానీ తర్వాత ఆధునిక కవులు గురజాడ మార్గాన్ని అనుసరించలేక పోయారు. భావ కవుల భావకవిత్వానికి, గురజాడ నవ్య కవితా రీతికి భేదం కొట్టవచ్చినట్టు ఉంటుంది. రెండూ నవీన మార్గాలే అయినా " గురజాడది విమర్శనాత్మక వాస్తవికత తో కూడిన, సామాజిక చైతన్య లక్షితమైన పురోగామితత్వం" (9)

మన భావకవిత్వం నాటికి పాశ్చాత్యదేశాల సాహిత్యంలో ఎన్నో కొత్త పరిణామాలు చోటుచేసుకొన్నాయి. కాబట్టి గురజాడ భావకవితాలక్షణాలకంటే విమర్శనాత్మక వాస్తవిక ఛాయలు ఎక్కువగా కనబడతాయి. గురజాడను ఆధునిక కవిత్వానికి ఆద్యుడిగా గుర్తించడంలో ఉన్న సౌకర్యం భావకవిత్వ ప్రారంభకుడిగా అన్వేషించడంలో లోపిస్తుంది.[10]

గురజాడలో ఉన్న అభ్యుదయ భావాలు, పురోగామి తత్వాన్ని గ్రహించే అభ్యుదయకవులు ఆయనను అభ్యుదయ కవిగానే స్వీకరించేరు. కృష్ణశాస్త్రి, దువ్వూరి, బసవరాజు అప్పారావు, వేదుల, నాయని మొదలైన భావకవులెవరూ కూడా గురజాడ రచనా శైలిని అనుసరించలేదు. ఆయన ముత్యాలసరాల ఛందస్సు చేత ఆకర్షింపబడ్డారే తప్ప వస్తువునే, వాస్తవిక దృష్టినీ కాదు. కృష్ణశాస్త్రిగారు కాల్పనికోద్యమంలో ఉన్న ఉత్తమ లక్షణాలన్నీ స్వచ్ఛమూ, నిసర్గమూ, సుందరమూ అయిన ఆయన వాణిలో కనబడతాయి" అన్నారు.

శ్రీ నారాయణరెడ్డిగారు " వర్డ్స్ వర్త్ వలె విలక్షణమైన కవితాముద్రగల కాల్పనిక కవి అప్పారావుగారు" అని పేర్కొన్నారు. (12)

" ఆయన కవితయందు కాల్పనికతా వాస్తవికతలు సమప్రాధాన్యాన్ని వహించును. తక్కిన కాల్పనిక కవులయందు

కాల్పనికతే ప్రధానము. వాస్తవికత గౌణము. ఒకొక్కప్పుడు వాస్తవికత దృష్టాదృష్టముగా కూడ ఉండవచ్చును. గురజాడ సాధించినది లేక సాధింప యత్నించినది భాషావిప్లవముగాని, భావ విప్లవము గాదు." (13)

ఆధునికతలో భాగస్వాములుగా భావకవులకి గురజాడతో సమాన ధర్మం ఉంది. ఉభయులూ సంప్రదాయక సాహిత్యం పై తిరుగుబాటు చేస్తున్నవారే. ఆ కారణం చేత భావకవులు గురజాడలో తమ వాణ్ణి చూసారు. కానీ గురజాడ మార్గమే కొనసాగి ఉంటే నిజానికి భావకవితా దశ తెలుగు సాహిత్యంలో ఉండేది కాదు. (14)

అభ్యుదయకవిత్వ పూర్వరంగాన్ని సర్వే చేసుకొంటున్నపుడు గురజాడకి అభ్యుదయాంశలు గల ప్రజాకవిగా ఒక విశిష్ట స్థానమే ఉంది.

౨. గురజాడ-ప్రజల కవి:-

వీరేశలింగంగారు బాల్యవివాహాలలోనూ, వితంతు వివాహాలలోనూ, బ్రహ్మసమాజ మతలక్ష్యంలోనూ, (ఆ కాలంలో ఈ మాత్రం క్రియాశీలక లక్ష్యం సాహసోపేతమైనదే) ఆగి పోయారని అందరికీ తెలిసిందే. గురజాడలో కేవలం సంస్కరణ దృష్టే కాక అభ్యుదయదృష్టి, సామాన్యమానవుడిని, అతడి చుట్టూ ఉన్న సంఘాన్ని గుర్తించి కవిత్వాన్ని జీవితానికి దగ్గరకు తెచ్చిన ప్రజాకవిగా దర్శనమిస్తాడు. పండితుల, విమర్శకుల ప్రశంసాపత్రాల కోసం చేబాచ నక్కర లేకుండానే గురజాడ సాహిత్యం పండితుల మూల్గులనతిశయించి జేజేలు పలికింది. అందుకనే ఎనలేని ఆత్మ విశ్వాసమున్న గురజాడ

"మెచ్చకుంటే మించి పోయెను
కావ్యబొమ్మల మెచ్చు కళ్లకు
కోమలుల కొరెకున్నా" (15)

అని పండితలోకాన్ని ఎదిరించగల్గేరు.

గురజాడ "దేశమంటే మట్టికాదోయ్" అనే గేయాన్ని కమ్యూనిస్టు పార్టీ తమ ప్రచారానికి ఉపయోగించుకొనే వరకూ గురజాడలో ఉన్న అభ్యుదయాంశాలు గుర్తించలేదు.

సి. నారాయణరెడ్డిగారు ' మనదేశమున

జాతీయోద్యమ బీజములు, పడకముందే అప్పారావుగారు పాశ్చాత్య నాగరికతను ప్రతిఘటించిన సందర్భములున్నవి" (16) అని పేర్కొన్నారు. గురజాడ పాశ్చాత్య నాగరికత బ్రిటిష్ వారి సార్వభౌమాధికారాన్ని వ్యతిరేకిస్తూ " పాశ్చాత్య నాగరికత కొన్ని అంధవిశ్వాసములను పోగొట్టుచున్న మాట యదార్థమే అయినప్పటికి, అది ప్రబోధించే స్వాతంత్ర్యము సాంఘిక ప్రగతి శూన్యమైనది. ఇది సంపూర్ణ స్వాతంత్ర్యం కాదు. నామమాత్రమైనది. ఇది అన్యులకు చోటివ్వదు. ఇటువంటి నాగరికత మనుజులను అవలక్షణములకు, అస్థిరత్వమునకు, దోషములకు గురిచేసి, అక్కడకు తీసుకుపోయి దిగవిడవక తప్పదు" (17) అంటారు.

శ్రీశ్రీ సాహిత్యం ప్రతిఘటించినంత బాహాటంగా గురజాడ సాహిత్యం ప్రతిఘటించలేదు. గురజాడ వ్రాసిన గేయం శ్రీశ్రీ తమ "ఖడ్గసృష్టి" లో అనువదించారు. 1908 లోని గురజాడ భావ సంచలనాన్ని ఈ గేయం ప్రకటిస్తుంది.

(1) కాంగ్రెస్ యుద్ధం రూల్సు ప్రకారం
కాగితాలతో నామకార్థకం
(2) అడపా దడపా అంతః కలహం
అయితే బిక్కుక అహింసాత్మకం
(3) మితవాదులు చెప్పే గుణపాఠం
ఏయే ఎండల కాయాగొడుగుల

④ కాదన బరిదిగి ఆరగబడేవో
ద్వీపాంతరమే| చేదిక తిరుగుడు

కావున జోరుగ కంఠశోషగా ఉపన్యసిస్తూ. (12)

కాంగ్రెస్ అహింసాతత్వాన్ని, మితవాదుల అవకాశవాదాన్ని, గురజాడ విమర్శిస్తున్నట్టుగా స్పష్టమౌతోంది.

కాంగ్రెసు వారి బక్తి మాటల పట్ల గురజాడకి విరక్తి ముందునించీ ఉంది. గట్టిగా తిరగబడితేనే మంచిది అనే అభిప్రాయమూ ఉంది. దానికి సమాధానం అనేయంలోనే ఉంది. 1910 ప్రాంతంలో బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశంపై తన ఉక్కు పిడికిలి బిగించి ఉంది. సాహిత్యంలోకాని, మాటల్లో కాని, చేతల్లో కాని, ఎవరు ఏమాత్రం తిరుగుబాటు ప్రకటించినా వారికి కఠిన శిక్షలు తప్పవు. ఆ కారణం చేతనే గురజాడ తాను చెప్పదలచుకొన్నది " ఆకుచాటున అణిగిమణిగి ఉన్న కోయిలపలుకు లాగ" పలికించేరు. వారి"కన్యాశుల్కం"లానే కాంగ్రెస్ ఉపన్యాసాలపట్ల నిరసనభావం ఉంది. అది స్పష్టంగా కన్యాశుల్కంలో గిరీశం నోట పలికించేరు కూడా.

పల్లెటూరు పీపుల్ లెక్చర్లకి అనఫిట్, మొన్న మనం వొచ్చిన బండివాడికి నేషనల్ కాంగ్రెస్ విషయమ్మై రెండుగంటలు లెక్చరు యిచ్చేసరికి ఆగాడిదకొడుకు వాళ్ళవూరు హెడ్ కానిస్టేబుల్ని కాంగ్రెసువారు యిప్పుడు బదిలీ చేస్తారని అడిగేడు. వివేకసేల

తెల్చేర్లు ఏంతమాత్రం కార్యంలేదు.

కత్తెరదులు ఎన్నిఘోరాలు జరుగుతున్నా పట్టించు కోకుండా ఉపన్యాసాలిస్తూ కూర్చునే కాంగ్రెసు తత్వాన్ని గురజాడ గర్హిస్తూనే ఉన్నారు. "దేశమంటే మట్టికాదు దేశమంటే మనుషులోయ్" అని పేర్కొన్నది ఈసురోమని ఉన్నమనుషులనే, ఆ మనుషులకు కావలసింది ఉపన్యాసాలు కాదు తిండి. ఈ మాట గురజాడ స్పష్టంగా చెప్పేరు. ఆ తిండి సంపాదించుకోవాలంటే ఈసురోమని మనుషులంటే ఎలా సాధ్యం?

అభ్యుదయపంథాలో పయనించిన గురజాడ విప్లవ పథంవైపే మొగ్గినట్టు తోస్తుంది. శ్రీశ్రీ(20) చేకూరి రామారావు(21) గారు ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చేరు. ఆ కాలంలో ఇంతకన్న స్పష్టంగా తన దృక్పథాన్ని ప్రకటించడం సాధ్యంకాదు. రెండో ప్రపంచయుద్ధం వచ్చి బ్రిటిష్ వారి నడుములు విరిగి భారతదేశాన్ని సహాయం కోరిన కాలంలో శ్రీశ్రీ స్పష్టమైన సాయుధవిప్లవాన్ని ప్రబోధించ గల్గేడు. ఆ అవకాశం లేని గురజాడ తన అభిప్రాయాన్ని దృక్పథాన్ని సూచిస్తూనే వచ్చేరు.

వీరేశలింగం గురజాడలు సామాజిక శ్రేయస్సు నాశించినప్పటికీ భావకవితాయుగంలో వ్యక్తిస్వేచ్ఛ, ఆత్మాశ్రయం ఆదరణ పొందేయి.

3. కాల్పనికత – అభ్యుదయకవిత్వ పూర్వరంగం:-

1789 ఫ్రెంచి విప్లవం నాటికే ఫ్యూడల్ వ్యవస్థ పతనావస్థకు చేరుకొంది. నెపోలియన్ ప్రపంచాన్ని జయించాలనే అధికార తృష్ణ అనేకయుద్ధాలకు కారణమైంది. రక్తపాతం, యుద్ధంలో జయాపజయాలని బట్టి దేశ సరిహద్దులు చెరిగిపోతూ ఉంటే భద్రతలేని ప్రజలను నిత్య సంఘర్షణా స్వాతంత్ర్యోద్యమాలవైపు దారి తీయించింది స్వేచ్ఛే జన్మహక్కుగా గుర్తించేరు. దీనికి తోడు పారిశ్రామిక విప్లవం ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులలో ఎన్నోమార్పులు తీసుకువచ్చింది. 1748లో ప్రారంభమైన పారిశ్రామిక విప్లవం ఫ్రెంచి విప్లవం నాటికి యూరప్ అంతా వ్యాపించి ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి విధానాలలో విన్నూత్న ఆలోచనలకు ఆస్కారమైంది. ఫ్యూడల్ వ్యవస్థ పెట్టుబడిదారీ వ్యవస్థకు మారుతున్న సమాజంలో మార్పులు అనివార్యమయ్యాయి. ఫ్యాక్టరీ నిర్మాణాలలో భూస్వామ్యవ్యవస్థ దెబ్బతింది. ఉమ్మడి కుటుంబాలు చెదిరిపోయాయి. మధ్యతరగతివారు ఈ యాంత్రికమైన మార్పులకు తట్టుకోలేక తీవ్ర నిరాశకు, ఆవేదనకు, అసంతృప్తికి, మనస్తాపానికి గురయ్యారు. లాభాలు ఆర్జించడమే తప్ప మానవతా విలువలు లేని పారిశ్రామిక పెట్టుబడిదారుల సంకుచిత స్వభావం, వ్యక్తి స్వేచ్ఛను తట్టి లేపింది. సమాజంలో మార్పు సాహిత్య కళారంగాలలోనూ వ్యక్తమైంది. వ్యక్తి స్వేచ్ఛకే ప్రాధాన్యత నిస్తూ, సమాజ సమస్యలకి దూరంగా వాస్తవానికి అతీతంగా ఊహాలోకాల్లో విహరిస్తూ కాల్పనికతను ఆశ్రయించడం

సాంస్కృతిక జీవితంలో ఒక భాగమైంది.

భారత దేశం పారిశ్రామిక విప్లవంలో భాగం పంచుకోలేక పోయింది. ఫలితాలను అనుభవించ లేదు. బ్రిటిష్ వారి పరిపాలనలో రాజారామ్ మోహన్ రాయ్ వంటి విద్యావంతులు ఆంగ్ల విద్యావ్యాప్తికి కృషి చేయడంతో మనదేశీయులు ఆంగ్లవిద్యను అభ్యసించి, అక్కడ సమాజంలో సాహిత్యంలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకొన్నారు. క్రైస్తవ మిషనరీలు మతవ్యాప్తి కోసం విద్యావ్యాప్తి చేశారు. ముద్రణాలయాలు నెలకొల్పడంతో పత్రికల సంఖ్య పెరిగి, విద్యావంతులు తమ సమాజానికి ఏవిధంగాను ఉపయోగం, సంబంధం లేని "కాల్పనికత" చేత ఆకర్షించ బడ్డారు.

కాల్పనిక వాదం పరిస్థితులను బట్టి, వ్యక్తిగత అభిరుచులను బట్టి జర్మనీలో ఆదర్శవాదం (Idealism) ఇంగ్లండులో సౌందర్యవాదం (Aestheticism) ఫ్రాన్స్‌లో స్వేచ్ఛావాదం (Liberalism) గా ఆదరింపబడ్డాయి. రూసో ప్రతిపాదించిన భావత్రయం స్వేచ్ఛ, సమానత, సౌభ్రాతృత్వాలు ఫ్రెంచి సామాజిక సంస్కృతిని సమూలంగా కదిలించింది.(22)

పెట్టుబడి దారి వ్యవస్థలో మానవత్వంలేని క్రూర పాశవిక ధోరణులవల్ల పాశ్చాత్య సమాజాలు నిరాశా నిస్పృహలకు లోనైతే " కంపెనీ పరిపాలనమున దేశీయులు అజ్ఞానాంధకారములో పడి కొట్టుమిట్టాడు చుండెడివారు. అసలే దేశము పారతంత్ర్య శృంఖలలో

చిక్కుకొని నలిగిపోవుచున్నది. అందులో విద్యావ్యాప్తి విస్తృతమైనదేదు, రానురాను భారత జాతిని భౌతికముగా, మానసికముగా మాంద్యము నిస్పృహ పెనవేసుకొన్నవి (23)

రాజా రామ్ మోహన్ రాయ్ ఆరంభించిన సంఘ సంస్కరణోద్యమం, సంఘ దురాచారాలని దుయ్యబట్టే బ్రహ్మసమాజమతం ఆంధ్రులకు ఆదర్శవంతమయ్యాయి. వీరేశలింగంగారు రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు ఆంధ్రదేశంలో సంఘసంస్కరణాలకి విశేషకృషి చేసేరు. ఆంగ్లప్రభావంలో కాల్పనిక కవులవల్ల ప్రభావితులై 'Hermit' కావ్యాన్ని "లలిత" ఖండకావ్యంగా అనువదించడంలో తెలుగు సాహిత్యంలోను భావకవిత్వం ప్రవేశించింది.

అంతకుముందు కావ్యాలక్ష్యాచనాల్లో కానరాని కవి వైయక్తిక అనుభూతి భావకవిత్వంలో ప్రధమస్థానాన్ని పొందింది. వ్యక్తి స్వేచ్ఛా భావాలు కాకుండా సామాజికమైన వ్యక్తిగత ఆత్మాశ్రయ భావాలే భావకవిత్వంలో ఎక్కువగా కనిపిస్తాయి.

1857 లో వచ్చిన సిపాయిల తిరుగుబాటు మొదటి స్వాతంత్ర్య సంగ్రామంగా పేర్కొనబడింది. దేశంలో ఆర్థిక సాంస్కృతిక, సామాజిక రంగాలలో గణనీయమైన మార్పులు సుమారుగా ఈ కాలంలోనే జరిగేయి. భారతీయులలో మనమంతా ఒక జాతి అన్న జాతీయభావం, 1885 లో భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడడంలో స్వాతంత్ర్యభావాలు బలపడి మనజాతి, మన దేశం,

మనమంతా సోదరులం సమానులం అనే భావాలు నవ్యకవులకి ఆదరణీయమయ్యాయి.(24)

కవియొక్క అస్పష్టాశాంభాంకురము ఒక అంతర్నిగూఢతాపము ఒక చిన్న కావ్యంలో ఊదబడినచో"(25) అది భావ కవిత అని నిర్వచించేరు.

పందొమ్మిదో శతాబ్ది ప్రారంభంలో వచ్చిన కాల్పనిక కవిత్వ ప్రభావము (Romantic poetry) భావకవిత్వముపై ఉంది. భావ కవిత్వాన్ని స్థూలంగా ఆరుభాగాలుగా విభజించేరు.(26)

నవ్యకవుల కు స్వేచ్ఛ ప్రాణము, వారు ప్రాణములైనను కోల్పోవుదురుగాని శృంఖలములు భరింపరు. వీరికి ప్రాణము కన్న గానము తీపు - పంకెలలో సంగీతమా! - కట్టుబాటులో కవిత్వమా? వీరాకలిపై కవనము చెప్పరు. వీరికి యశముకక్కరలేదు. ధనధాన్యములపై గౌరవం లేదు. ఇతరులానందింతురా అను ఆతురత లేదు. వీరు గానము చేయుదురు ఏలయన గానము చేయవలయును కనుక చేయుదురు"(27) అని ప్రకటించుకొన్నారు

ఆకలా దాహమూ చింతలా వంతలా
ఈ కవిని వెలి పై ఏకతమె తిరుగాడు"(28)

అడుగడుగునా బాధించే ఆకలి, దాహం, బాధ, వ్యధ, వీటిని గురించి పట్టించుకోలేదు భావకవులు.

అందమైన భావాలలో కఠిన సమస్యలను ఊహాజాలంతో

కల్పించేసి కాలం వెళ్ళబుచ్చుతూ, ప్రకృతిలో తాదాత్మ్యాన్ని ఊహిస్తూ "ఆకులో ఆకుగా పూవులో పూవుగా" (29) విలీనమైపోవాలని "పక్షినయ్యేద చిన్నిఋక్షమయ్యేద" (30) అంటూ గానం చేసిన కృష్ణశాస్త్రి ప్రభృతుల స్వేచ్ఛ పూర్తిగా వైయక్తికమైంది. దేశానికి సమాజానికి, అత్యంత ఆవశ్యకమైన స్వేచ్ఛ గురించి ఈ కవులు ఎవరూ ఎకువగా ఆలోచించి నట్టులేదు. కొందరు దేశభక్తి గానం చేసినా అది గత వైభవ పునరుద్ధరణగా కాల్పనిక జగత్తులోకి చేరుతుంది. మొత్తం మీద భావకవిత్వం ఆత్మాశ్రయంలో వ్యక్తినిష్ఠమై ప్రేమ, విరహం, వేదన మొదలైన భావాలలోనే మిగిలిపోయింది.

చివరికి భావకవే తన భావగీతం
ఏదియు అపూర్వ మధురశక్తి స్ఫురించునుగాని
అర్థములుగాని భావగీతములివి" (31)

అసలంలో భావకవి ఒక వస్తువు విషయంలోనో ఒక మూర్తి విషయంలోనో ఖచ్చితంగా ఉండలేదు. ఎంత హేతుబద్ధంగా ఆలోచించినా, ఎంత అనుభవపూర్వకంగా కవితా సామాగ్రిని సిద్ధం చేసుకొన్నా, తీరాదాన్ని ప్రకటించడం వచ్చేసరికి ఒక కాల్పనిక ప్రపంచం, ఒక అతార్కిక స్పృహ, కవి మనస్సును జబర్దస్తీగా ఆక్రమించేసుకొంటుంది. (32)

భావకవితా వ్యవస్థను ఎంత సానుభూతితో పరిశీలించినా, దాన్ని తెలుగు సాహిత్యంలో ఒక నిజమైన విప్లవంగా

పేరొందదగిన అభ్యుదయ యుగం ప్రారంభం కావడానికి పూర్వరంగంగా మాత్రమే ఇది ఉపయోగపడింది.

కృష్ణశాస్త్రి, రాయప్రోలు, వేదుల, వంటివారి కవితల యొక్క అనుకరణాలలో విసిగి కొత్తదనం కోసం చూస్తున్న సహృదయ లోకానికి పఠాభి, శిష్ట్లా, శ్రీశ్రీ నారాయణబాబు వంటి కవుల నవీన ప్రయోగాలు ఆకర్షితులయ్యారు. వీరుకూడా భావకవిత్వమార్గంలో నడచినా ఏదో తెలియని తపన అవకాశం రాగానే కొత్తదారులు తొక్కించింది. భావకవిత్వం పట్ల ఒక విధమైన విముఖత్వం, కొత్తదనానికి ఆరాటలు చూపుతున్న పాశ్చాత్య భూమిక భారతీయ రాజకీయ సాంఘిక వాతావరణం, ప్రపంచ పరిస్థితులు ఇవన్నీ ఒక నూతన ప్రయోగానికి వీరిని సమాయత్తులని చేసింది.

కవుల దృక్పథం వాస్తవిక సమస్యల జోలికి పోనప్పుడు కేవల కవిత్వావిష్కరణకు కాల్పనిక రంగమే శరణ్యమౌతావుంది. కాల్పనిక కవిత సమాసరచనలో రమణీయంగా ఉన్నా భావనలలో ఉదాత్తంగా ఉన్నా, అది సుందరశిల్పప్రతిమలా (గురజాడ మాటలలో కొయ్యబొమ్మ) ఆహ్లాదం కల్గిస్తుందే తప్ప వాస్తవిక దృక్పథంలోని కవిత్వంలా పాఠక హృదయాలను తనలో (ఆ కవితా వేశంలో) నడిపించుకుపోలేదు. (శ్రీశ్రీ) 'పెనునిద్దుర వదిలించేది" కాలేదు.

4. అభ్యుదయ కవిత్వానికి ముందు ప్రపంచ పరిస్థితులు:-

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వర్గం తమ అధికారాన్ని అధికారంలో నిలబెట్టుకోవాలనే ప్రయత్నంలో ఉంది. ఇంగ్లండు, అమెరికా, యూరప్ దేశాలలో తన అధికారాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఐతే అంతకు ముందున్న ఫ్యూడల్ వ్యవస్థకి అతీతకుల కాలంలో, ఉత్పత్తి రంగంలో అధికోత్పత్తి సాధిస్తూ లాభాలు గడిస్తే పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక ప్రతిపక్షంగా తయారైంది, ఫ్యూడల్ వ్యవస్థాధిపతులైన రాజులు, బిషప్‌లు, నోబుల్స్ మొదలైన అధికార వర్గానికి వ్యతిరేకంగా, పెట్టుబడిదారీ వర్గం పోరాటం మొదలు పెట్టింది. శ్రామికుడి మీద పెట్టుబడిదారీ వర్గం పోరాటం మొదలు పెట్టింది. శ్రామికుడి మీద పెట్టుబడిదారీ వర్గ ప్రభావం అనతి కాలంలోనే తీవ్ర పరిణామాలకు దారితీసింది. శ్రామికుడికి ఫ్యూడల్ వ్యవస్థలో పడ్డ శ్రమకి ఉన్నచోటే ఒక వంతు పంట గింజలు దొరికేవి. పెట్టుబడిదారీ వ్యవస్థలో చేతిపనులు మూలపడి, పట్టణాల వైపు కేవలం కూలికోసం పరుగెత్త వలసివచ్చింది.

" కూటికోసం, కూలికోసం, పట్టణంలో బ్రతుకుదామని" (34)

రెండో ప్రపంచయుద్ధ సన్నాహాలు, 1929 ఆర్థిక మాంద్యం ధరలన్నిటిని విపరీతంగా పెంచేయి. పరిశ్రమలు శ్రామిక వర్గాన్ని తయారు చేసేయి. ఫ్యాక్టరీలు రాత్రింబవళ్ళు పని చేసేయి. శ్రామికుల్ని యంత్రంగా మార్చి పని చేయించేరు. స్త్రీల

వృద్ధులు, పిల్లలు అవిశ్రాంతంగా కూడా పనిచేసినా వారి సంక్షేమం గుర్తించకుండా అత్యధిక లాభాలే ఆశయంగా పెట్టుకొన్న పెట్టుబడిదారీ వర్గం తమ ఆర్థిక విధానంలో ప్రతిదేశంలోనూ శ్రామిక వర్గ సృష్టి చెయ్యగల్గింది. శ్రామికుడి బ్రతుకు జీవన్మరణ సమస్యగా మారి ధనికుడికీ, పేదవాడికీ, మధ్య దూరం విపరీతంగా పెరిగేలా చేసింది. వలసదేశాలలో సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించడం కార్మిక, కర్షక ఉద్యమాల తీవ్రత ప్రజలలో రాజకీయ చైతన్యానికి దోహదమయ్యాయి.

1930 ఫిబ్రవరిలో శాసనోల్లంఘన ఉద్యమంలో భారతీయులు పాల్గొన్నారు. జైళ్లలో మార్క్సిజం చేత ప్రభావితులై మార్క్సిజమ్ గురించి తెలుసుకొని భారతదేశంలోనూ కార్మిక, కర్షక వర్గాలలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించుకొన్నారు. 1934లో మార్క్సిజమ్ చేత ప్రభావితులై కాంగ్రెస్‌లో వామపక్షం కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ స్థాపించారు. భారత దేశపు స్వాతంత్రోద్యమం ప్రపంచప్రజల స్వాతంత్రోద్యమ సంగ్రామంలో ఒక భాగంగా గుర్తించబడింది. బొంబాయిలో మేడే ఉత్సవాలు చేసుకొని కార్మికులు అంతర్జాతీయ కార్మికులకి తమ ఉనికిని తెలుపుకున్నారు.

5. భారతదేశ స్థితి:— 1905 బెంగాల్ విభజనలో ప్రజలలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలనే భావం బలపడసాగింది. రెండవ ప్రపంచయుద్ధంలో పాల్గొనడానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలన్నారు.

భారతీయులు 1925 నాటికి కాంగ్రెస్ నాయకత్వం స్థిరపడింది. కార్మిక, కర్షక సంఘాలు స్థాపించబడ్డాయి. విప్లవ భావాలు నాటుకొంటున్న సమయంలో గాంధీ తత్వంపై అసంతృప్తి చెందిన కొందరు, సత్యాగ్రహాలు చెయ్యడమే తప్ప అనుకున్న ఫలితాలు సాధించలేక పోతున్నామని ఆవేదన చెందేరు. ఆంగ్లేయుల పరిపాలన దేశాభివృద్ధికి తోడ్పడలేదు. పేదలు నిరుపేదగా మారారు. ఆంగ్లేయుల విద్య గుమస్తా తయారీకి మాత్రమే ఉపయోగపడింది. గ్రామీణ వ్యవస్థ, కులవృత్తులు, చేతిపనులు కూలిపడ్డాయి. ముడిసరుకు తీసుకుపోయి, తయారైన సరుకు అధిక లాభాలకి భారతీయులకే అమ్ముతూ ఆంగ్లేయులు, స్థానిక ప్రభువులూ కలిసి కట్టుగా విలాస జీవితాలు గడుపుతున్నారు.

1930 నాటికి ఫాసిజం, నాజీయిజం, సామ్రాజ్యవాదంతో ప్రపంచాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. ఈ పరిస్థితులలో యుద్ధోన్మాదాన్ని, పెట్టుబడిదారి వర్గాన్ని, వలస రాజ్యస్థాపనని వ్యతిరేకిస్తూ సమసమాజ నిర్మాణం కావాలంటూ యూరోపియన్ రచయితలు ఒక మహాసభను జరిపేరు. ఇంగ్లండులో విద్యనభ్యసిస్తూ కమ్యూనిస్టు భావాలచేత ఆకర్షితులైన భారతీయ యువకులు కొందరు పారిస్ మహాసభలలో పాల్గొన్నారు.

5 అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం:-

1935 నాటికే భారతదేశంలో మేధావులు రచయితలు కొందరు మార్క్సు దృక్పథం చేత ప్రభావితులయ్యారు. మార్క్సు దృక్పథాన్ని అంగీకరించుకొన్న రచయితలు సాహిత్యం ద్వారా ప్రజలని సంఘటితులను చేయవలసిన అవసరముందని అభిప్రాయ పడ్డారు. వీరిలో ఆంగ్ల ప్రభుత్వానికి నాజీజం, ఫాసిజంలకి, ఆర్థిక వ్యత్యాసాలకి, వ్యతిరేకంగా పాటుపడాలనే అభిప్రాయం బలపడింది. ఈ కారణాల చేతనే 1935 లో అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘంగా రూపుదిద్దుకొంది.

స్పెయిన్ అంతర్యుద్ధం, రెండో ప్రపంచ యుద్ధానికి రంగం కల్పిన జరుగుతున్న రోజుల్లో, ఫాసిజం నుంచి సంస్కృతిని, సంప్రదాయాలని, రక్షించుకోవాలంటూ రోమారోలా, గోర్కీ, లూయిస్ అరగాన్, వీళ్ళు ఒక అంతర్జాతీయ సంఘాన్ని 1935 జూన్ 21న ఏర్పాటు చేసేరు. ఆంగ్లవిద్యాభ్యాసం చేస్తూ ఇంగ్లండ్‌లో ఉన్న సజ్జాద్ జహీర్, ముల్కరాజ్ ఆనంద్, జె.సి. ఘోష్, ప్రమోద్ సేన్ గుప్తా వంటి ఉన్నత కుటుంబాలకు చెందిన, భారతీయులు కూడా ఈ సభలలో పాల్గొన్నారు. ఆ సభలలోనే భారత రచయితల సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిశ్చయించుకొన్నారు. దాని ఫలితమే 1935 లో లండన్‌లో భారతీయ అభ్యుదయ రచయితల సంఘం. వీరంతా కలిసి సంఘ ప్రణాళికను తయారుచేసేరు.

It is the duty of Indian writers to give expression to changes taking place in Indian life, and to assist the spirit of progress in the country by introducing scientific rationalism in literature (35)

సమాజంలో వస్తున్న మార్పులు సాహిత్యంలో వ్యక్తీకరిస్తూ అభ్యుదయాత్మక వైఖరికి తోడ్పడమే భారతీయ రచయితల కర్తవ్యంగా భావించేరు.

It is the object of our association to rescue literature and other arts from the priestly, academic, and decadent classes in whose hands they have degenerated so long to bring the arts in the closest touch with the people and to make them the vital organs which will register the actualities of life as well lead us in future we envisage. (36)

అభ్యుదయ రచయితలే మొదటిసారిగా తమ లక్ష్యాన్ని, సాహిత్యప్రయోజనాన్ని ప్రజలవైపు మళ్ళించేరు. అభ్యుదయ సాహిత్యంలోనే మొదటిసారిగా సాహిత్యం ప్రజలకోసం, ప్రజాభ్యుదయం కోసం అనే భావం కనిపించింది.

లక్ష్యం:- ఫాసిస్టు నిరంకుశత్వం మేధావులని రచయితలను ఒకచోట చేర్చినట్లే బ్రిటీష్ పాలన భారతీయ మేధావులనీ

రచయితలని ఒక చోటకు చేర్చింది. వీరంతా సాహిత్యమే భావవ్యక్తీకరణకు సరైన ఆయుధమని, ప్రజలలో చైతన్యాన్ని సాహిత్యం ద్వారానే సాధించగలమని గుర్తించేరు. లండన్‌లో విద్యాభ్యాసం ముగించుకుని వచ్చిన అభ్యుదయభావాలు గల యువకులు, జాతీయోద్యమం, కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై భారతీయులు కలసి 1936 ఏప్రిల్ 10న లక్నోలో అఖిలభారత రచయితల సంఘంగా రూపొందారు. ప్రేమ్‌చంద్ అధ్యక్షతన అఖిలభారత స్థాయిలో అభ్యుదయ రచయితల మహాసభ జరిగింది.

తెనాలి:- 1943 ఫిబ్రవరిలో ఆంధ్ర అభ్యుదయ రచయితల మహాసభలు తెనాలిలో తాపీధర్మారావు అధ్యక్షతన జరిగేయి. ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం లక్నో ప్రణాళికలోని అంశాలన్నీ యథాతథంగా తెలుగులో ప్రకటించేరు.

1. అభివృద్ధి నిరోధక తత్వాలని అరికట్టడం
2. సాహిత్యాన్ని ప్రజలకు సన్నిహితం గావించడం
3. హేతువాద దృష్టి
4. కార్యాచరణకు సంఘటనా శక్తిలో ముందుకు రావాలనేది ప్రోత్సహించడం.
5. సమాజంలో మార్పులని గుర్తిస్తూ అభివృద్ధిని ప్రతిబింబింపజేసే సాహిత్యాన్ని సృష్టించడం ముఖ్యాంశాలుగా ప్రణాళికలో కనిపిస్తాయి.

## 6 అభ్యుదయం: అభ్యుదయ రచన: మార్క్సిస్టు దృక్పథం

Progress అనే ఆంగ్లపదానికి సమానార్థకంగా అభ్యుదయం అనే పదం వాడబడింది (37). అభ్యుదయ రచయితల రెండో మహాసభ నాటికే రాష్ట్రంలో అనేక అ.ర.సం. శాఖలు ఏర్పడ్డాయి. "అభ్యుదయ" అ.ర.సం. పత్రికగా గుర్తించబడింది. అభ్యుదయ రచయితల కవితా వస్తువులో ఆకలి, దారిద్ర్యం, ఆందోళన, నిత్యజీవిత సమస్యలు సామిక వర్గపోరాటం చోటుచేసుకొన్నాయి. దానితో సాహిత్యం మళ్ళీ ప్రజల మధ్యకు చేరుకుంది.

" అభ్యుదయ రచయితలు తెచ్చిన విప్లవం రసావిష్కరణకు రసాస్వాదానికి సంబంధించింది. సాహిత్యం ఒక భోగ వస్తువుగా పరిగణించే దృక్పథం మీద వీరు తిరగబడుతున్నారు. నేటి రచయితలకు ప్రజలే ప్రమాణం. కొన్ని కారణాలవల్ల సాహిత్యానికి దూరమైపోయిన ప్రజల జీవితాలను మళ్ళీ సారస్వతోన్ముఖంగా తిప్పడానికి నేటి రచయితలు పాటుపడుతున్నారు. (38)

ఏది అభ్యుదయ రచన అన్నప్పుడు కృష్ణశాస్త్రి "పీడించే వాళ్ళు, పీడింపబడే వాళ్ళూ ఉన్న వర్గసమాజం ఉండాలని ఎవరూ కోరుకోరు. రానున్న విధానంలో మానవుడే మకుటధారి. పురోగమిస్తున్న లోకాన్ని ప్రతిఘటించే వారెవరూ అభ్యుదయవాదులు కాజాలరు. ఈ ధనిక సమాజం పాపాలను కోవడమే అభ్యుదయం. ఇది మనసులో పెట్టుకొని వ్రాసేదే అభ్యుదయ రచన" అని భావించేరు. (39)

అ.ర.సం మొదటి మహాసభలు జరిగేనాటికి అభ్యుదయ రచయితలలో పదిమందిని కూడగట్టుకోవాలనే తపన, సర్వమానవ అభ్యుదయం, స్వేచ్ఛ, శాంతి, స్వాతంత్ర్యం, వీటికోసం పాటుపడడం లక్ష్యమైంది.

రెండవ మహాసభ జరిగేనాటికి సాహిత్యంలో అభిలాష ఉండి అభ్యుదయమార్గాన్ని అవగాహన చేసుకొన్న ప్రతి ఒక్క రచయిత సభ్యుడయ్యేడు. అ.ర.సం.కి రాష్ట్రమంతా అనేక శాఖలు ఏర్పడ్డాయి. నవ్యకళాపరిషత్తు సభ్యులైన బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు ఏల్చూరి సుబ్రహ్మణ్యం గారలు నయాగారా వచనకవితా సంపుటి వెలువరించేరు. వట్టికోట ఆళ్వారుస్వామి తెలంగాణాలో అ.ర.సం. స్థాపించి "అభ్యుదయ" అనే మాసపత్రిక కూడా నడిపేరు. అప్పటికే "అభ్యుదయ" అ.ర.సం. మాసపత్రికగా గుర్తింపు పొందింది

దేశ స్వాతంత్ర్యాలతో పాటు 1945లో కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రలో జమీందారీ విధానానికి, తెలంగాణాలో నిజాం నిరంకుశ పాలనకి వ్యతిరేకంగా పోరాటం సాగించింది. ఈ పరిస్థితులు అభ్యుదయ రచయితలు క్రియాశీలురవ్వడానికి దోహదం చేసేయి.

అభ్యుదయ కవిత్వం ఆరంభదశలో శ్రీశ్రీ మహాప్రస్థాన ప్రభంజనం తాకిడికి నవ్యకవులూ, పోషకులూ ప్రేరకులు, ఆరాధకులూ మార్క్సిస్టు సిద్ధాంతాలు స్వీకరించని రచయితలు అభ్యుదయకవులు కారని ఒక వివాదం వచ్చింది. పైగా విశాల ప్రాతిపదిక మీద ఉన్న" అభ్యుదయోద్యమం అంతవరకు వచ్చిన అన్ని ధోరణులలోని

అభ్యుదయకరమైన అంశాలను గుర్తించి ప్రచారం చేసింది. జాతీయోద్యమంలో భాగంగా పోరాడింది. కానీ సామ్యవాద సమాజనిర్మాణమే దాని ముఖ్య ఆశయం. ఆధారభూతమైన దృక్పథం మార్క్సిస్టు దృక్పథం. మార్క్సిజం ప్రధాన లక్షణాలు ① భౌతిక వాదం ② గతితార్కిక భౌతిక వాదం ③ చారిత్రిక భౌతికవాదం, దానికి వర్గపోరాటం సాధనం. ఆకలి, అజ్ఞానం, దారిద్ర్యం వీటికి ఉత్పత్తి సంబంధాలలోను, ఆర్థిక పరిస్థితులలోను ఉన్న అసమానతలే కారణం అన్న అవగాహన అభ్యుదయవాదానికి ముఖ్యం" (40) మార్క్సిజం ప్రధాన ప్రాతిపదిక పైనా మార్క్సిజంతో సంబంధం లేకుండా అభ్యుదయభావాలున్న వారందరినీ ఉద్యమంలో చేర్చుకోవడం జరిగింది.

మార్క్సువాదం ప్రధానంగా రాజకీయ సంబంధి కాని సాహిత్యం ద్వారా (శ్రీ)(శ్రీ) మార్క్సు సిద్ధాంతాల చేత ప్రభావితులయ్యారు. మరికొన్ని సందర్భాలలో (శ్రీ)(శ్రీ). అభ్యుదయకవిత్వానికి మార్క్సిజం ఆత్మ. అభ్యుదయ సాహిత్యం వస్తువు గురించి రెండు అభిప్రాయాలు ఉండడానికి వీలులేదన్నారు (41) మార్క్సిజం లెనినిజం మీద నమ్మకం లేని వాడు. అభ్యుదయ రచయిత కాలేడని అన్నారు (42)

(శ్రీ) రమణారెడ్డిగారు " మార్క్సిజానికి సిద్ధాంతాలు వల్లె వేయవలసిన పని రచయితకు లేదు. కావలసినది జీవిత వాస్తవాన్ని చైతన్యవంతంగా అర్థం చేసుకొని సాహిత్యరూపంగా లోకానికి అందివ్వడమే. జీవితాన్ని అర్థం చేసుకోవడానికి మార్క్సువాదమే శరణ్యమంటూ మార్క్సిజం ఆధునిక భావ చేతనలో ఒక ప్రధానమైన అంశం, వర్గాలు

నాటిమధ్య ఘర్షణ ఉన్నంతకాలం మార్క్సిజానికి కాలదోషం పట్టదు. భౌతిక వాస్తవాన్ని గ్రహించడంలోనూ, దాన్ని మార్చేందుకు క్రియాశీలంగా అలవరచుకొని శ్రామిక ప్రజలను పోరాటాలకు మళ్ళించడంలోనూ, మార్క్సిజం ఏకకాలంలో శాస్త్రమూ, శస్త్రమూ కాగల్గుతోంది. దానిని కళలకు అన్వయించాలంటే సిద్ధాంతాలు సరిగా ఉంటే మంచిది. సిద్ధాంత పరిజ్ఞానం లేకున్నా, సాహిత్యంలో ప్రజాస్వామిక, శాస్త్రవాద దృక్పథం ఉంటే సృష్టిలో మెప్పు. (43)

ఆంధ్రదేశంలో స్థాపించబడ్డ అరసం శాఖకు మాత్రం మార్క్సవాదం ఒక్కటే లక్ష్యం కాదు. లక్ష్యంలోనే మార్క్సవాదులు కానివారికి స్థానమిచ్చి అధిక సంఖ్యలో రచయితలను కూడగట్టుకొన్నారు. విశాలభావాలు కలవారందరూ మార్క్సవాదులు కారు. కాని అభ్యుదయకవిత్వంలో మార్క్స్ గాఢముద్ర తప్పించుకోలేని విధంగా ముద్రితమయ్యే ఉంది. 1955 భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఘోర పరాజయాన్ని పొందింది. అభ్యుదయ కవులు వెనుకంజ వేశారు. 1962 మిత్రద్రోహంతో చైనా భారత దేశంపై దురాక్రమణ చేయడంతో సామ్యవాదులు అంతర్జాతీయ సామరస్యం కన్న జాతీయప్రయోజనాలు సంరక్షణే మిన్న అని భావించారు. తెలుగుకవిత దేశభక్తి బాట పట్టించుకొంది. (44)

సాహిత్యం సాంఘిక జీవితాన్ని ఉన్నదున్నట్లు చెప్పినా చాలు మార్చడం మాట ఎలా ఉన్నా అనే ధోరణిలో

వాస్తవికదృష్టి, మానవతావాదం, సర్వమానవ సౌభ్రాతృత్వాలు సమాదరింపబడి, వర్గ సంఘర్షణా, వర్గచైతన్యం చెబితేనే అభ్యుదయ కవిత్వమా? అనే భావాలు వచ్చాయి.

తరతరాలుగా జరుగుతూ వచ్చిన అన్యాయాన్ని దోపిడీని నివారించి, వారికి ఉత్తమ జీవితం కల్గింపజూసే అభ్యుదయకవితాతత్త్వంలో కరుణా ఉంది. విశ్వశ్రేయో భావన ఉంది. భావన మాత్రమే కాక, ఆచరణలో విప్లవం ద్వారా దానిని సాధించాలనే నిష్ఠ, కర్తవ్యపరాయణత, కార్యదీక్ష, క్రియాశీలత్వం ఉన్నాయి.

అరసం హింసను ఆమోదిస్తుందా? అన్న ప్రశ్నకి రచనాప్రణాళికకు సంబంధించిన మేనిఫెస్టోలో వర్గ వైరుధ్యాల అంతంకోసం ప్రజావిప్లవాల మద్దతునకు అరసం తన సాహితీ శక్తిని సమర్పించింది. ఒల్లని ప్రభుత్వాన్ని ఓటుతో, దానిని పాలకవర్గం అసాధ్యం చేసినప్పుడు పిడికెడుపోటుతోను కూలగించే హక్కు ప్రజలకుందని గుర్తిస్తుంది. అసంఖ్యాక ప్రజానీకంలో చైతన్యం కలిగి శాంతియుతంగా విప్లవ సాధనకు వీలున్నపుడు అరసం అవసరమైన హింసను ఆమోదించదు. సామాజిక పరివర్తన కోసం జరిగే పోరాటాల్లో వ్యక్తిగత హింసావాదం నిష్ప్రయోజనం, హానికరం అని చరిత్ర ఋజువు చేసింది.(46)

మార్క్సిజం మానవతావాదంలో ఒక అంశంగా(47) మానవతావాదానికి పరాకాష్ఠ కమ్యూనిజం అని,(48)

మార్క్స్ మానవతా వాది (49) అని పేర్కొన్నారు.

విశాల సాంఘిక పునాదిక మీద నిలిచిన అభ్యుదయ కవిత్వోద్యమం సాహిత్యలోకంలో అలజడిని రేపింది. సాహిత్యంలో నూతన సిద్ధాంతాలకు ప్రతిఘటన తప్పదు. అందుకే అభ్యుదయ కవిత్వానికి ప్రముఖ విమర్శకులిచ్చిన నిర్వచనాలలో విభిన్న అభిప్రాయాలు కనిపిస్తాయి.

అభ్యుదయ కవుల్లో వర్గసంఘర్షణ గుర్తించి వర్గరహిత సమాజాన్ని కాంక్షించడం, సామ్యవాద స్థాపన, పెట్టుబడి దారీ వ్యవస్థకు వ్యతిరేకత, బ్రిటిష్ సామ్రాజ్య వాదంపై వ్యతిరేకత, కార్మిక, కర్షకుల శ్రేయస్సు, అంతర్జాతీయ దృక్పథం, ఉత్పత్తి సాధనాలు సమాజపరం చేయడం. కమ్యూనిజంతో సంబంధం లేకుండానే శ్రామికజనుల శ్రేయస్సుకు పాటుపడడం, కులమత జాతి భేదాలు చెరిపివేయడం, విశ్వశాంతి, మానవ శ్రేయస్సు. ఈ భావాలన్నీ కనిపిస్తాయి.

అభ్యుదయకవిత్వం మార్క్సిస్టు దృక్పథంలోనే వచ్చింది. సాయుధ విప్లవ పోరాటం దీనిలో ప్రధాన అంశం. బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై సాయుధవిప్లవ పోరాటం ప్రబోధించినంతవరకు అభ్యుదయ కవిత్వం, మార్క్సిస్టు కవిత్వం, విప్లవ కవిత్వం తలగులిసి కనిపించేయి. స్వాతంత్ర్యానంతరం సాయుధ పోరాట ప్రబోధం విప్లవ కవిత్వంగా చీలిపోయి అభ్యుదయ కవిత్వంగా మరో

శాఖగా మానవతావాదం, విశ్వమానవ సౌభ్రాతృత్వం మొదలయిన కొత్త శాఖలు సాహిత్యలోకంలోకి వచ్చాయి.

అభ్యుదయకవుల మార్క్సిస్టు దృక్పథం ఈక్రింది రీతులలో వ్యక్తమౌతుంది.

① వర్గసంఘర్షణ (i) గత నిరాసనం ② విప్లవప్రబోధం: (i) విప్లవ వీరగాథా కథనం ③ సమసమాజ నిర్మాణం ④ అంతర్జాతీయ దృక్పథం ⑤ పరిపాలనా వ్యవస్థ పై తిరుగుబాటు (i) బ్రిటిష్ (ii) నిజాం (iii) పెట్టుబడిదారీ వర్గం

1. వర్గసంఘర్షణ :— ప్రపంచ పరిస్థితులు దేశ పరిస్థితులు శ్రీశ్రీని భావుకత నుంచి మహాప్రస్థానానికి నడిపించాయి. మార్క్స్ ఏంగెల్స్ కమ్యూనిస్టు మేనిఫెస్టో మొదటి వాక్యం వర్గసంఘర్షణా సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తుంది.

The history of all hitherto existing Society is the history of class struggles (50)

పరస్పరం సంఘర్షించిన
శక్తులలో చరిత్ర పుట్టెను (51)
అని పేర్కొన్నాడు.

అనాదిగా జరుగుతున్నది అనంత సంగ్రామం
అనాథునికీ ఆగర్భశ్రీమంతునికీ మధ్య! (52)

ఈ నాటిది కాదీ సంగ్రామం. ఉత్పత్తి విధానాలే వర్గాలను సృష్టించాయి.

బానిస - యజమాని, రైతు - జమీందారు, కార్మికుడు - పెట్టుబడిదారు ఈ విభిన్న శక్తులమధ్య సంఘర్షణ తప్పదని మార్క్స్ ప్రవచించేడు

(1) గతనిరాసనము:— గతించిన వ్యవస్థను నిరసిస్తూ

శతాబ్దాల వెనుకటి| చీకటి| చరిత్రలో
రాజులు చేసిందే ఈకాలాన జరుగుతోంది
అదే అదే | ఆనాటికీ ఈనాటికి | అదే అదే
కొద్దిమంది లోకాన్నంతా| కొల్లగొట్టుకొని| అదే విధానం (53)

కూలిన సామ్రాజ్యాలు. పాలించిన నాటి-చరిత్ర) పోకడలని గర్హిస్తూ సమాజం చెరసాలగా, పూజారులు, అమాత్యులు, సామ్రాట్టులు మఠాధిపతులు బంధించేరని అభ్యుదయకవులు తీవ్రంగా ప్రతిఘటించేరు (54)

(2) విప్లవ ప్రబోధం: విప్లవ వీరగాథా కథనం

"రైలుక్రింద పట్టాల్లా చెప్పుకింద చీమల్లా" (55)

అనాదివేళకు సరైన శ్రామికుడు "ప్రాభాతపక్షి మానవులము పాడిన పాట" (56) ఈనా చైతన్యవంతుడై తన్నుతాను తెలుసుకొన్నాడు. నేటియుగధర్మం చైతన్యం, జనహృదయం, పోరాటం ఆయుధాలు" అని ప్రబోధించేరు అభ్యుదయకవులు

ఆయుధాలు| .తి.. | ...తి | బావుటా (57)

శ్రామికుడు ధనికులకు పట్టుతివాచీలు పరుస్తూనే ఉన్నాడు. అవసరానికి వాడుకొని అవసరం తీరగానే తీసి పారవేసే గడ్డిపరకలాంటి శ్రామికుడు సార్వజనీనమైన విప్లవానికి సంఘటితమౌతాడు. ఒకొక్క గడ్డిపరక

ఒకొక్క కరవాలంగా అభ్యుదయ వ్యతిరేక శక్తులను హతమారుస్తుంది
ఈ ఉద్యమంలో యువకులు స్త్రీలు అందరూ పాలుపంచుకొంటారు.

తే తెండి వడిసెలలు రాలురువ్వండి
పోపాండి ఖురపపాడి కళ్ళు కుప్పండి
కాల్చండి లారీలు గోళీలు పూడ్చండి
మృత్యువై మనసులు శివతాండవము శేదు (58)

అని ఉద్రేకంలో ప్రబోధించేరు.

(i) విప్లవ వీరగాథా కథనం:- ఠాకూర్ చంద్రసింగ్ స్వాతంత్ర్య సమరవీరుడు. స్వేచ్ఛామునుగడకి, స్వాతంత్ర్యం కోసరి పోరాడిన వీరులు యుద్ధాల్లో ఆరుసవాటుల్లో, ఉద్యమాల్లో ప్రాణాలు కోల్పోయారు. విప్లవ వీరుల గాథల్ని కథలుగా చెప్పడం అభ్యుదయ కవితా లక్షణం.

ఠాకూర్ చంద్రసింగ్ని పారతంత్ర్య భారతంలో కుంగుతున్న భారతావనిలో కుసుమించిన రక్తారుణ కుసుమంగా (59) గానం చేశారు.

గెరిల్లా పోరాటాలను యథాతథంగా చిత్రించేరు. అభ్యుదయకవులు. ఎంతటి బీభత్స పరిస్థితుల్లోనైనా తల్లి తనయుని తక్షణం ప్రళయ రుద్రుడ వై అంతకు వేయింతల క్రోధంతో విజృంభించి, వారి రక్తం పిండిరా (60) అని గెరిల్లా వీరుడికి పౌరుషాగ్ని రగుల్కొల్పింది.

3.. సమసమాజనిర్మాణం :— సమాజంలో వర్గసంఘర్షణా వర్గభేదాలలో నుండి ఉత్పన్నమైన ఆకలి, దరిద్రం, అజ్ఞానం ఆయువుపట్టులౌతాయి. ఇటువంటి సమాజంలో మార్పురావాలని కొత్తసమాజ సృష్టి జరగాలని అభ్యుదయకవులు ఆశించేరు.

ధరణీ చక్రం గిరగిర | పరిభ్రమిస్తుందదిగో
నిమ్నోన్నతముల జగతికి | ఉద్వాసన చెబుతోంది (61)

ఆధునికమార్క్సిస్టు వ్యవస్థలో వర్గవిభజనలేక అందరూ కలసి పోగు చేసిన ఆహారాన్ని సమిష్టిగా అనుభవించేవారు. భూమి గుండ్రంగా తిరుగుతుంది అనే వైజ్ఞానిక విషయం ద్వారా సమసమాజవ్యవస్థలో అందరికీ అన్నీ సమానంగా అనుభవించే హక్కు అవకాశం వస్తాయని ధ్వనిగా చెబుతున్నారు. అదే నిమ్నోన్నతాలని సమతలం చేయడం. నవయుగంలో శ్రమశక్తి సహాయంతో నిమ్నోన్నతాలు అంతరిస్తాయి.

వృద్ధజగతి సమాధిపై సమధర్మం ప్రభవించును
నిద్దుర చీకటి వెలుపల వేకువ మేలుకువ పుట్టును (62)

పురాతనమైన శిథిల వ్యవస్థ రూపుమాసి నూతన వ్యవస్థ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అభ్యుదయకవి గీతమే " శ్రామిక జన పాలంలో పిండని ఘర్మజలం చల్లని చేతులలో తుడిచిందని (63) ప్రపంచాన్ని మార్చి వర్గరహిత సంఘస్వర్గానికి పూలనిచ్చెనలు వేస్తుందని భావించారు (64)

4. అంతర్జాతీయ దృక్పథం:- సామ్రాజ్యవాదులు తమ అధికారాన్ని వలసదేశాలపై నిలబెట్టుకోడాన్ని ఆయా దేశాల విముక్తి ఉద్యమాలు తీవ్రంగా ప్రతిఘటించేయి. అంతర్జాతీయ దృక్పథంలో వలసవాదీనం వలసవిధానానికి వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటానికి అభ్యుదయకవి

బానిసల విప్లవం - ఉత్సాహ సమరం
శ్రామికుల స్వప్నం - పోరాట ఫలితం
పీడనారహితం - సౌజన్య జీవితం (65)

అంటూ తన అభినందనని పోరాట ప్రజలకు అందించేరు. పెట్టుబడిదారీ వ్యవస్థ వృద్ధిచెంది, కార్మిక వర్గం బలపడుతూ ఉంటే విరోధ వైరుధ్య సూత్రం ప్రకారం పెట్టుబడిదారీ సమాజం నాశనమవ్వక తప్పదు. ఈ దోపిడీ విధానాన్ని నిర్మూలించడానికి విశ్వశ్రామికులంతా ఏకంకావాలని మార్క్స్ ప్రబోధం.

చీనాలో శిక్షాశాలా | చెక్ దేశపు గనిపనిమనిషి
పోర్లాండున బిడకలాసీ | అనాగరిక ఆస్తులందరూ
హాటెన్‌టాట్, జూలూ, నీగ్రో | ఖండాంతర నానాజాతులు (66)

ఒక్క గొంతుకతో చారిత్రక యదార్థ తత్వాన్ని చాటిస్తారని అంతర్జాతీయ దృక్పథంలో శ్రామికుల సంఘీభావాన్ని కవితా బద్ధం చేసేరు.

(5.) పరిపాలనా వ్యవస్థపై వ్యతిరేకత:- భారత దేశ స్వాతంత్ర్యోద్యమం

తెలంగాణా (విముక్తోద్యమం) పెట్టుబడిదారీ వర్గం మీద వ్యతిరేకత అభ్యుదయకవులు ఉద్రిక్తతలో ప్రజావిప్లవాన్ని, పీడిత జన చైతన్యాన్ని ప్రబోధిస్తూ అభ్యుదయవిరోధకులైన పెట్టుబడిదారీ వర్గాన్ని, నిరసిస్తూ వివిధ సంఘటనలను కవితామయంగా వ్యక్తం చేసేరు.

5(i) బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై వ్యతిరేకత:— వ్యాపార నిమిత్తం వచ్చిన బ్రిటిష్ వాళ్ళు అవని చేసుకుపోకుండా భారతీయులలో ఒకరి కొకరికి అంతర్యుద్ధం తీసుకువచ్చే రాజనీతి తనపరిచారు. ఈనాడు వాటి అర్థాలు తెలుసుకొనే స్థితికి జాతి ఎదిగింది.

పరస్పరం బలగాంటూ
తమ వీరం సాగించే
రాజనీతి సాగబోదు
జగతిగతికి శాంతి నీతి (67)

అందుకే కాలికి చేతికి కట్టియం తగిలించుటు
వికసించే సంసారానికి
ఉరికుచ్చులు వేయుటకాదా? (68)

అని నిలదీసి ప్రశ్నించేడు అభ్యుదయకవి.

(ii) నిజాం పరిపాలనపై వ్యతిరేకత:— నిజాం నిరంకుశత్వానికి ప్రజలు సంఘటితులై ఎదురు తిరిగితే రజాకార్లను పంపి ఊళ్ళు తగలబెట్టించిన పండిన పంటను దోపిడీ చేయించి, స్త్రీలపై అత్యాచారాలు జరిపించి అతినీచస్థితికి దిగజారి పోయేడు. అన్నిరకాల అరాచకీతలకు

సంస్థాన ప్రజలు నిజాంను 'నాజీలకి మించినోడు'గా భావించేరు.

హిందూ ముస్లిం పీడిత | శ్రమజీవులు ఏకమై (69)
ఖబడ్దార్ ఖబడ్దార్ నిజాం పాదుషాహే అని నిజాంని ప్రతిఘటించేరు.

చుట్టూ సముద్రం పొంగి | నట్టనడి గడ్డను మింగి
అంతా ఏకం చేస్తుంది | అంతా ఒకటవుతుందంటూ (70)
ప్రజావిప్లవమే విజయం సాధిస్తుందని భావించేరు

(iii) పెట్టుబడిదారీ వర్గంపై వ్యతిరేకత:— పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తి ఉన్నా ఆకలిమంటలు చల్లారడంలేదు. దేశం సస్యశ్యామలమే. అయినంట దేశంలో ఆకలితో చావడానికి ఇష్టపడక మౌనంగా మోషిస్తున్నాడు సామాన్యుడు. నరులందరికి సరిపోయే సిరిసంపదలున్నా ఈ వ్యవస్థలో ఆకలిచావులు తప్పడంలేదు.

ఒకవైపు అధికోత్పత్తి | మరోవైపు డొక్కల కరువు
ఇదా సమాజస్థితి.

అయితే దేశం స్వాతంత్ర్యం పొందీకవయినా పరాయిపీడన అంతరించి అందరికీ సమానహక్కులు, అవకాశాలతో సుభిక్షమౌతుందనుకుంటే దానికి భిన్నంగా దేశంలో అధికారమార్పిడి తెల్లదొరల నుంచి నల్లదొరలకి మారినట్లయ్యింది. ఈ అన్యాయాలని అంతరింపజేయడానికి అభ్యుదయ శక్తుల కైతరథంలో వస్తూంటే

పునకలు కారికే మునిముచ్చులు
తెల్లని బట్టల నల్లని దొంగలు
సమభావం సంక్షేమం
సమాధి చేసిన సమాధి గాళ్ళు
పూరికరించిన పరాన్నభుక్కులు
పరారిమంత్రం పఠిస్తున్నారు (72)

ప్రజాశక్తి ముందు నిలవలేని కోట్లప్రజాధనాన్ని నల్లధనంగా మార్చిన నల్లదొంగలని నల్లదొరలని దేశద్రోహులని నిరసించారు.

భారతదేశం స్వాతంత్ర్యం పొందేక కూడా నిజాం సంస్థానం యూనియన్‌లో కలవలేదు. నిజాం నిరంకుశ పరిపాలనను తెలంగాణా పోరాటాన్ని అభ్యుదయకవులు ఉత్తేజంలో యుగవాణిని పలికించారు. తెలంగాణా విముక్తి తర్వాత ఒకరకంగా అభ్యుదయకవి ఉద్యమం నిస్తేజమైపోయింది

అభ్యుదయప్రస్థానం మార్క్సు దృక్పథంలో సాయుధ విప్లవ ప్రబోధంలో ప్రారంభమైనా, స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ పాలన స్థిరపడింది. అప్పటలో కాంగ్రెస్ పరిపాలనలో దేశం ఏ పరిణామాన్ని పొందుతుందో ఎవరూ ఊహించలేకపోయారు. పండిట్ నెహ్రూ అప్పటి ప్రధాని అవడంలో సాయుధవిప్లవం అవసరమా! కాదా! అనేది ఇటు సమాజంలోనూ, సాహిత్యంలోనూ ఎదురుపడ్డ ప్రశ్న. ఆ విచిత్ర సంధియుగంలో కాంగ్రెస్ పార్టీవాళ్ళు చైనా దండయాత్ర ఒక వంకగా

కమ్యూనిస్టు పార్టీని నిషేధించారు. ప్రజల సానుభూతి కోల్పోయిన కమ్యూనిస్టు పార్టీ ఆ ఆలంబనలో వచ్చినే అ.ర.సం. మహారూపం ధరించక తప్పలేదు.

రెండు దశాల కాంగ్రెస్ పాలన తర్వాత దేశం మరింత అధోగతిలోకి కూరుకుపోవడం వల్ల సమాజంలో మేధావి వర్గం కుతకుతలాడింది. మొదట దిగంబర కవులు తేజోహీనమైన అభ్యుదయంతోనీ, అభ్యుదయ కవిత్వంపైన సభ్యతను కూడా మరచి విరుచుకుపడ్డారు. దిగంబర కవిత్వ అవసానదశలో కావ్యరంగం, కార్యరంగం సిద్ధం చేసుకొంది విప్లవ సాహిత్యం.

1) రమ్యాలోకం, రాయప్రోలు సుబ్బారావు, పుట 234.

2. కవిశేఖరుడైన నన్నయ్యను "జననుత కృష్ణద్వైపా
యనమునివృషభాభిహిత మహాభారత బ
ద్ధ నిరూపితార్థ మేర్పడ
తెలుగున రచియింపు మధిక ధీయుక్తి మెయిన్"

అని కోరియుండెను. ఈ కోరికలో రెండు విశేషాలున్నవి. వ్యాసుడు సంస్కృతభారతమున ఏ అర్థము నిబంధించి యుండెనో ఆర్థము తెలుపబడునట్లుగా భారతము రచింపుమనుట ఒకటి. ఆ అర్థమేర్పడునట్లుగా, తెనుగున రచింపుమనుట రెండవది. కన్నడమున భారతకథ రచించిన పంపకవి జైనమతావలంబి. అతడు వ్యాసభారతము నందలి కొన్ని కథాంశములను మార్పుచేయుటయేగాక, శ్రీకృష్ణుని భాగవతత్త్వమును మరుగుపఱచి సామాన్యమానవునిగా చిత్రించెను. అట్లే అవకాశం లభించినపుడు వర్ణనాదులయందు జైనమత సిద్ధాంతములను ప్రవేశపెట్టెను. ఈ వృత్తాంతమును గ్రహించిన వాడు కావుననే రాజరాజు వ్యాసభారతమునందలి పరమార్థము వ్యక్తమగునట్లుగా తెనుగున భారతమును రచింపుమని ప్రత్యేకముగా చెప్పియుండెను.

(ఆంధ్ర) మహాభారతము - కవిత్రయము, దివాకర్ల వెంకటావధాని, పుట. 11.

3. వేమన చూస్తూ ఉండే సమాజం గురించి చెప్పినా అతడు బోధకుడు, వ్యాఖ్యాతగా కనబడతాడేగాని మారుతున్న సమాజంలో మమేకం చెందిన ద్రష్టగా కనిపించడు. బలమైన ఇష్టానిష్టాలు కొన్ని పట్టి పీడించేయి వేమనను.
'సామాజిక వైరుధ్యాల మధ్య వేమన' - తెలుగులో తొలి సమాజకవులు. జ్వాలాముఖి.
(సం) కె.కె. రంగనాథాచార్యులు. పుట 103.

4. "అది పుట్టిన కొంతకాలానికే మొదటి అక్షరం ఎగిరిపోయి బంధకవిత్వంగా మారడం అందరికీ తెలిసిందే" సురవాడ కవితారీతులు, కుందుర్తి వ్యాసాలు, పుట-36.

5. భావకవిత్వములో పరివర్తనము రావలెనను తీవ్రవేదన [illegible] " సరస్వతీ

నాద విలాసము' అనుకావ్యఖండికలలో ప్రస్ఫుటమౌతుంది. ఐనను అది వేదనగా మాత్రమే నిలిచిపోయినది. రాయప్రోలు గురజాడల రచనల రూపములలో ఆవేదన అక్షరత్వము పొందినది. ఆధునికాంధ్ర కవిత్వము, సి. నారాయణ రెడ్డి 136

6. ఆధునికాంధ్ర కవిత్వము, సి.నారాయణరెడ్డి. పుట 32.

7. (శ్రీ) వీరభద్రరావుగారు చెప్పిన మార్గ భేదమే భేదము కేటికి అపరిష్కృతముగా నిలిచియున్నది
ఆధునికాంధ్ర కవితాసమీక్ష, కాకర్ల వెంకట రామ నరసింహం. పుట 185.

8. కవిత్వపు అంధకారంలో సతమతమవుతూ కంటికి నిద్రలేకుండా ఎప్పుడు తెల్లవారుతుందా అని కసిగా వైన ప్రజలు వేచుకూర్చున్న రోజులవి. అప్పుడు వేగుచుక్క పొడిచింది గురజాడగా. ఆధునిక కవితాకాశంలో సూర్యోదయమైంది శ్రీశ్రీ గా.
కుందుర్తి వ్యాసాలు, గురజాడ కవితా రీతులు పుట 36

9. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం, వెల్చేరు నారాయణరావు పుట 73.

10. ఆధునిక కవిత్వం వాస్తవికత - అధివాస్తవికత, ఎస్. సిద్ధారెడ్డి, పుటలు 189-190

11. "పాతికసంవత్సరాల తెలుగుకవిత్వము" సారస్వత వ్యాసములు. దేవులపల్లి కృష్ణశాస్త్రి పుట. 355.

12. ఆధునికాంధ్ర కవిత్వము, సి. నారాయణ రెడ్డి పుట 226.

13. ఆధునికాంధ్ర కవితా సమీక్ష, కాకర్ల వెంకట రామనరసింహం పుట 194-195.

14. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం, వెల్చేరు నారాయణరావు పుట 74

15. గురజాడ ముత్యాల సరాలు, గురజాడ రచనలు పుట 3

16. ఆధునికాంధ్ర కవిత్వము సి.నారాయణ రెడ్డి పుట 233.

17. మహాకవి డైరీలు, ఆధునికాంధ్ర కవిత్వము, సి. నారాయణరెడ్డి పుట 233.

18. సామవేదం, ఖడ్గసృష్టి. (శ్రీశ్రీ) పుట 77.

19. కన్యాశుల్కము. గురజాడ పుట 52

20. గురజాడ అభిమానులు కారణాలు వివరిస్తూ (1) విప్లవ పథగమనం (2) భవిష్యత్ మీద విశ్వాసం (3) సజీవమైన వాడుక భాషాప్రయోగం (4) సార్వజనీనత సార్వకాలికత అనే నాలుగు కారణాలు చెబుతున్నారు.
విమర్శకుడిగా శ్రీశ్రీ. సృజన, ఫిబ్రవరి. 1970 పు. 108.

21. ప్రాచీన లక్షణాలను పట్టించుకోకుండా ఆధునిక జీవితాన్ని గురించి సజీవపాత్రలు సృష్టించి, వ్యవహారిక శైలిలోనే సంభాషణలు రచించిన గురజాడది విప్లవమార్గమే. అమరావతి పట్టణమున బౌద్ధులు విశ్వవిద్యాలయములు స్థాపించునాటి ఆంధ్రుల మహాత్ముల చరిత్రను కాపాడుకొని రాయాలనుకునే వాళ్ళల్లో 'మంచి గతమున కొంచెమేనోయ్' మందగించక అడుగేయ్. అన్నవాడు Revolutionary కాక ఇంకేమవుతాడు.? ఏదో మతమంటూ ఉండాలని బుద్ధి సమూహాన్ని వరించిన రోజుల్లో కీడు చేసిన పనుల్లోనూ మనుషులు చేసిన దేవుళ్లూ మీ పేరేమిటి అన్నవాడు నిస్సందేహంగా విప్లవకారుడే
సృజన. చేకూరి రామారావు 1970. పు. 107

22. కాల్పనికవాదం, ఆధునిక తెలుగుసాహిత్యంలో విభిన్నధోరణులు, కె.వి. రాఘవేంద్రరావు పు. 6.

23. ఆధునికాంధ్ర కవిత్వము, సి. నారాయణరెడ్డి పు. 123.

24. సంపాదకీయ వ్యాసం, మళ్ళీ తెలుగునాడు, కె.కె. రంగనాథాచార్యులు

25. లిరికల్ పొయిట్రీ (వ్యాసం) విశ్వనాథ. భారతి. అక్టోబర్ 1939. సి. నారాయణరెడ్డి గారు ఆధునికాంధ్ర కవిత్వము పు. 302 లో ఉదహరించేరు.

26. ఆధునికాంధ్ర కవిత్వము, సి. నారాయణరెడ్డి పు. 309.

27. ఏకాంత సేవ, కృష్ణశాస్త్రి కృతులు, దేవులపల్లి కృష్ణశాస్త్రి పు. 2.

28. కృష్ణపక్షము (ప్రవాసము - ఊర్వశి) దేవులపల్లి కృష్ణశాస్త్రి పు. 2.

29. " " " 6

30. " " " 7

31. " " " 119.

32. ౨౦ ఏండ్ల తెలుగుకవిత్వంలో భావకవితాధ్యాయము, సమాలోచనం. నాయని కృష్ణకుమారి పు 145.

33 వీరేశలింగం నుండి భావకవిత్వం వరకు, కుందుర్తి వ్యాసాలు పు 29.

34 'బాటసారి' మహాప్రస్థానం (శ్రీశ్రీ) పు 42.

35 Progressive writers manifesto (ఆంధ్ర అభ్యుదయ రచయితల ప్రణాళిక.)

36 Progressive writers manifesto ( " " " " " )

37 ఆధునికాంధ్ర కవితా సమీక్ష, కారల్ల వెంకట రామనరసింహం పు 44.

38 (శ్రీశ్రీ) సాహిత్యం 3 పు 200.

39 ఆధునికాంధ్ర కవిత్వం (తెలుగు తల్లి మార్చి 1946). సి. నారాయణ రెడ్డి. పు. 560

40 ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు (సంపాదకీయ వ్యాసం XIV) కే.కే. రంగనాథాచార్యులు.

41 (శ్రీశ్రీ)తో ఇంటర్వ్యూ, సృజన ఫిబ్రవరి 70

42 " , " ఆగస్టు 70

43 కె తెలుగు సాహిత్యం - మార్క్సిజం ప్రభావం. కె.వి. రమణారెడ్డి పు 75.

44 స్వాతంత్ర్యయుగోదయంలో తెలుగుకవిత, (ఆరుద్ర) పు 32.
మహతి

45 అభ్యుదయ కవిత్వ పరిణామ దశలు - అంతస్సత్వం. అభ్యుదయకవితానంతర ధోరణులు. డి. రామలింగం పు 56.

46 ఆంధ్ర అభ్యుదయరచయితల సంఘ ప్రణాళిక. 6

47 ఆధునిక కవిత్వంలో మానవతావాదం - వివిధ ధోరణులు. జి. అరుణకుమారి

48 ఆంధ్రప్రభ 29 మార్చి 1983. వారపత్రిక

49 " " "

50 కమ్యూనిస్టు ప్రణాళిక

51 జీవ చరిత్రలు, మహాప్రస్థానం (శ్రీశ్రీ) పు 75

52 అనంత సంగ్రామం, అగ్నిధార. దాశరథి కవిత, దాశరథి పు 104

53 ఖయిస్తుంది, నయాగరా. కుందుర్తి పు 24.

54 చెరసాల, నయాగరా, రాందాసు పు 20.

55. గడ్డిపరక, రుధిరజ్యోతి, శ్రీరంగం నారాయణబాబు పు 82.
56. ఈకాలువ, నయాగరా, రాందాస్ పు 20.
57. సమధర్మం, వజ్రాయుధం, సోమసుందర్ పు 10
58. భువనఘోష, కె.వి. రమణారెడ్డి పు 32
59. ఠాకూర్ చంద్రసింగ్, నయాగరా, సుబ్రహ్మణ్యం పు 58.
60. తల్లి తనయులకి, ఉదయిని గంగినేని వెంకటేశ్వరరావు
61. సమధర్మం, వజ్రాయుధం సోమసుందర్ పు 7
62. " " " "

63. నాశీతం నయాగరా రాందాస్ పు 15.
64. " " " " 15.
65. మలయప్రభంజనం, వజ్రాయుధం, సోమసుందర్ పు 77
66. జీవచరిత్రలు, మహాప్రస్థానం, శ్రీశ్రీ పు 75.
67. ప్రజాశక్తి, నయాగరా సుబ్రహ్మణ్యం పు 64
68. " " " పు 65.
69. బానిసలదండయాత్ర, వజ్రాయుధం సోమసుందర్ పు 47.
70. నడిగడ్డ, అగ్నిధార, దాశరథి కవిత దాశరథి పు 108
71. తరువాత, నయాగరా, కుందుర్తి పు 55.
72. చైత్రరథం, పులిపంజా, పఠిపండా పు 109.

2

# ప్రతీక

1. ప్రతీక:- ప్రతీక వేలసంవత్సరాలుగా ఎన్నో అర్థాలు పొందుతూ కొన్ని తొలగించుకొంటూ నేటికి సజీవంగా దర్శనమిస్తుంది. మానవ జాతి అభివృద్ధి చెందుతూ విస్తృతవ్యవహారాలలో ఒకరి భావాలు ఒకరు అర్థం చేసుకోవాలనే ఆకాంక్ష మొదలైనప్పుడే భావవ్యక్తీకరణకోసం ఆసరాలు తీసుకోవడం జరిగింది. అందులో ప్రతీక ఒకటి. ప్రతీక వేదాల్లో మొదలై నేటి వరకూ కొనసాగుతూ పుష్టివంతమై మానవ జీవితంలో భాగాలైన ఆధ్యాత్మిక, సామాజిక, దార్శనిక సాంస్కృతిక క్షేత్రాలలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చివరకి అత్యంత ప్రాచుర్యాన్ని పొంది ఒక వాదంగా, ప్రతీకవాదంగా బలపడటం జరిగింది.

సంస్కృతంలో ఒకప్పుడు అంగం, అవయవం, విభాగం పర్యాప్తం, అనే అర్థంలో ఉండేవి. అవి కాలక్రమేణా వాడుకలోంచి తప్పుకొన్నాయి. ప్రతిరూపం, ప్రతిమగా, ఉపాసనతో సంబంధించినదిగా వాడుకలోకి వచ్చింది. ప్రతీక శబ్దానికి ఆధారాలు ప్రాచీనమైన ఋగ్వేదంలోనే ఉన్నాయి.

"యస్యానూనా పృథ్వీ ... పృథు ప్రతీక మధ్యే అర్చి"(1) దీనికి సాయన భాష్యంలో "తదాగ్ని పృథు విస్తీర్ణ ప్రతీక ప్రదీప్తా అస్యాయమ్" అని చెప్పాన్నాడు.

ఒక ప్రతిరూపం అనే అర్థంలోనే నేటికీ ప్రతీక ప్రయోగింపబడుతోంది. ప్రతీకను 'సింబల్' అనే ఆంగ్ల పదానికి సమానార్థం గా వాడుతున్నాం. 'సింబల్' అనే ఆంగ్లపదానికి గుర్తు, చిహ్నం, ముద్ర, అనే అర్థాలున్నాయి. శబ్దసాగర్ అనే గ్రంథంలో ప్రతీక శబ్దాన్ని "ప్రతీయతే
2/ అనేన ఇతి ప్రతీకః" అని వివరించారు. దీనివల్ల అర్థప్రతీతి జరుగుతుందో లేదా ఏదైనా వస్తువుతో సంబంధించిన అభివ్యక్తి కాని, భావానికి సంబంధించిన

అభివ్యక్తి కాని జరిగినప్పుడు "ప్రతీక అని అంటారు.

Symbol (సింబల్) అనే పదానికి మూలం గ్రీకు భాషకు చెందింది. గ్రీకు భాషలో "Symboloon" అనే పదానికి "To Throw" కలిపి వేయుట" అని అర్థం (2)

అనేక అర్థాలను తనలో నిలుపుకోవడం 'సింబల్' ప్రతీకత. దృశ్యాన్ని, అదృశ్యానికి, జ్ఞాత విషయాన్ని అజ్ఞాతానికి స్పష్టాన్ని అస్పష్టానికి ఘనీభూతం చేస్తూ ముందుకు కలిపిచేస్తూ వివరదార్థమైన మరియొక విషయాన్ని శాశ్వతం చేయడం ప్రతీకలా కనిపిస్తుంది.

శబ్ద వ్యుత్పత్తిని బట్టి " ప్రతి అనబడే ఉపసర్గ పూర్వంగా ఉన్న "ఇణ్ గతౌ" అనబడే ధాతువుకి స్వార్థంలో " కన్" ప్రత్యయంగా రాగా ప్రతీక అనే రూపం ఏర్పడుతుంది. 'ఇణ్' అనే ధాతువు గమనార్థంలో రూఢమైంది. మూలార్థం ముందుకు తీసుకు వెళ్ళేది, ప్రాప్తించేది, చేర్పగలిగేది.

'సింబల్' గ్రీకు ఆదిమరూపార్థం " కలిపివేయడం" "విసిరివేయడం". ప్రతీక మూలార్థానికి గ్రీకు ఆదిమ రూపార్థానికి సాదృశ్య సమన్వయం కన్పిస్తుంది.

మానసికాను భూతులకు అందుతూ కల్పనా జగత్తులో సంకేతాలుగా గోచరించే ఆవేశాలు అనుభవాలు భావోద్రేకాలు మొదలైన వాటిని ప్రతీకలనవచ్చును. (భావాత్మకం)

A Symbol is a visible audible sign or emblem

of some thought, emotion, or experience interpreting that can be grasped only by the mind and imagination by something which enters the field of observation."(3)

అప్రస్తుత వస్తువు ప్రాధాన్యాన్ని పొందిన ప్రస్తుత వస్తువే ప్రతీక. యాంత్రిక సాంకేతికత కన్నా భావంగా అనుభూతి తల్లిన్నా, శాశ్వత కన్నా సూక్ష్మత ప్రధానంగా వస్తువని ప్రతీయమానం చేసేది లేక వస్తుతత్వాన్ని వ్యక్తీకరించేదే ప్రతీక. మనసులోని ప్రతీయ వస్తువ అనుభూతిని సంకేత సంపదలుగా వ్యక్తం చేస్తాం. సహచర్య భావం ఆ అనుభూతిని స్మృతి ద్వారా జాగృతం చేస్తుంది.

"Symbol is the term given to a visible object representing to the mind the resemblence of something which is not shown but realized by association with it. This is conveyed by the ideas usually associated with the symbol. Thus the palm brand is the symbol of victory and anchor of hope."(4)

ఒక వస్తువ హేతుబద్ధత కారణంగా కాని సహచర్య సంబంధాలవల్ల కాని, మరొక వస్తువును స్ఫురింప చేసినపుడు లేక దృశ్యమాన విషయం వర్ణనా సామర్థ్యం చేత మరొక విషయాన్ని స్ఫురింప చేసినపుడు కాని ప్రతీక అనవచ్చును. (వస్తువు-విషయం)

A symbol, in broadest sense of the term, is any thing which signifies something else, in this sense all words are symbols. As commonly used for discussing literature, however symbol is applied only to a word are set of words that signifies an object are event which itself signifies something else, that is the word refer to something which suggests a range of reference beyond itself. ⑤

ప్రతీక సంబంధమైన ఉత్పత్తి పరిభాష వ్యాఖ్యలను బట్టి ప్రతీకను గురించి ఇలా అనుకోవచ్చు.

① ప్రతీక శబ్దానికి ఉన్న అర్థాన్ని అతిశయించిన భావాన్ని మనలో జాగృతం చేస్తుంది ② ప్రస్తుతార్థాన్ని బట్టి అప్రస్తుత వస్తువు ప్రతినిధిత్వాన్ని పొందిన ప్రస్తుత వస్తువు. ③ మొదట బహిరస్వరూపం మాత్రమే భాసించిన అంతరంగిక రూపం క్రమంగా అవగత మయ్యేలా చేస్తుంది. ④ భిన్నకాల సంస్కృతులను ప్రతిబింబింప చేస్తుంది.

2. <u>ప్రతీక స్వరూప స్వభావాలు:</u>— ప్రతీక మొదట నాదంగా ప్రవేశించింది. కాలక్రమేణ మానవ జాతికి చెందిన సమస్త అనుభవాలను చెప్పడానికి అనుగుణంగా రూపొందింది. ప్రతీక: చిహ్నం: గుర్తు: సంకేతం. ఇవన్నీ సమానార్థకాలయినప్పటికీ ప్రయోగంలో పరోక్ష వస్తుద్యోతనకు తోడ్పడేది ప్రతీక కాగా సామాన్యంగా స్థూలమైన నిర్దిష్ట వస్తువును ప్రతీగా స్వీకరించబడేది సంకేతం అనుకోవచ్చు. సంకేతానికి అర్థం

అర్థాలను చెప్పినట్లు ప్రతీకను చెప్పలేం.

"The difference seems to be that a sign is an exact reference to something definite and a symbol is an exact reference to something indefinite" (6)

ప్రతీక సంకేతం రెండూ సందర్భాన్ని బట్టి పరివర్తన చెందుతాయి. సంకేతమే విస్తరించి ప్రతీకగా పరివర్తన చెందవచ్చు. ఈ స్థితిలో సంకేతాన్ని ప్రతీకని స్పష్టంగా గుర్తించవచ్చు.

సంకేతానికి నిర్దిష్ట లక్షణం వుంటుంది. ప్రతీక విషయంలో చాలా కాలంగా ఒకే అర్థం వాడుకలో ఉంటే సాంప్రదాయక ప్రతీకగా మారిపోవచ్చు. ఒక ప్రతీక ఆ తర్వాత మరొకరి చేత వాడుకలో సందర్భాన్ని బట్టి కొత్త అర్థాన్ని పొందవచ్చు. ఆ భేదాలతోనే ఒకటి నిర్దిష్ట ప్రతీక రెండు సాహిత్య ప్రతీక అని పేర్కొనడం జరిగింది.

ఒకానొకప్పుడు స్థిరపడిన సంకేతం తన పరిధి దాటుకొని విస్తృతి పొంది సాహిత్య ప్రతీకగా పరివర్తనం చెందవచ్చు. ఉదా! ఎరుపురంగు అపాయాన్ని సూచించడానికి గుర్తు అది సాహిత్యంలో నిర్దిష్ట పరిధిని దాటుకొని సంఘర్షణా విప్లవాలకి ప్రతీకగా విస్తృత దశని పొందింది.

ఆకుపచ్చరంగు ముందుకు తీసుకుపోయేందుకు (ట్రాఫిక్) సంకేతం కాగా కాలక్రమేణా సఫలతకి సౌభాగ్యానికి, క్షేమానికి, సమృద్ధికి ప్రతీకగా విస్తృతి పొందింది.

సంకేతం, ప్రతీక ఉపయోగించే సందర్భాన్ని బట్టి.

వేరువేరు లక్షణాలుగా అవగతమవుతాయి. ప్రతీకలను ప్రత్యేకమైన సంకేతాలుగా భావించవచ్చు.

"Signs" may become symbols and symbols may so to speak, degenerate into signs otherwise the entire notion of symbolism become meaningless. We may assume then the symbol may be defined as a special kind of sign" (7)

సంకేతం ఒకదాని బదులు మరొకటి అనే ప్రతిపాదికమీద ఆధారపడి ఉంటుంది. ప్రతీకలు అలాగా ఒకదానికి బదులు మరొకటి ఉండవు. వస్తువులతో సంబంధం కలిగి ఉంటూ మరో విశిష్ట భావాన్ని స్ఫురింపజేస్తూ మనదృష్టి మీద పడుతుంది. వ్యక్తుల మనోరంగాలలో ఆలోచనని ఇనుమడింపజేస్తుంది. అందుకే సంకేతం = భావర్థం ఒకటి. కాని ప్రతీకలలో " The symbolic correspondance never one to one: But always multiplies and different persons perceive different meanings" (8)

"సింబాలిజంలో ఒక వస్తువు ఉంటుంది. దానిలోనే రెండవ వస్తువు ఉంటుంది కనిపించేది భౌతిక వస్తువు మామూలు కళ్ళకి కనిపించనిది రెండవ వస్తువు. అంటే ఒకే వస్తువు యొక్క భౌతిక తాత్విక రూపాలను కవి గ్రహిస్తాడు. ఒకటి చర్మ చక్షువులతో రెండవది జ్ఞాన చక్షువులతో" (9)

ప్రతీక ధ్వనిభూతమైన అనేక సంకేతాల సమాహారరూపం.

వివిధ వ్యక్తులు ప్రతీకను వివిధరీతులలో దర్శించే అవకాశం ఉంది.

సంకేతం ఒక చిత్రఫలకం లాంటిది. ప్రతీక ఆ చిత్రపటానికి వెనుకా ముందు మరెన్నో అనుభవాలందించే శక్తి కలిగి ఉంటుంది. క్రియాశీలత, చలనం ప్రతీకలో కనిపిస్తాయి. సంకేతంలో నిర్జీవత ఉంది. ప్రతీకలో చైతన్యస్ఫూర్తి ఉంది అనుభవాన్ని నింపుకొని సంకేతంగా ప్రయోగించాలే తప్ప సంకేతంలో స్వతఃసిద్ధమైన అనుభవం లేదు. ఏదైనా వస్తువులో విషయాన్ని ప్రభావితం చేసేది సంకేతం. సంకేతం మీద విశ్వాసముంది ఉంటుంది. సందర్భం కోసం సంకేతాలేర్పడతాయి. సంకేతాల వల్ల భాష, మాట, ధ్వని వీటి పని తగ్గుతుంది.

"Symbols are not proxy for their object but are vehicles for the conception of objects" (10)

అపాయమని అందరికీ తెలియజెప్పడం కష్టం. ఒక ఎరుపు సున్నా పెడతారు. అది తొందరగా అర్థం చేసుకోలేరనే ఒక పుర్రె బొమ్మ మీద (X) పెడతారు. సంకేతం నిర్దిష్టమైన విషయాన్ని తెలియజేసేది కాగా ప్రతీక నిర్దిష్టంగా చెప్పలేని భావాన్ని సూచనగా తెలియజేసే ప్రత్యేకత కల్గింది. ప్రతీకలో అర్థం అవగతమవ్వని ముందు రూపం ముందుకొస్తుంది. అనుభవాన్ని పుట్టే హేతువు పనిచేస్తుంది. రచయిత సాధారణంగా సమగ్రంగా వ్యక్తం చేయలేని లేదా గుప్తంగా ఉంచబడ్డ భావాన్ని పలికిస్తూనే అతీతమైన ప్రపంచంలో మరో రూపాన్ని అందుకోవడం ఇందులో ముఖ్యం. రచయిత భావం లేదా ఉద్దేశ్యం పరోక్షంగా అర్థవంతం విశిష్టం అయినా ఒక తత్వాత్మక రూపంలో అభివ్యక్తమై పాఠకుల మనస్సులను ఆకర్షించి ఆలోచింపజేసి ఒక గాఢముద్ర వేస్తుంది.

ప్రతీక నిర్వచనాతీతమైన అన్వేషణ ఈ కారణంగానే ప్రతీకల నిత్య నవ్యతలతో పాటు అస్పష్టతకు అవకాశం ఉంది ప్రతీక నిర్దేశించిన అర్థాన్ని, భావాన్ని, దాటుకొని ముందుకు పోతుంది.

అదృశ్యమైన వస్తువుకో, భావానికో దృశ్యరూప సంకేతమే ప్రతీక. మనస్సులో భావాలు తీరుగా వర్ణించటుండగా భావారూపాల పోలికలోనూ, సూచనలలోనూ, వ్యక్తీకరించడం ప్రతీక సాధనం. పాఠకుడికి ప్రకృతంలో పాటు మరో ప్రపంచం సృష్టించబడుతుంది. ప్రకృతి నిర్మాణంలో వాస్తవాన్ని వీడతుండగా మనం అతీతమైన భావ ప్రపంచంలో ప్రవేశపెట్టే లక్ష్యం ప్రతీకలో కనిపిస్తుంది. సాహచర్యం, సంబంధసూత్రత తరాలుగా వస్తున్న సాంప్రదాయ రీతులు, వస్తువ, భావాలలో సామ్యం ఆధారంగా మరో వస్తువును ప్రాతినిధ్యం వహించే ప్రతీకలో రెండు విషయాలున్నాయి.

1) అప్రస్తుత విషయాన్ని ప్రస్తుతంగా చెప్పడం
2) చెప్పదల్చుకున్న విషయాన్ని సుప్తంగా ఉంచడం.

ప్రాతినిధ్యం వహించడం, సంకేతించడం, ప్రతీక చేసే పని. దానికి ప్రతీక నాలుగు ఆధారాలు తీసుకుంది. (1) సంబంధం (2) సాహచర్యం (3) సంయోగ వస్తు ఉత్పన్న సామ్యం (4) రూఢి.

అలంకారాలు వివరించినట్లుగా ప్రతీకలు వివరించడం సాధ్యంకాదు. పాఠకుడే స్వయంగా అప్రతీకలను తన అనుభూతిలోకి తీసుకున్నపుడు వాటిలోని సౌందర్య సాక్షాత్కారం కలుగుతుంది." నిజమునకు ప్రతీక వాదమునకు చెందిన కవితల సౌందర్యమంతయు అప్రతీకల యందే నిక్షిప్తమై యుండును. వాన్ని విడదీసి పరిశీలించినచో తత్కావ్యగత సౌందర్యమంతయు

కుంటితమసను"(11)

"ప్రతీక కావ్యంలో వస్తుసమన్వయానికి ఉపయోగపడవచ్చు. కావ్యాస్వాదనా శైలభ్యానికి ఉపయోగపడవచ్చు. వాస్తవం నుండి తప్పుకోవడానికి మార్గం కావచ్చు. సుప్తమైన స్మృతిని శాశ్వతం చేయడానికి హేతువు కావచ్చు. అలంకారంగా శోభించవచ్చు"(12)

"ఏయెటువంటి సందేశానికైనా నిరాకారాయాన్ని అందిస్తూ ద్వారాలు తెరిచే తాళం చెవిలాంటిది ప్రతీక. మన ఆలోచనాశక్తి విశ్రమించే అత్యద్భుత స్థానం ప్రతీక. విజ్ఞానం కళలు, మానవీయశాస్త్రాలు, మతం అన్నీ ప్రతీకాత్మకతను ఆశ్రయించినవే."(13)A

3. <u>ప్రతీక వర్గీకరణ</u>:— కవి ప్రకృతిలో, సమాజంలో, నిత్య జీవితంలో ఎన్నో సత్యాలు దర్శిస్తూ ఉంటాడు. తన మనోభావాలు మాటగా కన్న సూచనగా పాఠకుడికి అందించే ప్రయత్నంలో లోకానుభూతులను అర్థవంతంగా ఆకర్షణీయంగా వివరించడానికి ప్రతీకను మాధ్యమంగా ఉపయోగిస్తాడు. తనకు తెలిసిన అతీత భావాలే పాఠకులలోను కలిగి తాదాత్మ్యాన్ని పొందాలని అతని భావం. సూక్ష్మదృష్టితో చూస్తే ప్రతీకలలో కొన్ని తేడాలు గమనించగలం. 1) కళాప్రతీకలు:— ఇవి సంగీతం, శిల్పం చిత్రకళకు సంబంధించినవి. ఇవి శాశ్వతిని కలిగించి తప్పుకొంటూ ఉంటాయి. సంగీతంలో కళ్యాణిరాగం ఆహ్లాదానికి, సావేరి రాగం విషాద వాతావరణం సూచించడానికి వాడిస్తారు. "ఢిల్లీలోని రిజర్వ్ బ్యాంక్ ఆవరణలో కుబేరుడి రూపంలోని శిల్పాన్ని ధనానికి ప్రతీకగా ఉపయోగించారు"

రంగుల సమన్వయంలో ఆధునిక చిత్రకళ వ్యక్తం చేస్తారు.

'శ్యామో భవతి శృంగారః సితో హాస్యః ప్రకీర్తితః
కపోత కరుణ శ్చైవ రక్తో రౌద్రః ప్రకీర్తిత
గౌరో వీరస్తు విజ్ఞేయః కృష్ణ శ్చైవ భయానకః
నీలవర్ణస్తు బీభత్స పీత శ్చైవాద్భుతః" 13(B)

(ఈ శ్లోకం ద్వారా దృశ్య శ్రవ్య సంబంధాన్ని తెలుసుకోవచ్చు)

2. సాహిత్య ప్రతీకలు:- సాహిత్య ప్రతీకల్లో రేఖ శైలీభేదం వ్యంజనాశిల్ప శోభితంగా అలంకారికంగా సౌందర్య పూరితంగా, సూచనప్రాయంగా వ్యక్తమవుతాయి. సాహిత్య ప్రతీకలలో అర్థం నిర్ధారణాత్మకమైనది, స్పష్టతతో ఆహ్లాదాన్ని కల్గిస్తుంది. ఇందులో సంగీతం, చిత్రలేఖనం, శిల్పం, అన్నీ కలిసి సమాహార కళగా రూపొందుతాయి. ఇదే సాహిత్య ప్రతీక యొక్క విలక్షణత.

③ శాస్త్రీయ ప్రతీకలు:- ఒకే అర్థాన్ని సూచిస్తూ జ్ఞానబోధకాలుగా మార్పులని సూచించేటట్టుగా ఉండేవి. ఈ శాస్త్రీయ ప్రతీకలలో అర్థం ① = ① అవుతుంది. శాస్త్రీయ ప్రతీకలు చిహ్నం, గుర్తు, సంకేతం వాటి అర్థాలకి దగ్గరలో ఉంటాయి. ÷ భాగాహారం, × గుణకారం, — తీసివేత ||, సమాంతరం + కలపడం O ఆక్సిజన్, N నైట్రోజన్

4. ఆధ్యాత్మికమైన ప్రతీకలు:- ఇవి ప్రపంచంలో ఏ జాతికైనా ఒకే భావస్ఫూర్తిని కల్గిస్తాయి. తెలుపు, స్వచ్ఛత – పవిత్రత. వెలుగు – జ్ఞానం. చీకటి – అజ్ఞానం సింహం – శూరత్వం, ధీరత్వం

5. జనగత ప్రతీకలు:- భిన్న దేశాలలో ప్రకృతి సంస్కృతి సాంప్రదాయం ఇతిహాస సంఘటనలు సామాజిక ఉద్యమాలు వీటి ఆధారంగా ఏర్పడ్డవి.

జీవనగత భావ్యత ప్రతీకల ప్రయోగంలో వ్యక్తమవుతుంది. గంగాజలం మానస సరోవరం, కైలాసం లాంటి ప్రతీకలు భావనామయాలై ఆధ్యాత్మిక భారతీయులకే పరిమితం. క్రిస్టియన్స్ క్రాస్-పవిత్రతకి నెమలి - అమరత్వానికి దీపం - ఆధ్యాత్మానికి ప్రతీకరిస్తారు. సంబంధం లేని ప్రతీకా ప్రయోగం అన్వయానికి అందక జటిలమైపోతుంది. విదేశీ ప్రతీకలు అంధానుకరణగా ప్రయోగించినప్పుడు జాగృతి కలిగించలేక అస్పష్టతకు ఆకరాలవుతాయి. జీవనగతమైన ప్రతీకలు వ్యాప్తి చెంది విశ్వజనీనమయ్యే అవకాశం ఉంది. షైలాక్ పిసినారితనానికి ప్రతీక 'merchant of venice' ఇంగ్లీషు కథ అయినప్పటికి ఎన్నో దేశాల ప్రజలలో అతని పిసినారి తనం చెరగని ముద్ర వేసింది.

నయాగరా:- ఎక్కడో అమెరికా కెనడా సరిహద్దులలో ఉన్న జలపాతాన్ని ఉత్సాహానికి ప్రతీకగా వాడుతూ ఉంటారు.

తాజ్‌మహల్:- ప్రేమకు ప్రతీకగా అన్ని దేశాలలోను తాజ్‌మహల్ గుర్తింపు వచ్చింది

6. ఆధ్యాత్మిక ప్రతీకలు:- మార్మికతను ఈ ప్రతీకలు వ్యక్తీకరిస్తాయి. అజ్ఞాతం అగోచరం అప్రమేయం అయిన విషయాన్ని వ్యక్తీకరించడానికి కవి ప్రతీకలు తప్ప మార్గం లేక సంకేత మూలకమైన ప్రతీకలు ప్రయోగిస్తాడు ఉదా:- ఋగ్వేదంలో ప్రతీకలు.

7. ఆలోచనాత్మక ప్రతీకలు:- ఆలోచనలను జాగృతం చేస్తాయి. ఉదాత్తమైనవి. భావాత్మక ప్రతీకలకి ఆలోచనాత్మక ప్రతీకలకి తేడా గుర్తించడం కష్టం. ఇవి బుద్ధి చేత ఆలోచింపచేస్తూ భావం కన్న ఆలోచనను అధికంగా జాగృతం చేస్తాయి. ఉదా:- రుధిరజ్యోతిలో అగ్నిపరక - దళితుడు.

8. యుగగత ప్రతీకలు:- యుగచైతన్యాన్ని ఆధారం చేసుకొన్నవి. అభ్యుదయ కవులు శివుణ్ణి విప్లవ వీరుడిగా ప్రతీకరించారు. అర్జునుడు మహావీరుడే గాని కారణాంతరాలవల్ల మబ్బులున్న చంద్రుడిలా ఉండిపోవలసి వచ్చింది. సమయం వచ్చినపుడు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తాడు. ఈ ఉత్తేజాన్ని అభ్యుదయకవులు ప్రబోధించారు.

9. వ్యక్తిగత ప్రతీకలు:- రచయిత తన జీవితంలో దర్శించిన సత్యాలు ప్రతీకల్ని ప్రయోగిస్తారు. స్వతంత్ర ఆలోచనలు వ్యక్తిత్వాన్ని బట్టి ఉపయోగించే ప్రతీకలు వ్యక్తిగతమైనవి. ఇవి రచయిత ఆలోచనాశక్తిని, అతని విస్తృత జ్ఞాన పరిధిని తెలుపుతాయి. ఇవి మొదట స్పష్టంగా అవగాహన కాకపోవచ్చు. కవి అభిరుచి, యుగవిశేషాల ప్రభావం ఈ ప్రతీకల్లో వ్యక్తమౌతాయి. ఇవి అంతగా సహజమైనవి కావు. అధికంగా మార్మికతను ఉద్దేశిస్తున్నప్పుడు ఇలాంటి ప్రతీకల సృష్టి జరుగుతుంది. ఉదా:- కైటస్ వృక్షానికి, గది సమాజానికి ప్రతీకలుగా ప్రయోగించాడు.

10. వస్తుగత ప్రతీకలు:- వస్తువ్యాపార్యలెంచుకొని ప్రతీకరిస్తారు. ఇందులో ప్రకృతికి సంబంధించినవి, జంతువులు, వృక్షాలు, నదులు, ఉత్సవాల్ని మొదలైన వన్నీ చేరుతాయి.

భావాత్మకప్రతీకలు:- వైదికభావం, పురాణభావం, సంప్రదాయం శాస్త్రీయ భావం భాగంగా ఉంటాయి.

యుగగత పరిస్థితులు సామాజిక వాతావరణం, సమాజ చైతన్యం, ఐతిహాసిక సంఘటనలు తది వ్యక్తిగత అభిరుచి ప్రతీకలలోని

ప్రభావాన్ని కలిగి ఉంటాయి. శక్తివంతమైన ప్రతీకలు సాహితీ శాఖలలో జీవిస్తూ దుర్బలమైనవి కనుమరుగవుతాయి.

W.M. Urban ప్రతీకలను మూడు విధాలుగా విభజించారు [15]

① Extrinsic or Arbitrary Symbols

సాంప్రదాయ ప్రతీకలు, యాదృచ్ఛిక ప్రతీకలు

2. Intrinsic or descriptive Symbols

వాస్తవిక, వర్ణనాత్మక ప్రతీకలు

3. Insightsymbols:-

అంతర్వీక్షిత ప్రతీకలు.

① సాంప్రదాయ ప్రతీకలు - యాదృచ్ఛిక ప్రతీకలు సరళం సుబోధం. ఇందులో కళ, విజ్ఞానాలకి చెందినవి ఉంటాయి. ఇటువంటి ప్రతీకలు కేవలం తమ సాహచర్యం కారణంగా గుర్తింపబడుతూ ఉంటాయి. లౌకిక వైదిక ప్రతీకలు ఇందులో చేరుతాయి. సంకేతానికి దగ్గరగా ఉండే ఈ ప్రతీకలలో అర్థం యొక్క భావం అవగతమవుతుండాకే మూలవస్తువుతో చేరుస్తుంది. విష్ణువు అనగానే పాలసముద్రం లక్ష్మీ శేషతల్పం గుర్తుకువస్తారు. ఈ ప్రతీకలకి ఎక్కువగా ఆలోచన చేయనక్కరలేదు.

2. వాస్తవిక, వర్ణనాత్మక ప్రతీకలు:- సంపర్క మాత్రంగా కాకుండా [illegible] ఆంతరంగిక సంబంధాన్ని కూడా ఈ ప్రతీకలు వ్యక్తం చేస్తాయి. సింహం - ధీరత్వానికి - దర్పానికి - శౌర్యానికి ప్రతీక. సింహం అనగానే భయంకర భావాన్ని మాత్రమే కాక శూరత్వం లాంటి గుణాన్ని కూడా అందుకుంటున్నాము.

"సింహం తిరగబడింది మన్యం కొండలలో" కేవలం భౌతిక సంఘర్షణ మాత్రమే కాకుండా ఆంతరంగిక ఘర్షణ సంబంధాన్ని కూడా తీసుకోవాలి. నైతిక సుధాన్ని కూడా ఈ ప్రతీకలు వ్యక్తం చేయగలిగినటువంటి శక్తివంతమైనవి.

3. అంతర్వృత్తిక ప్రతీకలు:- రూఢి సహచర్యా భావాలన్నీ ఆంతరంగిక సంబంధాలని వ్యక్తం చేస్తాయి. కవిత్వంలో, మతంలో ఇటువంటి ప్రతీకల ప్రయోగం ఎక్కువ కనిపిస్తుంది. ఉదా:: నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొకటి ఆహుతిచ్చాను. సమిధ - త్యాగ శక్తికి ప్రతీక.

విట్స్ ప్రతీకల్ని భేదాన్ని ఇలా పేర్కొన్నాడు.

1) ధ్వని ప్రతీక (2) ఆలోచనాత్మక ప్రతీక (16).

1) ధ్వని ప్రతీక:- ధ్వని ప్రతీకలలోనే అంతర్గత భావాత్మక ప్రతీకలు వచ్చి చేరుతాయి. రూపం రంగు, ధ్వని, రూఢి ఆధారంగా గాని సహచర్యం కారణంగా గాని అనుభూతుల్ని ధ్వనింపజేస్తాయి: అంతర్గతంలో నిబిడీకృతమైన సూక్ష్మశక్తిని జాగృతం చేస్తాయి. వీటికి ఆంతరంగిక భావాలకి చాలా దగ్గర సంబంధముంది. రూపం రంగు ధ్వని సమన్వయ మేళన జరిగినప్పుడు ఏకాత్మకత సాధింపబడి ఆంతరంగిక అనుభూతుల్ని వెలికితెస్తాయి. కవిత్వంలోనైనా చిత్రకళలోనైనా కనిపించే దాని వెనుక ఏదో ఒక అంతర్గత భావం ఉండి తీరుతుంది.

2) ఆలోచనాత్మక ప్రతీకలు:- భావాలకి బదులు ఆలోచనలని ఎక్కువగా జాగృతం చేస్తాయి. ముఖ్యంగా కవిత్వంలో (సాహిత్యం) చిత్రకళలో ఇటువంటి ప్రతీకలు ప్రయోగించినప్పుడు ప్రతీక విస్తృత పరిధిలో కనిపిస్తుంది.

ప్రతీకలని (1) వస్తుప్రతీక (2) భావప్రతీక అంటూ తాతిరెడ్డి ప్రభాకరరెడ్డి గారు విభజించారు (17)

ప్రతీకను ఈ విధంగా కూడా విభజించుకోవచ్చు



వైదిక కాలంలో ప్రతీకల మీద ఆధ్యాత్మిక ప్రభావం ఉంది. ఋషులు ప్రయోగించిన ప్రతీకలు అశ్వం, అగ్ని, జలం, వృక్షం ఈ విధంగా ఉంటాయి. సంస్కృత సాహిత్యంలోనూ ఇదే ప్రవృత్తి కనిపిస్తుంది. శృంగార సాహిత్యంలో పలు ప్రతీకల సృష్టి జరిగింది చంద్రుడు, చకోరం, వసంతం చారిత్రక సంఘటనలాధారంగా లక్ష్మి, అనార్కలి, ఋతువుల కింద వాళ్ళి గడ్డ మొ॥వి వచ్చాయి. భావకవిత్వంలో ఉష, సంధ్య, వసంతం, శలభం, పగడం మొ॥ ప్రతీకల ప్రయోగం జరిగింది. అభ్యుదయ కవిత్వంలో అరుణోదయం కొత్త సృష్టి తాడులు, జలపాతం, తూర్పుదిక్కు మొదలైనవి ప్రయోగించారు. విప్లవ కవిత్వంలో సూర్యుడు, నెలబాలుడు, అడవి బెల్లు, తుపాకి రవ్వలు మొ॥వి ప్రయోగించారు.

4 ప్రతీకలు ఎలా ఏర్పడతాయి?— మానవుని మనస్సులో కలిగిన తరతమైన ప్రవృత్తులన్నీ సామాన్య సంఘటనలరూపంలో గ్రహించబడతాయి. ఆప్రవృత్తి స్వరూపమే అనుభవం. ఆలోచనను అనుభవాన్ని ఆసరగా తీసుకొని ప్రతీక సృజన జరుగుతుంది. ఈ ఆలోచనే ఆదిమ మానవుని అంధవిశ్వాసాలలో తాంత్రిక మార్గంలో మనం గమనించవచ్చు. ఈ ఆలోచనే పవిత్రీకరణవైపు దారితీసింది. మనోవైజ్ఞానిక శాస్త్రం ప్రతీక భాష సామూహిక చేతనా ఫలితమే అంటుంది. సామూహిక చేతన ప్రతీక అంధవిశ్వాసాలలో, పండుగల్లో, వేడుకల్లో, తాంత్రిక మార్గాలలో కనిపిస్తుంది తాంత్రిక మార్గమే అసలు అంధవిశ్వాసాలకు ప్రతీక.

ప్రతీక కేవలం కల్పనని ఆశ్రయించుకొని లేదు.

ప్రతీకమైనది అనుభవంలో కూడిన చిత్రామాత్రన సంయోగాభ్యాసదయ కొని ఉంది. ఆదిమమానవుని జిజ్ఞాసలో కూడిన వికాసంలో ఆశ్చర్య భావన సందేహాలు భయప్రవృత్తులు (భక్తి) కలగా, అన్నీ కలగా పులకమై మిశ్రమ అభివ్యక్తి జరిగింది. ప్రకృతిశక్తుల వ్యాపారాలకు మానవీయాకారాన్ని ప్రదానం చేశారు. అసలు మానవుని ఆశ్చర్య భావం ప్రకృతి సంఘటనలు, భౌతిక జగత్తులోని అనేక విచిత్రసత్యులకి ఒక అన్వేషణాభావం సూత్రప్రాయంగా కలిగిస్తుంది. అదే అనేక వేల దేవతల క్రమవికాసానికి ఆధారం. అంధవిశ్వాసాల్లాంటివి అంతరాళంలో సమాన స్థాయిలోనైనప్పటికీ అవ్యక్త చేతనలో రూపం మార్పుకాని చైతన్యాన్ని పొందుతాయి. కవిత ను పుట్టించే ప్రతి చేతనకు ప్రత్యేకంగా స్పందన చూపుతాడు. సూక్ష్మరూపంలో చూస్తే వైదిక పౌరాణిక ప్రతీకలలో విస్తృత పరిధిలో అవగతమవుతుంది.

మానసిక వికాస దృష్టిలో చూస్తే మానవుని స్థితి భావమూలకమైంది. ఫ్రేజర్ " గోల్డెన్ బౌ " లో మానవ ప్రవృత్తులు ఆలోచనలు విశ్లేషించాడు. ప్రతీక స్వభావము అతి స్పష్టంగా సంకేతించాడు (18)

ఈ ఆదిమ మానవుని భావనలనే వైట్‌హెడ్ "అంధవిశ్వాసాలంటాడు". (19)

" Religion is a gradual envisagement of essential pattern of human life and to their insight almost any object act are event may contribute. There is no ingredient in ritual that may not also be found out side it" (20)

ఛాందోగ్యోపనిషత్తులో (21) తామరాకు విషయవాంఛలకు దూరమైన జ్ఞాన దృష్టిగల జీవాత్మలుగా సంకేతించబడింది. తామరాకు చుట్టూ ఉండే నీరు తాకక మామూలుగా కూడింది. నీటిలో ఉంటూనే నీరు తన మీద పడినా తామరాకును తాకలేదు. జ్ఞాన దృష్టి కలిగియున్న వ్యక్తి విషయవాంఛల తాకిడికి లొంగకుండా బంధితుడు కాకుండా ఉంటాడు. జ్ఞానసిద్ధి కలిగితే విషయవాంఛలు చుట్టూ ఆవరించి ఉన్నా అతన్ని బంధించలేవు. ఈ విధంగా కళ్ళకు కనిపించే అందమైన పరికరాలుగా తామరాకుకున్న ఒక విశిష్టలక్షణాన్ని హిందూమత ఆధ్యాత్మిక తత్త్వానికి ముడి వేయడం మనకు తెలిసింది. అర్థం విస్తృతమైనపుడు తను అనుకున్నది దృఢంగా చెప్పలేకున్నప్పుడు ప్రతీకలే ఆధారమవుతాయి.

Symbols are essentially objective forms. They may be originally the spontaneous creation of individuals going through specific subjective experiences. But they attain an objective existence when they are accepted by others. In the course of social interaction, what was subjective and individual now becomes objective and collective. They develop a reality of their own, becomes obligatory and begins to exercise constraint on the individual (22)

ఒకే వస్తువు దర్శించే వ్యక్తి ఆలోచనా వైఖరిని బట్టి

అందుకాక భావంలో కూర్పు వస్తుంది. మృచ్ఛకటికంలో పుష్పకరండక జీర్ణోద్యానం సొగసు వర్ణితుడైన చారుదత్తుడిలా ఈ విధంగా వర్ణించింది.

"పువ్వులను బన్నములు కుప్పబోసి యిచట
నగరికాటులు తూరుచున్నారు చూడు
తిరుగుచున్నారు కానన బంభర పురుషులు
విలసె నారామమిది పణ్యవీధి యట్లు" (23)

శకారుడు రాజ్యాధికారమంతా తన జీవనకే అహంకార ప్రవృత్తి కలవాడు. విటుడు సహజంగా సత్పురుషుడైనా విధిలేక జీవిక కోసం శకారుణ్ణి ఆశ్రయించాడు. నిరంకుశాధికారం మారకపోగానే విశ్వాసంతో ఎదురు చూస్తున్నాడు. అందుకే ఆడే ఉద్యానవనం విటుడికి ఆశాభావాన్ని కలుగజేస్తూ "దుఃఖవతులకే నియు దుఃఖమిజని
సౌఖ్యములనాసంగ జాలు వృత్తములకలిమి
గుణముల మనంబు బొలతి నగుప్రమగుచు
క్రొత్త రాచరికంబున గూర్చు మదికి" (24) కొత్త రాచరికములా ఆస్థానాన్ని కల్పించింది. కవి దార్శనికతను బట్టి ఒకే ప్రతీక సందర్భాను గుణంగా అర్థవైవిధ్యాన్ని పొందుతుంది.

(శ్రీ)(శ్రీ) "నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొకటి ఆహుతిచ్చాను" (25)
ఇక్కడ 'నేను' శ్రామికశక్తికి ప్రతీక.

"నీ కంకణ నిక్వాణంలో నా జీవన నిర్వాణంలో" (26)

నేను కవికి నీవు కవిత్వానికి ప్రతీకలు. నేను శ్రామికశక్తికి నీవు పెట్టుబడి

దానికి ప్రతీకలు. "నిదుకు పిలిపై | నేనొంటరినై" (27) అప్పుడు నేను ఒంటరి నిరుద్యోగికి ప్రతీక. "భూతాన్ని యజ్ఞోపవీతాన్ని వైప్లవ్య గీతాన్ని నేను" (28) అప్పుడు "నేను" కావ్యస్రష్ట కవికి ప్రతీక. ఇలా ఒకే కవి "నేను" భిన్న విధాల దర్శించడం జరిగింది. రచయితలా ఉండే ఆలోచనలు తాత్విక సిద్ధాంతాలు సంఘర్షణలనుంచే ప్రతీకలు జనిస్తాయి. అందుకే రచయిత ఉపయోగించే ప్రతీకలను బట్టి అతని ఆలోచనా ప్రక్రియ, జ్ఞాన సంపద, పరిజ్ఞానం, విశాల దృక్పథం గుర్తించవచ్చు.

"భాషంటే తెలియని రోజుల్లో మానవుడు తన జీవితం సుగమం చేసుకోవడానికి కొన్ని మూగ సంజ్ఞలు ఉపయోగించి అవసరం తీర్చుకున్నాడు. అవి అవ్యక్తమైన ఆనందాన్ని కల్గించేవి. కాలక్రమాన ప్రగతి సంజ్ఞలుగా మిగిలిపోక మధ్య స్థిరత్వాన్ని పొందాయి. సమాజాభివృద్ధికి సంజ్ఞలు బాగా కొద్దిపడి భాషకు మూలాధారాలయ్యాయి మానవులుపయోగించే సంకేతాలు అవ్యక్తమైన భాష పదుగు పీటల్లా కల్పితాలయ్యాయి. ఈ సంకేతాలే తరువాత కవిత్వంలోనూ స్థానం సంపాదించుకొని కవి యొక్క మనోభావాలకు వాహకాలుగా వెలసి ప్రతీక కవిత్వానికి జీవనాడులయ్యాయి" (29)

వర్ణించే వస్తువుని ముక్కలుగా చేయడం సాధ్యంకాదు. కాబట్టి తను చెప్పగలిగే విషయాన్ని ప్రతీకల ఆధారంగా అభివ్యక్తం చేస్తూ దగ్గరగా రావాలని రచయిత కృషి చేస్తాడు.

The use and purpose of Symbol is two fold :-

1) To set forth invisible or audible likeness what cannot be really or fully expressed to the physical eye or ear, or even clearly conceived by the limited faculties of the human mind. All language is in the last resort symbolic and religious language is an special degree for it endevour to present a mistery. ||

2) The image of symbol serves the purpose also of providing in material and suitable form a convenient object of reverence, to meet the religious needs of those minds through darkness and ignorance or unable to grasp the conception of an unseen formless diety." (30)

మనస్తత్వశాస్త్రంలో ప్రతీకత్వపు విధానం గురించి "యూంగ్" ఈ విధంగా ఆలోచించాడు. జీవితంలో సహజప్రవృత్తులకు కావలసిన శక్తిని లిబిడో (ప్రాణశక్తి) సమకూరుస్తుంది. తరువాత మిగిలిన లిబిడో అవ్యక్త చేతనలో చేరుతుంది. కొంతకాలం అక్కడ ఉండి మానసిక రూపాలకు ఉత్తేజం కల్గిస్తుంది. ఈ మానసిక రూపాలు లిబిడో ప్రవాహానికి ఎన్నో మారురూపాలని సమకూరుస్తుంది. ఇవే సంకేతాలు. అవి వ్యక్తి చేతనలో అనుభవాలనుంచి గ్రహించబడతాయి: లిబిడో శక్తి ఈ విధంగా సంకేతాలుగా రూపాంతరం చెంది సంస్కృతి రూపం దాలుస్తుంది. వ్యక్తి కర్మకాండ కథలు, గాథలు పుక్కిటి పురాణాలు జానపదగీతాలు నాటకాలు మొదలైనవి ఈ రూపాంతరీకరణ ఫలితంగానే ఏర్పడినవేనని యూంగ్ వివరించాడు (31)

"రచయిత తన అనుభూతిని వ్యక్తం చేస్తూ తనకు కలిగిన అనుభూతి పాఠకులకు కల్గించడానికి ప్రయత్నిస్తాడు. ఆ అనుభూతి కల్గించలేనపుడు అస్పష్టత ఏర్పడుతుంది" (32)

Symbolism seeks to express things in symbols by themselves have no meaning of their own in ordinary plane of understanding, more often than not symbolist poetry becomes a chart without a key, with the result that much of the modern poetry of the symbolist school is shrouded in obscurity, the meaning of which is anybody's guess (33)

ప్రతీకలలో ప్రధానమైన అంతస్సూత్రం అచేతన. మనం దేన్ని ప్రతీకగా ప్రయోగిస్తున్నామో దాన్ని అనుభూతికి ఆధారమైన అంశం. ఆ అనుభూతి గాఢతను బట్టి మనం ప్రయోగించే వస్తువులన్నీ (తీక విషయంలాగా... వగైరా) అచేతన స్థాయికి చేరుకొంటుంది. అప్పుడు ప్రతీకగా మనం ప్రయోగించే వస్తువు (తీక విషయం వగైరా) దాని భౌతిక స్థాయి కోల్పోయి అనుభూతికి అచేతనగా ఉంటూ ప్రతీకగా నిలుస్తుంది. ప్రతీకలు పూర్వ రూప సంబంధాన్ని గళ్ళీకరించుకొని సశక్తమైన అభివ్యంజన శక్తిని పొంది స్వతంత్రమవుతాయి. (34)

5. ప్రతీక ప్రత్యేకత ప్రయోజనం:- జీవన క్షేత్రంలో ప్రతీకలకు ప్రత్యేకత ఉపయోగం ఉన్నాయి. ప్రతీక ద్వారా భాష, సాహిత్యం, కళ, ధర్మం, దర్శనం నిత్యజీవితంలో తారసిల్లే అన్ని రంగాలు ప్రతీక ద్వారా వ్యక్తీకరించవచ్చు.

"Man lives in a symbolic universe. Language myth, art and religion are part of the universe. They are the varied threads which weave the symbolic net, the tangled web of human experience. All human progress in thought and experience refines upon and strenghthens this net" (35)

భాషాశాస్త్రజ్ఞులు భాష ఆదిమరూపం ప్రతీకతేనని అంటారు. మనం రాసే అక్షరాలన్నీ భావాలకి సంకేతాలు. అంటే ప్రపంచంలోని భాషలన్నీ కొన్ని కొన్ని ధ్వనులకు సంకేతాలు. ముఖ్యంగా చైనీయుల బొమ్మల భాష, ఇంగ్లీషులోని A.B.C.D లు వాని పుట్టు పూర్వోత్తరాలు గమనిస్తే మనకు ఈ విషయం స్పష్టమవుతుంది. (36)

ప్రతీక ప్రయోజనాలను ఈ క్రింది విధంగా అర్థం చేసుకోవచ్చు. (1) అధిక శబ్ద ప్రయోగ అవసరకత లేకుండా క్లుప్తత సాధించబడుతుంది. ఉదా:- నేనెత్తిన జెండా ఎరుపు| నా కావ్యరాశి ఎరుపు| నా స్వప్నస్వర్గం ఎరుపు (37)

తన రాజకీయ పక్షం కమ్యూనిస్టు పార్టీ అని తన కావ్యం విప్లవాన్ని ప్రబోధించేదని తన ఆశయం కమ్యూనిస్టు రాజ్యావతరణం అని ఎరుపు అనే రంగు ద్వారా కవి తన నిబద్ధతను తెలియజేస్తున్నాడు.

2. ప్రతీకల వల్ల విషయ వ్యాఖ్యానం జరుగుతుంది.

"ఎగిరి ఎగిరి, ఎగిరి పడుతున్నవి ఎవరెస్టులక్షల మేరువులు
అలిగి, అలిగి, అలిగి సముద్రాన్ కలుపుళ్లయి నాట్యం చేస్తున్నవి" (38)

ఎవరెస్టులక్షల మేరువులు ఉపన్యాసకమైన ధనస్వాములకి కలుపుళ్లయి నాట్యం చేసే సముద్రాలు చెమటోడ్చి కష్టించే శ్రామికులకి ప్రతీకలు. ప్రళయం ధనస్వాములకి. ధనస్వాములు శ్రామికుడిమీద ఆరంగబడుతున్నారని కోపం ప్రకటిస్తూ ఉంటారు. శ్రామికుడు ధనస్వామి మీద విప్లవిస్తూనే ఉంటాడు. ఈ రెండు వర్గాల మధ్య పోరాటం తప్పదు. ఇక్కడ రెండు ప్రతీకలు ప్రయోగించటం ఎంతో విషయం వ్యాఖ్యానించుకోవడానికి అవకాశం కలిగింది. 3. భావనిక్కరత:- ఎంతటి భావాన్ని చిన్న ప్రతీక ద్వారా వ్యక్తం చేయవచ్చు. "భర్తచేత నిరాదరణ చేయబడిన మాండవి
కోటమాలి శ్రద్ధ చూపని వాసంతిక" (39) మాండవి, వాసంతిక జీవంలా ఉండడానికి కారణం క్రైక వీదార్చు, ఆదరణ. కోటమాలి శ్రద్ధ చూపని వాసంతిక చిగురిస్తుందే కాని శోభకలిగించేలా పూలు పూయదు. అదే విధంగా భర్త నిరాదరణకి గురైన మాండవి వ్రతాలుగా నోములుగా కాలం వెళ్ళబుచ్చుతుంది. పూలు పూయడానికి కోటమాలి శ్రద్ధ ఎంత అవసరమో మాండవి శోభస్కరంగా కన్పించడానికి భర్త ఆదరణ అంత అవసరం. వాసంతిక ప్రతీక ద్వారా మాండవి మనో భావాలని ప్రతీకాత్మకంగా చెప్పారు. 4. సుప్త స్మృతిని జాగృతం చేస్తుంది.

"మన్ను విప్పిన రక్త పతాకం మన్యసత్తువి తెలిపింది
ప్రఖ్యాత పక్షిమానవులు పాడిన పాట కాకాసురుని కథ స్మృతికి తెచ్చింది
నన్ను నేను తెలుసుకున్నాను ఆగండి ఆగండి" (40)

గడ్డి పరక దళితులకి ప్రతీక. అవసరాలకు ఉపయోగించుకుంటారు గడ్డిపరకను. అలాగే దళితులను తగదా. అవసరం తీరగానే విదిలించుతుంటారు. గడ్డిపరకల్లాంటి దళితులకి పశ్చిమానిలము వర్గ చైతన్య స్ఫూర్తిని కలిగించింది. దళితులు (పీడితులు) పడమటి దిశాల్లో విప్లవించి సర్వజన స్వాతంత్ర్యం పొందారని పశ్చిమగాలి సమాచారం తెస్తుంది. పశ్చిమానిలం పాడిన పాటలో కాకాసురుణ్ని ఒక గడ్డిపోచే గదా హత మార్చిందని ఒక సుప్తమైన భావం జాగృతిలోకి వస్తుంది. కేవలం మంత్ర శక్తి చేత గడ్డి పరకే రాముడి చేతినుంచి మహాయుధమై కాకాసురుణ్ని హతమార్చింది. పీడకులని హతమార్చగలిగే శక్తి గలిగింది గడ్డి పరక (దళితుడు) పశ్చిమానిలం పాట వర్గ చైతన్య స్ఫూర్తిలో నిండి మంత్రశక్తి కలిగి ఉన్నట్టుది. అది తెలుసుకున్న దళితుడు తనను తాను తెలుసుకున్న వాడై అణచివేతను సహించక తనలో కలిగిన జాగృతితో సర్వమానవ సమానత్వానికి కృషి చేస్తాడు. 5. అలంకారంగా సాధన కల్గిస్తుంది.

> "చూడు ప్రేమరాణి ఆకాశంలో ఆమేఘాల సమూహాలు.... అవి
> పాడిన కావ్యాలలో వలె ప్రేమ సందేశాలు మోసుకు రావడం లేదు....
> నా బతుకు నెయ్యిలేని దాయిగా నీ తనే ఒక నాలుగు నూలుపోగుల జాలంలో
> అల్లిన దుకూలం. భార్యగా, నెచ్చెలిగా, ప్రేయసిగా, మాతృదేవతగా
> ఒకటేమిటి నా సర్వస్వంగా నా ముందున్న దూరాలు దాటటానికి
> నాకు కావలసిన బలాన్ని ఇస్తావు నీవు. మనమిద్దరము తలిసి
> మన ప్రజల అంతిమ సమరాన్ని గెలుస్తాము". (41)

కవి ప్రేయసి విప్లవ ప్రేయసి. విప్లవాన్ని ఆహ్వానిస్తూ శృంగారాభినివేశాన్ని పుష్పించిన కవి ప్రేయసి విప్లవమే. విప్లవానికెన్నుకున్న ప్రతీక అలంకారంగా సాధన కలిగించేదిగా వ్యక్తమవుతుంది

6. విషయాన్ని గోప్యంగా ఉంచుతూ మార్మికత సాధిస్తుంది.

'వలయం దెకడ జూచి నాండెడవ సీన్మాత్మజుల్ పుట్టితే
ఫలితంబై! వరశాఖలొప్పగ, ననల్పచ్ఛాయ సంధించుచున్
విలసచ్ఛాయను పాంథ ప్రతతికిన్ విశ్రాంతి గావింపగా
గల యీ భూజము వంటకట్టె యల్కై ఖండింపగా నీటికిన్" (42)

పాండవుల అజ్ఞాత వాసానికి విరటుడు ఆశ్రయమిచ్చాడు. ఆకులతో ఆశ్రయమిచ్చే వృక్షానికి ప్రతీక విరటుడు. కీచకుడు వెంటపడుతూ ఉంటే ద్రౌపది విరాటు కొలువులోకి వస్తుంది. భీముడు విరాటుని కొలువులో వంటవాడు. పరిస్థితి గ్రహించిన భీముడు రౌద్రంతో ఒక పెద్ద చెట్టును పెకలించబోతే ధర్మరాజు వద్దని వారిస్తాడు. స్పష్టంగా చెప్తే అజ్ఞాత వాస భంగమవుతుందని ఫలసంపన్నమైన అనేక మందికాశ్రయమిచ్చే వృక్షాన్ని వంటకట్టెలకు ఖండించవద్దంటాడు.

7. వస్తుసమన్వయానికి తోడ్పడుతుంది:- 'తథాస్తు' శ్రీనివాసులు (43) లోహాన్ని ప్రతీకలుగా తీసుకొని వర్ణాన్ని ప్రజ్ఞింప చేసారు. ఇనుము ధనిక వర్గం, రాగి మధ్యతరగతి తుత్తునాగం శ్రామిక వర్గానికి ప్రతీకలు. రాగి + తుత్తునాగం = అయస్కాంతంగా మారుతుంది మధ్యతరగతి + శ్రామిక వర్గం కలిస్తే ఇనుమునకి విజయం తథ్యం అనే సూచన. వివిధ వస్తువులతో సమన్వయం సాధించాడు

8. అనేకార్థ వ్యంజకత వల్ల దర్శించే దృష్టిని బట్టి ప్రతీకార్థం మారుతుంటుంది. 'అవతారం' ప్రయోగం (44). ఈ ఖండికకి వ్యాఖ్యాతలు భిన్న దృష్టితో ప్రతీకార్థాన్ని సూచించారు A. పాలకులమీద పాలితులు చేసిన తిరుగుబాటు (45)

B. హిరణ్యాక్షుడు పీడకుడు భూమి పీడిత పీడక సంహారానికి ఆదిసూకరం విజృంభణ. ఆదిసూకరం ప్రకాశక్తికి ప్రతీక (46)

C. "అవతారం రచించిన నాటి కవితా రంగ వాతావరణాన్ని" అవతారం గీతికలో సత్తించి అభ్యుదయ కవితావిర్భావం అంతా (శ్రీశ్రీ) ఈ గేయంలో సృష్టించి ఎడిచాడని" (47) ప్రశంసించారు.

D. "అవతారం గేయంలో సామ్యవాద విప్లవంలో మొదటి దశ తదుపరి. రెండవ దశ అల్లకల్లోలం. మూడవ దశ మార్పు సూచిస్తాయన్నారు (48)

E. ప్రతి దశలోను ప్రగతి వైపు పరిణామం కనిపిస్తుంది మొదటి దశ విప్లవ స్పృహ రెండవ దశ కార్యాచరణకు దిగడం మూడవ దశ కార్యాచరణ వేగం పెంచడం నాలుగవ దశలో యుద్ధ సన్నద్ధత ఐదవ దశలో యుద్ధ ప్రవేశం ఆరవదశలో యుద్ధం సూచించబడ్డాయి. ఈ యుద్ధంలో శ్రామిక శక్తులు విజయం పొందాయి. ఆ విజయానికి ప్రతీకే కొత్త సృష్టిని స్ఫురింపజేయడం (49)

6. <u>ప్రతీక ప్రాచుర్యకృత్యం</u>:— ప్రతీక ప్రయోగం ఋగ్వేదంలోనే ఉంది వేదార్థాలలో సంకేతార్థాలకి పారమార్థిక విపరీతార్థాలు కల్పించబడ్డాయి. వాటికి సరైన అర్థాలు చెప్పడానికి స్వామి దయానంద అరవిందులు కృషి చేసారు. వేదోపనిషత్తులలో ఉన్నది ప్రతీక కవిత్వమేనని అరవిందు లన్నారు. 'A symbol as I understood it is the form of the plane that represents a truth of another... But generally all forms are symbols. This to day of ours is a symbol of our real being and every thing is a symbol of some higher reality" (50)

ప్రతిబింబిత సంకేతార్థ విశ్లేషణ ఒక కొత్త దర్శనాన్ని కొత్త తాత్విక భావాల్ని మానవుడికి అందించేయి. ఋగ్వేదం నందు సర్వత్రా గోశబ్దరూపము ఉషస్సులకు సూర్యునికు సంబంధించి ఉంది. (51) సూర్యోషస్సులకు అత్యంత సన్నిహిత సంబంధం కలిగిన ఈ వైదిక గోవులు తేజస్సంకేతమే ... సాయణుడు అసంఖ్యాక సూక్తములకు గోశబ్దానికి ఆవులని అర్థం చెప్పినప్పటికి అనివార్యంగా కొన్ని ఘట్టములలో గోశబ్దానికి కిరణములని అర్థం చెప్పవలసి వచ్చింది. సాయణ వ్యాఖ్యానమేమైనప్పటికి ఋగ్వేదమందలి గోశబ్దము తేజము అనే వాస్తవార్థంలోనూ ఆవు అనే ప్రకృతార్థం లోనూ అర్థములిచ్చునట్లు వాడబడినదని యథాతథముగా ఋజువవుచున్నది. (52)

ఋగ్వేదంలో "ద్వా సుపర్ణా సయుజా సఖాయా | సమానం వృక్షం పరిషస్వజాతే

. . . . . . . . . . . . . .

మహిమానమితి వీతశోకః |" (53) రెండు పక్షుల్ని కింద కొమ్మమీది పక్షి జీవాత్మకు ప్రతీక సుఖ దుఃఖానుభూతులను పొందుతుంది కర్మఫలాన్ని అనుభవిస్తుంది. మీద కొమ్మమీద పక్షి సుఖదుఃఖాలు లేని నిర్వికారం పరమాత్మకు ప్రతీక. ఇద్దరూ ఒకే చెట్టు మీద కూర్చున్నా ఎంతో వ్యత్యాసం ఉంది. మార్మికమైన విషయాన్ని ప్రతీక ద్వారా సుబోధమయ్యేలా చేసాయి.

యజుర్వేదం పురుష సూక్తంలో పురుషశబ్దాన్ని ఈశ్వర ప్రతిరూపంగా చెప్తారు. పరమాత్మ సమస్త జీవులలో నిండి ఉన్నాడు కాబట్టి విరాట్రూపం కలిగిన వాడుగా ప్రతీకించారు. (54)

ఓంకారం గురించి కఠోపనిషత్తులో॥ బ్రహ్మము ఓంకార ప్రతీకమని ఎరుగవలయును (54A) అని తెలిపారు.

(శ్రీ) చక్రం జీవపరమాత్మల అద్వైత స్థితికి సంకేతం దశావతారాలకు కూడా కొన్ని వ్యాఖ్యలున్నాయి. సృష్టి యొక్క పరిణామ విధానానికిది సంకేతమని కొందరి ఊహ. మొదట జలచరం తర్వాత ఉభయ చరం తర్వాత ప్రధమిక జంతువ అయిన సగం మనిషి సగం జంతువ తరువాత వామనుడు (మానసికంగా ఎదగని మనిషి) అయిన రజోగుణం గల మూర్తి తరువాత సమగ్ర మానవుడైన రాముడే తరువాత నాగలి పట్టుకొని దున్ని (వ్యవసాయం చేత సాత్త్విక జీవనం చేసి) హలధరుడైన మానవుడు ఇలా వాటికి సంకేతాలు చెప్పబడ్డాయి. (55)

వాక్కులని వాటి స్థానంలో నిలుపుకొని జీవ విజ్ఞానంలో సమాధి సాధించి సృష్టికి మూలమైన సృష్టికర్తకు ప్రతీక ఓంకారం (56)

బృహదారణ్యకోపనిషత్తులో 'ద' అక్షరం దమన దాన, దయలకు ప్రతీకగా చెప్పబడింది (57). రామాయణంలో జీవుడు - సీత పరమాత్మ రాముడు దశేంద్రియాలకు (ప్రతీక రావణుడు. జీవుడు దశేంద్రియాల చే బంధింపబడతాడు. పరమాత్మ సాధారంగా చేసుకొని జీవుడు దశేంద్రియాల్ని జయించగల్గితే జీవాత్మ పరమాత్మను చేరుకోగల్గుతుంది. ఈ విధంగా చూస్తే రామాయణం కూడా ప్రతీకాత్మకం (58)

భాగవతంలో రుక్మిణీ కళ్యాణం జీవసంశ్లేష సాధనగా చెప్పబడింది (59). భగవద్గీత ఓమిత్యేకాక్షర (ఓం) పరబ్రహ్మలని వాచ్యములుగా చెప్తున్నప్పటికి అక్షరమే పరబ్రహ్మముగా ప్రతీకరింపబడినది (60)

ప్రతీకాత్మకత మన సంస్కృతిలో దేవాసురుల సంఘర్షణలో జ్ఞాపకంగా కల్పిస్తుంది. ఇంద్ర వృత్ర సంఘర్షణలో ఇంద్రుని సాత్విక ఇంద్రియ వృత్తులకి, అసురులు తామసిక ఇంద్రియవృత్తులకి ప్రతినిధులుగా తీసుకోబడినారు. బాహ్యజగత్తులో పగలు రాత్రి జననం-జీవనం సుఖం- ఆనందం- అమృతం చూస్తాం. రెండవ ప్రక్క క్షయం దుఃఖం వినాశం చూస్తాం. ఇవే సురాసుర తత్వాలు. బాహ్యంగా కనిపించే ఇంద్ర వృత్రుల సంఘర్షణలో అదృశ్య అంతర్జగత్తు యొక్క సంఘర్షణకి ప్రతీకాత్మక రూపం శాంతి, క్షమ, మైత్రి లాంటి ఉత్తమ గుణాలమీద క్రోధం, మోహం, లోభం లాంటి వినాశ గుణాలు విజయం సాధించాలని సంఘర్షిస్తాయి. ఈ ప్రవృత్తే మానవునిలో సురాసురులు - మన సంస్కృతిలో సురాసురుల సంఘర్షణా ఆధ్యాత్మిక రంగ రహస్యం ఈ విధంగా ఆలోచించవచ్చు.

"ప్రబంధాలలో ప్రతీకాత్మక ప్రవృత్తి కనిపిస్తుంది.

"రసదృష్టి లేని శాస్త్ర ఉత్పత్తికి, కావ్యానంద కళాసృష్టికి సహజంగా సాహితీ లోకంలో ఉండే సంఘర్షణను ప్రధాన సమస్యగా తీసుకొని సూరన ఒక వైపు వసునాథుణ్ణి. మరొక వైపు ఇందుణ్ణి ప్రబంధ ప్రతీకలుగా నిలిపాడు" (6)

ఆధునిక కవిత్వంలో ముత్యాలసరాల్లో ప్రతీక మోహకత్వంలో నిండింది. ఈ ఏకాంకికలో రెండు పాత్రలు భార్యాభర్తలు భార్య పాశ్చాత్య సాంప్రదాయాలకి బానిసలా కూరుకుపోయిన మూఢ విశ్వాసాలకి ప్రతీక భర్త ఆధునిక సంస్కరణ తత్వానికి ప్రతీక. ఈ రెండు తత్వాల మధ్య సాగిన సంఘర్షణ సంస్కరణ ద్వారానే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందన్న

ప్రబోధం, ఇవి బాల్యాభిరుల మధ్య సంభాషణా రూపాన మనోహరంగా వ్యక్తీకరించబడ్డాయి" (62)

భావకవిత్వంలో రాయప్రోలు 'చిలుక' అనే గేయంలో చిలుక జీవకవితా లతికి, తెలుగు సంస్కృత ప్రభావం సోకని శుద్ధాంధ్రమునకు ప్రతీక యనవచ్చును. "పాలమల వృక్షపు శైలపు పొరలు పాకలనాటు" ఒక చిలుక పుట్టినది. ఇంటి పెద్దల నీడ పిల్ల తెత్తెమ్మరలాన పెరిగినది. ఈ వృక్షవని బట్టి జీవకవిత ప్రకృతిలో పుట్టి ప్రకృతిలో పెరిగినదని రాయ ఉండుకున్నతీయుత మచ్చునకైనను కానరాదనియు సూచిత మవుచున్నది. ఆ చిలుక నేర్పినది "బంగారు పదములు బంగారు పలుకులు బ్రహ్మాండమై నట్టి భాషాలు కుదమట్టు పరియించిన" భల్లుడొకడు ఆ చిలుక నుడికారమాలించి మెచ్చి వలపన్నినాడు. చిలుక అందు చిక్కినది. ఆ కల్ల ఘోషలో అనిష్ట భాషలో పడి చిలుక ఉడికిపోయినది. మూగన్ను పెట్టినది. భారతాంధ్రమున భల్లు పడిపోయినాడు. ఇట్టి సమయమని చిలుక ఎగిరిపోయినది పెన్నిధి యొద్దన ప్రాతినది. (63)
భావకవిత్వంలో ప్రతీక మార్మికతలో తోడి సంబంధాన్ని కలిగిస్తుంది.

అభ్యుదయ కవిత్వంలో ప్రతీక ఉపయోగించబడిన తీరు
శ్రామికుడి స్వస్వరూప జ్ఞానం ఇక్కడ ప్రతిబింపబడింది. ప్రపంచాభ్యుదయం కోసం ఎన్నో త్యాగాలు చేసాడు శ్రామికుడు ఎంతో కృషిచేసాడు గతంలో. ఆ గతమంతా శ్రామికుడు నెమరవేసుకుంటున్నాడిప్పుడు.

"నేనుసైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చాను" నేను సైతం అనే నుడికారం మానవజాతి చరిత్రలో పేరుకూడా నోచుకోని ఒక సామాన్యుడికి ప్రాముఖ్యం కలిగిస్తుంది. ఇప్పుడతడు తిరగబడి తన ప్రాముఖ్యం స్థాపించవల-సిందిగా

ఘోషిస్తున్నాడు. అగ్నికి సమిధనాహుతివ్వడం ఆ అగ్ని ఆరిపోకుండా మండుతూండడానికి. ప్రపంచాగ్ని ఆరిపోతే ప్రపంచమే లేకుండా పోతుంది. అగ్ని లేనిదే మనిషి జీవనం నడవదు. పురాతన వైదిక సంస్కృతిలో యజ్ఞ వేదిక ముందు సమిధలను అగ్నికి ఆహుతిస్తుండేవారు. ఆ వేదకాలం నాటివాడే ఈ శ్రామికుడు. అప్పుడందరూ శ్రామికులే. సమిధ శ్రామికుడి శ్రమశక్తికి ప్రతీక. ఈ శ్రామిక శక్తి లేకపోతే ఈ ప్రపంచం ఆగిపోయి ఆరిపోయి ఉండేది. (64) .

విప్లవ కవిత్వంలో ప్రతీక అనుభవంలోంచి వస్తుంది

"రక్తంలో| నడుస్తున్నాను కష్టాను నారక్తపు నాలిక్కి పెట్రోలు పెట్రోలు ధర పెరిగింది| డీజిల్ ధర పెరిగింది| నారక్తం ధర ఏమో రాళ్లురాళ్లకి తగ్గబట్టి

ఇక్కడ శ్రమదోపిడీ చెప్పబడింది. రక్తం శ్రమశక్తికి ప్రతీకగా నిలబెట్టి శ్రామికుని శ్రమను తీసి విలువ పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలకు ఉండదని చెప్పి సమాజ జీవితాన్ని పడబోసాడు గద్దర్" (65)

జానపద సాహిత్యంలో ప్రతీక కథల్లో పాటల్లో సామెతల్లో మిళితమై ఉంటుంది. జానపద సాహిత్యానికి ఆయువుపట్టు లాంటి పురాగాథలలో ప్రతీకాత్మకత ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. జానపదుల పాటే". తుమ్మెద పదాలలో "కోయిలీకుల పువ్వు" తుమ్మెద పాటలోని కోయిలీకుల పువ్వు మానవునిలోని సహసారానికి ప్రతీక.

ఆదిమ మానవులు సంఘంగా జంతువులని వేటాడేవారు. ఒకొక్కరు గుంపు ఒకొక్క జంతువో చెట్టో గుర్తుగా ఉంచుకునేవారు. మొదట ఈ సంఘంగా వేటాడ్డమనేది, కాలక్రమంలో మారిపోయినా

టోటెమ్' సంకేతంగా స్వీకరింపబడుతూ ఒకరికి బాంధవ్యాలని ఒకరు సుస్థిర చేసేందుకు ఉపయోగపడ్తుంది. అదేలా బాంధవ్యాలకే పరిమితమైనా సామాజిక శాస్త్రాభివృద్ధికి తోడ్పడి మానసిక విభాగంలో కూడా చోటు చేసుకుంది. (66)

చనిపోయిన వారి ఆత్మలు వివిధ జంతు రూపాలు పొందుతూ పితృదేవతల రూపాలుగా వారి పవిత్ర శక్తికి ప్రాతినిధ్యం వహించడం తలపిస్తుంది. జంతువులనే కులచిహ్నాలుగా భావించి భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ఉండే ఆచారం వచ్చింది. ప్రాచీన మానవ మత పరిణామక్రమంలో జంతుపూజకి విధంగా స్థానం ఏర్పడింది. ఇటువంటి కులచిహ్నాలను పాశ్చాత్యులు "టోటెమ్" లని పిలిచారు (67)

మన దశావతార గాథల వెనుక ఉన్న జాతుల ఆదిమ మత్స్యరూపమైన టోటెమిక్ స్థితి దాగి ఉందని చెప్పవచ్చు. ఒకనాటి దూరపుభావాన్ని సూచించే విషయాలు ఎన్నో మనం నిత్యం పాటించే ఆచారాలలో మన సాహిత్యలక్షణాలలో జానపద గాథల్లో సంప్రదాయక సాహిత్యంలో కనిపిస్తుంటాయి (68) మన నిత్యం తీసుకునే మొక్క శుభానికి ప్రతీక.

ఆధునిక నవల్లో ప్రతీకల ప్రవేశం విశిష్టమైన పాత్రని నిర్వహిస్తుంది. వీలుగా చెప్పేదానికన్నా విశిష్టమైన అభివ్యక్తిపద్ధతిలో ఆవిష్కృతమవుతుంది. అయితే ప్రజనాత్మక లక్షణంలో భాగంగా పరోక్ష మైనప్పుడో వెలితీకపోతాడు (69)

వేయిపడగలు నవల తీసుకుంటే "వేయిపడగలు"

నాలుగు స్తంభాలమంటపం. ధర్మారావు, గడాచారి, గిరిక, హేరప్ప.
నాలుగుస్తంభాలు. ధర్మారావు - బుద్ధి తెలుగు గడాచారి వాక్కు/కవిత్వం
గిరిక - శరీరం మూర్తి హేరప్ప - క్రియాశీల ఈ నలుగురు ఒకే మాట
ఒకే బాటగా నడిస్తే ధర్మం నాలుగు పాదాలై విస్తరిల్లుతుంది. వీరు
విడిపోయిన ధర్మగ్లాని జరుగుతుంది. నాలుగు పాదాలు ఈ శాస్త్రాన్ని
ప్రతీకాత్మకంగా విస్తరించి చిత్రించింది (70) డా॥ సి. ఆనందారామం గారు
తపస్వి నవలగా వామన్, విక్రమ్ సౌందర్య పాత్రలు ప్రతీకాత్మకంగా
సృష్టించారు - మానవుడు సహజంగా అల్పజీవి అంటే వామనుడు. సౌందర్య
ప్రకృతి సౌందర్యానికి ప్రతీక. ఈ సౌందర్య విచిత్రంగా ప్రలోభ పెడుతూ
ప్రగాఢంగా మానవుణ్ణి ఆకర్షిస్తూ ఏ మాత్రం అతనికి అందకుండా
మానవుడు ఎంత అల్పుడో అతనికి సుస్పష్టం చేస్తుంటుంది. మానవుడు తన ధీరత్వంతో
దృఢ సంకల్పంతో సౌందర్యను వశం చేసుకోగలిగితే అతడు త్రివిక్రముడు
కాగలడు (విక్రమ్). వామనుడు (అల్పమానవుడు) సౌందర్యను నేరుగా
వశం చేసుకోలేకపోయినా కళ ద్వారా వశపర్చుకోగల్గుతాడు. (సుధ) (71)

సంకేతవాదం, కార్టూన్లు, చిత్రకళ,
పంచతంత్ర కథలు, జాతీయ గాథలు ఇవన్నీ చిత్రాల ద్వారా శిల్పా మాత్రంగా
ప్రతీకరిస్తున్నారు. మనం వాడే భాష మాట్లాడే భాష ధ్వని లిపిరూపాలన్నీ
సంకేతాలు. స్వరాల ధ్వనుల ద్వారా సంగీతం కరుణాది భావాలు
జాతీయ జెండా, యజ్ఞోపవీతం, ఉపాసనా మూర్తి, పండుగలు అన్నీ ప్రతీకా
మయాలే. భారతీయుల ప్రతీక ప్రయోగం పరిశీలించినట్లయితే వేదకాలంలో

ప్రతీక ఆధ్యాత్మికంగా, మార్మికంగా ప్రకృతికి సంబంధించిన ప్రతీకలుగా అభివ్యక్తమైంది. రామాయణ భారతాలలో ప్రతీకలు అంతర్దృష్టి కలిగి ఉన్నాయి. ప్రబంధ యుగంలో ప్రతీకలు కావ్యం రాజుల ఆస్థానానికి రచించబడ్డా కవితలలో కవితా కృష్ణని ప్రతీకాత్మకంగా తీర్చిదిద్దారనిపిస్తుంది. భావకవితా యుగంలో సమాజంలో వస్తున్న మార్పుని స్పష్టంగా చెప్పలేక ప్రతీకలు ప్రయోగించి మార్మికతను సాధించారు.

అభ్యుదయ కవులు ప్రయోగించిన ప్రతీక ఆలోచనాత్మకమైనది. బ్రిటిషి రాజ్యంలో ఉన్నారు. అన్ని రంగాలలో అప్పుడప్పుడే అడుగులు ముందుకు పడుతున్న సమయం. పశ్చిమ దేశాలలో కమ్యూనిస్టు రాజ్యం సర్వ శాఖాలు ఇవ్వగలగడం గమనిస్తున్నారు. ఈ కాలంలో దేశానికి స్వాతంత్ర్యం వస్తుంది. నవభారత దేశాన్ని నిర్మించుకోవడానికి పెరకమైన రాజ్యాంగం కావాల క్రమంగా రాజులు అప్పుడప్పుడే పరిశ్రమలు పెరుగుతూ వస్తున్నాయి. బ్రిటిషి పాలనాక పద్ధతులన్నీ అధికార దాహంలో నిండినవే. సామాన్యుడు నలిగిపోగూడదనే స్పృహ అనాటి చదువుతున్న వాళ్ళని వేధిస్తోంది. ప్రలోభపెడుతోంది. క్రమంగా క్రమశిక్షణ దోపిడీలో పరిశ్రమలు పెరిగిపోతున్నాయి. వీటిని ఎదుర్కొనే ఆలోచన కలిగించే ఆయుధాలే అభ్యుదయ కవులు చేపట్టారు.

"విప్లవ కవిత్వంలో ప్రతీక అనుభవంలోంచి వచ్చిందంటారు. ఆలోచనకన్నా అనుభవం ఆచరణకి దగ్గరవుతుంది. విప్లవ సాహిత్యంలో ప్రతీక వేదపురాణాలలోని మార్మిక ప్రతీక కాదు. భావకవుల ఆధ్యాత్మిక ప్రతీక కాదు. అభ్యుదయ ఆలోచనాత్మక ప్రతీక కాదు. (సిద్ధాంతంలోంచి

పుట్టింది కాదనే అర్థంలో) ఇది సగటు మానవుని అనుభవ ప్రతీక. ఈ అనుభవం కాల్పనిక అనుభవం కాదు. జీవితంలో వచ్చే అనుభవం. వేదునికం. భ్రాంతి దాయకం కాదు కేవలం వాస్తవికం. శ్రీమాశిలత లో పుట్టి కార్యానుష్ఠితలలో పరవశించే ధర్మం కలిగింది. (72)

అభ్యుదయ కవిత్వం నాటి సమాజంలో చైతన్యాన్ని తీసుకు రావలసిన అవసరం ఉంది. శ్రీశ్రీ లాంటి ఒక్క కవి చాలు వేలాది మంది పాఠకుల్లో చైతన్యం రగిలించడానికి. మధ్యతరగతి ప్రజల్లో చైతన్యం చాలా ప్రధానమైన పాత్ర వహిస్తుంది. చాలీచాలని ఆర్థిక వ్యవస్థ ఎలాగైనా మీద మెట్టుకి ఎక్కాలనే పోరాటాలు, లంచాలు, అవినీతి, ముందునుయ్యి వెనుక గొయ్యి లాంటి బతుకుని ఈడుస్తూ కాలం వెళ్ళబుచ్చే మధ్యతరగతిలో కారణాలు తెలుసుకోగలిగే చైతన్యమే ఉంటే సరైన వ్యవస్థకు మార్గాన్ని నిర్దేశించగలుగుతారు. ధనికుడికి ( అట్టడుగు వర్గానికి వారి వారి సమస్యలలో సమయమే ఉండదు. అందుకే శ్రీశ్రీ కవిత్వంలో ఒక్కడి ఆలోచన వేలమంది సమస్యల్ని పరిష్కరించగలిగేదిగా నిర్దేశించింది.

ఆలోచనా అభివ్యక్తి ఉండే శ్రీమాశిలత లాంటి వారిని విమర్శకులు నిరశిస్తున్నారు. శ్రీమాశిలత భౌతిక జగత్తుకు సంబంధించింది. భౌతిక జగత్తులోని ఉత్తముడు వ్యక్తిగతంగా తానుధన్యుడు. తననుసరించే కొందరిని తాత్కాలికంగా ప్రభావితం చేయవచ్చు. సారస్వత జగత్తులో కళాభివ్యక్తి కొన్నాది ప్రజానీకాన్ని అన్ని కాలాలలోను ప్రభావితం చేయగలదు.

కళా ప్రతిభకి క్రియాశీలత తోడైతే బంగారానికి తావి అబ్బినట్లవుతుంది

<u>పాశ్చాత్య నేపథ్యం</u>:- 'Symbolism - ప్రతీకవాదం - పర్నాసియనిజం'

19 వ శతాబ్దంలో ప్రస్ఫుటంగా వచ్చిన ఆధునిక భావాలకి కారణంగా సాహిత్యంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు ప్రారంభమయ్యాయి. రొమాంటిసిజం, దాదాయిజం, సర్రియలిజం, ఇమేజిజం, మొదలైన ఉద్యమాల లాగే సింబాలిజం వచ్చింది. ప్రకృతి వాస్తవిక వాదాలకి ప్రతిరూపంగా వచ్చిన ఈ ఉద్యమంలో లలిత కళలకి అగ్రస్థానం కలిగింది. ప్రతీక వాదం సౌందర్యాభివ్యక్తికి దోహదం చేసింది.

ప్రతీకతు ఫ్రెంచి ప్రముఖులు 'బాడ్లేర్' (1821-1867 మలార్మే (1842-1898) వెర్లైన్ (1844-1896) ప్రముఖ స్థానాన్ని తెల్పారు. లలిత కళలు సౌందర్యాభివ్యక్తి వీటికి ప్రాధాన్యత నిచ్చే ఈ నూతన కళతత్వానికి 1886 వ సంవత్సరంలో జీన్ మోరియాస్ ( Jean Moreas) సింబాలిజం అనే పదాన్ని సూచించాడు. అది అందరికీ ఆమోదమై ఆ పేరే స్థిరపడింది. జీన్ మోరియాస్ 1886 సెప్టెంబరు 18వ తేదీన "'Lifigro" Le XIXe Siecle" అనే వార్తా పత్రికలో ఒక వ్యాసంలో ప్రతీకవాద ప్రణాళిక ప్రకటించారు.

యూరప్ సాహిత్య భావధారను " పార్నాసియనిజం"[73] (parnassianism) బాగా ప్రభావితం చేసింది. <u>పార్నాసియనిజం</u> యదార్థవాదం వాస్తవికతను ఆశ్రయిస్తుంది. పార్నేసియన్ కవి వస్తువును యదార్థరూపంలో గ్రహిస్తాడు కాబట్టి మార్మికత తక్కువగా ఉంటుంది.

మాలార్మే కవిత్వంలో ఆనందప్రధానమైన వస్తువ నిమ్నతనం గురించి తెలుసుకోవాలంటాడు. మానసిక చేతనలో సంకేతించే చేదయినా సచేతనలో స్పందించాలి. ప్రతీక వాదులు కవిత సూచనప్రాయంగా సంకేతించాలి తప్ప హృదయాన్ని తెరిచి కవిత్వాన్ని పాఠకుడందించకూడదంటారు. ప్రతీక వాదుల్లో వాస్తవవాదులకన్నా ఆదర్శవాదులే ఎక్కువ. ప్రతీక వాదం ఇంగ్లాండు, జర్మనీ, రష్యా, పోలాండ్‌లను చాలా ప్రభావితం చేసింది. ఫ్రెంచిలో 'వెలారి' జర్మనీలో 'బాడ్లేర్', 'రిల్కే', 'స్టెఫాన్ జార్జ్' రష్యా అలెగ్జాండర్ బ్లాక్ ఐర్లాండ్ ఏట్స్ యుగవాణికి సాకార రూపం ప్రతీక ద్వారా ఇచ్చారు. మలార్మే ప్రతీకప్రయోగంలో మార్మికత+సౌందర్య భావన కలిసి ఉంటాయి. బాడ్లేర్ వెలారీలకు రంగు, ధ్వని, వాసన అన్నీ ప్రతీకాత్మకాలుగా కనిపించాయి: కవి నిజమైన ఆనందాన్ని వైయక్తిక ప్రతీక సృజనలోనే అనుభవిస్తాడని భావించారు. 'మలార్మే' ఆదర్శ ప్రతీకలకి 'వెలారీ' తాత్త్విక భావన ఇచ్చాడు. వెలారి, బ్లాక్, ఏట్స్ అకాల స్థితిగతుల్ని మనోవైజ్ఞానికంగా కూడా ఆలోచించారు. శాస్త్రాన్నిగాని కళనిగాని తిరస్కరించని సమన్వయ దృష్టి వెలారీలో కన్పిస్తుంది. మలార్మే సూక్ష్మ మానసిక జగత్తులగురించి ప్రతీకలు, బాహ్య స్థూలవాస్తవికతలగురించి ప్రతీకలు ఎన్నుకొని జనజీవనంలో సాపేక్షత (సంబంధం బాంధవ్యం) తెలుసుకోవాలనుకున్నారు. ఏట్స్ ఈ రెండిటి సమాహార రూపాన్ని స్వీకరించాడు 'టి.యస్.ఇలియట్' ఎజ్రా పౌండ్', 'రాబర్ట్ ఫ్రాస్ట్', యథార్థ ప్రతీకల వైపు మొగ్గు చూపించారు. ఇలియట్ ఆధునిక సంస్కృతిని రూపాంతరం

చేసాడు. మలార్మే మహాప్రతీకాత్మక శక్తి వైజ్ఞానిక వాస్తవికత అన్నాడు (Scientific Realism) ఫ్రెంచ్ ప్రతీక వాదులు జీవిత కాంత ఉదాసీనత చూపించారు. ఆదర్శలోకం ఇంద్రియానుభూతి, మార్మికరీతిని కుంటుపరుస్తుందని ఆదర్శలోకంలో ఇంద్రియ జగత్తుకు స్థానం లేకుండా పోతుందని భావించారు. పాల్ వెలారీ మొదలైనవారు కావ్యాత్మక క్రియ వ్యక్తిగతం కాకుండా సమాజ క్రియగా రూపొందాలంటూ ప్రతీక వాదాన్ని మరింత ముందుకు తీసుకెళ్లారు. వస్తు వివరణ కన్న వస్తు సూచనకే ప్రాధాన్యత ఇవ్వడం భావానుగుణంగా ప్రతీకలు ప్రయోగించడం బాడ్లేర్, వెర్లైన్ లలో కనిపించే సమాన ప్రవృత్తులు. వాస్తవికతను అధిగమిస్తూ ఆదర్శ ప్రపంచంలోకి ప్రవేశించడం బాడ్లేర్ కవితా స్వభావం. మలార్మే వాస్తవ ప్రపంచాన్నుంచి శుద్ధ కవి స్వప్నం సృష్టించుకోవాలని స్వప్నంలోనే అనంత ఆదర్శ ప్రపంచం దర్శనమిస్తుందని పేర్కొన్నాడు.

బాడ్లేర్ దృష్టిలో ప్రతీక దృశ్యాతీత సత్యం యొక్క అన్వేషణ. ఇతని దృష్టిలో కవి అన్వేషకుడు. సామాన్యుల దృష్టికి లక్ష్యం కానివి కనిపించనివి, కనిపించినా చెప్పలేనివి కవి దార్శనికతతో దర్శించి కళా నైపుణ్యంతో బహిర్గతం చేస్తాడు. దానికి ప్రతీకను ఆధారం చేసుకోవడం జరుగుతుంది.

మలార్మే దృష్టిలో కవిత్వం సమాచారాన్ని అందించేది కాదు. సూచనగా చెబుతూ విస్తృతీకరణ లేకుండా వాతావరణ సృష్టి జరగాలంటాడు.

"His theory put briefly, is that poetry should not inform, but suggest and evoke not name things but create atmosphere" (74)

దీని ద్వారా ప్రతీకవాద కవిత్వం ఆధునిక కవిత్వంలో స్థానం కల్పించుకుంది. ఐర్లాండుకు చెందిన ఏట్స్ దృష్టిలో ప్రతీకలో దృశ్యమానమయ్యే రూపం వెనుక ఒక విశ్వచేతన అస్తిత్వం ఉంది. మానవుడి లోని భావాత్మకం సత్య ప్రతిపాదనలో ఏకత్వమైనపుడు ప్రతీక తయారవుతుంది. ఏట్స్ సౌందర్య భావనే ప్రతీకలో కేంద్ర తత్వమని భావించాడు.

'క్యాసిమర్' ప్రతీకవాదం కొత్త పరికల్పనా వికాసానికి పాల్పడ్డాడు. ఐతే ఇతని దృష్టిలో మనస జగత్తులో ఏ బింబం ఉందో అదే బాహ్య చేతన యొక్క ప్రతీక. గుర్తు, భౌతిక అస్తిత్వంలోగా మానవుల మధ్య ఉండే భావార్థానికి గుర్తింపు కలిగి ఉంటుంది. ప్రతీక భౌతికం + అర్థం తెలుస్తూ, అనుభవం + అనుభూతుల సంగమం కావ్యంలో అనివార్యంగా వ్యక్తమవుతుంది. క్యాసియర్ దృష్టిలో కళ అంటే ప్రతీకాత్మక భాష. ప్రతీకలు సృజనానుభవంలో జన్మించి భౌతికరూపం + మానసికార్థం అనే రెండింటి సంపర్కంతో అభివ్యక్తమవుతాయి.

ప్రాక్పశ్చిమ కవితామర్శక దార్శనికుల దృక్పథాలు ప్రతీకకు సంబంధించినంతవరకు సమానమవుతున్నా విభేదాలే ఎక్కువ. వీరి దార్శనిక స్వభావాలే వేరు. భారతీయులు కొలుస్తున్న ఆత్మ చేతన యొక్క ఏకస్వరూపంతో చూస్తే, పాశ్చాత్యులు డార్విన్ జీవపరిణామ వాదాన్ని

ఆధారంగా చేసుకొని భౌతికవాద దృష్ట్యా ఆలోచించారు.

భారతీయుల ధర్మశాస్త్రాలన్నీ అతిపురాతనమైనవి. ప్రతీక విధానం వేదాలలోనే ఉంది. భారతీయుల ప్రతీక విధానం పురాతనమైనదే కాక తాత్త్వికమైనది కూడ అంతర్దృష్టి తత్త్వ దర్శనం ప్రాధాన్యత వహిస్తాయి. వీటి కలగలుపులోనే భారతీయ ధర్మశాస్త్రాలు, కావ్యాలలో ప్రతీకాత్మ్యం వ్యక్తమవుతాయి. డాంటే, షెల్లీ, హోమర్ మొదలైన కవులు జీవితం, జగత్తు, ఈశ్వరుడు వీటిని ప్రతీకల ద్వారా వ్యక్తం చేయడానికి ప్రయత్నించారు. ప్రతీకోద్యమం తీవ్రస్థాయికి చేరుకున్న తరువాత సర్వం ప్రతీకామయం కావాలనుకోవడం ప్రపంచపు ముసుగుల్లోంచి ప్రతీకను చూడాలనుకోవడం వైయక్తిక ప్రతీకలు వ్యక్తిగత భావాలు, ఆవేదనలు, చోటు చేసుకోవడం మనోవైజ్ఞానిక దృష్టి స్వప్న జగత్తుకు విశ్లేషణ ఇవ్వడం ఇవన్నీ కలగలిసిపోయి ప్రతీక జటిలమై దుర్భేద్యమై ప్రతీక వాదం తన ఆధిక్యతను కోల్పోయింది.

మన ప్రతీక ప్రయోగం ఒక ఉద్యమంగా భావించి ప్రతీకలు సృష్టించుకొని అభివ్యక్తి చేయడం జరగలేదు. ఒకవిధమైన అలంకారం లాగే ప్రయోగించారు (కాకతాళీయంగా) పాశ్చాత్యులు ఒక ఉద్యమంగా తీసుకొని మనోక్షేత్రంలోనుంచి ప్రతీకలు ఏరుకొని వాటి ఆధారంగా అభివ్యక్తీకరించడం జరిగింది.

i) అలంకారాలు - ప్రతీక :—

మానవునిలో సౌందర్యాకాంక్ష సహజతః ఉంది. భాషను అలంకృతం చేయడానికి ఆ సౌందర్యాకాంక్ష ప్రేరేపిస్తూ ఉంటుంది. కవితను ఆత్మాభివ్యక్తీకరణ కోసం ఎన్నుకొన్న ఉక్తి వైచిత్రి) సాధనమైన అలంకారానికి ఉన్నత స్థానం ఉంది. ప్రస్తుతాన్ని అధికంగా స్పష్టతరం చేస్తూ చమత్కారాన్ని సౌందర్యాన్ని కలిగించేవి అలంకారాలు. ప్రతీకలకి అలంకారాలకి సూక్ష్మమైన అంతరం ఉంది. భారతీయుల ప్రతీక అలంకారికతకు దగ్గర.

ప్రతీకల్లో ఏదైనా వస్తువుకుగానీ, భావానికి గానీ, సమాన ధర్మం ప్రతినిధి రూపంలో వస్తుంది. ఒకే భావాలని ధ్వనింపజేసే శక్తి కలిగింది ప్రతీక. అలంకారాలు రూపంలోగాని ఉపమలోగాని సాదృశ్య ప్రదర్శనకి ప్రయుక్తమవుతాయి. అలంకారాలు స్థూలంగా కళ్ళకు కనిపించేలా విషయాన్ని ప్రత్యక్షం చేస్తాయి. ప్రతీక సూక్ష్మ విషయాన్ని మానసిక వృత్తికి గోచరీభూతమయ్యేలా చేస్తుంది. ప్రతీక రూపంలో ప్రయుక్తమయ్యే శబ్దాలు స్వతంత్ర శక్తి కలిగి ఉంటాయి. ప్రతీకలో అర్థవైవిధ్యం అధికం. అలంకారాల్లో సాదృశ్యార్థం సాధారణంగా రూఢమై ఉంటుంది. ప్రతీక శబ్దార్థ వైవిధ్యాన్ని కలిగిస్తూ ఆకర్షణలోనూ ప్రభావంలోను అలంకారాన్ని అధిగమిస్తుంది. భావనా జగత్తులోకి తీసుకువెళ్ళే శక్తి ప్రతీకకుంది. వ్యంజన సంకేతాలు మూలకంగా ప్రతీక వివిధ ప్రయోగాలకుపయోగపడుతుంది.

అలంకారాలని స్థూలంగా ఆరు ప్రతిపదికల ఆధారంగా చేసుకొని వర్గీకరించవచ్చు. ① సాదృశ్యమూలకాలు ② విరోధమూలకాలు

③ శృంఖలాబంధమూలకాలు ④ శాస్త్ర న్యాయ మూలకాలు ⑤ లోక న్యాయ మూలకాలు. ⑥ గూఢార్థ ప్రతీతి మూలకాలు" (75)

ప్రతీకకీ, సాదృశ్యమూలక అలంకారాలకీ గల తేడాన్ని సామ్యాన్ని ఈ విధంగా గమనించవచ్చు.

① <u>ఉపమ : ప్రతీక</u> :- ఉపమలో ప్రస్తుతం- అప్రస్తుతం ఏదో రూపంలో సాదృశ్య భావాన్ని కలిగి ఉంటాయి. ప్రతీకలో ప్రస్తుతమే అప్రస్తుతాన్ని భాసింపజేస్తుంది ప్రస్తుతం - అప్రస్తుతం యొక్క సంబంధాన్ని ఏదో ఒక భావనలో ఆవృతం చేసి తీవ్ర దృష్టి కలిగి ఉంటుంది. "ద్రష్ట అంతర్మండలంలో ప్రతీక చంద్రరేఖలా తేలుతున్నప్పుడు దానికి ధ్వని స్ఫురక సౌందర్యశక్తి ఉంది. నిరవధికంగా ఉంది. అప్పుడు ప్రతీక నుంచి శ్రోత ఊహాశాలిత ఎంత తీసుకోగలిగితే ప్రతీక అంత ఇవ్వగలుగుతుంది. కాని 'ఇవ' లేక భౌతిక బంధం తగిలించేటప్పటికి ప్రతీక ఒక అభిశప్త గంధర్వుడిలా రెక్కలు కోల్పోయి అంటే తన ధ్వని మహిమను కోల్పోయి ఆకాశమండలం మీద నుంచి భూమండలం మీదకు పడిపోతుందంటారు శేషేంద్ర) (76) ఉదా:- శ్రీరామా నీ దయ మేఘం వలె వర్షించుచున్నది. ఇక్కడ రాముని మేఘానికి పోలిక చెప్పబడింది. ఇదే ప్రతీకార్థంలో అయితే మా శివపురాజు ప్రజలపాలిట మేఘనాథుడు మేఘం ప్రతీక అనుకున్నపుడు భూమినుంచి తెలియకుండా నీరు తీసుకొని మేఘం తయారై వర్షిస్తుంది. మానవాళికి, మేఘం తెలియకుండా తీసుకొని తెలుసుకోనీలా సహాయం చేస్తుంది. వృక్ష జంతుజాలము

మానవులు, అందరూ లబ్ధిపొందేవారే. సరైన రాజు పన్నులు వేసినా సూర్యం ఎలా నీరు అవసరానికిస్తుందో అదేవిధంగా రాజు ఉపయోగకరమైన పనులు చేస్తాడు. ప్రజల సౌకర్యాలు చూస్తాడు. ఈ రకమైన రాజైన దర్శనాన్ని ప్రతీక ద్వారా తవ్వి తీసుకోగల్గుతాము. ప్రతీక తలనుంచి ఎంత ప్రస్ఫుటత్వాన్ని అపేక్షిస్తుందో అంత ప్రస్ఫుటత్వాన్ని ఉపమ కూడా అపేక్షిస్తుంది (ఉభయమైతే) కవిత్వం జ్ఞాన శక్త్యాపేక్షకం అయింది. ఉపమాలంకారంలో ఉపమానం లలిత ప్రతీకలాగా స్ఫురించాలి. అభివ్యక్తం చేయడం. ఇది వాల్మీకి పద్ధతి. ప్రతీక, ఉపమ, రూపకాల ఉద్భవ స్థానం ఒకటే అయినప్పటికి అభివ్యక్తి స్థితిలో ప్రతీక సమున్నత దార్శనిక ప్రక్రియగా అవతరిస్తుంది. ఉపమా రూపకాలు భౌతిక దృక్ప్రక్రియలుగా మిగిలిపోతున్నాయి. (77)

ప్రతీకలో సామ్యం సంయోగవశాన ఏర్పడుతుంది. సాదృశ్యాలంకారాలలో ఒకటైన ఉపమలో సామ్యం ప్రసిద్ధం. ప్రతీకలో వ్యంజక శక్తి ప్రసిద్ధం. అదృశ్యాన్ని దృశ్యబాహ్యంగా తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నప్పుడు. అలంకారంనుంచి ప్రతీక వేరవుతూ కళాత్మక అభివ్యక్తికి సాధనమవుతుంది.

<u>రూపకం — ప్రతీక</u> :— ఉపమేయానికి ఉపమానంతో అభేదంగాని తాదాత్మ్యంగాని వర్ణిస్తే రూపకాలంకారం. రూపకం అంటే ఆరోపణ. ప్రస్తుతం మీద అప్రస్తుతం యొక్క ఆరోపం ఉంటుంది ఇందులో ఉపమానం ఉపమేయం ఏకరూపతలో ఉంటాయి. ప్రతీకలో ఏకరూపకత

ఇంకా పరిశీలిత చెంది ప్రస్తుతంలో అప్రస్తుతం యొక్క భావం ఇమిడిపోయి ఉంటుంది.

ధనశైల లక్షల మేరువుల వలె పెట్టుబడి దారీ వర్గం విజృంభించడం - ఉపమ

ధనశైల లక్షల మేరువులే పెట్టుబడి దారీ వర్గ ప్రతినిధులు. - రూపకం.

ధనశైల లక్షల మేరువులు ఎగిరిపడుతున్నాయి. - ప్రతీక

ధనశైల లక్షల మేరువులని ప్రతీక దృష్టి చూస్తేంగా మారుస్తుంది ఈ మార్పు ఎలా వస్తుంది? ఈ ప్రతీకను అందుకోడానికి ఆధారాలు ఏమిటి.

(1) సంబంధ సూత్రత:— తరలనివి, బరువైనవి, కఠినమైనవి

ప్రజాధనాన్ని కొల్లగొట్టే మేరువుల్లా వెలిగారు పెట్టుబడి దారీ వర్గం

(2) సాహచర్యం :— ఒకప్పుడు మదంతో ఎగిరిపడే మేరువులకి రెక్కలుండేవి వాటి రెక్కలు విరగ్గొట్టి మదం అణచిన కథ ఉంది. ఆ కథ ఇక్కడ కావాలి. పెట్టుబడి దారీ వర్గం మదంతో విరుచుకు పడుతూ ఎక్కడ కావాలనుకుంటే అక్కడ రెక్కలతో వాలుతుంది. ప్రజా చైతన్యమే ఆ రెక్కలు విరగ్గొట్టాలనే సాహచర్య భావం కలిగిస్తుంది.

3) రూఢి :— పర్వతాలకి రెక్కలుండడం వాటిని తెగనరకడం కథ రూఢమైన కథ.

4) సుప్తంగా ఉంచడం:. ప్రతీకలతో వాచ్యంగా చెప్పడం జరగదు. కొన్ని అనుభవాలని తాకగలిగే శక్తి ప్రతీక కుంది.

ఎనభై లక్షల మెరుపులే పెట్టుబడిదారీ వర్గం అనే రూపకంలాగా బాహ్యాన్వితమైన ఆకృతి మాత్రమే భాసిస్తుంది.

అతిశయోక్తి-ప్రతీక:- ఉపమానోపమేయాలకి భేదం లేకపోయినా ఉన్నట్టు వర్ణించడం చేత ఉపమానోపమేయాలకు సంబంధం లేకపోయినా ఉందనడం అతిశయోక్తి. అతిశయోక్తిలాగా సహజత్వాన్ని మించిన వర్ణన కనిపిస్తుంది. ప్రతీకలో కొత్త అర్థాన్ని తెలపగలిగే శక్తి కలిగి ఉంది. ప్రతీక అర్థాన్ని కొంచెంలోతే పరిచయం చేసుకోవాలి మనసంగా. యెగిరిపోయి. వర్ణించిన అర్థ సూక్ష్మార్థాన్ని కూడా ఎంపు తీసుకోవాలి పోతుంది. ఇటువంటి ప్రతీకలు రూఢమై కావ్య ప్రతీకల స్థాయికి చేరలేక పోతాయి. అతిశయోక్తిలాగా ఉపమేయాన్ని కప్పిపుచ్చడం అవశ్యకమే అయినా పాఠకుడు రూఢమైన అచేతన ప్రాకృతిక వస్తువిష్ట ప్రతీకలను స్పృశించినపుడు ప్రతీకకు దగ్గరవుతూ, ప్రతీకను గుర్తుకు తెస్తూ, ప్రతీకలోని పాఠకుణ్ణి ఆలోచింపజేస్తూ విషయాన్ని తిరిగి సృజన చేయడానికి సహాయకారి అవుతుంది. ఉదా:- పెట్టుబడిదారీ వర్గం ఎనభై లక్షల మెరుపులై ఎగిరెగిరి పడుతున్నాయి మెరుపులలా ఎగిరి పడడం అతిశయోక్తి. జరుగుతుందా? జరగదు. ఉపమానంలాగా ఉపమేయాన్ని స్థాపింపజేయడం అయితే జరగని ఒక విషయం. అందుకే అతిశయించి చెప్పిన ఉక్తి అయింది. ఇదే ప్రతీకార్థంలాగా సూక్ష్మార్థ భావ వ్యంజన కోసం అన్వేషణ జరుగుతుంది. అతిశయోక్తిలో ఇది కనిపించదు.

శ్లేష-ప్రతీక:- అనేక అర్థాలని ఆశ్రయించుకునేది శ్లేషాలంకారం.

ఉదా:- "గాత్ర) వర్ణం పాదుకొల్పిన నయనశాలి| కరమున శతకోటి కలిగియుంట
కల్యాణమయ ధామగరిమ గాంచిన ధన్య| దుర్జాత బలచ్ఛేది యైన జోదు| భూరిసంపద దళపతి!
నాదని భారి" (78)

ఇంద్రుడికి సంబంధించిన విశేషణాలు వసురాజుకి కూడ వర్తిస్తాయి. శ్లేష ద్వారా వసురాజు స్వర్గాధిపతి ఇంద్రుడికి ప్రతిబింబమని స్పష్టమవుతోంది. ఇందులో లక్ష్యబోధ తప్ప తాత్త్విక దర్శనానికి అవకాశం లేదు.

'నాగేటి చాళ్ళలో | నిలిచే రైతులార | మీ నిశ్శబ్దగళాలు పాడిన గీతారహస్యాలను బధిరలోకానికి వినిపించే నా రుద్రవీణ ఇదో!" (79)

గీత - శ్లేష (పాట - భగవద్గీత)

"గీతారహస్యాలు" శ్లేషలో కూడిన ప్రతీక "కర్తవ్యాన్ని నిర్వర్తించడమే" స్పష్టంగా గీతా రహస్యం. ఇక్కడ నాగేటి చాళ్ళలో రైతు గీతని రహస్యాలుగానే పాడగలడు. " వందతరాల వేదతనములు రాల్చిత్తు
సుహృదర (శ్రేయసి) వాతె క్షుధాస్థానములు " (80)

అందువల్ల నిశ్శబ్దగళం అయిపోయింది. లోకం చెవిటిది ఇతడి గీతారహస్యాలు గళం విప్పిపాడినా వినపడదు. దానికి మొక్కంగా కవి రుద్రవీణ మీట వినిపిస్తాడు. తరాలుగా తన బతుకుకు కారణాలను ఆలోచించకుండా నియతితో దినాలు గడుపుతున్నాడు. సుప్రభాతం వస్తోంది. నవోదయం వస్తోంది. ఈ నాడు కవి రుద్రవీణ వినిపిస్తాడు. గీతా రహస్యాలను చెవిటిలోకానికి అందిస్తాడు. లక్ష్య భావం ప్రతీకార్థంలో వినిపిస్తుంది. ఈ రకమైన వ్యాపకత్వానికి శ్లేషలో ఆస్కారం లేదు.

గూఢార్థ ప్రతీతి మార్గాలకూ ప్రతీకకూ సామ్యభేదాలు ఈ విధంగా గమనించవచ్చు

గూఢోక్తి :- గూఢమైన ఉక్తి. ఒకరికి ఉద్దేశించిన వచనాన్ని మరొకరికి

సంబోధించి చెప్పడం. ఉదా. ఓ వృషభమా - పరక్షేత్రములనుండి తిరిగి పొమ్ము క్షేత్ర పాలకుడు వచ్చుచున్నాడు (80) సన్నివేశాన్ని బట్టి దాని అర్థం గ్రహించవచ్చు. ఎరగని వాడికి ఆ అర్థం స్ఫురించదు.

'మనుషులు కెవరికో | తస్కరించాలి | ముండ్ల గులాబి | పూలన్నిటిని |
మాయం చేసినవారిని | గాయం చేసి రక్తసిక్త | గీతా వేదాన్నే ఆడమంది'

ముండ్ల గులాబి ప్రతీక గులాబి పూలన్నిటిని మాయం చేసిన వారు. (81)
ఎవరో తెలుసుకుందుకు కవి దృక్పథం ఆ కవిత రచించిన కాలం ఆర్థిక రాజకీయ సామాజిక వ్యవస్థ ఇత్యాది వివరాలు తెలిస్తే తప్ప అర్థం కాదు.

గులాబి... భారత దేశ సంపదకి ప్రతీక

బ్రిటిష్ సామ్రాజ్య వాదులు సంపదని తరలించుకు పోతున్నారు అయితే భారత ప్రజ తెలుసుకోవలసింది సుందర సుకుమార గులాబికి కూడా ముళ్లుంటాయి. ఆ ముళ్ల తోటి గాయం చేసి బ్రిటిష్ వారినుంచి భారత దేశ సంపదని దక్కించుకోవాలి. దేశాన్ని దక్కించుకోవాలి. ఈ విప్లవ భావాల్ని ప్రతీక ఆధారంగా వ్యక్తం చేస్తున్నారు. గూఢత గూఢోక్తిలో ఉన్నట్లే ప్రతీకలలోనూ ఉంది. అయితే ప్రతీక సంఘ నిష్టం కావట్లే. సామాజిక చైతన్యాన్ని వ్యక్తం చేసి అంతరాలకి తీసుకుపోయే శక్తి కలిగి ఉంటుంది. .

2. <u>సూక్ష్మం</u>: అభిప్రాయగర్భితమైన వాక్యం గూఢోక్తి, చెప్ప సూక్ష్మం. గూఢోక్తిలో వక్తకు అభిప్రాయం ఉంటుంది. ఎదుటి వ్యక్తి అభిప్రాయంతో సంబంధం లేదు సూక్ష్మ గ్రాహ్యత్వం కారణంగా తదనుకూల చేష్ట చేయడం

జరుగుతుంది.

"అంగై రంతర్నిహిత వచనైః సూచితః సమ్యగర్థః
పాదన్యాసో లయమనుగతః తన్మయత్వం రసేషు
శాఖాయోనిః మృదురభినయ స్తద్వికల్పాను వృత్తౌ
భావో భావం నుదతి విషయా ద్రాగబంధః స ఏవ." (82)

మాళవికాగ్ని మిత్ర నాటకంలో మాళవిక తన మనసులో ఉన్న అభిప్రాయం (రాజుపై తనకున్న అనురాగం) రాజు భార్య అయిన ధారిణీ దేవికి ఏమాత్రం తెలియకుండా శర్మిష్ఠ అనే నాట్యవిశేషం ద్వారా అభినయించి రాజుకు తెలియజేస్తుంది.

"ఆనందం అర్ణవమైతే అనురాగం అంబరమైతే
అనురాగపు టంచులు చూస్తాం ఆనందపు లోతులు తీస్తాం" (83)

కాల్పనికత వాస్తవికత రెండూ కలిస్తే అద్వైతం. గతి తర్కం చెప్పేది రెండు విభిన్న వస్తువుల సమ్మేళనాన్ని వర్గ సంఘర్షణ ద్వారా సామ్యవాదం రావడం అద్వైతమే ఇక్కడ నేను కూలికి నీవు కవిత్వానికి ప్రతీకలుగా తీసుకున్నాడు. నేను శ్రామిక వర్గానికి నీవు పెట్టుబడిదారీ వర్గానికి ప్రతీకలనుకుంటే ఆ రెండు శక్తుల అద్వైతంలో (వర్గాలు లేని సమాజం) సామ్యవాదం వస్తుంది. ఇందులోనూ వాచ్యంగా ఏదీ తెలియడం లేదు. గూఢత పాటించినట్లే ఉంది. కానీ ఈ ప్రేమసీ ప్రియురాలైన నీవు నేనులా తాత్పర్యాన్ని వెలికి తీసేందుకు సమాజం సంపూర్ణ అవగాహన కావాలి ప్రతీక సంఘటనపై సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది కాబట్టి,

ఆత్మీయతను అలంకారాన్ని కల్గిస్తూ మనోవాస్థలను ఆకట్టగల్గుతుంది. రమణీయార్థక ప్రతిపాదక శబ్దమే కావ్యమని జగన్నాథుని వాక్యంలో రమణీయార్థాన్ని ప్రతిపాదించే వ్యంజన - అలంకారం. ఈ రెంటింటికి సమాన ప్రతిపత్తి కల్గింది ప్రతీక. అలంకారం కావ్యగుణం శబ్దార్థ విస్తరణ అలంకారాలతో సాధ్యమవుతుంది. బాహ్యజగత్తును దాటుకొని అంతరంగిక జగత్తు వరకు తీసుకుపోయేది ప్రతీక. బాహ్యజగత్తులోనే అలంకారాల పరిధి ఆగిపోతుంది.

(ii) <u>ధ్వని - ప్రతీక</u>:- ధ్వని సిద్ధాంత ప్రవక్త ఆనందవర్ధనుడు. కావ్యశాస్త్రంలో శబ్దానికి మూడు శక్తులున్నాయి. అభిధ, లక్షణ, వ్యంజన ఈ మూడింటిలో వ్యంజన శక్తి మహత్తైనది. వ్యంజన ద్వారా వ్యక్తమయ్యే వ్యంగ్యార్థానికి ధ్వని అని పేరు. శబ్ద శక్తులు మూడయినట్లే శబ్దం కూడా వాచకం, లక్షకం, వ్యంజకం అర్థం వాచ్య లక్ష్య వ్యంగ్యములని మూడు విధాల భేదాలు కలిగి ఉంటుంది. అభిధ చేత బోధించబడే అర్థం వాచ్యం లేక అభిధేయం. లక్షణ చేత బోధించబడేది లక్ష్యం. వ్యంజన చేత బోధించబడేది వ్యంగ్యం. సంకేతించబడిన అర్థాన్ని బోధించే శబ్దవ్యాపారమే అభిధ. శబ్దార్థాల పరస్పర సంబంధాన్ని నిర్ణయించడం. ఇదొక ముఖ్య విషయం. సంకేతించిన అర్థమే ముఖ్యార్థం.

శబ్ద ముఖ్యార్థం కాకుండా రూఢి చేత గానీ, ప్రయోజనాన్ని ఆపేక్షించి కానీ, ముఖ్యార్థ సంబంధమైన మరొక అర్థాన్ని బోధించేది లక్షణ. పదాల అర్థాలు ఒకదానితో ఒకటి కలిసి వాక్యార్థం బోధపడుతుంది.

కావ్య శరీరరూపమైన వాచ్యార్థాన్ని అలంకరించడానికి వాచ్యార్థ లక్ష్యార్థాల కంటే భిన్నమైన అర్థవిశేషాలనిచ్చే శబ్దార్థాల వ్యాపారమే వ్యంజన. అభిధావృత్తి చేత ప్రకృతార్థం తెలుస్తుంది. లక్షణావృత్తి చేత లక్ష్యార్థం బోధపడుతుంది. లక్ష్యార్థంతో కూడుకున్న వాక్యార్థానికి శోభాతిశయాన్ని కల్గించే విశేషార్థ బోధకమైన శక్తి వ్యంజన. వ్యంజన చేత బోధించబడే అర్థమే వ్యంగ్యార్థం. వ్యంగ్యమే ప్రధానమైతే ధ్వని. వాచ్యార్థం ఒక్క రూపంలో ఉండటికి ఉంటే వ్యంగ్యార్థం చాలా రూపాలలో ఉంటుంది. వ్యంగ్యార్థ ప్రధానం అంటే వాచ్యార్థం కంటే చమత్కార పూరితంగా ఉండడం. వ్యంగ్యం అప్రధానమై వ్యంగ్యార్థం కంటే వాచ్యార్థం చమత్కార పూరితంగా ఉంటే గుణీభూత వ్యంగ్యమవుతుంది. గుణీభూతమవడం అంటే అప్రధానమవడమే. వ్యంగ్యార్థ ప్రధానం కాకుండా, చమత్కారవంతమైన వాచ్యార్థానికి అంగంగా ఉండడమే గుణీభూత వ్యంగ్యం. వ్యంగ్య వ్యంజకాలు ఒకదానితరువాత ఒకటి స్పష్టంగా గోచరిస్తే సంలక్షిత క్రమ వ్యంగ్యం. ఈ రెండు ధ్వని భేదాలకీ ప్రతీక దగ్గరవుతుంది. ప్రతీకలోను వాచ్య వ్యంగ్యార్థాలు క్రమంగా స్ఫుటంగా గోచరిస్తాయి. సంలక్షిత క్రమ వ్యంగ్యం అనే ధ్వని భేదానికి ప్రతీకకూ ఉండే సామ్యం ఇదే. ధ్వనిలో అంతరార్థ స్ఫూర్తి ఉంది. ప్రతీకలో భౌతిక రూపాన్ని దాటుకొని తాత్త్విక రూపం వరకూ చేరుకునే శక్తి ఉంది. వస్తువ భౌతిక తాత్త్విక రూపాలు దర్శించి తదనుగుణంగా అదృశ్యజన్యమైన అనుభూతిని ప్రతీకలలో వ్యక్తీకరించడం ప్రతీక లక్ష్యం. కవిలో దార్శనిక స్థితిని అతని పాఠకుడిలో పునఃసృష్టి చేసే శక్తి ప్రతీకలో ఉన్నట్లు ధ్వనిలో కనిపించదు. గుణీభూత వ్యంగ్యంలో ఉండే చమత్కారానికి ప్రతీకలో అవకాశంలేదు.

అలంకారికులు సాహిత్య పరాకాష్ఠగా చెప్పే ధ్వనికంటే సింబాలిజం ఒక విరాట్స్వరూపం. ధ్వని దాని వేదాంతంలో వస్తుంది. ధ్వని కేవలం శబ్దశక్తి వ్యాపారం. కాని సింబాలిజం దృగ్ వ్యవహారం, వైదిక వ్యవహారం అంటారు శేషేంద్ర). ఉదా: సంజయుడు పాండవులకు రాయబారం తెచ్చిన సందర్భంలో ధర్మరాజు

క. "ఆరాజు మొదెసంగల,
కారుణ్యాములకలితమునను సుఖంబున నిల్పె
న్నారమణినన్ను సుత్తించిన,
గారవమున నాదుమది వికాసంబొందెన్" (84) అనడంలో ధృతరాష్ట్రుడి "కారుణ్యాన్ని" అర్థాంతరస్ఫూర్తితో ధ్వని పూరితమైంది.

ప్రాచీన మానవుడు తన మానసిక భావాలను ఊహలను అనుభవాలు కలబోసి కథలల్లుకోవడం జరిగింది. మామూలు అర్థాలయితే గాలిలో కలిసిపోతాయి. ఒక విశిష్టార్థంకాని పరమసత్యం కాని ఆవిష్కరించిన ఒక ద్రష్టుడు కాలక్రమంలో అల్లిన కవితలోని విశిష్టార్థం పరమార్థం మిగిలి. ప్రతీకగా స్థిరపడుతుంది. ఉదా:- వైతరణి కృష్ణుడు మనకు దుర్భరమైన యుక్తి మాత్రమే గుర్తుకు వస్తుంది. ఇటువంటి తాత్త్విక దర్శనం ప్రతీకగానే సాధ్యం.

i) <u>భావచిత్రం: ఇమేజరీ: ప్రతీక:-</u> భావచిత్రం ప్రతీకాత్మకం, ప్రతీక చిత్రాత్మకం కావచ్చు. వ్యంజనా వ్యాపారం ప్రతీక స్వభావం. చిత్రాత్మకత లేందే భావచిత్రం లేదు. ఇమేజరీ అంటే " శబ్దచిత్రాలు, మనఃచిత్రాలు

మనఃకల్పనలు, మనఃసృష్టి, మాటలలో బొమ్మకట్టడం. ఇమేజరీ అంటే స్థూలంగా కల్పన" (85)

భావం మొత్తం సమగ్రరూప దర్శనం భావచిత్రాలు కలిగిస్తుంది. ప్రతీకలు భావసూచన మాత్రమే చేయును. ప్రతీకలు భావస్పందనతో ప్రారంభమైన పాఠకుడు ఆనందమైన అనుభవాన్ని అందుకోవడంలో కొంత మేరకు అవసరం.

"The image is that which represents an intellectual emotional complex at an instant of time." (86)

ప్రతీక సామూహిక చేతనని ఆవిష్కరించగల్గుతూ సంశ్లిష్టమై ఉంటుంది. భావచిత్రం వ్యక్తినిష్ఠం సూక్ష్మ విషయాన్ని వ్యక్తం చేయగలిగేది ప్రతీక అయితే స్థూల విషయాన్ని వ్యక్తీకరించేది భావచిత్రం. ఉదా 'గుండె పగిలిన తమసాతీరం

ఘూర్ణిల్లింది శోకాక్రందంగా" (87)

ఈ భావచిత్రం ద్వారా కవి "శోకః శ్లోకత్వమాగతః" (88) అనే సూక్తికి భాష్యం చెబుతున్నారు. వాల్మీకి కథ ఇందులో ధ్వనించినా ఆ కథని అధిగమించే పరమసత్యాన్ని కదిపే భావచిత్రం. మానవుడు కాలం పొరలు విప్పుతూ లోకం లోతులు తవ్వుతూ ప్రకృతిని కృతిగా మానసాకృతిగా మలుచుకున్న అంతర్దశా స్వరూపమిది. సాహిత్యలోకంలో ప్రతివారు ఉదహరించేది మానిషాద శ్లోకం. యజ్ఞయాగాదులు స్వర్గప్రాప్తులు ఇవేవీ ఋషిత్వానికి గమ్యంకావని చాటి చెప్పే శ్లోకం. సామాన్య పండితులు

లౌకిక కోసం యజ్ఞయాగాదులు చేయించేవారు. కర్షకులు జరిగిన అన్యాయాన్ని చూసి సహించలేక ఆక్రందనను కవితా రూపంలో వ్యంగించిన వాడు ఋషి. ఇదే "నానృషికురుతే కావ్యం" అనే పరమ సత్యానికి ఆధారం.

"పోయిన ఆ పాట నవ్వే పక్షుల్ని నెమరేసుకుంటూ
గండశిల నీడలోన కనుమూసిన గార్దభ స్వామి" (89)

ప్రకృతిలా సెలయేరులా స్వేచ్ఛగా ఉండే మానవుణ్ణి యాంత్రిక యుగం యంత్రంగా మార్చింది. భారతదేశ సంపద బ్రిటిష్ వారు తమ రాజ్యానికి తరలించుకు పోతున్నారు. కాలాన్ని ఆక్షేపించలేని మానవుడు తన గత వైభవాన్ని నెమరేసుకుంటున్నాడనే భావం ఈ భావచిత్రం ద్వారా వ్యక్తం. ఇక్కడ గార్దభ స్వామి భారతీయుడైన మధ్యతరగతి ప్రజల ప్రతీక. నిష్క్రియత్వానికి ప్రతీక. (భావసూచన)

iv) <u>ప్రతీకాత్మక ప్రబంధం</u>: కథారూపకం: ఎలిగరి: ప్రతీక:- కవి ఏదైనా సత్యాన్నిగాని ప్రస్తావన గాని కొన్ని భౌతిక మాధ్యమాల ద్వారా వ్యంజింపజేస్తున్నప్పుడు వస్తువ్యక్తి వేరుగా ఉంటాయి. ఈ రెండిటి మధ్య ఒక తత్వాన్ని భావాన్ని వస్తువ్యంజనని కవి ప్రదర్శిస్తాడు. అందుకే ప్రతీకాత్మక ప్రబంధాలలో పాత్రలు మానవులైన మానవేతరమైనా సత్యాన్ని వాస్తవాన్ని ఆవిష్కరించాలని చూస్తాం. ఒక కథ ద్వారాగానీ కావ్యంగా కానీ, ప్రబంధంగా కానీ, తను నిర్దేశించిన తాత్విక దృక్పథాన్ని కేంద్రంగా నిలుపుకొని ఆ తత్వాన్ని అక్షయమయ్యేలా అల్లుకుపోతుంది ప్రతీకాత్మక ప్రబంధం.

సంస్కృతంలో 'పంచతంత్ర కథలు' ఇంగ్లీషులో 'డివైన్ కామెడీ' ఈకోవకు చెందుతాయి." A concrete approach... begins with the images of actual things and works outward to ideas and propositions and an abstract approach begins with ideas and then tries to find concrete images to represent it.(90)

ఉదా: 'గాంగళి పురుగులు' (91) అనే ఖండికలో మధ్యతరగతి జీవిత ప్రవృత్తి గాంగళి పురుగుపై ఆరోపించబడింది. గాంగళి పురుగు మధ్యతరగతి జీవితానికి ప్రతీక.

v) ప్రాగ్రూపం (Archetype): ప్రతీక :- ప్రాచీన పురాణ గాథలు ఒక సార్వజనీన సత్యాన్ని ప్రతీకాత్మకంగా వివరించిన కల్పనలు. ఆ సత్యం ఎంతో ప్రాచీన కాలానికి చెందినదైనా మానవతను పెనవేసుకున్న సత్యం. కథలో నిర్మాణం కాలక్రమంలో శిథిలమైపోయినా ఆ నిర్మాణానికి ఆధారమైన సత్యం ప్రతీకాత్మకంగా ఒక పాత్ర రూపాన మన మనసులో ఈనాటికీ నిలిచిపోతుంది. ఉదా: కీచకుడు అనగానే కీచకుణ్ణి ఆవరించుకున్న కల్పనలు కథలు కాలప్రవాహంలో కలిసిపోవచ్చు. తాను అధికారమదంతో నిస్సహాయురాలైన యువతిని వెంటాడి వేధించిన కీచకుడు మాత్రం మన ముందుకు వస్తాడు. కథ కల్పనల సత్యాసత్యాల ప్రసక్తి ఎలా ఉన్నా అధికారం, అవకాశం ఉన్న పురుషుడు నిస్సహాయురాలు, పరిచారిక కూడా తన ఆశ్రయంలో ఉన్న స్త్రీని కామదృష్టితో వేధించే సత్యం మాత్రం యథార్థం. అందుకే ఆ కథను మరచిపోయినా అది కాలగర్భంలో

కలిసిపోయినా. "జీవితుడు ఆ కథలోని పాత్రగా కాక ఆయా భావాన్ని సమూలంగా ఆవహించిన ప్రతీకగా నిలిచిపోయాడు. ఇది ప్రాగ్రూప ప్రతీక.

"Maud Bodkin explores an hypothesis propounded C.G. Jung certain poems stir within the readers mind unconscious forces "primordia Images" in Jungs phrase, or Archetypes which exists in the pyche as the result of experiences not of the individual but of his ancestors. (92)

ప్రాగ్రూపం – మనసులో అజ్ఞాతంగా మిగిలే భావం.

ప్రతీక – జీవితుడు – భావవ్యక్తీకరణకు సూక్ష్మాకృతి ప్రతీక.

1. ఋగ్వేదం, 7/36/1

2. "Webster's New World Dictionary" p.No. 1477.

3. Encyclopaedia of Ethics and religion p. 139. Vol. No XII

4. Encyclopaedia Britanica vol XXVI p. No. 284.

5. A Glossary of Literary terms, M.H. Abrams p.No. 168.

6. The Literary Symbol, Tindall William, p. No. 6.

7. Language and Reality, W.M. Urban P 404, 405.

8. The Literary Symbol, Tindall William p.No. 21.

9. సాహిత్య తత్త్వశిల్ప, పింగళి శ్రీనివాస శర్మ పుట 68.

10. philosophy in a new Key, Susan K Langer p. 61.

11. (ఆధునికాంధ్ర) కవితాసమీక్ష, కె.వి. ఆర్ నరసింహం పుట 690.

12. అంతర్వ్యాప్తి - అభివ్యాప్తి, చైతన్యాక్షరం - జి.వి. సుబ్రహ్మణ్యం పుట 38.

13.A ఆధునిక సాహిత్య విమర్శన రీతులు - జానపద సాహిత్యం ప్రతీకాత్మకత, నాయని కృష్ణకుమారి, భారతి సాహిత్య మాసపత్రిక జనవరి 1986.

13 B నాట్యశాస్త్రం, భరతుడు, 6వ అధ్యాయం పుట 42, 43.

14. Symbolism and American literature, Feidelson Charles. J, p.No. 64.

15. Language and reality, W.M. Urban p.No 414.

16. The symbolism of poetry, 20th Century Literary Criticism yeats p.No. 28-34.

17. తెలుగు జానపద కవిత్వంలో ప్రతీక తాతిరెడ్డి ప్రభాకర రెడ్డి పుట 173.

18. A Study in magic and religion, Golden Bough, Frazer.

19. Symbolism its meaning and effect, White Head, A.N. p.No. 6,11

20. philosophy in a new key, Susanne K. Langer, p.Nr 136.

21. ఛాందోగ్యోపనిషత్తు IV 14.3

యథా పుష్కరపలాశ ఆపోనశ్లిష్యంత ఏవమేవంవిది
పాపకర్మన శ్లిష్యత ఇతి.

22. Symbolic action and the structure of self, Abner Cohen, Symbols and Sentiments. ( Ed ) Joan Lewis. p.No.121

23. కృష్ణపక్షం, సప్తమాంశం, పుట 118

24. కృష్ణపక్షం, అష్టమాంశం పుట 125

25. జయభేరి మహాప్రస్థానం (శ్రీశ్రీ) పుట 21

26. అద్వైతం మహాప్రస్థానం (శ్రీశ్రీ) పుట 76

27. కేక మహాప్రస్థానం (శ్రీశ్రీ) పుట 52

28. ఓ మహాప్రస్థానం (శ్రీశ్రీ) పుట 20

29. ప్రతీక కవిత్వం, శ్రీ. రామమోహనరావు, భారతి జనవరి 1969. పుట 35

30. Encyclopedia of Ethics and religion . vol. XII p.No 139

31. ఆధునికాంధ్ర కవితా సమీక్ష, కే.వి. రామనరసింహం పుట 38

32. వచన కవిత్వం– ఉత్పత్తి, డా. రవీందర్ రెడ్డి పుట 129-130

33. [illegible] గుంటూరు శేషేంద్ర శర్మ పుట 188-189.

34. The Literary Symbol, Jung Speaking of Symbols, Tindal William p.No. 346

35. An essay on man, Earnest Cassiere p.No.25

36. మన పురాణ సంహితాలు మొదిగాండ్ల శరత్ప్రసాద్ పుట 35.

37. శిరస్సు పర్వం, వేదవ్యాస గంగిశెట్టి పుట 9

38. " మహాప్రస్థానం, మహాప్రస్థానం (శ్రీశ్రీ) పుట 18.

39. రామాయణ కల్పవృక్షం, విశ్వనాథ, కం॥ తాలయాత్రి, పుట 52

40. నర్మదవరక ఉత్తరమాల శ్రీరంగం నారాయణబాబు పుట 32.

41. ఆధునిక మహాభారతం, గుంటూరు శేషేంద్ర శర్మ పుట 18.

42. విరాటపర్వం, మహాభారతం, అధ్యాయం- 3. పద్యం 136.

43. తథాస్తు. త్రిమూర్తి సాహసం, (ఆరుద్ర) పుట 136.

44. అవతారం, మహాప్రస్థానం (శ్రీశ్రీ) పుట 24.

45. ఆధునికాంధ్ర కవిత్వం, సి. నారాయణ రెడ్డి పుట 530.

46. (శ్రీ)(శ్రీ) కవిత్వం వస్తువు- సంవిధానం. మిరియాల రామకృష్ణ పుట 272.

47. అమృతాంజి (పరిశోధన పత్రిక) జి.వి. సుబ్రహ్మణ్యం పుట 126, 128.

48. (శ్రీ)(శ్రీ) కవిత్వం వస్తువు-సంవిధానం మిరియాల రామకృష్ణ పుట 274.

49. తెలుగు విప్లవ కవిత్వంలోని ప్రతీక తాతిరెడ్డి ప్రభాకర రెడ్డి పుట 90-91.

50. Letters on yoga, Centenary Edition vol 23,

51. సనాతనం మీద ఉపన్యాసం, శ్రీ అరవింద దర్శనం. పుట 5 141.

52. " " " 142.

53. ఋగ్వేదం 1|164|20

54. సహస్రశీర్షా పురుషః | సహస్రాక్షః సహస్రపాత్
ఏతావానస్య మహిమా | అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః | పురుష సూక్తం, ఋగ్వేదం. పుట 12.

54A కఠోపనిషత్తు, పుట 69.

55 మన పురాణ సంకేతాలు మలదిగాండ్ల శివ ప్రసాద్ పుట 24.

56 The Science of Symbolism, E. Krishnama Charya p.no 39.

57 బృహదారణ్యకోపనిషత్తు పంచమాధ్యాయం పుట. 272.

58 రామాయణం.

59 ఉత్తరార్థ భాగవతము, శ్రీదుల సూర్యనారాయణ. పుట 317

60 భగవద్గీత 11 వ భా 13 వశ్లోకం. పుట 423.

61 ప్రశ్నల, ప్రభావతీ ప్రద్యుమ్నం - ప్రతీకాత్మక ప్రవృత్తి, కె.వి.సుబ్బారావు

62 సమాజ సాహిత్యాలు డి. ఆనందారామం పుట 27.28.

63 ఆధునికాంధ్ర కవితా సమీక్ష కే.వి. రామనరసింహం. పుట 616.

64 శ్రీశ్రీ కవిత్వం వస్తువు సంవిధానం, మరియాల రామకృష్ణ పుట 204.

65 తెలుగు వచన కవిత్వంలో ప్రతీక తాతిరెడ్డి ప్రభాకర రెడ్డి పుట 155.

66 'Totemism', 'The human essence', 'George Thomson'. p. 36.

67 తెలుగుజానపద గేయగాథలు, నాయని కృష్ణ కుమారి. పుట 136.

68 " " పుట 141.

69. ప్రతీక - నవలలలో వినియోగము, మాదిరాజు రంగారావు, భారతి సాహిత్యమాసపత్రిక జూలై 1983

70 పిల్లవడగలు ఉత్తర పద్యం, తుమ్మలదిగాండ్ల ఈశ్వరచరణ్ 'ప్రగతి' మాసపత్రిక అక్టోబర్ 1985.

71 తపస్వి, డి. ఆనందారామం.

72 తెలుగు వచన కవిత్వంలో ప్రతీక తాతిరెడ్డి ప్రభాకర రెడ్డి పుట 13.

73. పర్నాసియన్ (శ్రీ)సులలా ఒక పర్యాయం వీరు. పర్నాసియన్ ప్రెంచకవితాశాఖకి పర్నాసియన్ సూత్రాలు అనివీరు. పర్నాసియన్ కవులు కళకళకోసమే అనే వృత్తుకుగలవారు

74. Heritage of Symbolism, Bowra. C. M. p.no 9.

75. చంద్రాలోక సమీక్షలు, స్ఫూర్తిశ్రీ పేజీ VII, VIII

76. కలిసిన మనిషిస్తే గుంటూరు శేషేంద్ర శర్మ పేజీ 67.

77. " " పేజీ 233.

78. వసుచరిత్ర (తృతీయాశ్వాసం) రామరాజ భూషణుడు పే. 76

79. సుప్రభాతం, కవిత దాశరథి పే 133, 131

80 చంద్రాలోక సమీక్షలు, స్ఫూర్తిశ్రీ పుట 208.

81. ఏమందీ.. రుధిరజ్యోతి, శ్రీరంగం నారాయణబాబు పుట 15

82. మాళవికాగ్నిమిత్రమ్, కాళిదాసు " పుట 35, 36

83. అద్వైతం మహాప్రస్థానం శ్రీశ్రీ పే 70

84. ఉద్యోగ పర్వం (ప్రథమాశ్వాసం) మహాభారతం పే 384.

85. ఇమేజరీ చైతన్యావిష్కారం, సుధామ పే 48.

86. Literary Essays Ezra pound p.no. 4.

87. విశ్వంభర సి. నారాయణ రెడ్డి పే 27.

88. తాను వ్యాహరతా ధ్యాయః
శోక శ్లోకత్వ మాగతః
తస్య బుద్ధి రియం జాతా బాలకాండ. ద్వితీయ సర్గ శ్లోకం 41
వాల్మీకే ర్థ్యాయ తాత్మనః. శ్రీ మద్రామాయణం

89. ఊరవతల రుధిరజ్యోతి శ్రీ రంగం నారాయణబాబు. పే 36

90. Anotomy of Criticism, Fry Northrope ~ p. 89

91. నాంగళి మడుగు (మృత్యుతరుశిఖరన రాత్రి), ఆలిక్ పే 57.

92. Archetypal patterns in poetry, maud Bodkin, Cover page

# 3

## —అభ్యుదయకవిత - ప్రతీక ప్రయోగం

# అభ్యుదయ కవిత: ప్రతీక ప్రయోగం.

సామ్యవాదసమాజాన్ని ఆశించే అభ్యుదయకవిత్వం వర్గసంఘర్షణాసిద్ధాంతాన్ని ప్రబోధించింది. వర్గ సంఘర్షణకు ప్రజలని ఉద్యమింపచేయడమే ఇందులో ముఖ్యాంశం. ఏవర్గమైతే విప్లవించి సామ్యవాద సమాజం ఆవిర్భవించడానికి సమాయత్తమవ్వాలో ఆ వర్గంలో చైతన్యం కలిగించింది. తరాలుగా నలిగిపోతున్న మానవుడు స్వేచ్ఛాయుతుడవ్వడానికి వర్గ సంఘర్షణ ద్వారా సాధ్యమౌతుందంటాడు మార్క్స్. సమాజంలోని శ్రామికవర్గాలలో వర్గసంఘర్షణ తీసుకురావడానికి కళారూపాలు నిరంతరం ప్రయత్నించాలంటాడు. ఆ కళలలో ఒకటైన కవిత్వంద్వారా శ్రామిక శక్తిని చైతన్యవంతుల్ని చేయడానికి అభ్యుదయకవిత్వం పాటుపడింది.

<u>వర్గసంఘర్షణ:-</u> ఈ వర్గసంఘర్షణ ఈనాటిది కాదు. ఇది అనంతసంగ్రామం.

(i) రైతు సేద్యం చేస్తాడు – భూమి, పంట లేదు
జమిందారు రైతు శ్రమశక్తి ద్వారా ఎస్టేటు అనుభవిస్తున్నాడు

(ii) సైనికుడు యుద్ధంలో శత్రువుని వధిస్తున్నాడు. ఫలితంగా రాజ్యంరాదు. రాజుసైనికుల్ని యుద్ధానికి పంపిస్తాడు. అతడి శ్రమతో రాజ్యంపొంది, భోగాలు అనుభవిస్తున్నాడు.

(iii) మిల్లు కూలీ మిల్లునడుపుతున్నాడు. మిల్లు కూలీదికాదు.
మిల్లు యజమాని కోట్లలాభం శ్రమశక్తి ద్వారా పొందుతున్నాడు.

(iv) మేధావులు, శాస్త్రజ్ఞులు, విద్వాంసులు కనిపెట్టిన శాస్త్రాలు, ఫలితం ప్రభుత్వం వాటిమీద ఆంక్షలు, కలెక్టర్లు పైన రైతు, కూలీ

సైనికుడు, మేధావి వీరు తగ్గ ఫలితాన్ని ఇమ్మంటే "తిరుగుబాటు" అంటారు. డబ్బున్న వాడి దగ్గర డబ్బు తీసుకొని వడ్డీ కట్టలేకపోయినా జమిందారు హింసలకు వేగలేక పోయినా తిరగబడితే "అతివాదం" అంటారు.

అనాదిగా సాగుతోంది
అనంత సంగ్రామం
అనాథుడికీ, ఆగర్భ
శ్రీనాథుడికీ మధ్య (1)

ధనవంతులు పెట్టుబడిదారులు ఉత్పత్తి వస్తువులను పోటీలో పెట్టుకొంటూ కార్మికుల్ని బానిసగా తయారుచేసేరు.

రెండే రెండు జగములున్నవి । దండి కల్గిన ధనిక జగము
తిండి దొరకని పేదజగము । రెండే రెండు జగములోయి
దేశదేశములందు ధనికులు । పేదవారల శక్తి దోచి
ఇనుప పెట్టెలు నింపినారోయ్ । ధనిక దేవత గెల్చినారోయ్ (2)

1980 మే 1న ఇనుపయంత్రాలలా పనిచేయటం రోజుకి ఎనిమిది గంటలే పని అన్న నినాదం రూపుదాల్చడానికి ముందు అమెరికా ధనికుల మరతుపాకులకి ఎందరో మిల్లు కార్మికులు బలైపోయారు బూర్జువా వ్యవస్థలో రెండే రెండు జగాలున్నవి (1) ధనికజగం (2) పేదజగం ఇలా తారతమ్యాలున్న వ్యవస్థలో విభిన్న గుణాలున్నాయి. కష్టించే వాడొకడు. ఫలితాన్ని అనుభవించే వాడొకడు. ఉత్పత్తి విధానాలే సమాజంలో వర్గభేదాలకి కారణం. పెట్టుబడిదారీ వ్యవస్థ

విప్లవమనడానికే "ప్రపంచ కార్మికులారా ఏకము కండోయ్" అనే నినాదాన్నిచ్చేరు. శ్రామికశక్తి ఆశయం వర్గాలు లేని సమాజం. చికాగో నగరంలో జరిగిన సంఘర్షణాలలో బలైపోయిన మిల్లు కార్మికుల స్మృతికి గుర్తింపుగా విశ్వ శ్రామికుల దినంగా నేటికీ 'మే' పరిగణింపబడుతుంది

పెట్టుబడిదారీ వ్యవస్థ లో ఉన్న వర్గాలు పీడితవర్గం, పీడకవర్గం. పీడితవర్గంలో సాహసులున్నారు. పీడకులు ధనవంతులు. శ్రామికుడి శ్రమశక్తి వారికి అదనపు సౌకర్యాలను అందచేస్తుంది. పీడితులు, విప్లవాన్ని తీసుకువచ్చినా అరుపులాట తెవదీసినా పీడకులు హర్షించలేరు.

నిప్పులు చిమ్ముకుంటూ | నింగికి నే నెగిరిపోతే
నిబిడాశ్చర్యంతో వీరు
నెత్తురు కక్కుకుంటూ నేలకు నే రాలిపోతే
నిర్దాక్షిణ్యంగా వీరే (3)

నేను, వీరు వైయక్తిక ప్రతీకలలో శ్రామికశక్తి, పెట్టుబడిదారీ వర్గం వ్యక్తమౌతున్నాయి. సాహసైన శ్రామికుడు పెట్టుబడిదారీ వర్గం మీద విజయం సాధిస్తే ఆశ్చర్యంతో "ఆః!" అంటారు. కాని (విప్లవాన్ని కొలదో) యుద్ధానికి ప్రాణాలు పణ్యంలో, అణచివేయడానికి నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తూ శ్రామికుడి అపజయాన్ని హేళన చేస్తారు. ఐతే హేళన చేసినంతమాత్రాన శ్రామికుడు (సాహసి) ఊరుకోకూడదు చరిత్ర) యదార్థాలను వెలికి తీయాలి. సాహసులై విప్లవ శంఖాల్ని పూరించాలి. పరాజితులు అతిరి సాహసవంతులవ్వాలనే అభ్యుదయ ప్రబోధం.

రెండు ప్రపంచాల మధ్య
రెండు ప్రణాళాల మధ్య
రెండు వర్గాల మధ్య
సాగుతున్న సంఘర్షణ (4)

రెండు ప్రపంచాలు వైయక్తిక ప్రతీకలు. అభ్యుదయ వాదుల దృష్టిలో లోకం, పరలోకం స్వర్గం, నరకం వంటివి ఏమీలేవు. లోకాలు రెండే 1. తిరుగామిలోకం (2) పురోగామిలోకం ఈ రెండూ నిత్యం సంఘర్షిస్తూ ఉంటాయి.

అసుర వృద్ధ వృకోదరుల
అంధకార జాత్యంధుల
అభివృద్ధి నిరోధించు
ధన స్వామి స్వార్థాలకు
అభ్యర్థుల ప్రతినిధుల
ఏహ్యా మాన రుజాగర్భ
తిరోగామిలోకమొకటి (5)

తిరోగామిలోకం ధనవంతులలో నిండింది. వీరు రాక్షస ప్రవృత్తిలో ప్రజలని పీడించేవారు. వీరు చెప్పిందే న్యాయం. ప్రజలకి దేశానికి మంచిది అంటూ వారికి వచ్చే అభివృద్ధికే ఒప్పుకొంటారు. తప్ప మరొక విధంగా ఆలోచించలేరు. స్వార్థపూరితులైన వారు, వారి ప్రతినిధులు లాభదాయకంగా పేదవారి శ్రమశక్తిని దోచుకొంటూ

సమాజాన్ని వెనుకకి తీసుకుపోతారు. వారి ధర్మం, సంప్రదాయం, న్యాయం చట్టం, మతం, అన్నీ సామాన్యుల్ని నోరెత్తకుండా చేసేందుకే. వారికి నీతులూ నమ్మకం ఉండదు. అవకాశం కోసం ఉపయోగించుకొంటారు. వారే అపరవృద్ధ వృకోదరులు. వృకోదరుడు పురాణప్రతీక ద్వారా తిరోగాముల ధనదాహం వ్యక్తం.

అధికసంఖ్యాకులు పీడితులు. వారి ఆశయాలు లక్ష్యం చేసుకొని భవిష్యత్తులో వర్గరహిత సమాజాన్ని నిర్మించే చైతన్యం ఉన్నలోకం పురోగామిలోకం. ఈ రెండులోకాల సంఘర్షణలో ఎవరి ఆశలు ఫలిస్తే రెండో వారు నష్టపోతారు. ఐతే తిరోగాముల ఆశయం అన్యాయాలు, అక్రమాలతో నిండింది.

తిరోగామి వర్గంవారి ప్రయత్నమేమిటంటే కాలంతో పాటు మార్పును సహించలేరు. ప్రజల అభివృద్ధిని చూడలేరు. ఇన్నాళ్ళు అణచి ఉంచేరు. ఈనాటికి వారు తమకి జరుగుతున్న జరిగిన అన్యాయాలు గ్రహించి తమహక్కుల కోసం పాటుపడుతూ ఉంటే చూడలేక పోతున్నారు.

యుగధర్మం గుర్తించని x యువశంఖం పూరిస్తూ
ప్రజాకాంక్ష చూడలేని x భవిష్యత్తు నాశిస్తూ
అంధకారపు దిశాంధాలు x సమధర్మం స్థాపించగ
తమస్వార్థ సాధింపక x పరపీడన మంతరింప
పడుతున్న సంకెళ్ళను x నరులంతా శ్మశానాలను

విడిపోయే కళ్ళెములను × పంచుకొనే వ్యవస్థకై

నవరించు యత్నములకట × సాగించే యత్నములకట 6

ఒకరికోసం వేలమంది కష్టించి పెరుగులందించే యుగం కాదిది. శ్రమశక్తి సత్కరించబడుతోంది. ఈ వాంఛలు అంతు ప్రతీక, సారి, విడిపోయే కళ్ళెం క్రియాత్మక ప్రతీకలు, సంకెళ్ళు వస్త్ర ప్రతీకలుగా అందరూ చూసే వెలుగు ఆరోగామి వర్గం చూడలేకపోతున్నారని, అధికారంలో ఉన్నవారికి సాయి చేయాలనీ, బానిసలను చేసి స్వేచ్ఛకు కళ్ళెలు బిగించేరు.

స్వేచ్ఛకోసం పోరాడే వాళ్ళ సంకెళ్ళు పట్టుపడలుతున్నాయని స్పష్టం అయినా తమ ప్రయత్నాలు మానలేదు ఆరోగామి వర్గం. ఇదే రెండు వర్గాల మధ్య సంఘర్షణ.

పురోగామి వర్గం, చింతలూ, చీకటులూ, నిరాశలూ దుర్భర దారిద్ర్యంలూ మస్గుతూ నరులచేత ఏర్పడబడ్డ వక్రగతికి, సామాజిక వ్యవస్థకి, స్వస్తి చెప్పడానికే కంఠమెత్తేరు.

దోపిడీ వర్గం వారు స్వలాభాలు, దోపిడీ స్థిరంగా ఉండడానికి " గడియారపు ఉక్కుముల్లు" వెనకకు తిప్పారు. గడియారపు ఉక్కుముల్లు వస్తు ప్రతీక ద్వారా అసలే పురోగామి లోకానికి వ్యధల చేత కాలం గడవడంలేదు. దాన్ని మరింత వెనక్కి తీసుకుపోతున్నారు ఆరోగామి వర్గం, ఫలితంగా పీడితులు లక్ష్యహీనులై" తేచేరు.

ధనస్వామి స్వార్థానికి

చిహ్నములు, నిటారులు

గడియారపు టిక్కుముల్లు
వెనుకకు తిప్పారు వారు (7)

వెన్నెముక, పిటాలు లేని వస్తుగత ప్రతీకలతో ధనస్వామికి ఆయువు పట్టులాంటి వారిని, శక్తినిచ్చేటువంటి వారని వ్యంజితం, వీరే కాలాన్ని వెనుకకి తీసుకుపోతున్నారు. ఫలితం సంఘర్షణ.

చరిత్రలో / తిరిగిన / మరణపు / తిరగల్లో / బియ్యపుగింజల్లా
నలిగి నలిగి / మండిన గుండెల్లా /

గానుగలో / సున్నంలాగ / రైలు క్రింద పట్టాల్లాగ / చెప్పు క్రింద చీమల్లా (8)

వస్తుగత జంతు ప్రతీకలద్వారా సామాన్యుడు నలిగినలిగి ఒరిపిడికి గురి ఔతాడని, ఒక వర్గం మరొకవర్గాన్ని లోబచేస్తూ గురిచేసిందని సంఘర్షణ ఎక్కువైనపుడు అగ్నిగా మారడమనే శాస్త్రీయ విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. ఒరిపిడి పీడనకు సున్నం, బియ్యపుగింజ, పట్టాలు, చీమలు ఇవన్నీ పీడితులు. తిరగలి, గానుగ, రైలు, చెప్పు పీడించేవాళ్ళు. నలిగిన గుండెలు, పగిలిన గుండెలు, తరగిన కండలు వ్యక్తిగత ప్రతీకార్థంలో విప్లవానికి ప్రేరేపించబడి ఎర్రని జెండాలై ఎగురుతున్నాయి.

కమ్యూనిస్టు ప్రణాళిక మొదటి ప్రకరణ బూర్జువాలు-కార్మికులు. ఇందులో సామాజిక వ్యవస్థ ఉత్పత్తి విధానాలను బట్టి ఎలా మారుతుందో వివరించారు. ఇదే రెండు వర్గాలుగా బూర్జువాలకి కార్మికులకి ఉండే వ్యత్యాసంగా విశదీకరించబడింది.

అదృష్టవంతులు మీరు
వెలుగని ప్రేమిస్తారు
ఇరులను ద్వేషిస్తారు.

అభాగ్యులం మేము
సరిహద్దులు దొరకని
సంధ్యలలో మా సంచారం.
అన్ని సమస్యలే, సందేహాలే మాకు
వెలుగులోని చీకట్లో
ఇరులలోని మిణుగురులే చూస్తాం.
9.

మీరు మేము వ్యక్తిక ప్రతీకలుగా పెట్టుబడిదారి వర్గం శ్రామికవర్గం సూచిస్తున్నారు. వెలుగు, ఇరులు ప్రకృతి ప్రతీకలుగా అదృష్టవంతుడైన పెట్టుబడిదారు జీవితంలో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని చూడగలడు. కష్టాలు నష్టాలు, కన్నీరు వీటికి దూరంగా పానాలను కొంటాడు.

సంధ్య ప్రకృతి ప్రతీకలుగా అభాగ్యులైన శ్రామికవర్గం పరివర్తన దశలో ఉందని సూచన. అందుకే సందేహాలు. సమస్యలు

వెలుగు కలిగియున్నా పెట్టుబడిదారు స్వార్థమతి చీకటి, ఆ వెలుగులో చూడగల్గేంతవరకు ఎదిగేడు శ్రామికుడు.

ఇరులు, మిణుగురులు ప్రకృతి, జంతు ప్రతీకలుగా పెట్టుబడిదారు అతడి స్వలాభాలు వెలుగని చెప్పి చూపిస్తాడు. అందులో అన్యాయం, అక్రమం శ్రామికుడు గుర్తిస్తాడు. పెట్టుబడిదారు చేసే దగా, మోసం అన్యాయం చీకటిగా తలపిస్తుంటే దానిని ఎదుర్కోడానికి మిణుగురు అంత ఆశాజ్యోతి శ్రామికుడికి కనిపిస్తుందని సూచన.

మురికి బిడ్డల నడుమ | కంచుగోడలున్నాయి మీకు

మంచి గదులలోని | సంచరిస్తాయి మీ ఊహలు

ఇదివరకే ఏర్పడిందీ గది | అందుకే వర్ధించిన విస్తరి మీ జీవితం

నిష్కలంకితాలు మీవి

నూరు దీపాలలాగ ఒక సుగంధం

నూరు పుణ్యాలలాగ ఒక ఘోరం

స్వాత్మానసాలూ | వ్యాఘాతాలి

అడుగడుగున మీకు | మీవంటివారే

కనుక్కోవాలి. ఒక్క మీరు విస్తరే దొరకదు | జీవితపు పవ్వని

సందులకే ఆకర్షణ మీకు. (10)

కంచుగోడ, మంచి గది వ్యక్తిగత ప్రతీకలుగా పెట్టుబడిదారు తనకీ, క్రిందవర్గం వారికీ మధ్య బలమైన సరిహద్దులు ఏర్పరిచాడు అవి దాటి రావడానికి అతడు ప్రయత్నించడు. అతడి ఆలోచనలు అతడి ఉన్నతికోసం ఆ పరిధిలోనే తిరుగుతాయి.

"వర్ధించిన విస్తరి" పదబంధం చావు ఎరుగని జీవితం, భాగ్యతారాహిత్యం వ్యక్తం.

పెట్టుబడిదారు దృష్టిలో శ్రామికుడు చేసేవన్నీ దోషాలే. కాని శ్రామికుడు ఒక మంచిపని చేసేనని చాలా ఆత్మవిశ్వాసంతో నమ్ముతాడు. అది పెట్టుబడిదారుని విభేదించడమే. పెట్టుబడిదారీ వ్యవస్థలో, మంచిపేర పుణ్యంపేర శ్రామిక వర్గం పెట్టుబడిదారు ఉడుపులకి

మనసు లోతుల్లో ఉంది. పెట్టుబడిదారు తాను పుణ్యం చెయ్యబట్టే అదృష్ట వంతుడయ్యాను అనుకోవచ్చు. తాని కంట్లో నలుసులా శ్రామిక వర్గం చైతన్యంలో పెట్టుబడిదారుని నిలదీసి ప్రశ్నించినపుడు ఏహో అన్నీ పుణ్యాలే కాదు. ఏదో పాపం చేసి ఉంటాను. అనుకోడు. అది శ్రామికవర్గ దౌర్జన్యంగా చిత్రీకరిస్తాడు. దానిని బట్టి పాపపుణ్యాలు ఆతనికి నచ్చినవిధంగా మారుస్తుంటాడు, అని తెలుసుకోవచ్చు.

పెట్టుబడిదారు మంచి = శ్రామికుడి చెడు

పెట్టుబడిదారు చెడు = శ్రామికుడి మంచి

అడుగడుగునా వ్యత్యాసాలు వ్యాఘాతాలతో నిండి శ్రామికుడికి తను పండుతున్న తిండి తినడానికి కూడా అంతరమే.

మీ తమ్ముల చూపులు సరళరేఖలలా
రేఖ చెదిరిపోతే గాల్లోమని పోతారు (11)

సరళ రేఖ త్రిజ్యానిక ప్రతీక ద్వారా ఇతరుల దృక్పథంలో చూడడానికి ప్రయత్నించరని స్పష్టం. సరళరేఖ లా అన్యగా నడిచి పోతున్న పరిస్థితులకి ఏమాత్రం అవాంతరం వచ్చినా సహించలేరు.

మా దృష్టిది వర్తుల మార్గం
ఆద్యంత రహితం,| సంధ్యా జీవులం| --- మోకుగోడులు వేరు (12)

శ్రామికుడి దృక్పథం

వర్తులమార్గం, శాస్త్రీయ ప్రతీక, గాఢ వస్తుగత ప్రతీకల ద్వారా శ్రామిక వర్గం, ఆదిమ కమ్యూనిస్టు వ్యవస్థలా బయలుదేరి అదే మార్గానికి

చేరుకొంటుందని స్ఫురితం. గోడలు కులాలు, మతాలు సమాజ పురోభివృద్ధికి ఆటంకం కల్గించడానికి స్వార్థపరులు ఏర్పరిచేవి, అవన్నీ పగల గొట్టి సమాజ పురోభివృద్ధికి ఆటంకాలు తొలగించడమే శ్రామికుల ధ్యేయం.

ముళ్ళు రాళ్ళు అవాంతరాలెన్ని ఉన్నా

ముందు దారి మాది (13)

ముళ్ళు, రాళ్ళు, వస్తుగత ప్రతీకలుగా శ్రామికుడు వర్గరహిత సమాజం సిద్ధించడం కోసం చేసే ప్రయత్నంలో బాధలూ, అడ్డంకులూ ఉన్నాయి. దాని అంతిమ గమ్యం భవిష్యత్ వైపు. పెట్టుబడిదారులకి ఉన్న వ్యవస్థే నచ్చుతుంది. ఇంకా వెనుకకి ఫ్యూడల్ వ్యవస్థే బాగుందంటూ అరాచకపు పోకడలు, దర్పాలు అనుభవించాలనుకొనే వాళ్ళు ఉన్నారు. శ్రామిక వర్గం తప్పులు, బాధలూ అనుభవిస్తూనైనా మరో ప్రపంచాన్ని సాధించడానికి ముందుకు రావాలని, వ్యత్యాసాలు లేని సమాజస్థాపనకు శ్రమపడాలని అభ్యుదయకవి భావం.

సమాజంలో దుర్బల జాతిని బానిసలు చేసి

శారీరక ఊడిగం చేయించుకోవడం వాస్తవిక సత్యంగా పురాణాలలోను కనిపిస్తుంది. బానిసత్వమే ఒక రకంగా సేవ. ఈ సేవ ఫ్యూడల్ బూర్జువా వ్యవస్థలకూ పాకింది. ఈ విషయాన్ని శ్రామికులకు తెలియజేసి చైతన్యంతో వర్గపోరాటానికి సన్నద్ధుల్ని చేయడమే ఇందులోని ముఖ్యాంశం. పురాణ శక్తులు, వాహనాలు, ప్రతీకలుగా వర్గసంఘర్షణ కొత్త వ్యవస్థా ఆవిర్భావం

సూచించారు. మతం, న్యాయం, ధర్మం, సంప్రదాయం అనాదిగా వస్తున్నవే. ఆధునిక దృక్పథాన్ని పురాణశక్తులతో ప్రతీకీకరించడం సామాన్యుడుకి కూడా సులభంగా అర్థంకావాలని, మార్మికతను వివరించడానికి చేసిన ప్రయత్నం.

యముని మహిషపులోహ ఘంటలు
మబ్బుచాటున| ఖణేల్ మన్నాయి
నరకలోకపు జాగిలమ్ములు
గొలుసు త్రెంచుకు| ఉరికి పడ్డాయి
ఉదయసూర్యుని సప్తహయములు| నురుగలెత్తే| నోరువెళ్ళేయి|
కనకదుర్గా చండసింహం జూలుదులిపి, ఆవులించింది
ఇంద్రదేవుని మదపుటేనుగు ఘీంకరిస్తూ, సవాల్ చేసింది
నందికేశుడు| రంకెవేస్తూ| గంగడోలును కదిపి గెంతేడు
ఆది సూకర| వేద వేద్యుడు ఘుర్ఘురిస్తూ కోరసాచాడు|
పుడమితల్లికి| పురిటినొప్పులు| కొత్త సృష్టిని స్మరింపించాయి (14)

యముడు × మహిషం = సమధర్మం
నరకలోకం × జాగిలాలు = స్వేచ్ఛ
ఉదయసూర్యుడు × సప్త హయములు = చైతన్యం
కనకదుర్గ × చండసింహం = ధర్మాన్ని అణగద్రొక్కడాన్ని
శివుడు × నందికేశుడు = విలయకాల ప్రళయనృత్యం

భూమి x ఆదిసూకర వీదవేద్యుడు = కల్లోలం
(15)

మొదటి మూడు పాదాలలో చెప్పిన చైతన్యమూర్తి తర్వాత మూడు పాదాలలో యుద్ధసన్నాహం, చివరి పాదాలలో కొత్తసృష్టి వ్యక్తం. యముడు - నరకలోకం - ఉదయసూర్యుడు - తనక దుర్గ చండసింహం, ఇంద్రదేవుని మదపుటేనుగు, నందికేశుడు, ఆదిసూకర వీదవేద్యుడు, పురాణ ప్రతీకలలో పీడిత, పీడక వర్గాల వర్గపోరాట సన్నాహం వ్యంజితం మబ్బు, ఖణేళమనటం, గాలులు, పరుగులు, ఆవులించటం, ఘీంకారం రంకె, ఘుర్ఘురించటం, కోరసాచటం, పుడమితల్లి, కొత్తసృష్టి క్రియాత్మక, ప్రకృతి, వ్యక్తిగత ప్రతీకలలో చెప్పిన సూచన, యుద్ధసన్నాహం. రెండు వర్గాల సంఘర్షణ ఫలితంగా కొత్తసృష్టి పెట్టుబడిదారు స్వామికి వర్గపోరాటంలో సామ్యవాద సమాజావిర్భావం వ్యక్తం. అవతారం పురాణ ప్రతీక. సమాజవ్యవస్థ పతనావస్థకు చేరుకున్నపుడు ఆవ్యవస్థను సమాప్తి చేసి కొత్తవ్యవస్థను ప్రజాసౌకర్యార్థం సృష్టించడంకోసం ఆదిలో అవతారం ఎత్తడం జరిగింది. ఈ అవతార శక్తులు పీడితులని పీడకులనుంచి కాపాడారు. బూర్జువా వ్యవస్థలో చెప్పిన వీరులుగా చైతన్యవంతులై పీడితులను పీడకులనుంచి విముక్తి చేసి సమసమాజ నిర్మాణం చేయాలనే భావం వ్యక్తం.

పెట్టుబడిదారీ వ్యవస్థలో ఫ్యాక్టరీ ఉత్పత్తి సాధనాలలో ఒకటి. ఇది పూర్తిగా పెట్టుబడిదారు చేతుల్లో ఉంటుంది. శ్రామికుడు శ్రమపడుతున్నాడు. కాని కనీస అవసరాలు కూడా

సమకూరడం లేదు. కుక్కమందులాంటి ప్రజ ఎన్ని శరీరంతో ఉన్న
ఆతని పరిస్థితి ఈ విధంగా ఎందుకుంటుందని ఆలోచించడానికి
ఎవ్వరూ ప్రయత్నించలేదు. అతడికి ఆ ఆలోచనే రాదు. అతడి
ఆకారం మానవ మాత్రుడిదైనా అతనే ప్రశ్న వేస్తుంది. రెండు కాళ్ళ యంత్రాలు
ఎండో పైరసు ఎదిరించి వెళతాడు. ఆతని పని యమంలా మాత్రం
చిమటాక్కి తప్పిస్తాడు. తినే టాగరా కూలి ఆగలా రాయల్ కెళ్ళి
ఒక రాణి ఆగక్కే దక్కినట్లు సంపదలు అధికారం పెట్టుబడి దారికి
దక్కుతుంది. సృష్టి కర్త సర్వజీవులని సమానంగానే సృష్టిస్తాడా. తల
వారికి సుకుమారులకి కన్నతండ్రిలా తప్పిస్తున్నాడే! జీవచ్ఛవాల్లాంటి
శ్రామికులని కలవారికి బానిసలు సమర్పించడానికే సృష్టించాడా?

"political, Judicial, philosophical, Religious literary, artistic etc., development is based on economic development. But all these react upon one another and also upon the economic basis. It is not that the economic situation is cause, soley active. while everything else only passive effective there is rather interaction upon one another interaction on the base of economic necessity which at ultimately always asserts it self" (16)

బూర్జువాలు అన్యాయాలు చేస్తూ వాళ్ళు చేస్తున్న అన్యాయాలకు మతపు ముసుగు తొడుగుతారు.

ధనస్వామి అధికారం
దీనులకృషి ఫలితం దోచుకొనె
విషయం గమనిస్తూ | మాటాడని దేముడు | న్యాయం చేస్తాడా నేస్తం.

గుళ్ళు, గోపురాలు, ఉత్సవాలు వీటికి ధనాన్ని సమకూర్చేవారు ధనికులే.[17] వారే దేవుణ్ణి కూడా కొనేసారు. శ్రామికుడి కష్టనష్టాలకు దేవుడి మీద భారం వేసుకు కూర్చుంటే, ధనికుడు దేవుడు, కర్మ వీటిని అడ్డం పెట్టుకొని అన్యాయం చేస్తున్నాడు. మానవుడే సృష్టించిన మతం, దేవుడు తరతరాలుగా ధనికుడికి ఉపయోగపడుతున్నాయి. సాంప్రదాయ మతవాదం సామాన్యుణ్ణి అధోగతి పాలు చేస్తోంది.

అదిగో అది ఫాక్టరీ | ధనమదాంధ అధికారుల | కనికార రహిత గర్వం | ఆకృతియై |
నిలచిన ఫ్యాక్టరీ | అదిగో అది పొగగొట్టం | ధనస్వామి నిర్దయవర్తనం చూసి |
భుగభుగమని | పొగలెగజిమ్మే చిమ్నీ | లోకపు అవమానాలకు | కారుణ్యం |
మసిపూసే చిమ్నీ | అహంకార ధిక్కృతిగా భువి పేగుల దద్దరిల్ల
శృతిమాల గర్జిస్తోందదిగో |[18]

ఫాక్టరీ, పొగగొట్టం, చిమ్నీ, ఫాక్టరీగర్జన, మొదలైన పారిశ్రామిక ప్రతీకలుగా పెట్టుబడిదారు స్వభావాన్ని వర్ణించారు

రెండు కాళ్ళపై కదిలే / యంత్రాంతర్భాగమ్ముల దేహమ్ముల / ప్రతిస్పంద

బంధువులూ, రక్తవాహినిగా ధారవోసి / తేనెను సమీకరించేందుకు

మాత్రం / పుట్టిన కూలీలని చూస్తున్నావా /

తేనెటీగలు జంతుప్రతీకలుగా కూలీల శ్రమశక్తి వ్యక్తమౌతోంది

చెవుల్లేని బండరాతి దేవుడు / గుండెలేని బండరాతి దేవుడు

బండరాయి వస్తుప్రతీకగా గుండెలేదు కాబట్టి బండరాయి అన్నేడు

అనే భావం వ్యక్తమౌతోంది.

కూలీలకు వార్తే / యువమూర్తి లాభపు సంచుల అనుమతులకి

పాడతే / కూలీలయునా అరుసా / (౧౯)

లాభపు సంచి అనే వ్యక్తిగత ప్రతీకగా పెట్టుబడిదారు కళేవరాన్ని

స్ఫురింపజేస్తున్నారు.

అదిగో అటుచూడు / అట్టహాసం ఫ్యాక్టరీ / కూలీ నెమ్మకలవిన్నా /

సున్నంగా చిదుక కొట్టి / రక్తంతో రంగరించి / ధనస్వామి పాదమ్ముల

పారాణిని పూస్తున్నది / చూస్తున్నావా నేస్తం / (౨౦)

స్త్రీల అలంకారమైన పారాణి కొన్ని ప్రత్యేక శుభ సందర్భాలలో

పురుషులు సహితం వాడుతారు. కవి ఈ సంప్రదాయక ప్రతీక "పారాణి"

ద్వారా కూలీల రక్తమాంసాలు కరిగించుకొని పారిశ్రామిక వేత్తలు

నిత్యం పెళ్ళికొడుకుల్లై శుభ: భోగాలు అనుభవిస్తున్నారని స్ఫురింప జేస్తు

న్నారు

అగణిత (అసంఖ్యాక శతసహస్ర) శస్త్రాస్త్రాలు సహోత్తేజ వాహినిగా వస్తున్నపుడు.

అదిగో అది ఫాక్టరీ
శక్తి లేని హీన స్వరాన
అలసిన పెనుభూతంలా
బొబ్బలిలా | గర్జిస్తున్నది ఫాక్టరీ (21)
స్పృహ తప్పిన భుజంగం వలె | భుగభుగమని పొగలెగజిమ్ముతోంది -
చమ్న

పెనుభూతం భావాత్మక ప్రతీక, బెబ్బులి, భుజంగం అనే జంతు ప్రతీకలలో ఈ మూడు తమశక్తిని కోల్పోయినట్లు కాలం మారడంతో పెట్టుబడిదారు శక్తిని కోల్పోయినా ఇంకా హీన స్వరంతో గర్జిస్తూనే ఉన్నాడు. ఆఖరిక్షణం వరకు పెట్టుబడిదారు లొంగిపోడు. "పొగ" అనే వస్తు ప్రతీకతో పెట్టుబడిదారు మసిపూసి మారేడుకాయ చేసే విధానం తెలుస్తోంది.

ధనస్వామి దోపిడీలో | కట్టిన బలవద్దుర్గం | పునాదితో
కదులుతోంది | ఫట్ ఫట్ మని పేలుతోంది | (22)

దుర్గం అనే వస్తుప్రతీకద్వారా కట్టడి, రాచరికం, సమూలంగా అంతమౌతాయనే విశ్వాసం వ్యక్తమౌతోంది. పెట్టుబడిదారు ఊహాప్పసంద్రె లక్షలాది పీడిత జనసందోహం ఏకమైనపుడు.

కార్మిక కోపాగ్ని జ్వాలలకు | తాళలేని శలభం వలె | ధనస్వామి
తపతపమని | ప్రాణాంతం వణికిపోయి | విప్లవశక్తికి, పాదా
క్రాంతుడయే | శుభసమయమ్ముదె | ఆసన్నమవుతున్నది (23)
ఆరంభించండపుడే

"నల్లధనం" జంతుప్రతీకలతో పెట్టుబడిదారు కార్మికులకో పాక్షిక్షటులకు తాత్కాలిక ప్రజలకి అవసరమయ్యే పంటలు పాడుచేసే మిడతలు పంటలకి ఆహుతైనట్లే పారిశ్రామిక శక్తి ప్రజలకోసపు పంటలలా ఆహుతి అవ్వ రాదని హెచ్చరిక.

ప్రపంచాన్ని | ప్రాణంలాంటి | బలియయ్యాను | ఉరితీయ్యాను | నిరంకుశత్వపు
ఉక్కుపాదులు అణిచింజన | నియమనిబంధనల | తెగగొట్టేందుకు
పోరాటంలా | రగుల్తోంది చూశారా | నరులందరి విజపుటవధికి |
నడిపించే నవయుగ మధుకీల | 2.4

బలి, ఉక్కుపాది, నియమనిబంధనల పోరాటం | సాంప్రదాయ, వస్తుగత ప్రతీకలతో సామాన్యుల్ని బాయితుల్ని బలితీయడానికి, ఉరితీయడానికి పెట్టుబడిదారు నిరంతరంగా సడలించని వ్యవస్థ తయారుచేసి పెట్టాడు. నియతి అనే సంకెళ్ళు ఛేదించడానికే కార్మిక శక్తి బతటపడుతోంది. మధుకీల అనే వ్యక్తిగత ప్రతీకతో తీయని జ్వాల అనే విప్లవార్థంలో ప్రయోగిస్తున్నారు. ప్రణయంలో బాధ ఉన్నా ఆహ్వానించినట్లే విప్లవం లోనూ బాధలుండవచ్చు అయినా ఆహ్వానించినట్లే నవయుగానికి మధుకీల నరులందరికీ విజయపుటవధి.

అదే అదే | ఆనాటికి, ఈ నాటికి | అదే అదే
కొద్ది మంది లోకాన్నంతా | కొల్లగొట్టుటాని | అదే విధానం
ఉదరంలో | క్షుధాజ్వాల | వగతి | సాగతి | మొగసిన

భుగభుగమంటలు భోగిమంటై | శ్రీమంతుల సంక్రాంతి మంటై |
అనాదిగా లోకంలో జరుగుతున్న | తారతమ్యాల | ఫలితంగా | ఈనాటికి
పతితులకూ పీడితులకూ | కార్మికులకు కర్షకులకు | కలిగిన
చైతన్యపు మంటకు ఊదు మంటై (25)

భోగిమంటలనే సంప్రదాయప్రతీకద్వారా ఆకలి మంటల పరిహారం ఆలోచించకుండా ఆకలిమంటలనే చలిమంటలు, భోగిమంటలు చేసుకొని శ్రీమంతుడు సంక్రాంతి చేసుకొంటున్నాడు. అనాదిగా ఉన్న తారతమ్యాల ఫలితంగా ఆకలిమంటలకి పతితుల, పీడితుల, కార్మికుల, కర్షకుల చైతన్యపు మంటలు ఊదుమంటలవుతాయి ఇలా పొర్లాడి పోతున్నాడు శ్రీమంతుడు. ఆకలితో ప్రాణాలు పోగొట్టుకొంటున్నాడు పేదవాడు. ఈ రెండు అసమానతలకు స్థానం లేని లోకం కోసమే విప్లవ వీరుల సైన్యం కోరుతూంది.

బంధీకృతధనికశక్తి | పొగగొట్టపు భుగభుగలో |
తెలతెలవై వెలవెలవై | పోతున్నది | వస్తున్నది
మహాశక్తి ప్రజాశక్తి (26)

ధనిక వర్గం ఉత్పత్తి సాధనాలను స్వంతంచేసుకొని కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా పీడించింది. నేడు కార్మికులు విసిగి విజృంభించారు. ప్రజాశక్తిలో కలిసేరు. ఆ కార్మిక శక్తి పొగలో ధనికవర్గం వెలవెలపోతుంది.

పొగగొట్టపు భుగభుగ వస్తుగత ప్రతీకద్వారా కార్మికశక్తి పగ, క్రోధం వ్యక్తం చేస్తున్నారు. శ్రమశక్తి ఒకరిదే ఉంది. అనుభవం మరొకరిది. కష్టపడందే అనుభవించే హక్కు ఎలా వస్తుందని ప్రశ్నిస్తున్నాడు ఉన్నాదయకుడు.

ప్రకృతి కుసుమించిన సర్వం / ప్రతివ్యక్తి సుఖించినుకాదా" (27)

ఈ ఆర్థిక వ్యత్యాసాలు సంపదలు ఒకేచోట కేంద్రీకృతమవడం వల్ల ఏర్పడ్డవి. దానిలో ప్రతిభ, శక్తి గుర్తించబడడంలేదు. ఎండలో పడి కండలు కరిగించినా తిండి, బట్ట లేక ఆకలి సావసారాలతో కుమిలిపోతున్నాడు శ్రమజీవి. అదృష్టం అనే పెద్దలు అన్యాయంగా దోపిడిగా దాచిన ధనాన్ని ఆసరాగా చేసుకొని అనేక విధాల దేశాన్ని దోచుకొనే విషాద పరిస్థితులకి తుదిమాట చెప్పాలనే ప్రజాశక్తి సంఘటితమై వస్తోంది

చరిత్రకు కాలం తీరిపోయింది. చరిత్రలో ఉన్న ఉపమానాలకు స్వస్తి చెప్పడం జరిగింది. ముదుసలి చరిత్ర కాలమాసన్నమైన సమయంలో జరిగిన గాథలు స్మరించుకొంటోంది.

"ఈ కుచేల అన్నార్తులలోకం
- - - - - -
మదాంధ - దుశ్శాసన
కర్కశ పరిపాలన" (28)

కుచేల అన్నార్తులు, దుశ్శాసన కర్కశపాలన, పురాణప్రతీకలలో అన్నార్తుల స్పృహ తప్పే గొంతులు, అది పట్టించుకోని దుశ్శాసన పాలన చెబుతున్నారు

విలాసాల కైలాసం కట్టుకొన్నా
కుబేర లాభార్థుల లోకపు
కర్కశ పాలన (29)

విలాసాల కైలాసం, రూపకంతో, కుబేర లాభార్థులు అనే పురాణ ప్రతీకలతో ధనస్వాముల వారి భోగభవనాలు వ్యంజితం. "ఆకలి నాలుకలు" వైయక్తిక ప్రతీక తిండి కరువైన అతిబీదవాడి ఆకలి బాధను తలపింప జేస్తుంది. తిండి ఎక్కువై ఆమోసంతో వళ్ళు పెట్టుబడిదారు అన్నార్తులు ద్వారాల దగ్గర అలమటిస్తున్నారనే ధ్యాస లేకుండా ఉన్నారని వ్యక్తం.

చరిత్ర ముసిల్ది | విస్తుపోయింది
ధనస్వాముల లోకపు కోపం
పేదజనుల లోకం పై విసిరిన
పగనాగుల శాపానికి
చెంచేరయింది పాపం ముసిల్ది (30)

పేదజనులలోకం కోర్కెలతో ధనస్వాములు పగనాగులై శాపాలు పెడతారు "పగనాగులు" అనే జంతుప్రతీకలతో ధనస్వాముల పగ, క్రౌర్యం వ్యంజితం. అన్నార్తులందరూ ఏకమైన రోజున ప్రళయం వస్తుంది. శ్రీమంతుడి వైభోగం శ్రమజీవుల స్వేద బిందువులను నాణేలుగా మార్చుకోవడం వల్ల సాధ్యమౌతోంది.

కాలగతిని పరిశీలిస్తూ
కాంతి తరంగాలని చూస్తూ

పాపం చరిత్ర ముసిల్ది | పిరికి గుండెవలె బేజారయింది (31)

క్రాంతి తరంగం వ్యక్తిగత ప్రతీకలుగా ఉత్తేజాన్ని, ఆకలినాలుకలు తమ ప్రయత్నాన్ని సాగించే తపన వ్యక్తం.

దుశ్శాసన రాజ్యంలో
ధనస్వామి కఠోర పరిపాలనలో
కుబేర దుర్గాలను
గుభిల్లు గుభిల్లుమని కూలుస్తున్నవి (32)

దుశ్శాసన రాజ్యం, కుబేరదుర్గాలు అనే పురాణ ప్రతీకలుగా కఠోర కర్కశ పాలన, ధనవంతుల విలాస జీవితం వ్యక్తం

కుబేరలోకం సమాధిపై
పేదజనుల కుచేల లోకం (33)

కుబేరునికి, కుచేలునికి మధ్య సంఘర్షణా సమసమాజాన్ని ఇవ్వడం చరిత్ర తన కళ్లలో చూసుకొంది. అది ఆకలి నాలుకలు ఏకమవ్వబట్టే సాధ్యమైంది.

గతితార్కిక చారిత్రక భౌతికవాదం ప్రకారం పెట్టుబడి దారి కాలం నాటికి చరిత్ర మలుపు తిరగవలసింది. అందుకే చరిత్ర ముసిల్ది అయిందనడం. చరిత్ర పక్కున నవ్వడం, బోరన ఏడ్వడంలో అతిహీనమైన సాంఘిక వ్యవస్థ చూసుకొని ఆవేదన. ఏమీ చేయలేని దయనీయస్థితి వ్యక్తం. ఎందరో రాజులు కాలగతిలో గతించిపోయారు. సామాన్యుడి జీవితంలో మాత్రం మార్పు లేదు. ఈ వ్యవస్థకు ముగింపు

కొత్తవ్యవస్థకు సమయం రాబట్టే చరిత్ర మంత్రసానితనం పొంచి "కాలగతికి - నూతన జగతికి" ప్రభవించే సమయాన్ని ఆహ్వానిస్తూ కొత్తవ్యవస్థకి స్వాగతం పలికింది.

గడ్డి పరకని చులకనగా చూడ్డం అనుభవంలోని ఉన్నదే. ఐతే గడ్డిపరకే ఒక్కొక్కసారి అవసరం వస్తూంటుంది. గడ్డిపరకే ప్రకృతి ప్రతీక సామాన్యుడు శ్రామికుడు శ్రామికుడి జీవితం మీద పెట్టుబడి దారుడు నడుస్తున్నాడు. శ్రామికుడు పెట్టుబడిదారుకి పట్టుతీవాని. పల్లకీ దిగని పెళ్లికొడుకులు సాంప్రదాయప్రతీకలో బాధ్యతారహిత సుఖజీవనాసక్తిని వ్యంజింపజేస్తున్నారు. నిస్సహాయంగా లోలోన కర్కశించుకొంటూ గత్యంతరం లేక పెట్టుబడి దారు జులుం భరించిన సామాన్యశ్రామికుడు చైతన్యం తెచ్చుకొని సమానశక్తి సంతరించుకొని తన జీవితం మీద నడిచే పెట్టుబడి దారుని ఆగండి! అని గద్దించగల్గేడు.

ఈ లోకంలో గడ్డిపరక చులకనైన వస్తువే కావచ్చు.

కాని పసుల నోట పాయసాన్ని

మీ సుకుమార। పాదాల మకరికను

గడ్డి పరకను। గడ్డి పరకను। నడవండి। నడవండి। నామీంచి నడవండి

మాతృవర్గం నాదు। మా అన్న

పన్నగముల। రసములుత్తరించిన। మిన్న

దర్భలు కూడ గడ్డి జాతివి, కాబట్టి మాతృవర్గంలోవని (34) చెప్పుకొంది దర్భలు ఒకానొకప్పుడు (గరుత్మంతుని తథాసందర్భం) సర్పాల నాలుకల్ని

చెప్పడం జరిగింది. ఆ కథ గుర్తు చేస్తోంది.

"పన్నగముల రసనలుత్తరించిన మిన్ను" అనే పురాణ ప్రతీక ద్వారా మన్నులన్ని గడ్డి పరకల్లా తేలికగా చూడకండి. మొలిపించి వచ్చిన విప్లవ వీరులు మీ దారుల నాలుకలు చీల్చగలరు "సుమా" అనే హెచ్చరిక వ్యంజితం.

మిన్ను చీల్చిన | రక్త పతాకం | మన్ను సత్తువే | తెలిపింది | ప్రభాత
పశ్చిమానిలము
పాడిన పాట | కాకాసురుని కథ | జ్ఞాపకం తెచ్చింది | నన్నునే తెలుసుకొన్నాను |
ఆగండి | ఆగండి | (35)

మిన్ను రక్తపతాకం ఎత్తింది. అది మన్ను సత్తువ కూడా తెలుసుకొనేలా చేసింది. మిన్నును ఆశ్రయించుకొని ఉండేవి గడ్డిపరకలు. వాటికి జ్ఞానోదయాన్ని కల్గించి వర్గచైతన్య స్ఫూర్తితో మేలుకొలుపు తీయమని సమాయత్తం చేసింది. జాతిమేలుకొనే ప్రభాత కాలమౌతోంది. దానికి అనుకూలంగా పశ్చిమానిలం వీచుతోంది. పశ్చిమానిలం వైయక్తిక ప్రతీక ద్వారా శ్రామికులు విప్లవించి ఒక పడమటి దేశంలో సర్వజన సౌభాగ్యవంతమైన రాజ్యాన్ని ఏర్పరచుకొన్నారని సమాచారం తెచ్చింది అని సూచిస్తున్నారు. పశ్చిమానిలం పాడిన పాట కాకాసురుడు రాముడంతటి వాణ్ణి పొడిచి బాధించిన కాకాసురుడి కథ జ్ఞాపకం చేసింది. పురాణప్రతీకలో సామాన్యుడే, శ్రామికుడే అయినా వర్గచైతన్య స్ఫూర్తి అనే మంత్రశక్తి లభించినపుడు

శక్తివంతం కాగలదని పీడకులకు వ్యతిరేకంగా సాయుధులై సంఘటించి నపుడు అణచి పెట్టేవారికి తావుండదని భావం. అందుకే గడ్డిపరక తనపై నడిచేవారికిక తావుండదని 'ఆగంటిక' అని హెచ్చరించింది.

త్వమేవాహమ్‌లో[36] కాలం ప్రధాన వస్తువు. కాలం ప్రవాహంగా ఊహించబడింది. కాలం అనే ప్రవాహం ఉపనదులను చేర్చుకొంటూ ప్రవాహ దశలూ అంతమౌతుంది.

కాలం - గడియారం - వైజ్ఞానిక ప్రతీక

ఇసుక గడియారం - విశేష ప్రభావమున్న భారతీయులకి ప్రతీక

నీటి గడియారం - నవీన భావాలకి, పురోగమనానికి చోటివ్వలేని ఛాందసులకి ప్రతీక

గంటలు - పెట్టుబడిదారుకి ప్రతీక. వీళ్ళు కాలాన్ని ముందుకు తోసుకుపోయే వాళ్ళమని భ్రమపెడుతూంటారు

నిముషముల్లు - మధ్యతరగతి

సెకెండ్లు - శ్రామికజాతి

చిన్నముల్లు - పెట్టుబడిదారీ మనస్తత్వం

పెద్దముల్లు - మధ్యతరగతి వారి మనస్తత్వం

సెకండ్ల ముల్లు - శ్రామిక వర్గ మనస్తత్వం

స్టాప్ వాచ్ - విప్లవాన్ని కొలిచే సాధనం

అలారం - సమకాలీన సమాజస్థితిని గురించి చెప్పేది.

ఉపనదులు - జీవితంలో జరిగే కొన్ని సంఘటనలు

↓ ప్రకృతి ప్రతీక.

సమాజంలో అంతర్లీనంగా ఒక గందరగోళం ఉంది.
సమాజానికి ఆయువుపట్టైన మధ్యతరగతిలో చైతన్యం ఉందికాని క్రియాశీలత లేదు. శ్రామికుడు బ్రతుకు ఈడ్చుకుంటూ ముందడుగు స్వశక్తితో వేయలేని స్థితిలో ఉన్నాడు. పెట్టుబడిదారులు ఇన్నాళ్ళు కాలాన్ని ముందుకు తీసుకుపోతున్నామనే భ్రమలో మునిగేరు. ఇంకా ఇలా ఎన్నాళ్ళంటుంటే ప్రపంచపరిస్థితులు ఆకళింపు చేసుకున్న వర్గం, సమాజం, దేశం బాగుపడదంటూ కష్టపడతుందానే " ఈ సివిలిజేషన్ బొల్లి ఇక భవితవ్యములు కల్ల" (36) అంటూ తీర్మానిస్తారు. ఇసుకలో ఏది ఏవిధంగా అభివృద్ధి చెందలేదో వీళ్ళవల్ల సమాజం పురోగమించదు. భ్రాంతిస భావాలున్న మరోవర్గం మతం, సంప్రదాయం అంటూ సమాజాన్ని ముంచి వేసి మానవుడికి ఊపిరాడకుండా చేశారు. కాలమనే ప్రవాహంలో ఉపనదులనే కొన్ని జీవితసంఘటనలు కలిసి ప్రవాహ దశను మారుస్తుంటాయి.

"త్రాపేవాహిని" లో పెద్ద ముల్లి ద్వారా సుమతీ శతకంలో 'బలవంతమైన సర్పం చలిచీమల చేత చిక్కి చావదె' అన్న భావం; పైథాగరసి సిద్ధాంతం కలిపి వర్గసంఘర్షణ సిద్ధాంతాన్ని సామ్యవాదానికి అన్వయించేరు.

సర్పం — బూర్జువా వ్యవస్థ   చిన్నచిన్న చీమలూ వస్తైరా
చీమలు — శ్రామిక వర్గం   అదుసుభుజం తీసుకోండి
బలవంతమైన సర్పం.... (37)

చిన్నచిన్న చీమలు అదుసుభుజం. అదుసుభుజం మీద ఆధారపడింది

లంబం ( ఊర్ధ్వావస్థ) ఈ రెండింటి సంఘర్షణం అనివార్యం అని మార్క్స్ సిద్ధాంతం. ఈ రెండింటి సంఘర్షణా ఫలితంగా ఏర్పడేది కర్ణం మీద చతురస్రం - సామ్యవాద సమాజం

గతితార్కిక భౌతికవాదం ప్రకారం సంఘర్షణా ఫలితం నూతనావస్థ. ఈ విషయాన్ని చమత్కృతితో వ్యక్తీకరించేరు ఆరుద్ర.

'తథాస్తు'(38)లో లోహాలను ప్రతీకలుగా తీసుకొని వర్గ సంఘర్షణా సిద్ధాంతాన్ని ధ్వనింపజేశారు.

రాగి + తుత్తునాగం. - శ్రామిక + మధ్యతరగతి వర్గాలు
ఇనుము - పెట్టుబడిదారీ వర్గం

శ్రామిక వర్గం మధ్యతరగతి వర్గం కలిస్తే వచ్చే చైతన్యమే తలవంచని ఇనుముని (పెట్టుబడిదారీ వర్గం) అయస్కాంతంగా మార్చగల్గుతుంది వస్తుగత ప్రతీకలతో గతితార్కిక భౌతికవాద సూత్రాన్ని అన్వయించేరు.

"వేదనాశకలం"(39)లో

అఖండజ్యోతి - జ్ఞానానికి ఆదర్శానికి
ప్రజాబలం గెలుస్తుందనే ఆదర్శభావాలకి ప్రతీక

నీలం - శ్రామికశక్తికి ప్రతీక
ఎరుపు - విప్లవానికి ప్రతీక
ఆకుపచ్చ - సఫలత్వంతో పాటు వినాశనాన్ని సృష్టించగల్గే మేధావి వర్గానికి ప్రతీక.
పసుపుపచ్చ - శుభప్రదమైన సమసమాజానికి ప్రతీక.

వ్యక్తిగత ప్రతీకలలో సమసమాజం రావాలనే ఆకాంక్ష వ్యక్తం
కార్మికశక్తి చైతన్యంలో మేల్కొంటుంది. ఫలితంగా విప్లవ భావాలు
చోటు చేసుకొంటున్నాయి. కార్మిక శక్తిలో కార్మికుడు, కర్షకుడు,
శాస్త్రజ్ఞుడు అందరూ తమకు తగ్గ ఫలితం లేదనే భావాలు వ్యక్తం
చేశారు. కవి ఆదర్శం సమసమాజమే.

వృక్షశాస్త్రానికి సంబంధించిన ఒక సిద్ధాంతంలో
శ్రామిక వర్గం పెట్టుబడి దారీ వర్గాలని సూచించారు. పుష్పం అడుగున ఉండే
రక్షక పత్రాలు కాపాడుతూ ఉంటాయి. కాని వేరే పుష్పం నుంచి వచ్చే
పరపరాగ సంపర్కానికి అవి పనికి రావు. పూమీద కీలాగ్రం మాత్రమే
పర పరాగ సంపర్కానికి పనికి వస్తుంది.

ఇక్కడ రక్షక పత్రాలు — శ్రామికులు ప్రకృతి ప్రతీకలు.
కీలాగ్రం - పెట్టుబడి దారీ వర్గాన్ని

వ్యంజింప చేస్తున్నారు. "సమాజ మొక్క పూరా విప్పారిన పుష్పం" అనడంలో
సమాజ చక్రం శ్రామికుల మీదే ఆధారపడి ఉంది. కాని ఫలితాన్ని
అనుభవించేది పెట్టుబడిదారీ సమాజంలో పెట్టుబడి దారు.

'సముద్ర మథనంలో' (40)

సముద్రం - సమాజానికి
దేవ దానవ శక్తులు - శ్రామిక పెట్టుబడి దారీ వర్గానికి ప్రతీకలు.
పురాణ ప్రతీకలలో వర్గ సంఘర్షణ వ్యక్తం.

సముద్రమథనం జరిగింది సంఘర్షణ చెలరేగింది.

సంఘర్షణలు ప్రారంభమవటంలోనే ఎప్పుడూ సత్ఫలితాన్ని ఇవ్వదు. మొదట హాలాహలమే వస్తుంది. అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన వలసి వస్తుంది తర్వాతనే అమృతం సిద్ధిస్తుంది.

ఇక్కడ హాలాహల అణచివేత సామాజిక విజయం. అమృతం సమసమాజం. ఫలితం అన్ని వర్గాలకీ హెచ్చుతక్కువలు లేకుండా లభిస్తుంది.

మానవ జాతిలో బలవంతులు దుర్బల జాతిని పీడిస్తూ, బానిసలను చేస్తూ దళితులను కాళ్ళకు అణచడంగా కనిపిస్తుంది భౌతిక వాదికి. జరిగిన చరిత్ర వర్గ సంఘర్షణల చరిత్రగా భౌతిక వాది నిరూపణే వీరి చరిత్రలు. భౌతికవాది దృక్పథంలో చరిత్ర అర్థం, సారం, భిన్నమైనవి. "తారీఖులు దస్తావేజులు కాదనడం" ఆ దృష్టిలోనే. చరిత్రలో ఉన్నది పాలక వర్గపు జీవితం. అయితే భౌతిక వాది గుర్తించమంటున్నది వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు. దోపిడీ సంస్థలు ప్రజల మీద పడి దోచుకుంటూ సమాజంలో భయాన్ని, ఆందోళన పుట్టించి కాలంలోపాటు సామాన్యుని పురోగమించకుండా చేశారు. ఈ నీ వైకింగులు, శ్వేతహూణులు, "ధగ్గల కత్తెర" కాలానికి కత్తుల వంతెన" (41) అనే వైయక్తిక ప్రతీకలో వ్యక్తం. కాలాన్ని రక్తపాతంలో ప్రవహింప చేయడానికే వీళ్ళంతా పాశవికబలం ఉపయోగించారు.

అజ్ఞానపు అంధకార యుగంలో మఠాధిపతులు స్వార్థపరులై సామాన్యప్రజల్ని బానిసలని పాలించేరు. ప్రజల్ని అసరా

తీసుకొని పరికాగానే సామ్రాజ్యాధిపతులయ్యారు. అజ్ఞానంలో సామాన్యుడు తనకు జరిగే అన్యాయాన్ని గుర్తించలేకపోయాడు. సామ్రాజ్యాధిపతులైన వీరే సామాన్యులను చట్టాలపేరుతో స్వేచ్ఛకు దూరం చేసారు.

ఇతరేతర శక్తుల తేస్తే| పడిపోయెను పేకమేడలై
పరస్పరం సంఘర్షించిన| శక్తులలో చరిత్ర పుట్టెను (41)

పారిశ్రామిక నాగరికతలో వచ్చిన బూర్జువా వ్యవస్థే ఇతరేతరశక్తి. బూర్జువా ఫ్యూడల్ వ్యవస్థల సంఘర్షణా ఫలితంగా ఫ్యూడల్ వ్యవస్థ పునాదులు తెగుతుండా కూలిపోతుందని పేకమేడలు వస్తుప్రతీకలో వ్యాక్యం

దేశ చరిత్రలు ఖండికలో (శ్రీశ్రీ) స్థూలంగా 3 విషయాలు చర్చించారు. గతితార్కిక భౌతికవాద దృక్పథాన్ని చరిత్రకు అన్వయించడమే గతితార్కిక చారిత్రక భౌతిక వాదం.

1. చరిత్ర అంటే పాలకవర్గ పక్షపాతంతో రాసిన చరిత్ర కాదు
"గతమంతా తడిసె రక్తమున కాకున్న కన్నీళ్లతో"
2. ఫ్యూడల్ వ్యవస్థలో మోసాలు, దగాలు, కుట్రలు, దోపిడీలు చరిత్రలో విజయయాత్రలయ్యాయి. దోపిడీ సొంపుల గురించి ఫ్యూడల్ వ్యవస్థలో చరిత్రకారులు పట్టించుకోలేదు.
3. వ్యవస్థ శిథిలమై కొత్త వ్యవస్థ వస్తుందనే గతితార్కిక సూత్రం ప్రకారం ఫ్యూడల్ బూర్జువా సంఘర్షణలో బూర్జువాశక్తి గెలిచింది. ఫ్యూడల్ వ్యవస్థ నాశనమైంది. బూర్జువా వ్యవస్థ

శాస్త్రాన్ని కూడా అదుపులోకి తెచ్చుకొంది. ఇంకా దోపిడీ, దుర్మార్గం ఎక్కువయ్యాయి. దోపిడి విధానం పుంజుకుంది.

4. బూర్జువాల అక్రమాలు గ్రహించగల్గే" చిరకాలం జరిగిన మోసం/ బలవంతుల దౌర్జన్యాలు/ ధనవంతుల పన్నాగాలూ/ ఇంకానా ఇకపై చెల్లవు అని తీర్మానించారు. చారిత్రక యథార్థశక్తి చాటిస్తారిక గొంతుకలూ అని పేర్కొన్నారు.

5. చరిత్రలో విజిత పక్షం పూర్తిగా తెరమరుగున పడింది.

అందుకే ఇతిహాసపు చీకటికోణాలు వెతకడం. పూర్వపు దృక్పథంలో ఆలోచించే చరిత్రకారుడు

దండయాత్రలు — సామాన్యుల సాహసం
తాజ్‌మహల్ నిర్మాణం — కూలీలెవ్వరు
పల్లకీ ఎక్కితే — బోయీలెవ్వరు
అల్పరూప శిల్పాలు — చెక్కిన శిల్పులు
సాహిత్యం — మానవ వికాస కథనం.

ఏ వెల్లువకీ ప్రస్థానం
ఏ స్వప్నం? ఏ దిగ్విజయం (42)

వెలుగు ప్రస్తుతి ప్రతీకలూ బూర్జువా వ్యవస్థలో చీకట్లో ఉన్న శ్రామికుడు సామ్యవాద వ్యవస్థలో కాంతివంతమైన జీవితాన్ని అనుభవిస్తాడని స్పష్టం. శ్రామికుడి వెల్లువే ఈ ప్రస్థానం. మహాప్రస్థానమే

శ్రామికుడి జీవితంలో కాంతిని, జ్ఞానాన్ని కల్గించేది.
చరిత్రలో వర్గకలహాలను గుర్తించాలి. వర్గరహిత సమాజం వైపు
ఎలా పురోగమిస్తున్నారో సామ్యవాద చరిత్రకారుడు నిరూపించాలి.
ఈ ప్రస్థానమే అభ్యుదయప్రస్థానం అదే సమసమాజం.

1 అనంతసంగ్రామం, అగ్నిధార, దాశరథికవిత. పుట 104.

2. మేదినోత్సవం విప్లవాత్మ, పుట 35.

3 ఆః మహాప్రస్థానం, (శ్రీశ్రీ), పుట 59

4. బానిసల ఉండయంత్ర), వజ్రాయుధం. సోమసుందర్ పుట 41

5 " " " "

6 " " " పుట 42

7 " " " పుట 43

8 ఈ శాబ్దిన నయాగారా, పుట 20, 21.

9. స్వాత్సానం, మహాప్రస్థానం, (శ్రీ)(శ్రీ) పుట 81

10 " " " పుట 82

11 " " " పుట 87

12 " " " పుట 89

13 " " " పుట 83

14 అవతారం, మహాప్రస్థానం, (శ్రీ)(శ్రీ) పుట 24.

15 విప్లవ కవిత్వంలో ప్రతీక, (ప్ర)భాకర రెడ్డి. పుట 94.

16. Engles in his letter to W. Borgius, Marx Engles Selected Letters P 101.

17. పోస్టర్, వజ్రాయుధం, సోమసుందర్ పుట 28

18 " " " పుట 24, 25.

19 " " " పుట 26

20. శాస్త్రకళ, వజ్రాయుధం, సోమసుందర్, పుట 27.
21 ” ” ” పుట 28.
22. ” ” ” పుట 80.
23 ” ” ” పుట 30.
24 జయిస్తుంది, నయాగరా, పుట 43-44.
25. ” ” పుట 46-47
26. ప్రజాశక్తి, నయాగరా, పుట 63.
27 ” ” పుట 66.
28. ఆకలినాలుకలన్నీ, వజ్రాయుధం, సోమసుందర్, పుట 37.
29. ” ” ” పుట 38
30. ” ” ” పుట 38
31. ” ” ” పుట 39
32. ” ” ” ”
33. ” ” ” ”
34. గడ్డిపరక, రుధిరజ్యోతి, శ్రీరంగం నారాయణబాబు, పుట 30.
35 ” ” ” పుట 32.
36 త్వమేవాహమ్, ఆరుద్ర, పుట 35.
37. ” ” పుట 23.
38. తథాస్తు, త్వమేవాహమ్ ఆరుద్ర పుట 36.
39. వేదనాశకలము, త్వమేవాహమ్, ఆరుద్ర పుట 134

40 సముద్రమథనం; సంఘర్షణ, రంటాల పుట 17.

41 జీవచరిత్రలు, మహాప్రస్థానం (శ్రీ)(శ్రీ) పుట 75

42 ″ ″ ″ పుట 77.

<u>ప్రబోధం</u> :- అభ్యుదయ కవిత్వంలో ప్రబోధం ప్రధానంగా మూడు విధాలుగా కనిపిస్తోంది. (I) ఆధునికులని అభ్యుదయ కవితోన్ముఖులను చేయడం (II) సామాన్య జనులలో చైతన్యాన్ని చిగురింపజేసి విప్లవోన్ముఖులను కావించడం (III) విప్లవోన్ముఖులైన వారికి వెన్నుదన్నుగా నిలచి, మనోబలాన్ని అందించడం.

I సమాజంలో ప్రశాంతత నివురుగప్పిన నిప్పులా ఉంది

"భూమిధ్వని వైదిక ప్రతీకలతో సమసమాజావిర్భావానికి చేసే యజ్ఞకాండలతో అభ్యుదయకవి గీతమే ప్రారంభ మయ్యె.

"శారద రాత్రి। శంకరుఫాలం
బూది పవిత్రత బూరా పూదింది" (1)

శారద రాత్రి - ప్రకృతి } ప్రతీకలతో
శంకరుఫాలం - పురాణ }

వెన్నెల రాత్రిలో ఆహ్లాదానికి బదులు ప్రళయ విధ్వంసం సూచించ బడుతోంది.

"ఘటిల్లమంటూ తీకుండాకి గల్లుదాటిన ఆత్మ (2)
— — — జగమంతా కమ్మరి వధని చెప్పింది.

ఈ పంక్తులు తిరుగో దమానికి, విప్లవ శక్తికి సంకేతం. నిద్రలోంచి జాగృతి. ఒక వ్యక్తికాదు శక్తి. ఈ కారణం చేతనే ఘటిల్లమంటూ అని వర్ణిస్తున్నాడు కవి. "నరుడై నల్లబడి" అనడంలో భారతీయుడు

'జగమంతా' కమ్యూనిటీ అనడంలో ఒకడు సమ్మెటలో కాల్చే వాడు, ఒకడు సమ్మెట దెబ్బలను భరించేవాడు అని ధ్వనిస్తోంది. జగమంతా బలవంతుడు బలహీనుణ్ణి దోచుకొనే వ్యవస్థ. జగమంతా ఇంతేనని చెప్పేరు.

"నా నరాల తీగల వరాల పాటలు పాడ
- - - - - - . సముద్రపు సంజీవి పర్వతమైంది" (3)

సముద్రం — ప్రకృతి } ప్రతీకలలో
సంజీవి పర్వతం — పురాణ

ప్రపంచంలో అధిక భాగం అభ్యుదయగీతంలో మానవుడికి ఉపయోగం అవుతుంది.

"నీలి హంసనైతే నల్లగా ఉన్నానేమన్నా
నిద్రపోవడా | తెలియదా దానితత్వం మని" (4)

హంస తెల్లగా స్వచ్ఛంగా లేకుండా నల్లనైంది. నిద్రిస్తున్న గరళకంఠుడి కంఠాన్ని కొరకడం వల్ల గరళకంఠుడు ప్రళయ తాండవం చెయ్యవలసిన సమయంలో నిద్రిస్తున్నాడు. అందుకే హంస నల్లబడింది. హంస మూలతత్వం మనిషి. అంటే విషాదం, మాలిన్యం సూచించేది. ఈ హంస సహజత్వం తెలుపు. జగత్తులో జనమయం విప్లవశక్తిని తనమేధలో సృష్టించినపుడే ఆ శక్తిలో విప్లవానికి సంసిద్ధుడైనపుడే హంస తెల్లబడుతుంది. మానవుడు తన మేధను అర్పించి జనసమూహాన్ని విప్లవోన్ముఖు

అని చేయాలని ప్రబోధం.

ఈ పాట కవి చెప్పదలిచింది సమాజ వాస్తవస్థితి. సమాజాన్ని మేలుకొల్పే చైతన్యవంతం చేసే కవిత్వం కావాలి. సమాజం సర్వవిధాల అధోగతి పాలై, రోగగ్రస్తమై ఆకాశంలా అద్దంలా ప్రతిబింబిస్తోంది.

"నల్లని తాచుకోరలు | తెల్లని మహాబి కుండల
గగనమున తారలు" ⑤

తాచుకోరలు – జంతు
తారలు – ప్రకృతి } ఉ

సమాజం ఆకాశంలా అద్దంలా ప్రతిబింబిస్తోంది. ఆహ్లాదాన్ని కలిగించే కవి మానసిక స్థితిని బట్టి భిన్నంగా గోచరిస్తున్నాయి.

"చచ్చిన తల్లి శవం | మొల్లో గజ్జెల పట్టెడలో
ఉల్లాసంగా ఆడుకొనే | పసిపిల్లడు లాగాలి" ⑥

గాలి వ్యక్తిగత ప్రతీక శవం, సమాజం అస్తవ్యస్తంగా ఉంటే బాధ్యత లేని కవి కలం కత్తిగా మార్చకుండా ఊహా ప్రేయసి మీద ప్రేమ గీతాలు రాసి అంకిత మివ్వాలనుకొంటున్నాడు. కవి భావం భావ కవిత్వం నుంచి తప్పుకోవాలని వ్యక్తం.

"కాముకుల తలలూపగ | కమ్మని కోకిల కూజితాలకు
వెన్నెల విహారాలకు | కన్నెగాలి కౌగిళ్లకు" ⑦

ఆశించి ఆర్తమై పాతదానికి తగిన వాతావరణం లేదు. జాతిని ఉత్తేజపరిచే ప్రబోధ గీతాలు పాడాలి. అంధకారంలో మునిగి

దు:ఖమయ జీవితాన్ని గడుపుతూ దుర్భర స్థితిలో ఉన్నవారి గుండెలు కదిల్చే కవిత్వం కావాలి.

"పాతాళమ్మునన పతితులు పలవించే
మాటల / జీలుబుల తీటల/ చీకటి గుండె కదిల్చే/ నాదిపాట" (8)

పాతాళం పురాణ ప్రతీకలో దుఃఖాంధకారం అవాచీత వృత్తం.

"విషభుజంగమట/ జీవితము/ జన్మవాసనలు మరపించు/ నైజమ్ము
విస్మరింప/ నాగస్వరమూదమంది" (9)

జీవితం విషభుజంగంలా కాటువేయడం సహజం. జన్మజన్మలుగా వస్తున్న మూఢాచారాలు, జీవితం సాంప్రదాయాలు, మూఢనమ్మకాలు మరచి పోయేలా చేసే నాగస్వరం ఊదితే సహజస్వభావాన్ని కోల్పోతుంది. ఇక్కడ నాగస్వరం అభ్యుదయ కవి గీతం (వైయక్తిక ప్రతీక) ఈ గీతం విన్న జీవితం జన్మజన్మల వాసనలు మరచి ప్రగతి పథం వైపు నడుస్తుంది.

దేశం అధోగతిలో ఉంటే శరణార్థులని కీర్తించే కవులు "శ్యామల శ్మశానవాటిక/ వాలిన రాబందులే" (10) శ్మశాన రాబందు జంతు ప్రతీకలో శరణార్థులని కీర్తించే కవులు శ్మశాన వాటికలా మారిన భారత దేశంపై వాలిన రాబందులే అవుతారు. నేడు కవులు రాయవలసినవి విప్లవ గీతాలు. కవితకు ఔద్ధత్యం బోధనాసూత్రం ఉండాలి.

"నలరాజు పాదముల గజ్జెల మోతకు, పాలు కూర్చే కవులంటూ

కావాలంటూ" (11)

నటరాజు పురాణ ప్రతీకలుగా విలయం దాకా తగిన కవిత కావాలని స్పష్టం. వర్తమానంలో దివ్యగానం ఎక్కడ శాంతియుత స్థితి లేదు. విప్లవకారుడైన తన చేతిలో మరణరంగిణినే మహతిగా వినిపిస్తానంటున్నాడు. అతని గీతాల విస్ఫులింగాలను వారు తేని దూరతీరాన తారలు నెత్తుర కక్కుకుంటాయి.

"రుధిరజ్యోతిక | జ్వాల నాలుల నా | ప్రియుండ | విప్లవ ఋషిని
విద్రోహకవిని" (12)

కర్తవ్యతా సంకేతాలు అందుకొన్న కవి విద్రోహిగా విప్లవకారుడిగా మారి కదన కుతూహల రాగం గానం చేస్తాడు.

"ఈ ప్రపంచ వైతరణి | దాటేందుకు | నీకోసం | నే చేసిన
గోదానం | నా గీతం" (13)

వైతరణి, గోదానం, పురాణ ప్రతీకలలో దుర్భర జీవితాన్ని తప్పించుకొని సర్వజన సౌభాగ్యానిచ్చే వ్యవస్థలోనికి అడుగు పెట్టడానికి అభ్యుదయ కవి గీతమే ఆధారమవుతుందనే భావం స్పష్టం.

ప్రణయ గీతాలకు సమయం కాక, పాతాళంలో క్రుంగిపోయిన ఆర్త గీతాలకే సమయమని సత్కరించింది కవిగీతం.

"గగనమ్మున భూమి, భూమిని గగనమ్మును
ఒకటే గాఢ పరిరంభమ్మున కలుసుకొనక పోరంది" (14)

గగనం — పెట్టుబడిదారీ వర్గానికి ప్రతీక (ప్రకృతి)

భూమి → ప్రకృతి ప్రతీక శ్రామిక వర్గానికి ప్రతీక

పెట్టుబడిదారీ వర్గం శ్రామికవర్గం ఏకమవుతారనే ఆశాభావం వ్యక్తం.

కవిత్వ ప్రయోజనం ఆనందం, మనోభావాలని వ్యక్తం చేయడం కాదు. సామాజిక శ్రేయస్సే కవితా ప్రయోజనం అని అభ్యుదయ యుగకర్త మొదటిసారిగా వ్యక్తం చేశారు. కవి కవిత చిరదీక్షా శిక్షా తపస్సమీక్షణాలలో సాధించిన సామాజిక వాస్తవికతా దర్శనం.

"దూరంగా వినువీధుల్లో విహరించే
అందని అందాలుగా భావించే రోజులలో" (15)

భావకవిత్వంలో కవిత్వం ఏవిధంగా కనిపించిందో చెప్పడం కోసం "వినువీధి" ప్రకృతి ప్రతీక వాడారు. సామాన్యుడికి అందకుండా పోయింది అనే భావం వ్యక్తం. కవిలో భావ పరివర్తనే సంఘర్షణకు దారితీసింది.

"గుహలలో, కుటిలలో చీకటులలో
ఒక్కడనై సుక్కిన రోజులు తీరా?" (15)

కవిలో ఆవేదన, పరితాపం, గుహ, కుటి, చీకటి వస్తు ప్రకృతి ప్రతీకలలో వ్యక్తం.

"నీ ప్రాబల్యంలో, చిరదీక్షాశిక్షా తపస్సమీక్షణాలలో

నిశ్చల సమాధిలా, స్వర్గద్వారపు తోరణాన్ని త్రిలనసా మస్తిష్కంలా"(15) కవిలా తపన నవసృష్టి ద్వారంగా మారింది.

తపస్సు పురాణ ప్రతీకలూ కవి పట్టుదల దీక్ష స్వర్గద్వారపు తోరణం తెగిన మస్తిష్కం, పురాణ వ్యక్తిగత ప్రతీకలలూ మహా ప్రపంచ మార్గం వ్యక్త మవుతుంది.

"నడిసముద్రపు కెరటాల్లో మోగిన
శంఖారావం ఢంకాధ్వానం"(15)

నడి సముద్రపు కెరటం ప్రకృతి ప్రతీకలూ బీభత్స వాతావరణం శంఖారావం, ఢంకా ధ్వానం క్రియా ప్రతీకలలూ విలయం, ప్రళయం సూచిస్తున్నారు.

"అగ్నిశిరస్సున వికసించిన వజ్రం"(15)

అగ్ని, శిరస్సు, వజ్రం ప్రకృతి వస్తు ప్రతీకలలూ నాయక శక్తిలూ ఆకృతితా సంఘటిత శక్తి, వజ్రకాఠిన్యం వ్యక్తం.

"ఎగిరే లోహశ్యేనం| ఫిరంగిలా శ్రావం ధ్వనించే"(15)

మృదంగనాదం, ఎగిరే లోహశ్యేనం, వస్తు ప్రతీకలతో కార్యాచరణలూ స్వేచ్ఛగా ఎగరడం, ఉద్రేకాన్ని కల్గించే వాతావరణాన్ని సృష్టించి నాయకులని పురోగమనం వైపు నడిపించాలనేదం వ్యక్తం.

"వ్యాకరణాల సంకెళ్ళ విడిచి
ఛందస్సు సర్ప పరిష్వంగం వదలి"(15)

సంకెళ్ళు, సర్ప పరిష్వంగం వస్తు భావాత్మక ప్రతీకలుగా కవిత స్వేచ్ఛగా ఉండాలనే కవితా స్వరూపం తెలియజేసేరు. తాడితులు పీడితులు, కష్టాలు కన్నీళ్ళు, మోసాకారాతో సమాజం. వారికి కవిత్వం నక్షత్రాల మాటలు ఒక కోటి జలపాతాల పాటలు, శత కోటి సముద్ర తరంగాల మోతలు. ప్రకృతి ప్రతీకలుగా పీడితులకు వెలుగు, ఉత్సాహం చైతన్యం కల్గిస్తుందని కవితా ప్రయోజనాన్ని వ్యక్తం చేశారు.

"వేసేసే వీధులలో చంక్రమణం చేసేనా" (15)

వీధి చంక్రమణం వ్యక్తి గత ప్రతీకలుగా ఏ దృక్పథానికి ఉద్దేశించాలో ఊహించబడిన వైఖరి వ్యక్తం. "నిర్వికల్ప సమాధిలో" "నిర్వాణం" పురాణ ప్రతీకలతో తపోదీక్షలో జ్ఞానం సంపాదించి ఆత్మసాక్షాత్కారం పొందడం తెలియజేస్తున్నారు. ఇక్కడ పరబ్రహ్మ స్వరూపం, స్వ స్వరూప జ్ఞానం కాదు. ఏ వ్యవస్థ ద్వారా తన వ్యక్తిత్వం రూపొందింపబడిందో ఆ రూపం ఇంకా సమగ్ర స్వరూప సాక్షాత్కారం.

"నా తపస్సు ఫలించి, నా గీతం గుండెలలో ఘూర్ణిల్లగా
నా ఖ్యాతి పాడుకొనే మంత్రంగా మ్రోగించాలని" (15)

వాస్తవికతను వ్యక్తం చేసే కవి గీతాలలో ప్రతిఫలించేది సమాజమే. కవి తపస్సు ఫలించిన నాడు కవిత ప్రజల గుండెల్లో ఆవేశాన్ని ఉత్తేజాన్ని కల్గిస్తుంది. మంత్రం వైదిక ప్రతీకలుగా ప్రజలకు మననీయమవుతుంది. ఆదేపనిగా ఆలోచింపజేస్తుంది. తపస్సు పురాణ ప్రతీక.

"లోకానికి చేరువగా/ నా ఆదర్శాలను/ సోదరులంతా పంచుకొనే

వెలుగుల రవ్వల జడిగా/" (15)

కవిత ప్రజలకు చేరువైంది. కవి ఆదర్శం సమసమాజం. వెలుగు రవ్వల జడి వ్యక్తిగత ప్రతీకలలోంచి సోదరులకు సాటి మానవులకు కాంతిని, ఆనందాన్ని, జ్ఞానాన్ని కల్గించేదే కవిత. అదే కవిత్వ పరమావధి.

"నా మది/ గుడిగా/ నా గీతం నైవేద్యంగా" (15)

గుడి నైవేద్యం, సంప్రదాయ ప్రతీకలలోంచి శ్రామిక జీవన సౌభాగ్యాన్ని గురించి ఆలోచించే ఆలోచనతో పవిత్రమైనవి. ఆ ఆలోచనలు వ్యక్తం చేసే గీతమే నైవేద్యం. అదే కవితా ప్రయోజనం.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత సామ్రాజ్యవాదులు జర్మని, జపాన్, ఇటలీ స్పెయిన్‌లలో పైశాచిక శక్తులై రెండవ ప్రపంచ యుద్ధానికి రణరంగం సిద్ధం చేస్తున్న రోజులవి. ప్రతి చిన్న విషయానికీ సామాజిక దృష్టి అలవరచుకోవలసిన అవసరం ఏర్పడింది. కవిత్వం కూడా సామాజిక ప్రయోజన శూన్యమైతే నిరర్థకమైనదే అనే భావాలు ప్రబలుతూ వాస్తవికతకు ఆకర్షితులవుతున్నారు బాధ్యతగల కవులు. వర్గ దృక్పథంలో కవిత్వాన్ని చెప్పాలి. శ్రామిక జన చైతన్యానికే కవిత్వం. శ్రామికజన పురోభివృద్ధికే కవిత్వం అంకితం చేయాలనే ఆవేశం ఆలోచన ఆనాటి కవులని ఆక్రమించింది. నవకవితలో కవితా మార్గ వక్రీకరించబడం జరిగింది.

"సింధూరం రక్తచందనం — చైతన్యవంతులు ప్రాణత్యాగం చేసేవాళ్ళ
బంధూకం సంధ్యారాగం — సాయుధ విప్లవ పోరాటయోధుల పీడితుల హాహాకారం
పులిచంపిన లేడి నెత్తురూ — పాలకుల అధికార దాహం
ఎగరేసిన ఎర్రని జెండా — కార్మిక విజయం
రుద్రాలిక నయన జ్వాలిక — విప్లవ ఆవేశం
కలకత్తా కాళిక నాలిక — పీడకుల విధ్వంసం
కావాలోయ్ నవకవనానికి" (16)

వస్తు పురాణ వ్యక్తిగత ప్రతీకలుగా కవితా సామాగ్రి వ్యక్తం.

"ఘాటెక్కిన గంధక ధూమం — యుద్ధ తీవ్రత
పోటెత్తిన సప్తసముద్రాలే — విప్లవించిన జనసమూహం
కసురుకొనే రాక్షసబొగ్గు — వ్యాపిస్తున్న విప్లవం
బుసలుకొనే బుకాయ సెండా — అడుగు వర్గాల చైతన్యం
వికసించిన విద్యుత్తేజం — మేధావి వర్గాల చైతన్యం
చెలరేగిన జనసమ్మర్దం — ప్రజా విప్లవం
కావాలోయ్ నవకవనానికి" (16)

వస్తు, ప్రకృతి వైయక్తిక ప్రతీకలుగా ప్రజావిప్లవం ఆరంభం, వికాసం ఫలితం ఇవన్నీ నవకవితలుగా వ్యక్తం కావాలని భావం.

"రాబందుల రెక్కల చప్పుడు — పెట్టుబడిదారుల విజృంభణ
పొగగొట్టపు భూంకార ధ్వని — పెట్టుబడిదారు అధికార గర్వం

అరణ్యాల మీద హుంకరించు గర్జన - పెట్టుబడిదారు వర్గ స్వామికపటి విస్తృతాయత
పయోధర ప్రచండ ఘోష - పెట్టుబడిదారు దురహంకారం
ఖడ్గమృగోదగ్ర విరావం - సామ్రాజ్యవాదులు తెచ్చిన ఆయుధాల ఆర్భాటం
ఝంఝానిల షడ్జధ్వానం - విప్లవ ప్రయోజనం
కావాలోయ్ నవకవనానికి"

ప్రకృతి జంతు ప్రతీకలలో పెట్టుబడిదారీ వర్గం సామ్రాజ్యాన్ని ఏ విధంగా ఆరోపిస్తున్నాడు. విప్లవం ఎలా సాధించబడుతుంది. విప్లవ ప్రయోజనం ఏమిటో అనేది నవకవితకే కావాలని స్పష్టం చేస్తున్నారు.

"కదిలేది కదిలించేది - ప్రజాశక్తి విప్లవం
మారేది మార్పించేది - వ్యవస్థ ఆలోచన
పాడేది పాడించేది - ఉత్సాహం, పీడితుల బాధలు
పెనునిద్దుర వదిలించేది - విప్లవ శక్తి
మునుముందుకు సాగించేది - కర్తవ్యం
పరిపూర్ణపు బ్రతుకిచ్చేది - సమసమాజం మహాప్రపంచం
కావాలోయ్ నవకవనానికి" (16)

క్రియాపదాలతో, అందరి బ్రతుకులో పరిపూర్ణత నిచ్చేవే అభ్యుదయ కవితకు అనుసరణీయాలని స్పష్టం.

రసానందం అనే మాట సాహిత్యలోకంలో అర్థం మారుతూ వచ్చింది. మహాభారత కాలంలో రసానందం అర్థం

లేరు. రసానందానికి భౌతిక జగత్తు వల్ల కల్గే ఆనందానికి సంబంధం లేదు. పాండిత్య ప్రకర్ష ఉన్న కావ్యాలలోనే రసానందమందనేది శ్రీనాథుడి యుగంలో మొదలయింది. క్రమంగా భౌతిక జగత్తులో ఆనందమే రసానందంగా చెలామణి అవ్వటంతో శృంగారం, దక్షిణా నాయకులు, వర్ణనలు, మనువులు, మానాలు ప్రబంధాలలో చోటు చేసుకున్నాయి. అభ్యుదయకవులు రసానందం ప్రధానం కాదు చైతన్యమే ప్రధానమన్నారు.

"కుక్కపిల్లా అగ్గిపుల్లా సబ్బుబిళ్లా
హీనంగా చూడకు దేన్నీ కవితామయమేనోయ్ అన్నీ" (17)

కవితా వస్తువు సుందరం ఉదాత్తం కానక్కర లేదు. అంటూ సామాన్య శ్రామికుణ్ణి కవితానాయకుణ్ణి చేశారు. కుక్కపిల్ల జంతు ప్రతీకలో విశ్వాసంగా పడి ఉండాలని బూర్జువా వ్యవస్థలో అధికారులు ఆశిస్తారు. హేయం, నీచం అయిన కుక్కలో విశ్వాసం అనే విశిష్ట గుణాన్ని గుర్తించాలనేదే భౌతికవాది ఆకాంక్ష.

అగ్గిపుల్ల గృహ పరిశ్రమకి ప్రతీక (వస్తు) ఈ అగ్గిపుల్ల ఉపయోగించకపోతే నిరుపయోగమవుతుంది. ఉపయోగ నిరుపయోగ స్థితుల మధ్య శ్రమ ఎంత? ఫలితం ఎంత? తయారైన సరకు అమ్మకంల మధ్య వర్తికెంత మినహాయింపు? సామాజిక ఉపయోగం ఎంత? పరిశ్రమలో శ్రమించే వారికి భద్రత ఉందా? ఇవన్నీ అగ్గిపుల్ల వెనుక నిలబడి భౌతికవాది వేసే ప్రశ్నలు.

సబ్బుబిళ్ళ (వస్తుగత ప్రతీక) ఫాక్టరీకి ప్రతీక. పెట్టుబడిదారీ ఉత్పత్తి చేస్తున్న సబ్బుబిళ్ళ ఉపయోగం ఏ వర్గాలకి? తాను తయారు చేసే వస్తువు తాను ఉపయోగించుకోగలిగే ఆర్థిక పరిస్థితులు నాయకుడికి ఉన్నాయా? ఫాక్టరీ యాజమాన్యం జీతనాల చెల్లింపు సరిగ్గా కొనసాగుతుందా? ఫాక్టరీ లాభాలతో పాటు కార్మికుడి జీతం పెరుగుతుందా ఇవీ భౌతిక వాద ప్రశ్నలు.

రొట్టెముక్కా| అరటితొక్కా| బల్లచెక్కా| నీవేపే చూస్తూ ఉంటాయి
తమలోతు కనుక్కోమంటాయి. (17)

రొట్టెముక్క, అరటితొక్క, బల్లచెక్క, వస్తుప్రతీకలతో తమలోనూ సంఘర్షణా ఆవేశం, ఆక్రోశం ఉన్నాయంటున్నాయి. లోతులు కనుక్కోమంటున్నాయి.

రొట్టెముక్క తయారీ — నాయకుడి పాత్ర - యాజమాన్యం జీతనాలు, యజమాని లాభాలు, కార్మికుడి స్థితి రొట్టెలకు సరిపోతుందా ఇవన్నీ రొట్టెముక్క చుట్టూ పరిభ్రమించే లోతులు

అరటితొక్క — కర్షకుడు - భూమిస్వంతమా? కౌలుదారుడా, పండిన పంటలో ఎన్నోవంతు భూస్వామికివ్వాలి? భూస్వామి పంట దౌర్జన్యంగా తీసుకుపోయే పరిస్థితులున్నాయా? ఇవి అరటితొక్క లోతులు.

ఉల్లి-చెక్క:- వృత్తి విద్య వచ్చిన కామికుడు. కర్ర ఎవరిది - ముడిసరుకు మంచి, వస్తువు తయారు అయ్యేవరకు చెల్లించే శ్రమవిలువ సహితం. ఇవన్నీ ఉల్లిచెక్కలాంటివి.

'ప్రపంచ మొక పద్మవ్యూహం
కవిత్వమొక తీరని దాహం" (17)

పద్మవ్యూహం పురాణ ప్రతీకలో ప్రపంచ సమస్యల పద్మవ్యూహం. కవిత ఈ పద్మవ్యూహంలో చొరబడి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నకొద్దీ ఈ సమస్యలకి ముగింపు లేదు. అందుకే పద్మవ్యూహంలో చొరబడ్డ కవికి కవిత్వం తీరని దాహం

'కన్నంటూ ఉంటే
వాక్కంటే నోసే" (17)

కళ్ళు (వ్యక్తిగత ప్రతీక) ఆ వ్యక్తికి చెందిన కళ్ళు. జీవిత నగ్నసత్యాలు దర్శించే కళ్ళు. వాస్తవిక చిత్రాలు దర్శించి కవిత్వంలో కవితాబద్ధం కావించాలి.

వాక్కు వ్యక్తిగత ప్రతీక. సాధారణ వాక్కు కాదు. కవితామయమైన వాక్కు. అభ్యుదయకవితలో వాక్కు "బాధా సర్పదష్టుల" ఘోషలు ఎలుగెత్తి చాటే వాక్కు. వీరందరినీ సంఘటిత పరచగల్గే వాక్కు కావాలి. సంఘటిత శక్తితో పెట్టుబడిదారీ సమాజాన్ని ప్రతిఘటింపజేసే వాక్కు కావాలి.

'ఏ' వ్యక్తిగత ప్రతీక కావ్యప్రపంచానికి ప్రతీక

"భూతాన్ని యజ్ఞోపవీతాన్ని
వైప్లవ్య గీతాన్ని నేను। స్మరిస్తే పద్యం। అరిస్తే వాద్యం
అనలవేదిక ముందు అస్త్రనైవేద్యం" (18)

భూతం, యజ్ఞోపవీతం, అనలవేదిక, అస్త్రనైవేద్యం, భావాత్మక వైదిక ప్రతీకలుగా కవి కవిత కళ్ళాల పరిచేదిగా ఉంటుంది. సామాన్యులకు పవిత్రమైంది. విప్లవాన్ని ప్రోత్సహించేది. కళలన్నీ వ్యక్తం చేసేంత శక్తి వంతమైంది. మరోప్రపంచానికి తలపెట్టిన కార్యాచరణలో తన కవిత్వం లోని అస్త్రాలను సమర్పించేడు.

"లోకాలు భవభూతి శ్లోకాలు
పరమేష్ఠి జూకాలు నా మహోద్రేకాలు
నా ఊహ చాంపేయమాల
రసరమ్యడోల। నా ఊళ్ళ కేదారగౌళ" (18)

లోకాలన్నీ బాధలతో, కన్నీటితో కరుణామయంగా ఉన్నాయి. పరమేష్ఠి జూకాలు కుండలాలు ధరించుకున్న కవి ఊహాలవి. ఈ పాండిత్య ప్రకర్షకులు పాండిత్యాలంకారంతో కన్నీటిని తుడవలేకపోయింది. అదే ఉద్రేకపు మహోద్రేకాన్ని కల్గించేది. చాంపేయమాల వస్తుప్రతీకలో కవి ఆలోచన సామాజిక వర్గాన్ని చైతన్య వంతుల్ని చేసేది. ఊళ్ళ జంతు సర్పాలను సహితం ఆకర్షించేంత శక్తి వంతమైంది. ఊళ్ళ అయితే ప్రతీకలో అభ్యుదయ విరోధ శక్తులకి కవి కవిత ఊళ్ళ అయితే

సమసమాజానికి కేదార గౌళగా మారుతుంది.

గిరులు, సాగరులు, కంకేళికా మంజరులు
ఝరులు నా సోదరులు | నేనొక దుర్గం | నాదొక స్వర్గం
అనర్గళం అనితర సాధ్యం నా మార్గం (18)

ప్రకృతి ప్రతీకలలో దృఢత్వం, నిశ్చలత్వం ఔన్నత్యం, అనంతత్వం, ప్రవాహశీలత, సజీవ చైతన్యం, సంఘర్షణ ఈ తన కవిత్వంలో ఉన్నత గుణాలకి, విప్లవ భావాలకి, అభ్యుదయ మార్గం చెప్ప ఇంకా ఊహాచారబడే అవకాశం లేదని దుర్గం వస్తు ప్రతీకల్లో వ్యక్తం.

జగన్నాథుడు - విప్లవ వీరుడు - విశ్వాన్ని రక్షించేవాడు చక్రాలు - సమాజం. సామ్యవాద సమాజానికి నాయక నియంతే అధిపతి బూర్జువా సమాజంలో అజీవిత కూర్చొనున్నాడు.

"పతితులార! భ్రష్టులార! బ్రతుకు కాలి! పనికిమాలి
శనిదేవత రథచక్రపు టిరుసులలో పడి నలిగిన దీనులార"

శనిదేవత పురాణ ప్రతీకలో అధికార వర్గ పీడన, నిరంకుశాధికారం వ్యక్తం. ఈ సమాజంలో సామాన్యులు, పీడితులు భ్రష్టులవుతారు. సమాజాన్ని నడిపించే వారు సామాన్యులని అణచివేశారు.

"రథచక్రపు టిరుసులు" వస్తు ప్రతీకలో అణచివేత వ్యక్తం.

'బాధాసర్పదష్టులార! ఏడవకండి ఏడవకండి' (19)

ఈ సర్పాలే ధనస్వాములు. బాధాసర్పం హింసిస్తుంది కాని అదృష్టాన్ని తేలేదని బాధాసర్పం జంతు ప్రతీకలో వ్యక్తం.

బూర్జువా వ్యవస్థలోని అనేక బాధల్నీ కష్టాల్నీ, సమస్యల్నీ చెప్పారు.

"మొయిల్దారిన బయలుదేరిన
రథచక్రాల్, రథచక్రాలూ వస్తున్నా యొస్తున్నాయి
సింహాచలం కదిలింది, హిమాచలం కరిగింది
సంధ్యాచలం పగిలింది। సింహాచలం। హిమాచలం। సంధ్యాచలం
మహానగరాలెగురుతున్నాయి। మహారథం కదులుతున్నాది!" (19)

సింహాచలం, హిమాచలం, సంధ్యాచలం ప్రభృతి ప్రతీకలతో విప్లవం బూర్జువా సమాజంపైన వ్యాప్తమవుతోంది. శ్రమశక్తితో ఆకాశహర్మ్యాలు నిర్మించుకుంటున్న పెట్టుబడిదారులు, ధనస్వాములు భూస్వాములు, ఫాసిస్టులు, నియంతలు అందరూ అల్లకల్లోలంగా కదులుతున్నారు. 'మొయిల్దారి' ప్రభృతి ప్రతీకలతో భావకవిత్వంలాగా కవిత్వం దూరంగా ఉండిపోదు. భూమార్గానికి, ప్రజలలోనికి తెస్తాను అని హామీ ఇస్తున్నారు.

"దగాపడిన తమ్ములారా। మీ కోసం కలంపట్టి
ఆకాశపు దారులంట। హడావుడిగా వెళ్ళిపోయే
అరుచుకుంటూ వెళ్ళిపోయే। జగన్నాథరథచక్రాల్" (19)

బూర్జువా వ్యవస్థలో విప్లవం తీసుకువచ్చి సమసమాజాన్ని సమాజానికి అందివ్వాలని కవి ఆవేదన. బూర్జువా వ్యవస్థలో పాటు పాదరులు కష్టాలే పండించారు.

ఆకాశపుదారులు,- ప్రకృతి ప్రతీకలుగా సమాజానికి అందకుండా కవిత్వాన్ని పాడివున్ననీ, విప్లవం కారకులై కలాన్ని ఆసరాగా చేసుకుంటూననీ. కవితృప్తి అందుకు పరమావధి అని వ్యక్తం.

"నటధూర్జటి! విశాలాక్షి పగిలిందట"

నటధూర్జటి, విశాలాక్షి పురాణ ప్రతీకలుగా విప్లవం, విలయం వ్యక్తం.

"హాలాహలం పొగచూరింది
కోలాహలం చెలరేగింది"

హాలాహలం పురాణ ప్రతీకగా సాగరమథనం మొదలయింది. హాలాహలాన్ని అందుకొని విప్లవ వీరుడు ముందుకు రావాలి. తర్వాతనే అమృతం సిద్ధిస్తుందని వ్యక్తం.

"ఈ మెరిసిన ఇనుపడేగ
ఈ పండిన మంటపంట"

ఇనుపడేగ మంటపంట కార్మికుడికి, కర్షకుడికి వైయక్తిక ప్రతీకలు. శ్రామికుడు కార్మికుడు తన పని చేసుకుపోతున్నంత కాలం బూర్జువా సమాజంలో పెట్టుబడిదారులు ధనికస్వాములు భూస్వాములు వారి మంచి చెడులు పట్టించుకోలేదు. విప్లవ సమరంలో కార్మికుడే దృఢత్వాన్ని పొంది ఇనుపడేగలవుతారు. కర్షకుడు పచ్చని పంట పండించే వాడే క్రోధంతో మంట పంటగా మారి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటున్నాడు. అన్యాయాలు అక్రమాలు అంతంకావాలనీ

వక్షోజ మహాప్రపంచం.

జగన్నాథ రథ చక్రాలు:- సంప్రదాయ ప్రతీక ద్వారా పున్నాలకోసం చక్రాలక్రింద కావాలని పడి ఆత్మాహుతిచేసేవారు. భూస్వామ్య సమాజంలో సగం నలిగిన బాధలలో ఉన్న పీడితులు రథ చక్రపు ఇరుసుల్లో పడి పిప్పిగా మారిపోయారు. జగన్నాథ రథ చక్రాలు విప్లవాన్ని తెస్తాయి. జగన్నాథుడే జగత్తును రక్షించేవాడు. సామ్యవాద పరిభాషలో అతడే విప్లవ వీరుడు. ఆ సమాజమే సమసమాజం.

జనమేజయుడు తనతండ్రి పరీక్షిత్తుని తక్షకుడు కరచి చంపాడని, సర్పాలన్నిటినీ అంతం చేయాలని సర్పయాగం తల పెట్టడం పురాణగాధ. అభ్యుదయ కవి జనమేజయుడై సర్పయాగాన్ని తలపెట్టానంటున్నాడు. ఆయాగానికి విశ్వాంతర నాగుల్ని విప్లవ గీతాలతో బంధిస్తానంటున్నారు. అక్షర అక్షింతలతో మంత్రిస్తూ ప్రపంచంలో శోకాన్ని అంతం చేస్తానంటున్నారు.

"విశ్వాంతర విషనాగుల
విప్లవ గీతంలో బంధిస్తున్నా
అక్షర అక్షింతలతో బంధిస్తున్నా
భువి నిండిన శోకం అంతరింపజేస్తున్నా" (20)

సర్పయాగం, అక్షింతలు, మంత్రం, పురాణ సంప్రదాయ, వైదిక ప్రతీకలతో తమపాళ్ళలోకి ఈ ఉద్యమం సర్పయాగం లాంటిదే. ఇక్కడ సర్పాలు అభ్యుదయ విరోధక శక్తులు. ఎక్కడెక్కడో ఉన్నా

సమాజానికి హాని కల్గించే ఈ సంగులక్షణాలని కూడా విప్లవగీతాలు దహించి, ప్రజలలో విప్లవ చైతన్యాన్ని తీసుకువచ్చి, బంధిస్తా వంటున్నారు. అభ్యుదయకవి అక్షరాలే మంత్రాలు. ఈ అక్షరాలలోని అర్థాలు, భావాలు, అర్థం చేసుకున్న ప్రజలలో విప్లవం వస్తుంది. ప్రపంచమంతటా నిండిన శోకం అంతరిస్తుంది.

కష్టాల్నీ, కాటిల్నీ --- సమిధలుగా మారుస్తున్నా।
సమూలంగా దహిస్తున్నా (20)

సమిధలు వైదిక ప్రతీకలూ ఉద్యమంలో అభ్యుదయ విరోధక శక్తులని అంతం చేయడంలో బాటవారు పాటిస్తూ వచ్చిన కష్టాన్ని కాటిల్నీ, కార్పణ్యాన్ని, కిరీటం, ధనదాహం, దర్పం, దౌష్ట్యం, రాజరికం అధికారం, అసహజత్వం, అన్యాయం, అక్రమమార్గం, అసత్యం, అసమానత్వం వీటన్నిటిని సమూలంగా దహించడం వ్యక్తం.

ఈ మహాయజ్ఞానికి కవి ఆత్మ సత్యం హోత (హోమం చేస్తున్నవాడు)

జ్ఞానం – ఉద్గాత (చేయించేవాడు)
చైతన్యం – ఆయతనం (వేది)
దయ, ధర్మం, క్రాంతి, శాంతి, ఋత్విక్కులు (చేయించేవారలు)
భూదేవి మంటపం, ఆకాశం పాలవెల్లి
"కాలం యూపస్తంభం। దరిద్రం యజ్ఞపశువు
ఆత్మసంతాపం ఆజ్యం। త్యాగం హోమకుండం" (20)

యజ్ఞవేదిక అవసరమైన వస్తువులు రూపకాలంకారంలో ప్రతీకాత్మకతను మేళవింప జేసేరు. ప్రకృతి అంతా హవిస్సులు వీటివల్ల విప్లవం ధ్వనిస్తుంది. పీడితులు, తాడితులు, పతితులు బాధితులు, కార్మికులు కర్షకులు, నిరుపేదలు, కడు దీనులు, సకల జనులు కలసి ఆధ్వర్యం వహించి చేస్తున్నారు. ఈ సర్వయాగాన్ని శోకనిర్మూలనార్థ అఖండజ్యోతి వెలిగించి ఉద్యమానికి ఆరంభ సూచన చేస్తున్నారు. ఈ ఉద్యమం లోకకళ్యాణార్థమే.

వ్యవస్థ మారబోతోంది. రాజులు, రాణులు, జమీందారులు సంస్థానాధిపతులపై తిరుగుబాటుకి వాతావరణం సిద్ధమవుతోంది. కర్మసిద్ధాంతం మత్తులోంచి, మాయలోంచి బయటపడి కొత్తమార్గాలు గమ్యాలు ఆలోచించే సమయం ఆసన్నమైంది. తాతలనాటి మార్గాన్ని విడిచి, జీవన సరళిలో కొత్తమార్గాలని వెతకాలి. పన్నీరులు, కన్నీళ్ళు మేళవించిన వ్యవస్థలో భూతాలు గెంతుతున్నాయి. మానవుడు మానవుణ్ణి పీక్కుతినే వ్యవస్థను నిరసిస్తూ కొత్త వ్యవస్థకు స్వాగతమివ్వాలని ప్రబోధం.

"తాతలనాటి సంద్రాలు | తుహినగిరి శిఖరాలు
తాత వేసిన పంత | దైవమేలిన సంత
పన్నీరు పొంగిందివే | కన్నీరు మేళవించిందివే
రాజు కట్టిన కోట | రాణి మెచ్చిన తోట
రాణి మెట్టిన తోట | భూతాలు గెంతాయివే | భూమికంపించిందా ఇవే

నల్లమందైకాని కళ్ళప్పనంటావు| రాతిగుళ్ళకైకాని రానుపొమ్మంటావు

సుడిగాలి లేగిందిలే| పిడుగావలించిందిలే" (21)

సముద్రాన్ని ప్రజాశక్తి ప్రతీకగా వాడుతారు. ఇక్కడ సముద్రాలు దాటవచ్చిన విదేశీయులనే ధ్వని సూచిస్తున్నారు.

తుహినగిరిశిఖరాలు, సుడిగాలి } ప్రకృతి ప్రతీకలలో కరగనిది మార్పులేనిది అయిన పెట్టుబడిదారి ప్రభుత్వం ఉధృతమైన విప్లవ ధాటికి కరిగిపోతుంది. ఇంకి పోతుంది. అని ధ్వనింపజేస్తున్నారు.

తాతలేసిన పంతే, దైవమేలని సంతే } వైయక్తిక ప్రతీకలలో సంప్రదాయాలు, మతవిశ్వాసాలు మార్గం తెలీకుండా చేస్తున్నాయని వ్యక్తం.

జీతేళ్ళు, పత్తేళ్ళు, పిడుసు } ప్రకృతి ప్రతీకలలో పాతమార్గానికి స్వస్తిచెప్పి అభ్యుదయ మార్గాన్ని వెతకాలి. చైతన్యవంతులు కావాలి. అని ప్రబోధిస్తున్నారు.

శ్రామికలోకపు కళ్యాణానికి పురాభివృద్ధికి కవిత్వాన్ని అభ్యుదయకవి అంకితం చేశారు. కర్షకుడు కష్టపడుతున్నాడు. ఫలితం భూస్వామి అనుభవిస్తున్నాడు.

"ఘర్మజలానికి| ధర్మజలానికి
ఘర్మజలానికి |ఖరీదు లేదోయ్" (22)

ఘర్మజలం వైయక్తిక ప్రతీకలలో శ్రమశక్తికి విలువకట్టడం కష్టం అని

వ్యక్తం.

కార్మికుడు ఆపదలను సైతం లెక్క చెయ్యకుండా ప్రపంచ భాగ్యం కోసం పాటుపడితే సంపదంతా పెట్టుబడిదారు అనుభవిస్తున్నాడు.

"యంత్ర భూతముల కోరలు తోమీ" (22)

కర్మాగారాలలో పని సౌఖ్యవంతమైనది కాదు. కార్మికుడు ఎన్నో ఆపదలని ఎదుర్కోవలసి రావచ్చు. వాటికి ఎదురు నిలిచి శ్రమిస్తున్నాడు. యంత్రభూతాలు, కోరలు తోమడం వ్యక్తిగత ప్రతీకలుగా కార్మికుని సాహసం, కష్టాలు వ్యక్తం.

"లోహ రాక్షసుల పదఘట్టనలలో| కొన ప్రాణం కనలేని వాళ్ళు" (22)

లోహరాక్షసుల పదఘట్టన వ్యక్తిగత ప్రతీకలుగా పెట్టుబడిదారు రాక్షస కృత్యాలు, కరగని వాళ్ళ మనస్తత్వాలు వ్యంజితం.

"కష్టజీవులకు కర్మజీవులకు, నిత్యమంగళం నిర్దేశిస్తూ"

నిత్య మంగళం సాంప్రదాయ ప్రతీకలుగా శ్రమజీవులకి మరోప్రపంచంలో నిత్యం శుభదినమే అవుతుంది. రాబోయే మరో ప్రపంచానికి వేదం సామ్యవాదం. అందులో సూక్తులు సర్వజనుల జీవితానికి ఒక అర్థాన్నిస్తాయి. సమస్త వృత్తులు నవీన గీతానికి నవీన రీతికి ప్రాణం, ప్రణవం. ప్రాణం వైదిక ప్రతీకలుగా అనుసరణీయం అనే భావం.

శ్రామిక వర్గ చైతన్యానికి అమాయకుడైన అన్నార్తుని నిరుపేదని

మేల్కొల్పుతున్నారు.

"బరువులలో శిరసువంచి
పరువెత్తుతూ బ్రతుకని
బహిరాంతరయని | భ్రమపొందిన
ధోకా చెందిన | నిరుపేదా" (23)

బహిరాంతర పురాణ ప్రతీకలో చెరపనిది మారనిది జీవితం అని భ్రమ పడుతున్నాడు శ్రామికుడు. ఆకలి బాధ తీర్చుకోవడం కోసం "మెతుకే బతుకు" కాబట్టి మోయలేని బరువు మోసి మెడ విరుగుతున్నా తలవంచుకొన్నాడు, శ్రమ విలువ తెలియని శ్రామికుడు. స్త్రీలని పిల్లలని కూడా వెట్టిచాకిరిలో శ్రామికులుగా మార్చేరు. పెట్టుబడి దారీ ధనవంతులు. తరతరాలుగా బరువులలో ఉన్న నిరుపేదకు నవ్యాభవిష్యత్తు ఉందని అభ్యుదయకవి ప్రబోధిస్తున్నారు.

మానవుడికుండే జ్ఞానమే అశేష జంతు జాతి నుంచి అతణ్ని వేరుచేస్తుంది. అయితే "అది ఒక మాటే | అతని కాసగబడిన వరం" (24) వరం అనే పౌరాణిక ప్రతీక ద్వారా మానవ జీవితం అపురూపమైన విలువ తెలుసుకొని మానవ జన్మని సార్థకం చేసుకోవాలని వ్యక్తం. పుట్టుకో "పురుషవతే" అక్కడే పుట్టి అక్కడే చావడం కాదు మానవ జీవిత లక్ష్యం. అతడి అస్తిత్వానికి ప్రయోజనం ఉండి తీరాలి. అతని వల్ల సంఘానికి ఏ ఉపయోగం లేకుండా, చరిత్ర) లేకుండా ఉండే సామాన్యుడు

ఇకపై పుట్టదు. "సుడిగుండంలా పడి తిరగదు" సుడిగుండం ప్రకృతి ప్రతీక ద్వారా మానవుడు అల్లకల్లోలమై పోడు.

"ఎప్పుడో అజ్ఞాత యుగంలో నీపై కప్పిన దుప్పట్లో" (24)

దుప్పట్లోకి వస్తుగత ప్రతీకలో అనాదిగా సమాజం సామాన్యుడి మీద ముసుగు వేసింది. ఏ వ్యక్తికైనా మానవుడి జీవితాన్ని సన్మార్గం త్రోవ పట్టించడానికే ఏర్పడుతుంది. దానికోసమే చట్టాలు ధర్మాలు న్యాయాలు, మతం బయలుదేరుతాయి. ఇవన్నీ సంఘం మనిషి మీద వేసిన ముసుగులు. ఆ కాలానికి ఉపయోగకారకమవచ్చు. కాలంతో పాటు మార్పు జరగవలసి వచ్చినప్పుడు కూడా "తొలగించే శక్తి లేక, మరణ బాధతో గిలగిల తన్నుకొందుకే ఒక వృథా సాంఘిక అవసరమైన ముసుగుతో నీడ దుప్పటితానై, దుర్భరమై, మనిషి గిలగిల మరణ బాధతో తన్నుకొంటున్నాడు.

"పిరికితనపు సిగ్గుల కగ్గలమై / దగ్గపట్టలమై పొగచూరిన
భూతకాల మర్యాదలు / వేలాడే బూజులు / వేలాడే భూతాలై
నిను తరుముతుంటే / పిరికి మందు తింటావా? నరుడా /
నీలోని వలె తిరుగుబాటు చెయ్యక, పిరికితనంతో పాత
కాలపు మర్యాదలంటూ, ముడికట్టి, పొగచూరిపోయినా, ఆ పాత
వ్యవస్థే పట్టుకు కూర్చుంటావా? వేలాడే బూజులు / వేలాడే భూతా
లైనిను తరుముతుంటే /" (24)

వేలాడే బూజులు వస్తుగత ప్రతీక పాత ఛాందస భావాలను

ఊహించవలసిన సమయం వచ్చింది. శ్రీలాడో బూజుని చూసి భూతాలనుకొని పిరికిమంచు అనవద్దంటున్నారు.

అర్పించేయ్ నీరక్తం మనిషి! నీత్యాగం వృథాకాదు! నీత్యాగం
వృథాకాదు! గొలుసులూని కుక్క బ్రతుకు! చాలు చాలు నరుడా
బ్రతకలేవు (24)

గొలుసులూ కుక్క జంతు ప్రతీక ద్వారా స్వేచ్ఛలేని బ్రతుకు వ్యక్తం. గతాన్ని చూసి పూరుషిలా సంకెళ్ళు భేదించమని ప్రబోధం.

సువర్ణదళితి నీకే! మునూళ్ళకే నిత్యమ్ములకే! మనిషి
నీరాజనమిస్తుంది. (24)

నీరాజనం సాంప్రదాయ ప్రతీకలూ వీరులకి, అతడి పాదరులకి శృంఖలాలు భేదించే పూరులకి, స్వాగతం చెబుతున్నారు.

'ఏవో! ఆశల నిచ్చెనలను నిర్మించుక
నిట్టూర్పుల వంతెన కట్టుక!
స్వప్నలోకంలో స్వర్ణసౌధాలను తలపోస్తూ
పుట్టి పాపాయిక బ్రతుక తీయు (24)

ఆశలనిచ్చెన భావాత్మకప్రతీక

నిట్టూర్పుల వంతెన } పురాణప్రతీకలలో
స్వర్గం

ఊహాలోకంలో స్వర్ణసౌధాలు తలపోసే మానవులంత బ్రతుకలేరని వ్యక్తం.

మానవులు శూరులవ్వాలి. సింహాలవ్వాలి. సింహగర్జన రాబోయే నవయుగానికి జయభేరి. నవసమాజ వ్యవస్థకే బీజాక్షర నామకరణ మహోత్సవం. నామకరణ మహోత్సవం సాంప్రదాయ ప్రతీక ద్వారా కొత్త వ్యవస్థ పుట్టింది. నవసమాజానికి పేరుపెట్టి ఉత్సవాన్ని ప్రజలు జరుపుకోవాలి. జీవితాన్ని బలిదానం చేసినపుడు వీరుడు వీరుడి సూక్తులు సమాజంలో ప్రతిధ్వనిస్తుంటాయి.

"రక్తం అర్పించుము నరుడా! జీవత్యాగం వృథా కాదు
జీవత్యాగం వృథా కాదు! అని ప్రబోధిస్తున్నారు." (24)

మానవులందరూ ఒకే రకంగా జీవించలేకుండా ఆర్థిక వ్యత్యాసాలు తీరాలు పెట్టారు. హద్దులు ఏర్పరచేశారు. శ్రమశక్తిని దోచుకొని బొక్కసాలు నింపుకొన్నారు. శ్రామికులని భిక్షువులని చేశారు. కూలి చేయించుకొని తిండి కూడా పెట్టకుండా కుందనపు కుర్చీల్లో కూర్చొంది లోకం.

"బిక్షమెత్తిన నరుడు
బొచ్చెపట్టిన శివుడు
- - - - -

నటరాజు ప్రళయంగా
తాండవ చేస్తాడు" (25)

శివుడు, తాండవం పురాణ ప్రతీకలు
విలయం సూచితం

శ్రామికుడు కుందనపు కుర్చీలలో ఎంతకాలం కూర్చొ పెట్టగలడు. తనకే తిండిలేదు. అందుకే ఒకనాడు అవతారుడై ఎదురు తిరుగుతాడు.

అప్పుడే అతడి బాహ్యానికి, అంతస్సుకి వివాహం. అంతదాకా వీడుపడు కుందనపు కుర్చీలో కూర్చొని విరగబడి నవ్వుతాడే కాని సమాజంలో స్తోత్రపాఠాలు పాటవల్లవచ్చే అర్థాలు ఆలోచించడం లేదు.

భారత యుద్ధానికి శ్రీకృష్ణుడే మూలకారణం అంటారు. ప్రతీకలని విశేషణాల ద్వారా ధ్వనింపజేస్తున్నారు. (పాంచజన్య శంఖం పూరిస్తే శంఖధ్వనికి ధృతరాష్ట్రుల హృదయాలు గుభిల్లుమన్నాయి. పాండవుల గుండెలు ఉప్పొంగేయి.) రథం, సారథి, ఘుణాఘుణా, హయహేషలు, శంఖం పూరించడం పార్థసారథిని ధ్వనింపజేస్తాయి. ఇక్కడ విప్లవ సేనాని రథసారథి. అతడు విప్లవ శంఖం పూరించడంలో యుగోదయమైంది. అదే అభ్యుదయకవి.

"కాంక్షిత స్వర్గం ఇదే నా సఫలిత స్వర్గం| అంటాడు' స్వర్గం పురాణ ప్రతీకలో సమసమాజం స్ఫురితం. కూడు, గుడ్డ కూలిపోతీక తల్లి, తమ్ముళ్లు విలపిస్తున్నారు. విప్లవ సేనాని హృదయం కంపమెత్తింది.

"నవనీతం| నీ హృదయం కలతపోయి నీ నాడులు కంపమెత్తి
- - - - రథివై సారథివై| ఈ నా దేశం నడిపేదిని
నవతేజం" (26)

నవనీతం వస్తు ప్రతీకలో విప్లవ వీరుడి హృదయం మృదువైనది కాబట్టి సామాన్యుడి దైన్యావస్థను గురించి పట్టించుకున్నాడు.

రణాభేరి వినిపిస్తోంది. హుంకారాలు, ఘీంకారాలు, హయహేషలు, రథఘోషలు వినిపిస్తున్నాయి. గంగా యమునా జలాలన్నీ కలిసినా చెరగని విధంగా రక్తపాతం జరిగింది.

"నా తమ్ముల నెత్తురు | సహించునా నా రక్తం | నవ సైనిక యువ రక్తం
ప్రళయకాల రుద్రులై | భయద వీరభద్రులై | రండి రండి రణభూమికి
లావానది పొంగినట్లు | పినుగాండ పెల్లగించి | వీను వీధులపెల
రండి రండి రణభూమికి" (27)

లావానది పొంగినట్లుగా యుద్ధానికి రమ్మని ప్రబోధిస్తున్నారు. ప్రళయ కాలరుద్రుడు, భయద వీరభద్రులు అనే పురాణ ప్రతీకల ద్వారా మామూలుగా కాకుండా ప్రళయంలా ప్రతీకారంతో తీవ్ర స్థాయిలో విభేత్వానికి, పగబట్టిన వాణ్ణి సమాప్తి చేసేందుకు సంసిద్ధులైనట్లుగా ఉండాలని ప్రబోధం.

"రాజన్యుల | రథచక్రపు | పట్టునలా | పడినలిగే | దీనులార
మతాధిపతుల | శాస్త్రాల చిట్టాల క్రింద | నలిగినలిగి రోదించే - - -" (28)

రథచక్రం, చిట్టా వస్తు ప్రతీకలతో అణచివేత యజమానుల అధికార దర్పం వ్యంజితం.

మరలా మరగా అరిగిపోయేలా కాల్చుకున్నా, జమిందారు పొట్ట నింపడానికి ధాన్యం పండించే కర్షకుల్ని, అణగారిన దీనులని అందరికీ ఆశాభావాన్ని కల్గిస్తూ కొత్త వ్యవస్థని సూచిస్తున్నారు.

మీకై ఈనాడొక అగ్ని పర్వతం
పగిలిపోయింది చూశారా | అరుణపతాకం చూశారా

- - - నవజగత్తు| ప్రభవిస్తున్నది చూడాలా

- - . నందనవన| వసంతమందారం (28)

కుసుమించెను చూడాలా| మరి ఈ నాడిక రణభేరి పలికింది విన్నారా,

| | |
|---|---|
| అగ్నిపర్వతం<br>నందనవనం<br>వసంతమందారం<br>అరుణపతాకం<br>నవజగత్తు<br>రణభేరి | ప్రకృతి, వస్తు, వైయక్తిక, సంప్రదాయ ప్రతీకలలో పీడకుల అన్యాయాలు పర్వతాలుగా పెరిగాయి. అవే పీడకుల (పరిణామం గుణంగా మారిన మార్క్సుసూత్రం) పాలిట అగ్నిపర్వతమై బద్దలైంది. సమాజంలో కొత్త వ్యవస్థ ఏర్పడింది. ఎర్రమందారం కుసుమించడం విప్లవ ఫలితం. నవజగత్తే సమసమాజం పీడితులకు విప్లవ వేదికలు స్వాగతానిచ్చేయి. |

ఫ్యూడల్ బూర్జువా వ్యవస్థలమీద తిరుగుబాటు చేసి ధర్మ సంగ్రామంలో పాల్గొని సామ్యవాద సమాజస్థాపన కోసం పురోగమనం సాధించే శ్రామికుల భౌతిక యాత్రని "మహాప్రస్థానం" పురాణ ప్రతీకలో వ్యంజింపజేశారు.

"కదం త్రొక్కుతూ పదం పాడుతూ
హృదంతరాళం గర్జిస్తూ | పదండి పోదాం
వినబడలేదా | మరో ప్రపంచపు జలపాతం" (29)

"మరో ప్రపంచం" వైయక్తిక ప్రతీకలో సర్వజన సౌభాగ్యమిచ్చే సామ్యవాద సమాజం వ్యక్తం. "కదం తొక్కడం" "పదంపాడడం" "హృదంతరాళం గర్జించడం" క్రియాత్మక ప్రతీకలలో శ్రామికులు మరోప్రపంచాన్ని సాధించుకోవడానికి

ఉత్సాహంగా, సహజంగా, స్వేచ్ఛగా ముందుకు నడవమని జలపాతం ప్రకృతి ప్రతీకలతో అరికట్టలేని చైతన్యంతో ముందుకురకాలని ప్రబోధం వ్యక్తం

"దారిపొడుగునా గుండెనెత్తురులు
తర్పణా చేస్తూ ముందుకు రండి" (29)

'తర్పణ' వైదిక ప్రతీకలతో పాత వ్యవస్థను తొలగిస్తున్న సమయంలో గుండెనెత్తురులు అవసరమైనా వెనుదీయకూడదు. ఈ ప్రపంచం సామాజిక పరిణామదశలో మరో ప్రపంచంగా మారుతుంది. సామాజిక వ్యవస్థలో లోపాలు తొలగి శ్రమకి తగ్గఫలితం, ప్రతిభకు తగ్గ గుర్తింపు సమసమాజంలోనే సాధ్యమవుతాయి. మార్గం సాయుధ విప్లవ పోరాటం.

"బాటలు నడచీ/ పేటలు కడచీ
కోటలన్నిటిని దాటండి/
నదీనదాలూ/ అడవులు కొండలు/ ఎడారులా మనకడ్డంకి" (29)

'బాటలు', 'పేటలు', 'కోటలు' వస్తుగత ప్రతీకలతో సాంప్రదాయాలు కులమత తారతమ్యాలు రాచరికపు కట్టుబాట్లు వ్యక్తం. నదులూ, అడవులు, కొండలూ, ఎడారులు ప్రకృతి ప్రతీకలతో, వ్యవస్థలో పాతుకున్న అభ్యుదయ విరోధక శక్తులను దాటుకొన్నపుడు ఈ సహజమైన అడ్డంకులు దాటడం సులభసాధ్యమే.

ఎముకలు కుళ్ళిన/ వయస్సుమళ్ళిన/ సోమరులారా/ చావండి

నెత్తురుమండే శక్తులునిండే సైనికులారా రారండి

హరోం! హరోంహర! హర! హర! హర! హర! అనికదలండి" (29)

ఎముకలు కుళ్ళిన, వయస్సుమళ్ళిన సోమరులు, నెత్తురు మండే, శక్తులు నిండే సైనికులు, వ్యక్తిగత ప్రతీకలుగా పోల్చబడిని, శ్రమదోచు కాని ~~సైనికులు~~ ధనవంతులు, మరో ప్రపంచానికి పోనివ్వకుండా అభ్యుదయమార్గానికి ఆటంకాన్ని కల్గిస్తున్నారు. ఉద్రేకవంతులు, ఉత్సాహవంతులైన విద్యిత వర్గం కలిసి పోరాడాలి. వీరు నినదించవలసింది ప్రళయకాలశక్తి "మరుడు". మరో ప్రపంచోద్ధరిత్రి) అంతా నిండుతున్న సమయంలో ఇక్కడ కూడా సుడిగాలిలా తుఫానులా, వర్షమేఘాల సంరంభంలా సహజంగా రావాలి. ప్రకృతి శక్తులని ఆపడం చైతన్యవంతులైన వీరులని ఆపడం ఎవరితరం కాదని సూచ్యార్థం.

"కనబడలేదా మరో ప్రపంచపు త్రేతాగ్ని"

త్రేతాగ్ని వైదిక ప్రతీకలో మరో ప్రపంచంలో జరిగే యజ్ఞంలో శ్రామికశక్తిని, వీరుల శౌర్యాన్ని సమిధలుగా ఇవ్వాలి. అప్పుడే సమసమాజ ఫలితం పొందగలరని వ్యక్తం.

" ఎగరెగిరి పడుతున్నవి! ఎనభై లక్షల మేరువులు

తరగ, తరగ, తరగ సముద్రాల్! జలప్రళయనాట్యం చేస్తున్నవి". (29)

మేరువు పురాణ ప్రతీకలో పెట్టుబడిదారీ వర్గం. సముద్రాలు ప్రకృతి ప్రతీకలో శ్రామిక జన సంఘటిత శక్తి వ్యక్తం.

సలసలకాగే చమురులా కనిపిస్తున్న ఉష్ణరక్త కాసారం నాయకుల విప్లవాత్మంలో ఏర్పడింది. విప్లవవీరుల శివసముద్రం, నయాగరాలలా ఉత్సాహంలో, ఉద్రేకంలో మరో ప్రపంచ విజయదుందుభి ముందుకు నడవాలి.

త్రాచులు రేచులు జంతు ప్రతీకలలో
పగ కసి పట్టుదల ప్రతీకారాలలో ముందుకువచ్చి
అభ్యుదయ నిరోధక శక్తులని అంతంచేయమని ప్రబోధం.

అగ్నికీలల ధగధగలు
ఎర్రబావుటా నిగనిగలు
హోమజ్వాలల భుగభుగలు (29)

అగ్నికీలలం, ఎర్రబావుటా, హోమజ్వాల వస్తు త్రైయుక్తిక వైదిక ప్రతీకలలో సామ్యవాద వ్యవస్థలో నాయక వర్గాధిపత్యాన్ని ఎర్రజెండా అధికారాన్ని, నిరంతరం కొనసాగే విప్లవ యజ్ఞాన్ని సూచించారు.

ప్రజలంతా ఏకమై మహాశక్తిగా మారి విప్లవాన్ని తెచ్చినపుడు ఏరకంగా అందరికీ ఉపయోగపడుతుందో కూలీలకు రైతులకు ప్రబోధిస్తున్నారు.

"గగనంలో మెరుపుచుక్క
జగమంతా జగచ్ఛక్తి
తమసగర్భ దళన హేతి
బానిసత్వ విచ్ఛేదక
ప్రజల విజయ ప్రజాశక్తి.
వస్తున్నది మహాశక్తి" (30)

గగనంలో మెరుపుచుక్క ప్రకృతి ప్రతీకలో బానిసత్వాన్ని తొలగించడానికి వచ్చే ప్రజాశక్తిని మార్గదర్శకంగా ప్రయోగం చేశారు.

"కట్టుబాట్ల ఊలకతి
చితికిన చిన్నెల వెన్నెల
చంద్రవంకపై కాంతియాత్రయై
కాంతి దీపిస్తె వస్తుంది
మహాశక్తి ప్రజాశక్తి" (29)

ఊలకతి, చంద్రవంక, వెన్నెల
ప్రకృతి ప్రతీకలలో
ప్రజాశక్తి ఆరంభదశ స్వప్నం

మృత్యుపుకారలు పెంపొత్సాకు / హారతులిచ్చే / అగ్నికి / దహింపించే
చీకటి కాటుక / దిద్దిన యుద్ధం / వక్రగామియై / చరిత్రలన్నిటా /
తిరిగిన చక్రం / ప్రజాపక్షానికి / వయనిస్తుంది / ఇవనిస్తుంది /
విజయనినాదం / (30)

| | |
|---|---|
| మృత్యుపుకార | వైయక్తిక ప్రతీక |
| హారతి | సంప్రదాయ ప్రతీక |
| అగ్ని | వైదిక ప్రతీక |
| చీకటికాటుక | వైయక్తిక ప్రతీక |

లలో రెండవప్రపంచ యుద్ధంలో మిత్రపక్షాలకి సహాయకారులు కావడం స్వార్థమని అభ్యుదయవాదుల భావం. కాంగ్రెసు పరిస్థితి చూస్తే కాంగ్రెసే అహింసా సత్యాగ్రహాలంటూ అభ్యుదయవాదులని వెల్లార్చు జూస్తున్నారు. రెండవ ప్రపంచయుద్ధం మానవాళిని దాహాగ్ని పింఛేలా ఉంది. చీకటి కాటుకంత చీకటి. చీకటికి కాటుక దిద్ది మాయలో మోసంలో వక్రగామియై చరిత్రకు చక్రం తిప్పుతున్నారు. (ఆ చక్రంవల్ల సమాజం వెనక్కుపోతోంది) చక్రం ఈనాడు ప్రజాపక్షం వైపు వయనిస్తూ వినిపిస్తోంది కాబట్టి.

"ఎర్రటి జెండా / కరకరలాడే కొడవలి పదును
ఊహం వంచిన సత్తువల పిడికిళ్ళ / పై ప్రపంచపు వైతాళికపై
వినిపించెను విప్లవ గొంతుక /" (30)

ఎర్రజెండా, కొడవలి, సుత్తి వస్తుగత ప్రతీకలుగా వ్యవసాయ కూలీలు శ్రామికులూ అంతా కలిసి విప్లవగీతాన్ని ఆలపిస్తారు. కార్మికులారా ఏకంకండి అనే నినాదం ప్రబోధిస్తున్నారు.

గడచిన చరిత్ర యుగ సంధుల్లో నరజాతి కలలు కన్నారు. ఆ కలలు నేటికి ఫలించ బోతున్నాయి. విప్లవ సైన్యం ఆ కలలు పండిస్తుంది. దోపిడీ దొంగల పాలనలో, నరజాతి తీరని కోరిక నేడే ఫలించబోతుంది.

"జగత్తులో విప్లవ యజ్ఞం / చేయించిన నియంతలారా
కాలానికి కళ్ళెం కట్టిన / కర్మాత్మక ప్రభువుల్లారా" (31)

యజ్ఞం వైదిక ప్రతీకలో పెట్టబడి దానికి నియంత విప్లవ యజ్ఞం చేసి కాలంతో పాటు వ్యవస్థను మారనివ్వకుండా అడ్డుపెట్టాడు.

నిజం తెలిసి శివమెత్తిన
ప్రజావిజయ రథసారధి (31)

శివమెత్తడం, విజయసారధి పురాణ ప్రతీకలుగా నియంతలు, కర్మాత్మకులు చేసే అధర్మాలు పూర్తిగా తెలుసుకొన్న విప్లవసైన్యం ఉగ్రమూర్తులై అవుతారు. పీడితులైన ప్రజలకోసం ధర్మయుద్ధంకోసం శ్రీకృష్ణులవుతారు. దారితెన్ను లేని జగతి నడత నిరసిస్తూ శాశ్వత శాంతి మార్గానికి

పూనుకొంది విప్లవ సైన్యం.

ఈ సైన్యం | గాడ్పులకి ప్రత్యక్ష | మాపాలట కల్పతరువు

గబగబ | నయాగరా జలపాతంలా |నడిచే విప్లవ సైన్యం జయిస్తుంది| (31)

భారత మాతకు ఇంతమంది బిడ్డలున్నా బానిసత్వం ఛేదించడానికి ఆత్మాదరకరమైన సమాజాన్ని, వ్యవస్థను ఇప్పుడానికి ఎవరూ ముందుకు రాలేదు. కల్పతరువు పురాణ ప్రతీకలలో భారతమాతకు ప్రత్యక్షమైనం దుకు, పామున్నోడి కోర్కెలు తీరేలా, విప్లవ వీరుడు ముందుకువచ్చేడు. నయాగరా ప్రకృతి ప్రతీకలలో విప్లవ వీరుడి ఉత్సాహం ఉద్రేకం వ్యక్తం భారత మాత మాతృఋణం తీర్చుకొనే కొడుకు విప్లవ వీరుడే.

"కత్తికి మేధస్సులు లొంగి| నెత్తురుటేరులు పొంగి|" (31)

కత్తి మేధస్సు వ్యక్తిగత ప్రతీకలలో కవులు, మేధావులు వ్యవస్థను మార్చే ప్రయత్నం చేసినా పాలకులు నిరంకుశత్వంలో మాతమారుస్తు న్నారు. జరజాతి ఆటవిక వ్యవస్థలోకి దిగజారి పోకుండా చైతన్య వంతులని చేయడానికే

చిందిన క్షీరాంబుధిలా| శివసాయం నటనంలా (31)

చకచక నడిచే విప్లవ సైన్యం జయిస్తుంది. పాలసముద్రం మథించి నపుడు అమృతం, హాలాహలం రెండు వచ్చాయి. శివుడు ఆ హాలా హలాన్ని మ్రింగి అందర్ని కాపాడినట్టు ఎంతటి త్యాగానికైనా వెను కంజవెయ్యని విప్లవ సైన్యం వస్తోంది.

విప్లవమన్నది | రక్తపాతమను | పకృనివాదం

వినకండి మారే జగతికి మరో జగత్తుకు చేరే మార్గం చూడండి (31)

విప్లవం రక్తపాతమిస్తుందనే అరోగామి భావాలకు తావు లేదు. మరో జగత్తు వైయక్తిక ప్రతీక ద్వారా సమసమాజం మారవలసిన కొత్త వ్యవస్థను చేరుకొనేలా చూడమని విప్లవ వీరులని ప్రబోధిస్తున్నారు. విప్లవానంతరం సమాజంలో విప్లవ వీరులు ముందే పూర్వుల్లా వుంటారు. త్రీజా మూర్తులు

మరో ప్రపంచపు | మహదానయమే
మార్గదర్శిగా నడిచే సైన్యం
కదలిన కనకరథంలా | వదలిన | బ్రహ్మాస్త్రంలా ఫెళఫెళ
నడిచి | విప్లవ సైన్యం జయిస్తుంది (31)

మరో ప్రపంచం వ్యక్తిగత ప్రతీక బ్రహ్మాస్త్రం పురాణ ప్రతీకలలో సమసమాజ స్థాపనకు విప్లవమే తగిన మార్గం అని ప్రబోధం.

చరిత్రలో అణచివేతకు గురైన కండలు ఎగసి కెరటాలై ఎగురుతున్నాయి. సామ్రాజ్యవాదాన్ని సమర్థించిన స్వార్థపరులు సహితం నిప్పుల కుండలై రణశంఖాలు ఊదుతున్నాయి. అణచిపెట్టబడ్డ జాతులు పాతాళాన సహితం బుద్ధులు చేసుకొని పాముల్లా ప్రతీకార బుసలు వినిపిస్తున్నారు. జగమంతా యుద్ధ వీరుల్ని కడుపు చిచ్చుల్లో ఆకలి మంటలలో మగ్గిన దీనులంతా ఏకమయ్యారు. ఇది ప్రజ తమ హక్కులకోసం జరుపుతున్న పోరాటం.

మిలటరి, విమానదళం, నావికా దళం శ్రామికుల కోసమే. సోల్జర్ పైలట్, ట్యాంక్ డ్రైవర్ అందరూ శ్రామికులకు సహాయాన్ని అందివ్వడానికే ప్రపంచమంతా విప్లవ వీరులకే స్వాగతం చెబుతుంది.

శ్రామికుల శ్రమశక్తి దోచుకుంటున్న పెట్టుబడి దారు శ్రామికుడికి శాస్త్రం, మతం, ధర్మం చెబుతూ అతని పురోగమనానికి ఆనకట్ట కట్టారు.

వీడు

మీ ఘర్మజలం | అఖండ గోదావరిగా | పొంగిందీ రోజున | ఆనకట్ట
తెంచిందీ రోజున | (32)

ఘర్మజలం
గోదావరి
ఆనకట్ట
} వస్తు ప్రతీకలుగా

శ్రమశక్తి చైతన్యవంతమై అడ్డంకులను త్రెంచి వేసింది.

"భవిష్యత్తు | మిమ్మల్నే | స్వయంవరం | చేస్తున్నది
మీ కళ్యాణానికి | రణధనస్సు విరిగిందీ రోజున |" (32)

స్వయంవరం, కళ్యాణం, రణధనస్సు సాంప్రదాయ ప్రతీకలుగా విప్లవం ద్వారానే స్వయంవరం, కళ్యాణం విప్లవ వీరుడికి ప్రాప్తిస్తాయి భవిష్యత్తే వధువు, కళ్యాణం ప్రజలకి జనసముదాయానికి భవిష్యత్తే అనే వధువు యొక్క స్వయంవరంలో రణధనస్సు విరిగిందని చమత్క

తీస్తున్నారు.

శివధనస్సు పురాణ ప్రతీక రణధనస్సు కవి యొక్క శిల్ప సామర్థ్యానికి గీటురాయి.

1) భవిష్యత్ - వధువు (2) ప్రజలు - నాయకులు

3) సీతారాముల కళ్యాణంలో శివధనస్సు విరిగింది - కళ్యాణం జరిగింది

4) భవిష్యత్ అనే ఆనందమయజీవితంలో కళ్యాణం జరగాలంటే రణధనస్సు విరగాలి 5) రణధనస్సు అంటే సాయుధ విప్లవ పోరాటం

కనీసవసరాలు తీరని ప్రజాశక్తి కాలాన్ని ప్రశ్నిస్తే

"అదృష్టపు | యవనికలోపల | జరిగే | ఈ విషాదఘటనల | కంతమ్ము
విప్లవమ్ము |"

యవనిక సంప్రదాయ ప్రతీకలో ధనికులు బీదలగాధలు వినకుండా అదృష్టపు ముసుగులో కూర్చొంటున్నారు. విషాద సంఘటనలకు అంతం చూడాలంటే విప్లవమే శరణ్యమని ప్రజాశక్తి సమాధాన పడింది.

"ఖైదులలో| కాటిలలో | జైలులలో
బాధామయ హృదయాలలో
పొటెత్తిన ప్రళయ జ్వాల
చావని, చావుతేని జగజ్వాల
యువజ్వాల నవజ్వాల
జ్వాలనశాల ప్రజాశక్తి

మహాశక్తి వస్తున్నది (32)

భైరవు శీల కాళ్ళ వేటలాగా విలపిస్తున్నారు. పాటత్రిన ప్రళయ జ్వాల త్రైయుక్తిక ప్రతీక ద్వారా విప్లవించారని ప్రబోధం.

'ఉరికొయ్యలు స్వాతంత్ర గానం
ఆరక ఆగని వీరుల చితులు
హోరుమనే శృంఖల నాదం
అగ్నిగోళమై కాళవ్యాళమై
కనవే కనవే క్షుభితావని!
పిలిచిన పలికిన మహాశక్తి" (32)

| ఉరికొయ్య | వస్తు ప్రతీకలుగా |
|---|---|
| ఆరకఆగని చితి | బ్రిటిష్ స్వాతంత్ర యోధులని |
| హోరుమనే శృంఖలనాదం | కమ్యూనిస్టులని అన్యాయంగా ఉరితీసే వారు |

ఉరికొయ్యలు స్వాతంత్ర గానం చెయ్యాలంటే అన్యాయాన్ని అరికట్టాల. చితిమంట ఆరని వీరుల మంట రగులుతూనే ఉంది. విప్లవ వీరుల సంకెళ్ళ ఒరిపిడే నాదం. ఈ పరిస్థితుల్లో అగ్నిగోళంగా మారిన "క్షుభితావని నవజీవన ప్రభాత భేరి" ప్రభాత భేరి త్రైయుక్తిక ప్రతీకలుగా నవోదయం వస్తుందని విప్లవం శుభాన్ని చేకూరుస్తుందని ప్రబోధిస్తున్నారు.

సమాజ స్థితిగతుల్లో ఒకో సాహసి విప్లవాన్ని సమర్థిస్తూ ముందుకు సాగాలనుకొంటుంటే అతణ్ణి వెనక్కు తిప్పాలనే

వారు ఉంటారు. పెట్టుబడిదారు పీడింపులకి, కష్టాలకి వెనుకంజ వేయడం సాహితికి తగదు. కాని పెట్టుబడి దారులని, పాలక వర్గాలని ప్రతిఘటించలేని భీరువులైన మేధావి వర్గాలు తాము సాంప్రదాయ వాదులుగానో, మానవతా వాదులుగానో చెప్పుకొంటూ విప్లవ వీరుణ్ణి సాహసిగా చిత్రిస్తూ ప్రజా హృదయాలని చైతన్యవంతుల్ని చేసే ముళ్ళ దారి వదలమని (సాహసిని) హెచ్చరిస్తున్నారు.

"ఎగిరించకు ఊహా విహంగాలను
కదిలించకు సుప్తభుజంగాలను
ఉండనీ
ముళ్ళ దారినా నీ సంచారం
పలికించకు నూతన మృదంగాలను| కెరలించకు శాంత తరంగాలను
హృదయంలో దీపం పెట్టకు| మంత్రనగరి సరిహద్దులు ముట్టకు" (33)

ఊహావిహంగాలును, సుప్తభుజంగాలు, ముళ్ళ, పలికించకు నూతన మృదంగాలు, శాంత తరంగాలు. దీపం, మంత్రనగరి వైయక్తిక జంతు, వస్తు ప్రకృతి ప్రతీకలుగా సాహితికి తెలుసు. తాను స్వేచ్ఛగా ఎగరడానికి ఉన్న రెక్కలు దృఢమైనవి. తనను సమర్థించే ప్రజలూ ఉన్నారు. ప్రజలు విప్లవాన్ని ఆహ్వానిస్తున్నారు. సరైన నాయకుడు లేక సుప్త భుజంగాలైనారు. వాటిని కదిలిస్తే అభ్యుదయ నిరోధక శక్తులకి పగ, ద్వేషం, కక్షలతో హతమారుస్తారు. విప్లవ వీరులకి ఊహలోక మార్గాలు తాత్కాలికంగా బాధించేవే అని

తెలుసు. ఉద్రేకాన్ని ప్రేరేపించి ఉత్సాహవంతుల్ని చేసి పోరాటాలకి సమాయత్తుల్ని చేయాలి. సామాన్యులు ఏదో నడచి పోతుంది కదా! కల్లోలాలు, సంక్షోభాలు ఎందుకు అనుకుంటారు. కాని పాలక మానవుడిలా చైతన్యదీపాన్ని వెలిగించి విప్లవవీరుడు మంత్రనగరి లాంటి రహస్య స్థావరాలకు వీరులని చేరుస్తాడు. ఈ మార్గమే సరైనదని అభ్యుదయకవి ప్రబోధం.

కార్తీక పౌర్ణమినాడు జ్వాలాతోరణం కట్టి శివుణ్ణి ఊరేగిస్తారు. ఉత్తరాయణ పుణ్యకాలం స్వర్గద్వారాలు తెరచుకుంటాయి. నరక ద్వారాలు మూసుకుంటాయి. స్వర్గద్వారానికి సంకేతమే జ్వాలా తోరణం ఉత్తరాయణంలో నరక ద్వారాలు మూసి స్వర్గ ద్వారాలు తెరుస్తారని ఆకాలంలో చనిపోయిన వారికి స్వర్గం వస్తుందని సాంప్రదాయం. (సాంప్రదాయక ప్రతీక)

ఇహపరాలు రెండని పూర్వ వ్యవస్థలో పాలిస్తే సమసమాజ వ్యవస్థలో ఇహంలోనే పరాన్ని కూడా పొందవచ్చని భావిస్తారు. స్వార్థపరులైన, పెట్టుబడిదారులు, పాలకులు, మఠాధిపతులు, భూస్వాములు ఇహాన్ని, పరాన్ని భూలోకంలో (శ్రమశక్తి సహాయంతో) ఏర్పాటు చేసుకున్నారు. కార్యకారణాన్వేషణ గావించిన చతురుడు భూమిలోనే అందరికీ స్వర్గం కల్పించే వ్యవస్థ తేవచ్చునని, అదే సామ్యవాదం అని ఆశావాదిగా చెబుతున్నాడు.

స్వర్గ నరకముల ఛాయాదీపాళి
తెలి, నలి తలుపులు తెరచి మూసికొని
సగ్గ లిలయ హేమంత వసంత
క్రాంత కాంతి అక్రాంతి కీళిలలో" (34)

స్వర్గం } పురాణ ప్రతీకలలో సామ్రాజ్యవాద వ్యవస్థ
నరకం } బూర్జువా వ్యవస్థ

జ్వాలా తోరణం – విప్లవ తోరణం

ఛాయాదీపాళి   భారతదేశ సందిగ్ధ వాతావరణం

మొదటి ప్రపంచయుద్ధం ముగిసింది. భారతదేశంలో విప్లవభావాలు అంతర్లీనంగా వ్యాప్తి చెందుతున్నాయి. అప్పటి కాంగ్రెస్ సామాన్యప్రజలకు స్వర్గం చూపిస్తారో నరకం చూపిస్తారో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసింది. భారతీయులు ఎందరో సామ్రాజ్యవాదుల అధికారదాహానికి బలైపోయారు భారత దేశానికి విప్లవం ద్వారానే స్వేచ్ఛ అని అభ్యుదయ వాదులు అభిప్రాయపడుతున్నారు. ఇదీ భారతదేశ వాతావరణం.

మొదటి ప్రపంచయుద్ధంలో పాల్గొన్నపుడు హేమంతం పోయి వసంతం వస్తుందని ఎదురు చూశారు ప్రజ. కాని వసంతం వచ్చింది అధికారులకి ధనస్వాములకే అంటే విప్లవ శక్తులు అణచి వేయబడ్డారు రెండవ ప్రపంచ యుద్ధానికి రంగం సిద్ధమవుతుంది. అదే

'జంతాగ్ని కుండం' అన్నలాంటిదంతా అనాధ జీవుల సమాధుల ఘోషే సాయుధ విప్లవ పోరాటానికి సిద్ధం కమ్మని జ్ఞానోదయం కల్గిస్తోంది

"ఇది మిలాకం హిరణ్యాక్షుని
పదాఘాతమున ప్రతిధ్వనించగ
కురుక్షేత్రమున క్రుద్ధ వృకోదరు
గదాఘాతమున గజగజలాడగ" (34)

కర్మసిద్ధాంతాన్ని బోధిస్తూ కలుస్తుందే సాంప్రదాయవాదులకీ, ఆదర్శవాదులకీ, చెప్పే సమాధానమే ఈ రెండు ప్రతీకలు. హిరణ్యాక్షుడి విజృంభణ, వృకోదరుడి గదాఘాతంలాంటి వ్యక్తం. పీడకుల అన్యాయాలకీ, అక్రమాలకీ, అధర్మాలకీ ఎదురుపడి తిరగబడటం పురాణాల్లో ఉంది. కవి ఆదర్శం చెప్పదలచినది (ప్రస్తుత పరిస్థితులలో) హిరణ్యాక్షుడిలా, భీముడిలా అన్యాయాలను ఎదిరించమని

జాతి జాతి నిర్ఘాత పాతసం
ఘాత హేతువై / కాలకేతువై / ఇదే సంవత్సరపు తుఫాను మేఘం (34)

జాతుల మధ్య పోటీలు, ద్వేషాలు ప్రపంచయుద్ధాన్ని తెచ్చాయి. మానవాళిని అంతంచేసే ఈ పరిస్థితులు ఎదురవడానికి "కాలకేతువై" విప్లవవీరుడు పైశాచిక శక్తుల ఘాతుక చర్యలు అంతం చెయ్యాలని వ్యక్తం. తుఫాను మేఘం ప్రకృతి ప్రతీకలా ప్రపంచయుద్ధం బీభత్స దృశ్యాలు వ్యంజితం. ఇలా ఒక జాతిని ఒకరు సంహరించుకోవడం గతితార్కిక భౌతికవాదానికి అన్వయిస్తుంది. సంఘర్షణలోంచి కదా కొత్త వ్యవస్థ

రావడం జరుగుతాయి.

"ప్రదీప్త కేలా ప్రవాళ మాలా
ప్రపంచ తేలా ప్రసారములలో
మిహిర వాజ తతి | ముఖరిత ధనుర్జ్యోతి
పుడమికి కోటి పుట్టిన రోజులు" (34)

ప్రకాశించే అగ్నిమంటలు, అల్లంత దూరంలో కనిపించే నియంతల మీద తిరుగుబాట్లు, సామ్రాజ్యవాదుల మీద స్వాతంత్ర్య పోరాటాలు. ఫాసిస్టు వ్యతిరేక యుద్ధాలు ప్రపంచమంతా రణరంగమే. పుడమి (వ్యక్తిగత ప్రతీక) భారత దేశం పుట్టిన రోజు రావాలంటే విప్లవం రావాలి. అహింస కాదు. నవోదయం రావాలంటే స్వాతంత్ర్యం రావాలి. నూతన ఆశా సంకేతమే తుఫాను వెలిసిన తర్వాత వచ్చే ఆశలహరివిల్లు.

అవతారం కాంతికలా పుడమితల్లి పురిటి దెబ్బలు వర్ణించి ఇక్కడ పుడమికి కోటి పుట్టిన రోజులు అంటున్నారు. చాలా పుట్టుకలు పెట్టుబడిదారీ సమాజానికి, సమసమాజానికి సంబంధించినవి. ఒకవాడు ఉండే మార్క్స్ దృక్పథంలో కూడిన జాగృతి లేని వాడు సంఘటిత శక్తిగా నిలవలేక పోయినవాడు అనాథ సమాధులుగా మారిన జీవాలన్నీ రక్షిస్తున్నాయి. ఆక్రోశిస్తున్నాయి. ప్రజానాయకుల త్యాగ పోరాటాన్ని సర్వ తెచ్చుకోమంటున్నారు. (పాండవ్యా దేశ ని పదఘాతముని) కురుక్షేత్రంలో వృద్ధ వృకోదరుడు) ఆశీరుతేర్చిన పోరాటం జాతి విడుగులు కురిపిస్తూ పెట్టుబడిదారుల పాలిట కాలకేతువుల్లా ముందుకు తరిలారే.

మీరు సృష్టించిన ప్రళయ ఘోషలా రంగు రంగులపై, రంగు తాళ్ళు గాలిపై మోగుతున్నాయి. (అవే సంవర్తప్రళయ మేఘం) చీకటిని చీల్చుతుంటూ వేయికిరణాలతో సూర్యుడు ప్రకాశించాడు. కష్టభూయిష్టమైన చీకటి కాలం తొలగిపోయి ఆశాపూర్ణమైన కాంతి రేఖలు వ్యాపించాయి. దుష్టశక్తులని అణచివేసి సత్యధర్మములను ఆహ్వానించే శ్రీకృష్ణుని ధనుర్జ్యోతి సమాజాన్ని అంతటా వెలుగొందించింది. పుడమి తల్లిపై సరికొత్త వ్యవస్థ ప్రభవించింది.. సరికొత్త వ్యవస్థానిర్మాణం ప్రారంభమవుతుందనే ఆశాభావం వ్యక్తం.

సమాజంలో దుష్టశక్తులు విజృంభిస్తున్నపుడు వాటిని అంతంచేయడానికి పురాణపురుషులు అవతరించడం పురాణేతిహాసాలలో చెప్పబడింది. ఇక్కడ అనాథ సమాధుల నుంచి అవతరిస్తాను అంటున్న ఈ అవతార పురుషుడికి సమాజస్వరూపం పూర్తిగా అవగాహన అవుతోంది. ఎంతో మంది జీవించింది ఎందుకో తెలియకుండానే శ్మశానాలకి చేరుకుంటున్నారు. ఆ సమాధులలో నివసించే ఆక్రందనలు అర్థంచేసుకొనే జీవన భాష్యం రాస్తున్నారు.

"నేటి దౌర్జన్యాలపై
భీషణ పర్జన్యమై గర్జిస్తాను
నేటి కౌరవ మూకను
పార్థుడి గాండీవమై ఖండిస్తాను" (35)

కౌరవ మూక, పార్థుని గాండీవం, పురాణ ప్రతీకలలో న్యాయం అన్యాయాన్ని

ఉత్సాహంగా ఉత్తేజంగా ఎదుర్కోడానికి అవతరించడం

"మల్లె ఉన్న బాట బాస చేస్తాను
కుళ్లు ఉన్న చోట కడిగి వేస్తాను" (35)

మల్లె ప్రకృతి ప్రతీకలా సమాజాభివృద్ధికి ఆటంకమవుతున్న కులాలు, మతాలు, వర్గాలు వీటిని తొలగించి

కాలకుసుమాలనుండి
మకరందాన్ని పిండి
అందరికీ పంచుతాను (35)

కాలకుసుమం / మకరందం | వైయక్తిక వస్తు ప్రతీకలలో నవసమాజం చేత తయారు చేయబడ్డ ఉత్పత్తి అంతా సమాజానికే చెందుతుంది

గతంలో, సమాజంలో అన్యాయాలు ఎదురైనపుడు ధర్మం నెరవేరిన ఉత్సాహంలో పండగ వేడుకలు చేసుకొనేవారు. ఈ రోజు అధర్మం, అన్యాయం పెరిగిపోతూంటే ప్రజలు ముందడుగు కాని చెందాడకుండా నిష్క్రియాత్మంలో పాత ఉత్సవాన్ని కొత్తగా జరుపుకొంటున్నారే తప్ప చైతన్యవంతులు కావడం లేదు. ఊరి వెలుపల పూరిసొడ్డి పిల్లలు చీకటిని పోగొట్టుకోవడానికి దీపం లేదు. దీపావళికి మిద్దెల మీద వేయిరంగులతో దీపాలు వెలుగుతున్నాయి.

"రక్కసుని చావుకే రంజిల్లు జగమంచు
కోటి వెల్లులు బాటు కోటి దీపాలు
రక్కసులు బాధింప శక్తియే లేదంచు

కోటి దీపుల చెప్పు నీట దీపాలు" (36)

రక్కసుడు నరకాసురుడు, నిరంకుశుడు దుర్మార్గుడు, అంత మొందించిన ఆనందంలో ఆనాడు జగత్రంతా దీపాలు వెలిగించేరు. ఆదీపాలు కోటి వెల్గులు చూపిస్తూ సమాజం పురోభివృద్ధి చెందుతుందనే ఆశాభావంతో సమాజమే ఉత్సవం చేసుకొంది. ఈ నాటి దీపాలు రాక్షసులు బాధించినా రక్షించే వాళ్ళు లేరని చెబుతున్నారు. యాంత్రికంగా పండగలు జరుపుకొంటున్నారే తప్ప పరిస్థితులకి క్రియాశీలురు కావడం లేదనే భావం వ్యక్తం.

రక్కసుడు పురానా ప్రతీక నరకాసురుడికి ప్రతీక

విజయదశమిరోజు శమీ పూజ చేసి అర్జునుడు ఆయుధాలను తీసుకొని యుద్ధానికి సన్నద్ధుడైనాడని పురాణ గాథ. ఆ గాథతో పోటీకి చెప్పుకోవడం విజయదశమి పండగ సంప్రదాయం.

ప్రస్తుతం దేశ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. సామాన్యుని కనీస వసరాలు సుకూరడం లేదు. వీటిగురించి పట్టించుకొనే నాదరులూ కరువయ్యారు. ఇలాంటి పరిస్థితిలో పండగలు, వేడుకలు సామాన్యుడికి అర్థం లేనివి. ఆనాడు అధర్మాన్ని సమాప్తి చేయుటానికి ఆయుధాలు బయటకు తీసేరు. ఈనాడు తెలుగు కత్తులు మట్టిలో కలిసేయి. ఈటెలు వీరుల వాడుకలేక తుప్పు పట్టేయి. విజయదశమి ఆనవాలు మిగిలిపోయింది.

బ్రిటిషువాళ్ళ కంకాళాలకి సహితం సంకెళ్ళు

చేస్తున్నారు. లేకపోయే వీరత్వం, పరాక్రమం పట్టిపోకుంటే ప్రయోజనం లేదు. అర్జునుడిలా విప్లవ వీరులు ముందుకు వచ్చి జీవవ్యవస్థను మార్చాలి. కార్యశూరులు కావాలనీ, ప్రబోధిస్తున్నారు.

"విజయదశమికై విలపిస్తావా।
వీరగంధమని పలవిస్తావా"। (37)

విజయదశమి సాంప్రదాయప్రతీకలా అర్జునుడిలా సమయమాసన్నమైనపుడు ఆయుధాలు తీయాలి. కార్యశూరులు కావాలనీ ప్రబోధం. "గంధం" సాంప్రదాయక ప్రతీకలా పూర్వవీరుల యుద్ధాలకి వెళ్లేటప్పుడు హారతిచ్చి గంధం పూసేవారు. నేడు అధర్మం చెలరేగిపోతున్నా ఎదురాడడానికి సన్నద్ధులవడం లేదు. కాని గంధాన్ని పూసుకోడానికి వెనుకాడరని వ్యంగ్యం.

| | | | | |
|---|---|---|---|---|
| 1 | సామిధేని | రుధిరజ్యోతి | శ్రీరంగం నారాయణబాబు | పుట 9 |
| 2. | అశ్రుమణి | " | " | పుట 129 |
| 3. | అశ్రుమణి | " | " | పుట 128 |
| 4. | " | " | " | |
| 5. | కవి | | | పుట 129 |
| | | " | " | పుట 11 |
| 6. | కవి | | | |
| | | " | " | పుట 12 |
| 7. | విపుంది | " | " | పుట 14 |
| 8. | " | " | " | పుట 14 |
| 9. | " | " | " | పుట 15/16 |
| 10. | కపాలి | " | " | పుట" 19 |
| 11. | కాపాలి | " | " | పుట 19 |
| 12. | కదనకుతూహలరాగం | " | " | పుట 21 |
| 13. | జక్కగీతాలు | " | " | పుట 121 |
| 14. | విపుంది | " | " | పుట 16 |

| | | | | |
|---|---|---|---|---|
| 15 | కవితా ఓ కవితా | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 31,32,34,35,36 |
| 16 | నవకవిత | " | " | " 26 |
| 17 | ఋక్కులు | " | " | " 30 |
| 18 | ? | " | " | " 20 |
| 19 | జగన్నాథుని రథచక్రాలు | " | " | " 43 |
| 20 | సర్పయాగం | సర్పయాగం | రెంటాల | " 1 |
| 21 | సుడిగాలి | పులిపంజా | పురిపండా | " 3 |
| 22 | ప్రతిజ్ఞ | మహాప్రస్థానం | శ్రీశ్రీ | " 38 |
| 23 | నిరుపేదా | అగ్నిధార | దాశరథి కవిత, దాశరథి | పుట 86 |
| 24 | ఖరార్ నామా | వజ్రాయుధం | సోమసుందర్ | " 13 |
| 25 | నవ్యాంధ్ర | సర్పయాగం | రెంటాల | " 42 |
| 26 | విప్లవ జీవని | పులిపంజా | పురిపండా | " 15 |
| 27 | [illegible] | " | " | " 92 |
| 28 | చిరతాల | నయాగరా | రాందాసు | " 28 |
| 29 | మహాప్రస్థానం | మహాప్రస్థానం | శ్రీశ్రీ | " 17,18 |
| 30 | ప్రజాశక్తి | నయాగరా | సుబ్రహ్మణ్యం | " 62,63,64, 65 |
| 31 | కలుస్తుంది | నయాగరా | ఆంజనేయులు | " 40,38,39, 45 |
| 32 | ఈశ రాజున | నయాగరా | రాందాసు | " 23,24 |

| | | | | |
|---|---|---|---|---|
| 33 | సాహసి | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 28 |
| 34 | జ్వాలాతోరణం | ,, | ,, | పుట 25 |
| 35 | ఉదయిస్తాను దేవు / సర్వదానంగం | | రెంటాల | పుట 6 |
| 36 | దీపావళి దీపాలు, నాగార్జున - కాళ్ళకూరి | | | పుట 12 |
| 37. | విజయదశమి | పులిపంజా | పురిపండా | పుట 4 |

స్వాతంత్ర్యం కోసం స్వేచ్ఛ కోసం యుద్ధాలలో, విప్లవాలలో తిరుగుబాట్లలో ఉద్యమాలలో పాల్గొన్న వీరులు ప్రాణాలు కోల్పోతుంటారు. అటువంటి వీరులగాథలు కథనం చేయడం అభ్యుదయకవులలో గుర్తించవచ్చు.

<u>వీరగాథా కథనం:-</u>

కాంగ్రెస్ నాయకత్వం బ్రిటీషు వారికి ఎదురుతిరిగేందుకు సాధనం సత్యాగ్రహం. దీనికన్నా ఎక్కువగా బ్రిటిష్ వారిని కదిలించింది మన్యంలో తిరుగుబాటు మన్యం అన్న పాయల్లోంటి మన్యం వీరుల గుండెల్లో రగిలిన జ్వాలలే ప్రభుత్వ భవనాలని కదిలించేయి. అభ్యుదయ వాదుల దృష్టిలో సత్యాగ్రహులు బ్రిటిష్ వారిని ఏమీ చేయలేవు. సాయుధ విప్లవమే తగిన సమాధానమని వారి అభిప్రాయం. మన్యం విప్లవం అణచడానికి ప్రయత్నించి, బ్రిటిష్ ప్రభుత్వం నిప్పులకుండాల విప్లవ గీతాలు విని చెదిరిపోయింది. ఇంత ప్రచండమైన విప్లవాన్ని ఒక చిన్న తిరుగుబాటుగా రాసి లోకాన్ని మోసం చేయబోయారు. బ్రిటిషువారి మోచేతి నీళ్ళు తాగుతున్న కొందరు భారతీయులు కూడా మన్యం విప్లవాన్ని రాజద్రోహంగా, దోపిడీగా, దొమ్మిగా చరిత్రలలో రాయసాగేరు అభ్యుదయ వాదులు. ఎవడు రాజు? ఎవరు దోపిడీదారు? అని ప్రశ్నించి అభ్యుదయ వాదుల చరిత్రలలో మన్యం విప్లవం ప్రాధాన్యతని గుర్తించేలా చేశారు.

"మన్యం సముద్రంలో
చెలరేగిన అమాన
బడబాగ్ని జ్వాలకు | రాజుకున్న ప్రభుత్వ భవనాల్" (1)

సముద్రం బడబాగ్ని | ప్రకృతి ప్రతీకలలో

మన్యం ప్రజల గంభీరత్వం, ఎన్నైనా కడుపులో దాచుకునే నిండుతనం

బడబాగ్ని చెలరేగినప్పుడు వచ్చే ఉప్పెనల్లాంటి మన్యం ప్రజలలో స్పందింప చేస్తున్నారు.

"కమండలిని చేతులు
శివాలయం గోడమీద
చెక్కించిన విగ్రహాలు" (2)

శివాలయంగోడ
చెక్కించిన విగ్రహాలు } వస్తుప్రతీకలుగా

శివాలయంలోని శివుడు విప్లవ వీరుడు అతడా పరిసరాల్లో ఉన్నాడనగానే కమండలిని చూపులు చెక్కించిన శిలాప్రతిమల్లా కదలిక లేకుండా స్థాణువులయ్యారు.

"సామ్రాజ్యపు | కత్తుల వానకు
పట్టించిన స్వర్ణచ్ఛత్రం అధికారపు అన్యాయములు | అడ్డించిన రక్షాకవచం" (3)

సామ్రాజ్యవాదుల కత్తుల వాన కురిపిస్తుంటే విప్లవ వీరులు విప్లవ మార్గాన్ని సరైన మార్గమని సూచిస్తున్నారు. స్వర్ణచ్ఛత్రం వస్తుప్రతీకగా అపురూపమైనది. అమూల్యమైనది అనే భావం వ్యక్తం. రక్షాకవచం సంప్రదాయ ప్రతీకగా విప్లవమే అధికారపు అన్యాయాలనుంచి రక్షణ కల్పించే ఆయుధం అనే భావం వ్యక్తం.

మన్యావిప్లవం
మాచరిత్రలో | వీచిన ఘుమఘుమానిలవీచిక (4)

ఘుమఘుమానిలవీచిక ప్రకృతి ప్రతీకగా మన్యావిప్లవం బ్రిటిష్ వారి పాలిట తుఫానులా ఉధృతమైనది. అనే భావం వ్యక్తం.

సమాజమంతా విద్రోహం, విద్వేషం, అధికార దాహం రక్తాన్నకాంక్షలతో నిండి ఉంది. అటువంటి చోటు శాంతి నూతన కాంతిని ప్రసరించుతాడు.

"శ్రమించువారికి సర్వమానవ కాంక్షలు
వెలువడిన నరజాతికి విలువ తెచ్చే శక్తులు, భూజీవి ప్రాణాలని
పుడిసిళ్ళకు తెస్తాయి | జలధిగర్భమై జిల్లి మొలక వళ్ళాలి తెచ్చేవి...
... ఓహ్ క్రాంతి దాత." (5)

క్రాంతి దాత సామ్యవాదాన్ని ప్రవచించిన మార్క్సుకి ప్రతీక (వైయక్తిక ప్రతీక).

మొలకవళ్ళం వస్తుగత ప్రతీకలు. మార్క్సు సిద్ధాంతాలు ఆచరణలో పెట్టినప్పుడు వాటి ప్రయోజనాన్ని సంపూర్ణంగా అనుభవించగలుగుతారని భావం వ్యక్తం. (అదే మొలక వళ్ళాన్ని పొనపట్టడం).

కపాలమోక్షంలో విప్లవవీరుడి త్యాగమే మానవాళికి ఆకలి తీర్చగలదనే భావం వ్యక్తం.

శివుడు – సకలవిశ్వానికి ప్రతీక (పౌరాణిక ప్రతీక)

శివుడి ఆకలి సమస్త విశ్వానికి పై ఆకలి. (అతడు బిక్షపాతి) సకల విశ్వానికి ఆకలి తీర్చేది. విశ్వమానవాళి ఆకల్లేకుండా సుభిక్షంగా ఉండాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో విప్లవవీరుల త్యాగం అవసరం. వారి త్యాగమే విప్లవం. ఫలితం మానవాళి ఆకలి తీర్చేది. నారాయణబాబు కపాలమోక్షం గేయమంతా ఒక ప్రతీకాత్మక ప్రవృత్తిలో నిర్వహించారు. లోకంలో దారుణమైన అన్యాయం జరిగినప్పుడు లోకరక్షకుడైన శంకరుడికి (విశ్వం) కోపం వస్తుంది. శివుడి తపోనిష్ఠ భంగం వారి దుర్మార్గానికి (భగత్సింగ్‌ని ఉరితీయడం). చివరి ఆగ్రహం వస్తుంది. ఆగ్రహంలో నిండిన ప్రళయాగ్ని బ్రహ్మాండపాలిని

భగ్నమైంది. శంకరుని కోపానికి ప్రళయాగ్నికి ఆకలి మంటలకి లోకం తల్లడిల్లింది. ఇవన్నీ విలయచిహ్నాలు శంకరుని ప్రళయకోపానికి శంకరుని భిక్షాపాత్ర భగ్నమైంది. ఈ శంకరునిలాంటి ముల్లోకాల ఆకలి తీర్చే పాత్ర. దానికి సరైన యోగ్యత కలిగింది భగత్‌సింగ్ లాంటి మహావీరుల కపాలం మాత్రమే. ( గంగ తడి పుట్టి లవణ సాగరపు లోతుల్లో దాగిన నేత్రాగ్ని మానవ రూపం దాల్చింది- పౌరాణిక గాథ) తాను ఆహుతైపోయినా, లోకాల ఆకలి తీర్చగలరు. అందుకే భగత్‌సింగ్ కపాలానికే మాత్రమే శంకరుని భిక్షా పాత్రిక కాగలిగే యోగ్యత కల్గింది.

భగత్‌సింగ్ దేశభక్తుడు, వీరుడు అతని ఉరితీసే ఘట్టం భారతీయ చరిత్రలో మరుపురానిది ఆనాటి సంఘటనను వీరరస ప్రధానం గావించి భగత్‌సింగ్‌ను పౌరాణిక వీరుల కులపతిగా కీర్తిస్తాడు (6)

"ఎడారి పుష్పించింది" ప్రభృతి ప్రతీకలలో అన్నవి వీరుల త్యాగంతోనైతే ఎడారిలాంటి దేశం ఫలవంతమవుతుందని భావం వ్యక్తం.

"అందరికీ లభిస్తుందా | హాలాహలమంటిన | హస్తస్పర్శ" (7)

హాలాహలం పురాణం ప్రతీకలో శివుడు పాలసముద్ర మథనమపుడు కాలకూట విషాన్ని కంఠంలో నిలుపుకొని అందర్నీ బ్రతికించి నీలకంఠుడయ్యాడు. ఈ నాడు భగత్‌సింగ్ దేశానికి ప్రాణమివ్వడానికి వెనుకాడలేదని వ్యక్తం.

థాకూర్ చంద్రసింగ్ 18వ గర్వాల్ దళ్ రైఫిల్ నాయకుడు సంఢి సత్యాగ్రహంలో పాల్గొన్నాడు. భారత దేశం బానిస రాజ్యంగా పరదేశీ పాలనలో కుంగిపోతున్న సమయమది.

"కుసుమించిన రక్తారుణ కుసుమం
అఖండ భారతావని అరచేతిలోని మణి దీపం
మా ఠాకూర్ చంద్రసింగ్" (8)

రక్తారుణ పుష్పం / మణిదీపం — వ్యక్తిగత, వస్తుగత ప్రతీకలుగా చంద్రసింగ్ విశిష్టుడని భారతీయులకు అరచేతిలో ఉంచి వ్యక్తం.

"పున్నమి వెన్నెలకై పొంగిన / బానిససముద్రంలా పొర్లిన
ముళ్ళకెరటం సామ్రాజ్యపు చెలియలి కట్టను
ఛేదించిన రక్త తరంగం" (9)

పున్నమి చంద్రుడు రాగానే సముద్రం పొంగడం సహజం. బానిస సముద్రం లాంటి భారత దేశానికి చంద్రుడు చంద్రసింగ్ సముద్రం మీద తేలివచ్చే ముళ్ళకెరటంలా చంద్రసింగ్ (చంద్రుడు ముళ్ళుమోయిన మనిషి - దేశం బానిససముద్రం) అందరి మనస్సుల్లోను ప్రతిఫలిస్తున్నాడు. చంద్రుడు సముద్రంలో ప్రతిఫలించినట్లు. ముళ్ళు మోయిన చంద్రుడు సమయం వచ్చినప్పుడు (పున్నమి) వెలుగు చిమ్మగలడు చంద్రసింగ్ రక్తాన్ని చిందించగలడు.

పున్నమి వెన్నెల, సముద్రం, ముళ్ళకెరటం - ప్రకృతి ప్రతీకలు

"300 ఏండ్ల క్రిందట నాటుకున్న విషవృక్షం
చీకట్లను చిమ్ముతుంటే" (10)

విషవృక్షం ప్రకృతి ప్రతీకలుగా సమాజానికి ఏవిధంగానూ ఉపయోగపడని పరపీడన సమూలంగా నిర్మూలించుకోవాలనే భావం వ్యక్తం. బ్రిటిష్ పాలన విషవృక్షం లాంటిది ఆపాలనలో చీకటి మాత్రమే ప్రాప్తించింది. చీకట్లో

వెలిగే చంద్రుడే చంద్రసింగి.

"నల్లకోటు వేసుకొన్న తెల్లటి న్యాయం

ఉత్తమాధమ పాలక వర్గం పాలిట భూతమై ఘోషించే సాగరసంఘం" (11)

నల్లకోటు వస్తుప్రతీకలుగా న్యాయం ఉత్తిగా రంపుమూస్తుందని భావం వ్యక్తం.
సాగరసంఘం ప్రకృతి ప్రతీకలుగా వచ్చినా నినదిస్తారని భావం వ్యక్తం

"కులకాలంగిలగిల వలలు

తన్నుకునే చేపలు కావివి" (12)

పుట్టుకలతో పెరుగుతున్న వాళ్ళన్ని పేదవి అధికారుల వలలు వన్ని బానిసలుగా మార్చారు.
చేపలు, వల వస్తు జంతు ప్రతీకలుగా చూపిన వారి రాజనీతి ప్రశ్నిస్తే తిలుగుడి చిందే ప్రవృత్తి రాక తిరగబడతారని భావం వ్యక్తం.

1) మన్నాంటరి, సమగ్ర ఆంజనేయులు పుట 33

2) " " " పుట 35

3) " " " పుట 36-37

4) " " " పుట 37

5) స్వాగతం విశ్వసాత్ర నార్ల చిరంజీవి పుట 5

6) ప్రస్తావన పీఠిక రుధిరజ్యోతి కొణింకి అప్పలస్వామి పుట VI

7) కపాలమోక్షం రుధిరజ్యోతి శ్రీరంగం నారాయణబాబు పుట 59

8) ఠాకూరి చంద్రబింబి సమగ్ర సుబ్రహ్మణ్యం. పుట 58

9) " " " పుట 58

10) " " " పుట 59

11) " " " పుట 59

12) " " " పుట 60

—— o ——

## సమసమాజం:—



కార్మికులందరూ సుఖవంతమైన జీవితాన్ని అందుకోవడానికి సామ్యవాదమే సరైన వ్యవస్థ. ధనస్వాములు, ధనికవర్గం పోయి కార్మికుడే అన్నిటికి మూలం. ఆ వ్యవస్థలో కార్మికుడి శ్రమశక్తి గుర్తించబడుతుంది. ఆ కాలం రాబోతోందని ఘోషించే విప్లవ కవుల నాదమే జయభేరి. గతంలో కార్మికుడు విశ్వమంతా సస్యశ్యామలం చేసే కృషిలో తను కూడా పాల్గొన్నాడు.

"నేను సైతం ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను.
నేను సైతం
విశ్వవృష్టికి
అశ్రువొక్కటి ధారపోశాను
నేను సైతం। భువనఘోషకు
వెర్రిగొంతుక విచ్చి మోశాను"[1] అంటున్నాడు.

నేను వైయక్తిక ప్రతీకలో కార్మికజాతి వ్యక్తం. ప్రపంచంలో శ్రమశక్తి లేకపోతే ప్రపంచం ఆగిపోయి ఉండేది. సమిధ వైదిక ప్రతీకలో కార్మికుల శ్రమశక్తి వ్యంజితం. అతని పరిశ్రమలోనే ధనస్వాములు భూస్వాములు కామందులు మరింత సంపదలు పెంచుకోగల్గారు. జన చైతన్యం సమీకరించడంలో కార్మికశక్తిని ముందుకు నడిపించడంలో కర్షకులని, కార్మికులని సమాయత్తం చేసి పాలకులకు సకలసౌకర్యాలు

సమకూర్చాడు. కాలక్రమంలో ప్రపంచాభ్యుదయానికి కృషి చేస్తున్నానను కున్నాడు శ్రామికుడు. కాని అవన్నీ అధికారుల హస్తాల క్రింద చిక్కుపడి పోయాయి. ఇది ఫ్యూడల్ వ్యవస్థలో శ్రామికుడి స్థితి.

పుడమిని చేసి అలసిన శ్రామికుడు ప్రశ్నిస్తున్నాడు.

"ఎండకాలం మండినప్పుడు | గబ్బిలంవలె | కాగి పోలేదా!
వానకాలం ముసిరి రాగా | నిలువు నిలువున | నీరు కాలేదా?
శీతకాలం కోతపెట్టగ | కొరడుకట్టి | ఆకలేసి కేకలేశావే!" (2)

ఎండకాలం, గబ్బిలం (జంతు), వానాకాలం, శీతాకాలం, ప్రకృతి ప్రతీకలుగా శ్రమశక్తిని సమర్పిస్తూ మేడలూ మిద్దెలు కట్టిన శ్రామికుడు శిథిలాలలా ఉండవలసి వస్తుంది. మూడు కాలాలు భద్రత లేని శ్రామికుని జీవితాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఇతడికి వసంతం లేదని భావం. ఫ్యూడల్ వ్యవస్థలో రాచరికానికి శ్రమశక్తి సంఘటిత పరచి పనులు చేయించిన గొంతే ఇప్పుడు ఆకలికేకలు వేయవలసివస్తుంది. ఫ్యూడల్ వ్యవస్థను మించిన దోపిడీ బూర్జువా సమాజం శ్రామికుడికిస్తుంది. అప్పుడు సుఖభోగాలు లేవు. ఇప్పుడు తినడానికి లేదు.

"నీ వాకిట్లో | నిల్చిపోతే | చండ్రగాడ్పులు, వానమబ్బులు,
మంచుసోనలు | భూమి మీదా | భగ్నమౌతాయి |" (3)

శ్రామికుడు తన ఓదార్పు కోల్పోయేలా చేసింది వ్యవస్థ. ఇక వివిధ వృత్తుల వాళ్ళు సమ్మె కడితే అల్లకల్లోలం. అదే సమాజానికి ముందు వచ్చే వర్గపోరాటం. చండ్రగాడ్పులు, వానమబ్బులు, మంచుసోనలు

ప్రకృతి ప్రతీకలుగా ప్రకృతి వైపరీత్యం సమాజంలోని అల్లకల్లోలం వ్యంజితం. కర్షకులు, కార్మికులు. వివిధ వృత్తుల వాళ్ళు పనిచేయక పోవడం వైపరీత్యం అని వ్యక్తం. ఫలితం సమాజంలో కల్లోలం. సమాజ చక్రం తిరిగేది శ్రామికుడు వల్లే. ఆ చక్రం ఆగిపోతే అనేక పరిణామాలకి దారితీస్తుంది.

"నింగినుండీ తొంగిచూసే రంగురంగుల చుక్కలు" (4)

ప్రకృతి ప్రతీకలుగా పెట్టుబడిదారీ వర్గం, ధనస్వాముల వర్గం ఆకాశ హర్మ్యాలు నిర్మించుకొని మీదనుండి చూస్తూ ఉంటారు. కానీ అడుగడుగునా శ్రమశక్తి సహాయం లేనిదే అడుగువెయ్యలేని వారు రక్తం కక్కుకుంటారు. శ్రమ చెయ్యలేరు కాబట్టి.

"పగళ్ళన్నీ పగిలిపోయాయి / నిశీథాలు విశీర్ణిస్తే
మహాప్రళయం జగంనిండా / ప్రగల్భిస్తుంది" (5)

పగలు, నిశీథి ప్రకృతి ప్రతీకలుగా అంతటా శ్రామికుడు నిలబడిపోతే నిరాశ అశాంతి చోటు చేసుకొంటాయి. మహాప్రళయం జగం నిండా వ్యాపిస్తుంది. ఫలితం కొత్త సృష్టి జరుగుతుంది. ఆ కొత్త వ్యవస్థలో " నా కుహూరుత శీకరాలైతే / లోకమంతా జల్లులాడే / ఆశలహర్రా లాగమిస్తాయి" (6) ఈ కొత్త వ్యవస్థలో వసంతం వస్తుంది శ్రామికుడి కుహూరుత శీకరాలు శిశిరంపోయి వసంతం వ్యక్తం. ప్రకృతి ప్రతీకలుగా శ్రామికుడి విజయం సర్వజన సౌభాగ్యవంతమైన సమసమాజం ఆవిర్భావం జరుగుతాయనే ఆశాభావం వ్యక్తం.

"ఆదిమయుగం మనమంతా అన్నదమ్ములం| ఒకే కుదురు ఒకే కులం| ఒకే కుటుంబం
ఆస్తిపాస్తులందరివీ| ఆనందం అందరిదే| సమానత్వమే అందరి సౌభాగ్యస్థానం
ఎక్కువనీ తక్కువనీ| ఎరుగనివ్వారం" (7)

ఇలాంటి సమాజంలో కోటకి పడగలెత్తిన వాళ్ళు, కూటికి లేని వాళ్ళు, దొరలు, బానిసలు, పల్లకీ ఎక్కేవాళ్ళు, మోసేవాళ్ళు తయారయ్యారు. కులతత్వంలో సమానభావాన్ని చెరిచేరు.

"నిప్పుకొండ పగిలినట్టు| నిజం లేచి నిలబడింది| దగాపడిన జనసింహం
జూలు దులిపి నిలబడింది| మేకవన్నెపులులకిదే చివరిపాట వినబడింది
చివరి సంజె కనబడింది| సమానత్వమే మనుషుల ప్రగతికెల్ల అంకురం" (8)

నిప్పుల కొండ ప్రకృతి ప్రతీకలో కొండలాంటి అభ్యుదయ నిరోధక శక్తులను ప్రజలలో పెరిగిన అసంతృప్తి నిప్పయి కొండని పగిల్చింది అనే భావం వ్యక్తం.

మేకవన్నెపులులంటే సాత్త్విక ముసుగులు తీసుకొన్న అభ్యుదయ నిరోధక శక్తులు. వాటికి ఆఖరి క్షణాలు దగ్గర పడ్డాయి. అంకురం ప్రకృతి ప్రతీకలో మానవృద్ధి, పురోగమనం, ప్రగతి. భవిష్యత్ సమానత్వం అనే అంకురం మీదే ఆధారపడి ఉందనే భావం వ్యక్తం. చివరి సంజె ప్రకృతి ప్రతీకలో వ్యవస్థ సమాప్తమై నవోదయం కొత్త వ్యవస్థ సూచిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడ చూసినా దుఃఖమే కన్పిస్తుంది. ఇటువంటి ప్రపంచాన్ని భూతల స్వర్గంగా మార్చడమే విశ్వనాత్మ ధ్యేయం. వేదాంతుల మాటలు బూటకాలని, స్వప్నంలో స్వర్గాలు ఊహిస్తున్న

సామాన్యుడు తెలుసుకొన్నాడు. స్వార్థపూరితలోకం హృదయంలో అగ్నిజ్వాలలని ప్రజ్వరిల్ల జేస్తోంది.

"ఆ దగ్ధ సంజీవిగాని పెకిలిడుతున్నది/ జ్వలిస్తున్నది విశ్వాత్మ" (9)

సంజీవి పురాణ ప్రతీకలో మార్క్సు సిద్ధాంతాలు, తద్వారా సమసమాజం ప్రజలకిచ్చి విశ్వాత్మ ప్రపంచాన్ని జ్వలిస్తుందనే భావం వ్యక్తం.

కవి దర్శించిన వస్తువు సామాజిక వ్యవస్థను బట్టి ఉంటుంది. బాల కవికి సుందరంగా కనిపించిన చంద్రుడే సమాజకవిని భయపెట్టాడు. సమాజం బీభత్సంగా ఉంది. అందుకే ప్రపంచమంతా బూడిద కుప్పలా కనిపిస్తోంది కవికి.

"ఆకాశపుటెడారి/ వంతలూ, ఒకటే/ ఈ రేయి రేగింది/ ఇసుక తుఫాను" (10)

| | | | | |
|---|---|---|---|---|
| ఆకాశపుటెడారి | ప్రకృతి | | సమాజం | |
| ఈ రేయి | వైయక్తిక | ప్రతీకలలో | కాలం | వ్యక్తం |
| ఇసుక తుఫాను | ద్వకృతి | | అశాంతి | |

"గాలిలో కదలాడి/ గడుసుదెయ్యాలు/ భూదివమ్ముల మధ్య/ ఈదుతున్నాయి" (11)

| | | | |
|---|---|---|---|
| గాలి | ప్రకృతి | | |
| గడుసుదెయ్యాలు | వైయక్తిక | ప్రతీకలలో | విశ్వాన్ని అంచి |
| ఈత | క్రియాత్మక | సీమాలు చూసే | పెట్టుబడి |

దారులు వాస్తవికతకు దూరమైన పెట్టుబడిదారు దృక్పథం వ్యక్తం.

శ్రమశక్తి అంచి చేయడంలో "ఆకాశపుటెడారిలో కాళ్ళు తెగిన ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి" (12) విశ్వం తాత్వికంగా అంచి చేయబడ్డం

సూచన. ఒంటరి "జాబిల్లి" పదంలో ఒక నిస్సహాయత కూడా కుతోంది.

నారెత్తి పూరెత్తి | కరికళేబరములా
నాగలు సాగరము | కదలుదుకాండ (13)

ప్రకృతి ప్రతీకలతో శ్రామికశక్తి ఘోషపెడుతుంటే వినిపించుకోని వాళ్ళే లేరు. అలాగే ఏంజరుగుతున్నా పట్టించుకోని పెట్టుబడిదారుల జడత్వాన్ని సూచిస్తున్నారు.

సమాజ వ్యవస్థ ఆందోళన కల్లోలంగా ఉంది. మనవ్లంతా సుఖపడాలంటే సమసమాజం కావాలి. బూర్జువా సామ్రాజ్య వాదులు ఫాసిస్టులు, నిరంకుశులు రెండు ప్రపంచయుద్ధాలకి కారణమయ్యారు. అణగారిన శ్రామిక వర్గం రెచ్చిపోయి విప్లవానికి సంసిద్ధులౌతున్నారు. ఈ విప్లవం మధ్యలోనే అణగారిపోకుండా సఫలమవ్వాలనే అభ్యుదయకవి ఆశయం.

జడలు విచ్చిన, సుడులు రెచ్చిన, కడలి నృత్యం శమిస్తుందా
నడుమ తడబడి కడలి మునుగక పడవ తీరం క్రమిస్తుందా (14)

శివుడి ప్రళయనృత్యం ధ్వని.

ప్రళయసముద్రపుకల్లోలం| కడలి నృత్యం ప్రకృతి ప్రతీకలతో విప్లవం సూచ్యం. విప్లవం మధ్యదారిలో ఉండి పోవడానికి "నడుమ తడబడడమే" అది మునగక పడవ "తీరం" చేరుకోవడం గమ్యానికి చేరుకోవడం. తీరం ప్రకృతి ప్రతీకలతో శ్రామిక శ్రేయం

నెరవేరడం సంకేతం. ఆశాదూతలు త్రియుక్తిక ప్రతీకలుగా నాలుగు దిక్కులు ఆశాదూతలు విప్లవాన్ని వ్యాపింపచేస్తూ, సమసమాజ స్థాపనకి ఉపయోగపడే విప్లవ వీరులు సూచ్యం.

"పూర్ణాలు కరిగించి
పుష్పాలు పరిమళించి"   పూర్ణం పురాణప్రతీకలుగా
(15)

శ్రామిక శక్తి సహాయంతో ఋత్విజులు భూలోకంలో సర్వసౌభాగ్యాలు సృష్టించుకొన్నారు. శ్రామిక శక్తే అవి కలిగించేయి. ఋత్విజులు ఇంకా ఎన్నో కలలు కన్నారు. అవి కల్లలు చేశారు విప్లవ వీరులు. చైతన్యాన్ని మేల్కొల్పేరు.

"ఒకడు తూర్పు దిక్కు నకు"   తూర్పు దిక్కు ప్రకృతి ప్రతీకలుగా
ఈ వీరుడు సూర్యుడు.

పెట్టుబడిదారి వర్గంమీద తిరుగబడి వాళ్ల పాపాలు పండించేరు. వాళ్ల పాలిట దక్షిణ దిక్కులు పాలించే యముడే అయ్యేరు. దక్షిణ దిక్కు పురాణ ప్రతీకలుగా యముణ్ణి సర్వనాశనం చేయడానికి ఉపయోగపడే ఆదిక్కులుగా విప్లవాన్ని తెచ్చారు.

శ్రామిక శక్తి ఉదయపర్వతాలుగా ప్రాకారాలు, కట్టుకొని ఆకాశహార్మ్యాలు నిర్మించుకొన్న పెట్టుబడిదారుల ప్రపంచం, అస్తవ్యస్తం చేస్తూ పడమటి దిక్కుకి వెళ్లేది విప్లవ వీరుడు. సింధూరం, మందారం వంటి ప్రకృతి ప్రతీకలలో చైతన్య వంతులని సంసిద్ధులని చేస్తూ పడమటి దిక్కుకు వెళ్లడం. వీరంతా సమసమాజం కోసం పాటుపడే సామాన్య దూతలు వీరి చైతన్యం ఆపడం అసాధ్యం.

"కళాయజ్ఞాశ్వమునై। గాయమై, తరగమై, తావుమై

పుష్పాల్లో। కుంకుమమై, పాగమై నా గీతి" (16)

కళాయజ్ఞాశ్వము - దిగ్విజయం చేసుకొచ్చిన మంత్రపుష్ప దృక్పథంలో ఉన్న కళకు విజయం చేకూర్చింది.

పుష్పాలు ప్రకృతి ప్రతీకలుగా తను వ్యాపించిన చోటు జాతిని సింగారింప చేసినట్లు సర్వత్రా తాము వ్యాపించడమే కాక తమ లాంటి వారిందరినీ వ్యాపింపజేస్తారు.

ఉరిమి ధరణి గీతికి ఆకాశం ధ్వనించింది (17)

ఆకాశం ప్రకృతి ప్రతీకగా ధరణి లోకం ప్రపంచ తీరాలకు చేరిందని స్పష్టం. ధరణి వైయక్తిక ప్రతీక సమధర్మానికి ప్రగతి మూర్తికి ప్రతీక

నరకాసుర చరిత్రలు। పుడమి తల్లి పసికందుల బందీలా

'ధరణి తనూజులు కేలకు — దనుజులకే బానిసలట

తరుణ జీవన జ్యోతులు - నిశాచరుల బారలకే దీపాలట" (17)

నరకాసురుడు పురాణ ప్రతీకగా ధరణి పుత్రుల దీనస్థితి స్పష్టం. రాక్షసుల నిరంకుశత్వాన్ని తప్పించే వాళ్ళే నిశాచరులు విప్లవ వీరులు. సమయానికి వీరికి సహాయాన్ని అందించే వారు తరుణ జీవన జ్యోతులు.

వృద్ధ జగతి సమాధిపై సమధర్మం ప్రభవించును

నిద్దుర చీకటి వెలుగుల కేకల మిణుకువ పల్లెను (17)

పాత వ్యవస్థ శిథిలమై వచ్చే కొత్త వ్యవస్థలో సమధర్మం ఉంటుందనే ఆశారేఖ.

నిద్దుర        వైయక్తిక

                    ప్రతీకలుగా

మెలకువ

చీకటి        ప్రకృతి

జడం, స్తబ్ధమూ అయిన సమాజం చైతన్యం కావాలనీ, అజ్ఞానాన్ని విడిచి వెలుగులోకి రావాలని ఆశిస్తున్నారు.

ప్రజల పుత్ర కామేష్టికి / భూ దేవత ప్రసవించెను
పుట్టిన బిడ్డ కాంతి శిశు / భూ విస్తారం గాలులూరింది. (17)

పుత్ర కామేష్టి పురాణ ప్రతీకలూ భూ మాత కష్టాలు పోగొట్టడానికి పరాధీన నరకం నుంచి కాపాడడానికి సమసమాజ స్వర్గం చేకూర్చడానికి విప్లవ వీరుడైన కొడుకు పుట్టాలని కోరుకుంటున్నారు.

"నిర్భాగ్యుల గుండె చీల్చి
ధనికులు త్రావిన రక్తం
నరభక్షకుడను దుందుభి
కట్టిన ఎముల దుర్గం" (18)

దుందుభి: పురాణ
దుర్గం: వస్తు ప్రతీక

సామాన్యుల్ని పీడించి వారి ఎముకలతో కోటలు కట్టడం ఏ మానుషం అనే విషయం వ్యక్తం చేస్తున్నారు.

"పగిలిన నిశ్శబ్దంవలె / పగత్రాచులు లేచినవో
పగిలిన ప్రళయ జ్వాలల తాండవ కోలాహలమో"

పుట్ట దగ్గర నిశ్శబ్దం ఉంటుంది. త్రాచులు లేచినపుడు బుసకొట్టి

నవ్వదు భయంకరంగా ఉంటుంది.

పిశాచాలు జంతు
తాండవకోలాహలం పురాణ } ప్రతీకలలో విలయం
ప్రతీకారం స్ఫురితం

భూమి విప్లవ మూర్తిలా ముందుకు నడుస్తోంది. భూమి తనయుల రక్త ధ్వజం ఆకాశమంతటా ప్రతిబింబించింది. అరుణ పతాక మై మెరుస్తోంది.

"ధరణీ గీతం లోపల
నవ ఋతువే పలికినపుడు
ధరణీ హృదయంలో నవ సమాజమే తెలినిండగ" (8)

ఈ నవ సమాజమే సమసమాజం.

"తల్లినీ హృదయం నెత్తురు చిందిన గెడ్డలు
తుఫానులో రాలిన జీర్ణ పత్రమై
ఎగసి ఎగసి పరితప్తమగుట జీవితబిడ్డ" (19)

తల్లి
తుఫాను
జీర్ణపత్రం | వైయక్తిక
ప్రకృతి | ప్రతీకలలో

భారత దేశంలో సమాజస్థితి తుఫానులా అల్లకల్లోలంగా బీభత్సంగా ఉంది. దీన ప్రజ దిక్కుతోచకుండా ఆధారం లేకుండా ఉన్నారని వ్యక్తం.

"నిర్దయగా పరాన్నభుక్కుల
హత మార్చుట కోసం తల్లీ
వర్గరహిత స్వర్గమునను
స్థాపించుట కోసం తల్లీ
ఇది సాహసాల కోరిక
ఇది సాత్విక తపస్సు (20)

| పరాన్నభుక్కు<br>స్వర్గం<br>తపస్సు | జంతు<br>పురాణ ప్రతీకలు |
| --- | --- |

రాజులు జమీందారులు, పెట్టుబడిదారులు శ్రామిక రక్తం ధారపోస్తే సుఖాలు అనుభవిస్తున్నారు. వారిని హతమార్చి సమసమాజాన్ని స్థాపించి శ్రామికులకు స్వర్గాన్ని ఇహలోకంలోనే అందిస్తారు. అభ్యుదయకవి ఆలోచన (1) స్వాతంత్ర్యం రావాలనే ఆకాంక్ష (2) సమసమాజ స్థాపన వర్గరహిత స్వర్గం కల్పించడం. దానికోసమే అభ్యుదయకవి అచంచల దీక్ష వహిస్తానని వ్యక్తం చేస్తున్నారు.

గతంలో కులం, మతం, రాజకీయ వ్యవస్థ సామాన్యుల్ని అధోగతి పాలు చేశాయి. విప్లవ సైన్యం సాధించే సమసమాజంలో తారతమ్య రహితమైన సమధర్మం ఉంటుంది. "సిరిలో పొర్లాడే శ్రీమంతులూ, దిక్కుతోని దీనులూ" ఉండనిలోకం విప్లవ సైన్యం కోరుకొంటుంది. కొద్దిమంది లోకాన్నంతా కొల్లగొట్టుకొనే విధానం అంతరిస్తుంది.

"గతకథల్లో తిండీ | కనిపించే వీలుదికాదే
మహాప్రపంచపు | మహదాశయమే | మార్గదర్శి" (21)

మరో ప్రపంచం వ్యక్తిగత ప్రతీకలూ సమసమాజపు విప్లవ సైన్యం మహదాశయమని వ్యక్తం. విడతీసి మానవులు ఆ తీర్పులూ, బాధలలూ, ఆకలులూ నిండిన వాళ్ళు

"మా బ్రతుకులు మహారాజులు | ఆని పారేసిన విస్తరాకులు
మా ఆత్మలు కలవారల కాళ్ళకింద నలిగిన పూరీకులు" (22)

ఆని పారేసిన విస్తరాకులు — వస్తు
పూరీకులు — ప్రకృతి — ప్రతీకలలో

నిరుపయోగమైన సామాన్యుడి జీవితం, వారి సున్నితమైన స్వభావం వ్యక్తం. పూర్వం ఆత్మస్థైర్యానికి, నేడు ఆవస్థలకు కారణాలని తెలుసుకొన్న ప్రజ భవిష్యత్తు మీద ఆశలూ నవసమాజాన్ని నిర్మించే యత్నంలా విప్లవానికి సన్నద్ధులవుతున్నారు.

ఈ వర్గసంఘర్షణ | తీసి ఊరక మొలకెత్తుందోయి
ఈ బాధల బంధనాన | తీసి ఊరక మొలకెత్తుంది (23)

ఈ కార్మికుడు, కూలివాడు, అసంఖ్యాక ప్రజలు కలిసి విప్లవాలను సృష్టించాలి అంటారు. ఇదే నవలోకం సమసమాజం.

"ఇదేమిటి వింత భయాలు | ఇంట్లో చీకటి
ఇదేమిటి అపస్వరాలు | తెగింది తీగ
ఇదేమిటి రంగుల నీడలు? చావో, బ్రతుకో?
ఎచటికి పోతావీరాత్రి. ఆవతల గట్టుకి" (24)

అవతలిగట్టు, ఇల్లు
-చీకటి తెగింది తీగ

వైయక్తిక వస్తు,
ప్రకృతి ప్రతీకలుగా

అభ్యుదయ విరోధక శక్తులు సామాన్యులని శ్రామికులని వెలుగు చూడనివ్వకుండా అజ్ఞానంలో ఉంచేరు. వారిలో సహనం నశించడమే తీగ తెగడం. ఇక వ్యవస్థలో మార్పు తేవడమూ, తాను సమాప్తం కావడమో జరగాలనే విప్లవ భావాలు ఉద్రిక్తమవుతున్నాయి. అవతలి గట్టు వర్గాలు లేని మరో ప్రపంచ తీరానికి ప్రతీక. అవతలిగట్టు దాటి చేరుకోవడంలో ఒక కొత్త ఉదయాన్ని ఆశించే. ఈ అవతలిగట్టు చేరుకోవడంలో ఎంత భయాలు - బాధలు. అపస్వరాలు - వాకిట. రంగుల జెండాలు ఎత్తులు వేస్తూ విప్లవాన్ని ఆపడానికి ప్రయత్నించే పెట్టుబడిదారులు. వీటన్నిటి అధిగమించి చేరవలసినది అవతలిగట్టు అని అభ్యుదయవాది ఆశయం.

"ఒక వైపున| అధికోత్పత్తి| మరో వైపు డొక్కల కరువు
కట్టిన ఆర్థిక సామ్రాజ్యాలూ| సాధనాల వ్యక్తిగత తత్వం| చాలవన్నది -
సాగవంది|
అందరికీ అవకాశాలూ| పరిపాలయే వస్తూత్పత్తి| పంపిణీలో సమాన భాగం
కోరుకోను మారుతుందట|" (28)

స్వార్థ పరులు, ఈర్ష్యాసూయలు మూలంగా యుద్ధాలు జరిగేవి

యుద్ధభూమిలోలా ఒకరు గెలవడం మరొకరు ఓటమి మాదిరిగా ఒకళ్ళే అధికులు, మరో వర్గానికి తీరని అవమానం ఇవన్నీ ఉండని వ్యవస్థ ఒకటుందని దానివల్ల సంఘానికి కొత్త స్వరూపం వస్తుందని ఆశాభావం. ఆ కొత్త స్వరూపమే సంఘానికి సమసమాజం.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | జయభేరి, | మహాప్రస్థానం | (శ్రీశ్రీ) | పుట 21 |
| 2 | " | " | " | " 21 |
| 3 | " | " | " | " 21 |
| 4 | " | " | " | " 22 |
| 5 | " | " | " | " 22 |
| 6 | " | " | " | " 22 |
| 7. | సమానత్వం | పులిపంజా | పురిపండా | పుట 103. |
| 8. | సమానత్వం | పులిపంజా | పురిపండా | పుట 103. |
| 9. | విప్లవాత్మ | విప్లవాత్మ | సాళ్లూరం బాటి | పుట 9. |
| 10, 11 | ఒకరాత్రి | మహాప్రస్థానం | (శ్రీశ్రీ) | పుట 54. |
| 12. | " | " | " | " 54. |
| 13. | " | " | " | " 54. |
| 14. | నిజంగానే? | | " | " 89. |
| 15. | ఆశాదూతలు | " | " | " 84. |
| 16 | " | " | " | " 84. |
| 17 | సమధర్మం | వజ్రాయుధం | సోమసుందర్ | పుట 8. |
| 18 | " | " | " | " 9. |
| 19 | లాలక్కారిక | " | " | " 20. |
| 20 | " | " | " | " 21. |
| 21 | జయిస్తుంది | నయాగరా | ఆంజనేయులు | పుట 45. |
| 22. | వేయి కంఠాలు | సర్పయాగం | రెంటాల | పుట 20 |

| | | | | |
|---|---|---|---|---|
| 23. | పిలుపు | సర్పయాగం | రెంటాల | పుట 12. |
| 24. | అవతలిగట్టు | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 57. |
| 25 | ఆ తరువాత | నయాగరా | ఆంజనేయులు. | పుట 55. |

# అంతర్జాతీయ దృక్పథం:-

స్పెయిన్‌లో సామ్యవాదానికి వ్యతిరేకంగా జనరల్ ఫ్రాంకో నాయకత్వంలో మిలటరీ కమాండర్లు తిరుగుబాటు చేశారు. నియంతృత్వ ప్రభుత్వం మీద ప్రజలు చేసిన తిరుగుబాటే స్పెయిన్ విప్లవం. రెండున్నర సంవత్సరాలు జరిగిన యుద్ధంలో ఎందరో కళాకారులు కవులు, మేధావులు అమరులయ్యారు. ఐతే సాయుధ విప్లవ పోరాటంలోనే పైశాచిక శక్తులని జయించి అభ్యుదయం సాధించాలనే అంతర్జాతీయ దృక్పథం ఉన్న అభ్యుదయకవి కాంక్ష.

తల విరబోసుకు | పైశాచిక శక్తులు
నగ్నంగా నర్తిస్తున్నారు | ఫాసిస్టులకు ప్రతీకలు

ఇరిసిన, తెగిపోయిన, మరణించిన
కా) క్షతగాత్రులు | విహంగికలు | యువయోధులు | ప్రాణాలకు తెగించి పోరాడే వీరులు అభ్యుదయ శక్తులకు ప్రతీకలు

జగమంతా బలివితర్ది
నరజాతి పరివర్తన
నవజీవన శుభసమయం | అభ్యుదయం (1)

బలివితర్ది వైదిక ప్రతీక ద్వారా జగమంతా ఒక మహత్తర కార్యాన్ని కొనసాగిస్తున్న సందర్భంలో ఎన్నో కష్టాలు, నష్టాలు తప్పవు. అయినా నవ జీవన శుభ సమయంకోసం, నరజాతి పరివర్తన దిశలో శ్రమ

రక్తపాతం, కష్టం తప్పవు. కాని అవన్నీ అభ్యుదయమార్గంలో జాతిని ముందుకు తీసుకు పోయేవే.

సామాన్యుడి జీవితంలో కష్టాలు, నష్టాలు సమాప్త మయ్యేవి సామ్రాజ్యవాద వ్యవస్థలోనివే. ఈ వ్యవస్థ ఏర్పడ్డ దేశాలు మిగిలిన దేశాలకి కూడా తమ చేయూత నిస్తాయి. భారతదేశంలో అజ్ఞానం, అంధకారం అలముకొని ఉన్నాయి. దేశంలో మేధావి వర్గాలు చూస్తున్నాయి. కాని చూపుల్లో కార్యాచరణాకి [illegible]సంస్కృతి లేదు. అశాంతి అలజడి విలువలలా రగుల్కొంటున్నాయి. భారతదేశాన్ని ఉక్కుబల విప్లవం దూరంనుంచే ఆకర్షిస్తోంది. కొన్ని వర్గాలు విప్లవాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ఆవర్గాలను అణచి పారవేస్తున్నారు.

కాని ఆవర్గానుయాయులు ఎలాగైనా సరే చైతన్యాన్ని సజీవంగా ఉంచాలనే దృష్టిలో ఉన్నారు. చీకట్లో బోనుల్లో సింహాలలా రక్తపాతానికైనా సిద్ధం అంటున్నారు. చైతన్యశక్తి సమాజంలో తన అండదండలు చూసుకొని ఆకాశతారను రాకాసి కేకలలో పిలిచింది.

"గదిలో ఎవరూ లేరు
గదినిండా నిశ్శబ్దం | సాయంత్రం ఆరున్నర
గదిలోపల చినుకులవలె చీకట్లు
ఖండ పరశుగళ్ళ కపాలగణముల
కను కొలుకులలో - ఒకటే వెత
చూపు లేని చూపులలో తేరిచూస్తున్నది గది"[2]

దీపం → బూర్జువా వ్యవస్థ ఉన్న దేశంలో సామాన్యుడు.

గది → బూర్జువా వ్యవస్థ ఉన్న దేశం.

గది, చీకటి, ఇండ పరచు గళ్ళ కపాల గణములు... ఒకటే వత్తి, సాయంత్రం వైయక్తిక ప్రకృతి, పురాణ ప్రతీకలతో భారతదేశం, ప్రజ సంధ్యా సమయంలా ఎటు దేశాన్ని మలచుకోవాలో తెలియని అజ్ఞాన స్థితిలో ఉన్నారు. సరైన ఒక దృక్పథం లేదు. అయితే విప్లవాన్ని లోలోపల రగులుతోంది.

"గదిలోపల ఏవో ఆవిరులు"

"దూరాన కొండ మీద ఊగిన చుక్క" చుక్క ప్రకృతి ప్రతీకగా [illegible] విప్లవంలో సర్వ సౌభాగ్యాలు సమకూడిన రష్యా, ఆవని భావాలను, మిణుకుమిణుకు చూపులు విసరడం ఉన్న సమాజానికి తెలుసుకోవాలని కల్లందని చెప్పడం.

"ఒక దురదృష్ట జీవి / ఉదయం అయ్యేవరకు
ఆ గదిలోనే ఆరిపోయాడు"

ఆ సమయంలో ఆ వాతావరణంలో శ్రామికులు, పీడితులు ఎదురు తిరిగినా పీడిత వర్గాలు తాత్కాలికంగా అణచి వేయబడతాయి. ఆ సామ్యవాదీ ప్రకాశితుడే ఆరిపోయాడు. ఉదయం ప్రకృతి ప్రతీకలతో ఉదయించే సూర్యుడి లాంటి శ్రామిక వర్గం మిగిలిన తాడితులు పీడితులను సమకూర్చుకొని రెచ్చిపోయి బద్ధ చైతన్యాన్ని మళ్ళీ వెలిగించేరు.

ఒకతైలదీపం ఆగదిలో| మూలనక్కి మూల్గుతున్నది

ప్రమిదలో చమురు తాగుతూ| పలుదిక్కులు చూస్తున్నది.

చీకటి బోనులో సింహములా నిలుచున్నది

కత్తిగంటు మీద నెత్తుటి బొట్టులాగున్నది.

చైతన్య మూర్తి అయిన దీపం నాలుగుదిక్కులా చూస్తూ సమాజంలో తన అండదండలు తెలుసుకొంది. సింహం, కత్తిగంటు మీద నెత్తుటి బొట్టు జంతు వైయక్తిక ప్రతీకలలో చైతన్యవంతుల శూరత్వం "చీకటి" "బోను" ఛేదించుకొని శూరత్వంతో ముందుకు రావాలనే ఆలోచనలు ద్యోతకమవుతున్నాయి. కత్తి నెత్తురు విప్లవానికి సంసిద్ధమనే భావం వ్యక్తం.

"అకస్మాత్తుగా ఆదీపం| ఆకాశతారను చూసింది'

ఆకాశతార వ్యక్తిగత ప్రతీకలో సామ్యవాద వ్యవస్థ ఏర్పడ్డ రష్యా సూచితం. రష్యా సామ్యవాదం (సామాన్యుడిని| దీపాన్ని) ఆకర్షించింది. దీపం ఆకాశతారను చేరింది. విప్లవ చైతన్యంతోనే బూర్జువా దేశాలలో సామ్యవాద వ్యవస్థ సమ సమాజావిష్కరణ సాధ్యమని వ్యక్తం. ఆకాశదీపం సాంప్రదాయప్రతీకలో సామాన్యుడు సామ్యవాద వ్యవస్థ చేరుకొన్నపుడు ఆశయం నెరవేరినట్లు వ్యంజితం.

రష్యా ఒక నియంతృత్వ దేశమవకుండా స్వతంత్ర సమానత సాధించమని 1941 సంవత్సరపు అంతర్జాతీయ పరిస్థితులను బట్టి అభ్యుదయకవి స్పష్టం చేసినాడు.

"గర్జించు రష్యా! గాండ్రించు రష్యా
పర్జన్య శంఖం పలికించు రష్యా" (3)

జూన్ 22న (1941) జర్మనులు సోవియట్ యూనియన్ మీద దాడి జరిపిన వార్త సోవియట్ యూనియన్ సేనలు యుద్ధంలోకి దిగిన వార్త తెలిసిన అభ్యుదయకవి సామ్యవాద శత్రువులైన నాజీలను ఎదుర్కోమని రష్యాకు ఉద్బోధిస్తున్నారు.

గర్జించడం, గాండ్రించడం, పర్జన్యశంఖం

క్రియాత్మక, పురాణ ప్రతీకలలో సింహాల్లా, పులుల్లా సంద్రెలదిరేట్లు భారతయుద్ధానికి శంఖం పూరించిన శ్రీకృష్ణుడై యుద్ధానికి పిలుపు ఇవ్వమని వ్యక్తం.

పాపపంకం నుంచి పద్మాలు పుట్టించి

పద్మం ప్రకృతి ప్రతీకలో శ్రేష్ఠ చిహ్నంగా భావిస్తుంటే అందులోంచి వచ్చిన వీరులూ, కవులూ, రాజకీయనాయకులు పుష్కిన్, గొగొల్, చెకోవ్, టాల్‌స్టాయ్, డాస్టోయెవస్కీ, గోర్కీ, కూప్రిన్ మొదలైన వాళ్ళు. వీరంతా సాహిత్యం ద్వారా పురోగమనాన్ని ఆశించి రష్యన్ సాహిత్యాన్ని మలుపుతిప్పిన వాళ్ళు. కార్మికులకు సకలసౌకర్యాలు సమానత్వం సామ్యవాదంలోనే సాధ్యమవుతుందని రష్యా విశ్వాసం. స్వర్గం పురాణ ప్రతీకలో సామ్యవాద వ్యవస్థలో శ్రామికులకి కల్గే సౌఖ్యం, సుఖం వ్యంజితం.

మార్క్స్ ఎంగెల్స్ కమ్యూనిజం, కమ్యూనిస్టు మేనిఫెస్టో

వీరు కలలుగన్న వర్గరహిత సమాజం, రష్యాను ఎక్కువ ప్రభావితం చేశాయి. అంతర్జాతీయ కార్మిక వర్గానికి ఇచ్చిన ఉపదేశాలు ఆచరణలో పెట్టిన మొదటి దేశం రష్యా. రష్యాలో లెనిన్, స్టాలిన్, మార్క్సిజానికి అకుంఠిత దీక్షలో పరిణామ వికాసాలు కలుగజేశారు. త్రివిక్రమపురాణ ప్రతీకలతో రష్యా మార్గదర్శకమన్నేలా తీర్చిదిద్దిన దీక్షా ఫలితం వ్యక్తం. (అక్టోబర్ విప్లవం 1917)

రెండవ ప్రపంచయుద్ధంలో జర్మనీకి తగినట్లు సమాధానం చెప్పిన తీరు "పరపీడనపరుల ప్రాణాల భైరవి" భైరవి పురాణ ప్రతీకలతో దుర్మార్గులను కాలరాయడం వ్యక్తం.

రాజకీయంగా సామ్రాజ్యవాదులు, ఫాసిస్టులు, వలసవాదులు, పెట్టుబడిదారులు, పీడనలో విజృంభిస్తున్నకాలం. ఈ పీడన నుంచి మానవులని రష్యా తప్పించగలదని సామ్యవాదం మిగిలిన దేశాలలోనూ రాగలదని అభ్యుదయ [illegible]ల ఆకాంక్ష.

నీ గొడుగు నీడ సాధించు రష్యా" అనడంలో సామ్యవాదం వచ్చిన రష్యా మిగిలిన దేశాలకి రక్షణ ఇస్తుందనే భావం వ్యక్తం. విప్లవ చైతన్యం ప్రపంచమంతటా వ్యాపిస్తోంది. ముందు వ్యవస్థలో జీవచ్ఛవాలుగా మారిన కార్మికులు ఈనాడు చైతన్యవంతులై పగ, కసి తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రపంచమంతా విప్లవోన్ముఖంగా ఉందనే భావం.

సుప్త కంకాళాలు మేల్కొంటున్నాయి | వైయక్తిక ప్రతీకలుగా
ప్రపంచం పడగెత్తి బుసలు కొట్టుంది | జాగృతి వ్యక్తం

స్తబ్ధత, నిర్లిప్తత, అజ్ఞానం, బానిసత్వాలలో మగ్గుతున్న జాతులు చైతన్యంతో మేల్కొంటున్నాయి. 20వ శతాబ్దంలో స్వేచ్ఛకోసం పోరాటం అధికంగా కనిపిస్తోంది. "కెరటాలుగా పొంగి తరంగబద్ధం" ప్రకృతి ప్రతీకలతో ఉల్లాసంతో ఉద్రేకంతో ఉత్సాహంతో శ్రామికులు, కార్మికులు, పీడితులు చైతన్యవంతులవుతారనే భావం వ్యక్తం.

ప్రపంచంలో మిగతా దేశాలన్నీ అల్లకల్లోలమై ఉన్నప్పుడు పీడితుల, బాధితుల, సామాన్యుల, శ్రామికుల పాలిట ఆశాజ్యోతిగా ధ్రువతారగా నిలిచింది రష్యా. ప్రపంచంలో సర్వవిధాల సమస్యలకి విప్లవాత్మకమైన మార్పులు రావాలని అనుకొనే వారందరికీ రష్యా ప్రాతినిధ్యం వహించి ఆదర్శమూర్తిగా నిలిచిపోయింది.

నిరాశానిస్పృహలతో దిక్కుతోచకుండా ఉన్న ప్రజలలో ఉత్తేజాన్ని కల్గించాయి లెనిన్ సిద్ధాంతాలు. విశ్వశ్రామికులందరికీ మార్గదర్శకుడు లెనిన్. ఇతని ప్రవచనాలు నవజగత్తు నిర్మించుకోవడానికి దోహదం చేసాయి. ఇతడు చెప్పిన మాటలు సూక్తులై వర్గరహిత స్వర్గానికి మార్గాన్ని చూపించాయి. గతం పీడకలగా తలపింప జేసి శాంతికి విప్లవశంఖం వినిపింప జేసేడు. లెనిన్ విధానం

ఎందరికో మార్గ దర్శక మవుతూ, పీడకులకు గుండెల్లో కత్తులై నరహంతకులకు రాజాధిరాజుల బ్రతుకులు స్మశానానికి తరలించ బడ్డాయి. రష్యాలో లెనిన్ నిర్మించిన సమసమాజం భూమిమీద స్వర్గం, నరజాతికి విముక్తి కల్గించింది. అందుకే అతడు ధ్రువతార గా నిలచిపోతాడు.

ధ్రువతార ప్రకృతి ప్రతీక ద్వారా లెనిన్ విశ్వశ్రామికు లందరికో మార్గదర్శకుడవుతాడు. ④

మలయాదేశం వలసవాద విధానానికి వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటానికి అభ్యుదయకవి అభినందిస్తున్నారు. సామ్రాజ్య వాదశక్తులు మలయాదేశాన్ని దోచుకుంటుంటే అక్కడి ప్రజానీకం చేపట్టిన పోరాటమే మలయా ప్రభంజనం. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ ఓడిపోవడంతో అమెరికా సహాయంతో బ్రిటన్, ఫ్రాన్స్ హాలండ్ మొదలైన దేశాలు తమ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి బర్మా, మలయా వంటి వలసదేశాలు కనిపించాయి. అప్పటికే రగులుకుంటున్న విముక్తి ఉద్యమాలు ఈ వైఖరిని తీవ్రంగా ప్రతిఘటించాయి. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మలయాలో మెక్‌డోనాల్డుని సర్వసైన్యాధిపతిగా సర్వాధికారాలు ఇస్తూ నియమించడం జరిగింది. అందుకే 'ఈ నియంతృత్వ ప్రవర్తనని చరిత్ర పేరులేకుండా డస్ట్‌బిన్‌లో పడేస్తుంది" అనడం.

"గడిచిన దినాల గడియారంలో। తెగిపోయిన మెయిన్‌స్ప్రింగ్" (5)
కాలాన్ని ముందుకు పోనివ్వకుండా చేసేరు.

గతకాలం – జీవిత కైవారంలో
తాండవమాడేను – వికృత భూతం

తాండవం, భూతం, పురాణ సంప్రదాయ ప్రతీకలలో అధికార శక్తులన్నీ ప్రపంచయుద్ధంలో విలయాన్ని సృష్టించేయి అని వ్యక్తం

"కోలాటం పాటలలో – కోలాహలం గీతులలో
నర్తించే వికారమేఘం" (5)

వికారమేఘం ప్రకృతి ప్రతీకలో తుపాను బీభత్సం వ్యక్తం ఫాసిస్టులు, సామ్రాజ్యవాదులు తుఫాను బీభత్సంలాగే ఉత్పాతాన్ని చేసుకొంటున్నారు. వీరి ఆయుధాల ఆటకి అమెరికా మద్దతు ఇస్తోంది. కాని సామాన్యులు (వలస దేశాలు, స్వతంత్రత కోసం పోరాడే దేశాలు) అల్లకల్లోలమవుతున్నారు. "తన ఒడిలో లాలించే సంద్రం" సంద్రం ప్రకృతి ప్రతీకలో గమ్యం తెలీకుండా అనంత అగాధంలో పడిపోవడం సూచ్యం. (రెండో ప్రపంచయుద్ధకాలంలో) కొన్ని వలస దేశాలు స్వాతంత్ర్య పోరాట దేశాలు, మిగిలిన దేశాలకి పురోగమన మార్గం సూచిస్తూ వారధులు కట్టేరు ఈ వారధి దాటి వచ్చినకొ అల్లకల్లోలంగా ఉన్న దేశాలకి పోరాటం సాగిస్తున్న దేశాలు నవ్వుల చివరకొనలలో" సందేశాన్ని అందిస్తున్నాయి.

"భూతాన్ని భవిష్యత్తు - రేపటిని రేపులకై
నట్టి, కుసుమించే ఆశేషము ప్రసవించేందుకు
భూమాత చేదు మందు తింటూంది" (4)

భవిష్యత్ మేది కాని దానివల్ల మంచి లేదు. అందుకే చేదుమందు తినవలసివచ్చినా ఈ వ్యవస్థలో మరో ఉత్పాదయం ఉండకూడదు. ఈ వ్యవస్థ సమాప్తమవ్వాలి. నట్టి కుసుమించే వ్యవస్థ రావాలి. రెండు వర్గాల సంఘర్షణ కొత్త సృష్టి అనే గతితార్కిక భౌతికవాద నియమం ఇక్కడ అన్వయిస్తుంది. "చేదుమందు" వస్తుప్రతీకలో ఇక్కడ సమూహ విప్లవం సూచ్యం. విప్లవం ద్వారా కుసుమించే ఉత్పాదనం లభిస్తుంది. విప్లవం వచ్చినపుడు వచ్చే రేకువలూ చైతన్యవంతుడైన విప్లవవీరుడు కాలాన్ని ప్రగతిపథం వైపు. మళ్లిస్తాడు.

"భూతకాల పరిపాలకులు అతిరథులూ మహారథులు
భూతలోక భేతాళులు, ఊర్ధ్వ జగత్ప్రబంధులు
అగాధమైన నిరాశలో కూరుకుపోయిన మనోరథులు
విశ్వబ్రహ్మ మెరిగిన కీర్తులుగా, వికీర్తులుగా, పాతల
పాతాళం చెండలలో దిగబడి పోతున్నారే
అహింసా మహారాజులపై ఇహలోకం పరిత్యజిస్తున్నారేం" (5)

అతిరథులు మహారథులు పురాణప్రతీకలలో జపాను ఫాసిస్టులు బ్రిటిషు సామ్రాజ్యవాదులు వ్యక్తం. భేతాళులు, సాంప్రదాయక

ప్రతీకలుగా మాయలు చేసే ప్రవృత్తి, తామనుకొన్నది తప్పు కాని వాన్ని చూడలేని సృష్టి వాళ్ళు, వీళ్ళే ప్రపంచ యుద్ధాలు తెచ్చి వినాశనానికి కారణమవుతున్నారు. వీరు వారి అధికారం చెయిజారి పోతుంటే, నిరాశలో కూరుకుపోతున్న మనోరథులవుతారు. కర్ణులు వికర్ణులు, పాతాళం పురాణ ప్రతీకలలో ఓడిపోయిన యుద్ధవీరులు వినాశనం స్పష్టం. అహిరావణ మహిరావణ పురాణ ప్రతీకలలో లోకంలో చాలుతీకుండా పోతేరని స్పష్టం (అమెరికా ఆయుధాల సరఫరా చేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు సమర్థించడం)

"ఓ కులమా మన అరివర్ణం
పునశ్శక్తి సమీపార్జన కోసం
మకరధ్వజాన్ని పోషిస్తుంది
అలుసులు నిట్టూర్పులు విడుస్తుంది" (5)

ప్రజాశక్తి ఏకమైనప్పుడు పీడకులకి ప్రతాపాలు చూపించే దేశాలు వెనకకు మరలాల్సిందే. మకరధ్వజం వస్తుప్రతీకగా శక్తి కోల్పోయిన అధికార దేశాలు పునఃశక్తి కోసం పడేపాట్లు స్పష్టం. ప్రజాశక్తి సంఘటితమైతే అణుబాంబులే నిట్టూర్పులుగా వ్యర్థమవుతాయని అభ్యుదయ కవి భావం.

"గంతలు కట్టిన కన్నులలో శ్మశాన లోకాల
మన బతుకులు పయనించుట మానేను ఏనాటికి" (5)

శ్మశానం వస్తుగత ప్రతీకగా ప్రజలను అంధకారంలో ముంచి

జీవితంలో సారం లేకుండా చేశారని వ్యక్తం.

"ఎండిన పొలాల నెరియ నలిగిన పాదకల్లు వలె
మన గుండె చోటుల నలిగెను ఈ ఉన్మత్త గమ్యం"

ఉన్మత్త గమ్యం వైయక్తిక ప్రతీకలా విప్లవ మార్గమే సముచిత మార్గమై సమస్యలను పరిష్కరించిందని వ్యక్తం (5)
భూకామందులు భూమిస్వాధీనం చేసుకొని బీడుభూమిగా మార్చారు. పచ్చని పంటలకోసం దుఃఖిస్తున్న భూమి పీడిత జనుల పోరాటానికి ఉద్యమాన్ని ఉత్తేజాన్ని కల్గించింది. ఆ ఉద్యమకతే

"ఆగత కాలపు కాంతులు
చీల్చిన గతకాలపు చరిత్ర తిమిరమే
మలయా విప్లవాన్ని తెచ్చింది." (5)

మలయా, బర్మా వంటి ఆగ్నేయాసియా దేశాలలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన గెరిల్లా పోరాటాలు జరిగాయి. ఆనాటి బానిసత్వంలో మగ్గుతున్న దేశాలకి "ఆగ్నేయ చిత్రం" గా జ్ఞానాన్ని కల్గించింది మలయా విప్లవం.

సామ్రాజ్యవాదుల అధికార దాహం ప్రపంచ యుద్ధాలు తెచ్చింది. శాస్త్రవిజ్ఞానం, మానవుడికి ఉపయోగాలనిచ్చినట్టే, మారణాయుధాలనీ ఇచ్చింది. దాంట్లో అణ్వస్త్రాలు ఆడుతున్న అటులకు ప్రత్యక్ష సాక్ష్యం "హిరోషిమా" హిరోషిమా నగరాన్ని శ్మశాన వాటికగా తయారు చేయడమే గాక అణువిషపూరిత వాయువు

వల్ల నేటికీ ఎందరో ప్రజలు అంగవైకల్యాలు, మనో వైకల్యం పొంది రెండవ ప్రపంచ యుద్ధ విలయ తాండవాన్ని ప్రపంచానికి ఎత్తి చూపుతున్నారు.

"నీరంగుల కంకణాలు
చిట్లించిన నికృష్టుడు
నీ మెడలో పగడపు హార
మపహరించిన మారీచుడు" (6)

మారీచుడు పురాణ ప్రతీకలో (రావణుడు) బ్రిటిష్ అమెరికా అణ్వస్త్రాల ప్రయోగం వినాశం వ్యక్తం.

"నిష్ఠురాన వేదికపై | ఊలుకని వానలు కురియునులే" (6)

ఉలుకని వాన ప్రకృతి ప్రతీకలో సఫలత సిద్ధింస్తుందనే ఆశాభావం వ్యక్తం.

కొరియా యుద్ధ సమస్త ప్రపంచమంతటా ఒక ఆందోళన సృష్టించింది. మలయా ప్రజాపోరాటం, వలస రాజ్యాలలో ప్రజలు జరిపే వ్యతిరేక పోరాటాలకి, స్పందించిన అభ్యుదయ కవులు మలయా ప్రజలని కీర్తించారు. స్వార్థపూరిత యుద్ధ కాండకి

"కొరియా వీరులరా
ఇనుపపాదపు ఆసువురా | మలయా వీరులరా | మనుషులంత
ఒకటేరా" (7)

అంటూ దానికి కారణమైన నేతలని గర్హించారు.

చైనాలో విజయాన్ని గమనించి అభ్యుదయకవులు అటువంటి విజయం భారత దేశానికి రావాలని ఆశించేరు. చైనాలో పీడకశక్తుల భూములు దురాక్రమణ జరిగింది. కానీ సంఘటిత శక్తులూ ఆ భూములు మళ్ళీ వెనక్కి తెచ్చుకొనగల్గేరు.

"కనలిన తీయని తలపులు మళ్ళీ కొత్త చిగుళ్ళు తొడిగేయి!" (8)

కొత్త చిగుళ్ళు ప్రకృతి ప్రతీకలుగా సూర్యం తెలియక కాల్చుకొంటున్న భారత దేశ అభ్యుదయవాదులకు కొత్త ఆశవచ్చిందని వ్యక్తం.

"స్పెయిన్ కార్చులూ స్పెయిన్" (9)

స్పెయిన్ అంతర్యుద్ధంలో సమాజ వాతావరణం వ్యక్తం.

ఫాసిస్టు అత్యాచారాలను -

"ఇది జంకులసంగ్రామం/ వలసరాజ్యవిధానాలు/ ప్రజలింక
సహించబోదు/ ఫాసిస్ట అత్యాచారాలు/" (10) అంటూ ఖండించేరు.

అచ్చంపేట తెలంగాణాలో ఒక కుగ్రామమైన కావచ్చు. ఆగ్రామప్రజ ఇచ్చిన చైతన్యస్ఫూర్తి అత్యంత విలువైంది.

"ఆగ్రామపు సంగ్రామము/ విజయలూగా ఏకాకి కాదు
కాలమూ వలపూలూ/ కాలకరాని నియమత్వాలున
బుర్ర ఇండోనేషియా/ పిల్లలు నీ చెల్లెళ్ళు" (11)

అంటూ ఇతిహాసపు పుటలలో స్పందించాలి. జ్వలించాలి మళ్ళ దర్శక మన్నాలని ఆగ్రామప్రజలని ప్రబోధిస్తూ అచ్చంపేట పోరాటాన్ని అంతర్జాతీయస్థాయి న పరిధిలో గుర్తించేరు.

స్వాతంత్ర్యానికి , స్వేచ్ఛకి అడ్డంవచ్చే శక్తుల గురించి చెబుతూ

"పాడు వలసపక్షులకు | వీడుకోలు ఇవ్వాలిక
తెచ్చాడో ఆంగ్లేయుల | ధర్మపతాకం మొదటంటి
ఊడుదాంగ స్వస్తికాంగ | కొండ సామ్రాజ్యవాది
నరరక్తం రుచిమరిగిన | సాలుక చూపే బెబ్బులి
ఆసియా యూరోపా | ఆఫ్రికాల నెత్తురుకై
దప్పిక గొన్న మృగమివ్వారు." (12)

వారల తారల చారల పతాకమ్ము రెండవది.

ఈ పతాకం అమెరికన్నది. వారి ఆయుధాల ఆసరాలతోనే [illegible] వలసవిధానాన్ని కొనసాగిస్తున్నారు. స్వస్తికాంగ, బెబ్బులి అంతు ప్రతీకలతో సామ్రాజ్యవాదుల రక్తదాహం వ్యంజితం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | అభ్యుదయం, | మహాప్రస్థానం, | (శ్రీశ్రీ), | పుట | 23. |
| 2. | ఆకాశదీపం, | " | " | " | 25. |
| 3. | గర్జించు రష్యా, | " | " | " | 90. |
| 4. | ధ్రువతార, | వజ్రాయుధం, | సోమసుందర్, | " | 11. |
| 5. | మలమంప్రభంజనం, | " | " | " | 68-77. |
| 6. | హిరోషిమా, | సర్పయాగం, | రెంటాల, | " | 77. |
| 7. | పావురాలు, | " | " | " | 81. |
| 8. | చైనా, | ఉదయిని, | గంగినేని, | " | 73. |
| 9. | త్వమేవాహమ్, | | ఆరుద్ర, | " | 17. |
| 10. | సాగరసంగమం, | త్వమేవాహమ్, | ఆరుద్ర, | " | 25. |
| 11. | " | " | " | " | 57. |
| 12. | " | " | " | " | 62 |

## :పరిపాలనా వ్యవస్థలపై వ్యతిరేకత:

(i) బ్రిటిష్ :— 'ప్రళయంఝా' రచనాకాలం నాటి సమాజస్వరూపం సామాన్యుడికి ఎంతబీభత్సంగా ఉందో "ప్రళయంఝా" కవితల్లో వాస్తవికంగా చిత్రీకరించబడింది. దేశద్రోహులు పరప్రభుత్వానికి ఉత్సుకులై స్వదేశీయులచే పీడించబడానికి సంసిద్ధులౌతున్నపుడు రగిలిన బానిసగుండెల్లోంచి, ఎగజిమ్మిన కారుచిచ్చు ప్రళయంఝా. మేకలు పులులై ఆరగబడ్డ చారిత్రక ఘట్టానికి సజీవ వ్యాఖ్యానం ప్రళయంఝా.

"బురుజు మీద | బొల్లిగద్ద | బురుజుక్రింద | కృకలాసం
ఉల్లిపాయ తలపాగా | ఊరేగింది ప్రళయంఝా
చీకటి చిందిన రక్తం | క్రైస్తాంగుల విష్టంభం" (1)

బురుజుక్రింద బొల్లిగద్ద — బ్రిటిష్ వాడు
బురుజుక్రింద కృకలాసం — సంస్థానాధిపతులు, జమీందార్లు
ఉల్లిపాయ తలపాగా — యాంత్రికంగా బ్రిటిష్ ని సేవిస్తున్నఉద్యోగులు

జంతువస్తు ప్రతీకలతో రాజకీయవ్యవస్థ దానిమీద కూర్చున్న బ్రిటిష్ వాడనే బొల్లిగద్ద భారతీయులని పీక్కుతింటూంది. బురుజు క్రిందనే ఉన్నాయి, రంగులు మార్చే ఊసరవెల్లులు. బ్రిటిష్ పరిపాలనకు అసుగు చెందినా యాంత్రికంగా సేవిస్తున్నారు. ఉల్లిపాయల తల పాగాలు ధరించిన ఉద్యోగులు. విప్లవానికి సమయం ఆసన్నమైంది. చీకటిలా బానిస గుండెలు మ్రగ్గిపోతున్నాయి. సైమన్ కమీషన్ వస్తున్న రోజులు. ఒక సమరం వెలిగిన వేకాకటి ఆరంభం కాబోతుంది. క్రైస్తాంగులు, దేశద్రోహులు శత్రువులుగా చేతులు

కలుపుతూ మంతనాలు, సరసాలు ఆడుతున్నారు. ఇదే విష్కంభం అనే సాంప్రదాయప్రతీకలతో సూచ్యం. జమీందారులు కలిసి పార్టీగా ఏర్పడ్డారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మంత్రులై భోగసంపదని అనుభవిస్తున్నారు.

"పాడుపడిన పాడుకోట | వేశ్యాంగన పరిహాసం
ఠణా ఠణా ఠణా | ఝుణా ఝుణా | కనక దుర్గ కాలి అందె
కపాలపాత్ర నిండా | అపారమౌ పానీయం
పగిలి పగిలి | రగిలి రగిలి | ఇది విప్లవ సంకేతం" (2)

పాడుకోట కనకదుర్గ కాలి అందె వస్తు, పురాణ ప్రతీకలుగా రాచరికపు వ్యవస్థ శిథిలమైంది. అందుకే సజీవసంగీతానికి బదులు కనకదుర్గ కాలి అందె విలయాన్ని ప్రళయాన్ని సూచిస్తుంది. కపాలపాత్రలో పానీయం మానవ రుధిరం, నిరంకుశులు జరిపిన హత్యలకు పరోక్షంగా విప్లవానికి పీడితులు సన్నద్ధులౌతున్నారు. పీడితులు పులిపంజాలు.

దేశస్థితి అస్తవ్యస్తమైన సమయంలో రావలసింది ప్రళయం, విలయం, విప్లవోత్సవం. యుగోదయానికి వెలుగిచ్చేదీ, మార్గదర్శకమయ్యేది సాయుధ విప్లవమే అంటూ అభ్యుదయకవి.

"దివిటీ పట్టుకు వస్తా | ప్రళయానికి విలయానికి భేరీ వేయిస్తా
విడువబడ్డ గుడిసెమీద | పిడేలు వాయించలేను
ఎలుగ్గొడ్ల బజారులో | ఎలుకలు చీటాడలేను
శవాలు తీర్చిన సభలో | శంఖం పూరించలేను
గడ్డి తిన్న గాడిదలు | గాండ్రుమంటే అనని

పూరమేసిన కుక్కలు | పసికో పసికో రాత్రి" ③

| | |
|---|---|
| పిడుగు | ప్రకృతి |
| గుడిసె | వస్తు |
| ఫిడేలు వాయించడం. | క్రియాత్మక  ప్రతీకలుగా |

భారత దేశం పరపాలనలో ఉంది. భారతీయుల సంపద తరలించుకుపోయే బ్రిటిష్ వాళ్ళ రాజ్యంలో సామాన్యుడికి గుడిసె మాత్రమే ఆధారమైంది. అది లేనిది పేదరికాన్ని చాటి చెబుతోంది. నిబద్ధత ఉన్న భావోదయ కవయిత సామాన్యుడి బతుకు గుడిసె మీద పిడుగు పడ్డట్టుగా ఎందుకు కష్టనష్టమైందో ఆలోచిస్తాడే తప్ప, పిడుగు పడ్డ గుడిసెమీదే ఫిడేలు వాయిస్తూ కూర్చోడు. (నియంత నీరో) రోము నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయిస్తూ కూర్చొంటాడు.

ఎలుగ్గొడ్లు
ఎలుకలు
గడ్డితిన్న గాడిదలు
పూరమేసిన కుక్కలు
} జంతుప్రతీకలు

దివిటీ ⟶ వస్తుప్రతీకలుగా

"యువతరానికి | యుగోదయానికి | దివిటీ చూపిస్తా
ప్రళయానికి | విలయానికి | రణదుందుభి మోగిస్తా|" ③

సమాజం పడిబుజాల్లో ఎలుగ్గొడ్డున్నాయి. ఎలుగ్గొడ్లే బ్రిటిష్ వర్తకులు.

వర్తకులుండే చోట ఎలుకలు చేరడమూ సహజమే. ఈ ఎలుకలే స్వార్థపరులైన ప్రదేశీయులు. ఎలుకలని పట్టుకొందామని సామాన్యుడు బజారుకెళ్ళబోతే ఎలుగ్గొడ్డు భల్లూకపు పట్టు తప్పించుకోవడం కష్టం. ఇటువంటి వాతావరణంలో కూడా బ్రిటిష్ వారి పరిపాలనను మెచ్చుకొంటూ సభలు, సమావేశాలు జరుపుతూనే ఉన్నాయి. అవి శవచ్ఛాయాలు తీర్చిన సభలు. బాధ్యతాయుతుడైన భారతీయుడు నటించలేక పోతున్నాడు. లంచాలు మేసిన ప్రదేశీయులకి, ఊరిమీద పడితే సులగా జనానికి ఈ వాతావరణాన్ని స్పష్టంగా ఊహించవచ్చు. ఈ వాతావరణంలోంచి బయటపడాలంటే ప్రళయం విలయం రావాలి.

"లోకం| కాలం | రాబందు దంపతులయి| శవాన్ని |
బ్రతికి ఉన్న సాహిత్యాన్ని | చీల్చి పంచుకుంటుంటే | పంచుకు భక్షిస్తుంటే (4)

రాబందు — జంతు
శవం — వస్తు
} ప్రతీకలలో

శవప్రాయమైన జాతిని లోకం, కాలం పీక్కు తింటున్నాయని భావం స్పష్టం.

"ఆ వెలుగే చూడలేక దివాంధాలు ఛస్తున్నవి" (4)

శవప్రాయంగా ఉన్న జాతికి చైతన్యం వస్తుంది. వృద్ధ జగతి దుఃఖాన్ని చూడలేక జాతి కాలాన్ని, లోకాన్ని ఛేదించుకొని తేజోవంతమైంది. ఆ తేజస్సు చూడలేని దివాంధాలే (జంతు ప్రతీక) ప్రచారకాలు, ధనాధికులు ప్రభావులు, నరహంతకులు, నాయకులు దగాకోర్లు, కుక్కల్లా/నక్కల్లా/ దెయ్యాల

చేస్తున్నారు. కుక్కనక్క, జంతుప్రతీకలలో మోదివాళ్ళ హేయత్వాన్ని నీచత్వాన్ని సూచిస్తున్నారు.

సూర్యోదయం పాముకాటులా ఉంది. భూమి అంతా అప్పుడికి పోతూ సమాజం విలయతాండవ స్థితికి చేరింది. ఫలసాయం లేదు. తల్లిదండ్రులు యువతరానికి కనీసం తిండికూడా ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. మృత్యువు మంత్రమే సమాధానం అన్నట్టు శకునాలు కనిపిస్తున్నాయి. "ఊరవతల" లేదంటూ శ్మశానం ధ్వనిస్తోంది. దేశం శ్మశానంగా మారడానికి కారణం కవి ప్రశ్నించని బ్రిటిష్ సామ్రాజ్యం ఈ భావాన్నే "పశ్చిమ ఇనోదయంగా" భావించాడు కవి.

"బూరుగ వృక్షం మీద కళ్ళ ఖాదు పెట్టుకొన్న.... " (4)

గరుడ పురాణం మనిషి మరణించినపుడు చదవడం హిందూ సాంప్రదాయం. గ్రామీణ జీవితంలో పాడిపంట, గ్రామీణ పరిశ్రమలలో స్వయం సంపూర్ణత కల్గి ఉండాలి. రాను రాను మిల్లులు వచ్చి పెద్ద భూస్వాములకు ధనదాహం పెరిగి సన్నకారు రైతులు దెబ్బతిన్నారు. మిల్లులకు ఎగబడ్డ సన్నకారు రైతులు వ్యవసాయకూలీలుగా కార్మిక కూలీలుగా మారారు. అయితే ఈ మిల్లులు, యజమానుల లాభాలు, భారతీయుల అభివృద్ధికి కాదు. గ్రామీణాధిపతులు పాతరాతుల్లా తిని కూర్చుంటున్నారు. "జీవనిమ్మని లేనిసార్లు జలమంతా మిల్లుకెత్త." సెలయేరు జీవని మిల్లు పాడుకొంది. సలకరాళ్ళు పాడలేక మూగవయ్యాయి. ఊరిలో మురికి బట్టలు ఉతికి సెలయేరు పాతబడి పోయింది.

"పక్షులు నెమరేసుకొంటూ
గండశిల నీడలోన
కనుమోడ్చెను గార్ధభస్వామి" (4)

గార్ధభ స్వామి అంతఃప్రతీక Intellectual Middle class కి ప్రతీక. గాడిద చాకిరీ చేస్తూ గతకాలపు వైభవాన్ని తలచుకొంటూ, భరిస్తున్నాడే కాని కారణాలను అన్వేషించుకోవడం లేదు.

"బ్రహ్మజెముడు కంచె మధ్య
పూర్ణిమ సంధ్యలోన
ఘటిల్లెనా ఉదయాద్రికి
రుధిరజ్యోతై వెలిగే జాబిల్లి" (5)

సాయం సంధ్యలో పున్నమి కావడం వల్ల ఉదయాద్రిని చంద్రోదయమైంది. ఉదయచంద్రుడు ఎర్రగా ఉంటాడు. బ్రహ్మజెముడు కంచె మధ్యనుంచి చంద్రోదయం సాక్షాత్కరిస్తోంది. అక్షరాలా రుధిర జ్యోతిలా కనిపిస్తున్నాడు. ఇక్కడ ఆశాజ్యోతి రుధిర జ్యోతి. "బ్రహ్మజెముడు కంచె" ప్రకృతి ప్రతీకగా స్తబ్ధ స్థితి వ్యవస్థకు వచ్చిందని సూచ్యం. "రుధిరజ్యోతై వెలిగే జాబిల్లి" అనటం ద్వారా తూర్పు దిక్కు దీపాల్ని రగిలితే విప్లవజ్యోతిని సూచిస్తున్నారు. ఒక వంక ముష్కరులు ప్రజలను నరికి పోగులు పెడుతూ జీవచ్ఛవాలుగా మారుస్తుంటే అహింస అహింస అంటూ అహింసావాదులు తమ ప్రజలని తామే బలిపెడుతున్నారనే వ్యంగ్యార్థం ఉంది. సమాజం విముక్తి కోసం చూస్తోంది. భూమి ఉత్సవం కోసం ఆతృత పడుతోంది. కవులు, జ్ఞానులు

కాబోయేది ముందే ఊహించాల్సిన మేధావులు. వీరు చైతన్యవంతులవ్వాలి కలాలకు పదును పెట్టాలి. అంటూ గాలి, కొబ్బరిమొక్కాఖ్యంది (వృక్షధర్మరాలి) ఆనాటి రాజకీయాలలో కాంగ్రెస్ వారు అవలంబించిన పద్ధతిని వ్యతిరేకంగా విప్లవ చైతన్యంలో ముందుకు రావాలనే ఆశీదన అభ్యుదయకవులలో తలెత్తిస్తుందనడానికి "ఊరవతల" ఒక మచ్చుతునక.

శ్రామిక జాతికి తరతరాలుగా బరువు ఎత్తిన కారణంగా కరువు, కష్టాలు, నష్టాలు, ఖైదులు, కాల్పులు ఇవే మిగిలేయి. అధికారుల ధనదాహానికి బలిపశువైన శ్రామికజాతి దెబ్బతిన్న పులులు కోదు. రైతు కూలీలు ధనికులపాదాల క్రింద చీమలవలె బ్రతికారు. దీనావస్థకు గురయ్యారు.

"విప్లవరుద్ర కాలంలో విప్లవాగ్ని నింపింది!" (6) విప్లవరుద్ర కాలం విప్లవాగ్ని ప్రళయం విలయం సూచన. ప్రళయకాల జలధి, పొంగుతున్న భూగర్భం, బద్దలౌతున్న స్నిగ్ధాటవి, పెనుమేఘం హరగళ గతహాలాహలం ప్రకృతి ఉగ్రా ప్రతీకలుగా ప్రళయం, విలయం సూచన. ఇన్నాళ్ళు ప్రజలు తమ దుఃఖాన్ని కష్టాన్ని, నష్టాన్ని శివుడు హాలాహలం గొంతులో దాచినట్లు అణచివుంచేరు. శ్రామికుడికి శాంతి, సహనం సమాధి అవగా తిరుగుబాటు అనివార్యమైంది. తిరుగుబాటే శ్రామికుల ధ్వని శంఖాన్ని పూరిస్తోంది

"బాడుగ / బండికి
కట్టిన ఎద్దుల మెడపట్టెడ
గంటల గణగణలో
నినదించిన కంఠాలే / నిప్పుల రణశంఖాలై
పగిలిన వీణాలపన" (6) A

| | | |
|---|---|---|
| బాడుగబండి | వైయక్తిక | |
| ఎద్దు | జంతు | ప్రతీకలుగా |
| కశాఘాతం | సాంప్రదాయ | |

బ్రిటిష్ వారు నడుపుతున్నది బాడుగబండి - భారతదేశం. ఎద్దు భారతీయుడు. అలంకరణకి మాత్రం మెడ పట్టెడ ఉంది. చాలా భారతీయులు (రాజులు జమీందారులు, ఉద్యాధికులు) బ్రిటిష్ వారి గొప్పతనానికి, (అలంకరించినందుకు) జోహా అంటూ స్తుతి కలిపి ఉండవచ్చు. ఆ కంఠాలే నేడు నిజం తెలుసుకొని యుద్ధ శంఖాలు పూరిస్తున్నాయి.

" పాతాళం బుద్బుదలుగా | పగిలిందీరోజున
పడగలు | విప్పిందీరోజున" (6A)

పాతాళం పురాణ ప్రతీక పడగలు జంతు ప్రతీకలుగా అజ్ఞానం, అంధకారం, బాధలు, అణచివేత ఛేదించుకొని పెల్లుబికి వచ్చిన విధానం స్పష్టం.

"పాతాళపు | చీకటి సందుల్లో ఆకలి | ఎండల్లో | పడిముగ్గిన
దీన | హీన | మానవ | హృదయంలా | ఆకాశం | పగిలిందీరోజున" (7)

పాతాళం – పురాణ ప్రతీక - అణచివేయబడ్డలోకాలు
ఆకాశం – ప్రకృతి ప్రతీక – వైభవోపేతమైన దేవతలలోకాలు.

దేవతలలోకాన్ని (ఆకాశం) పగలగొట్టడానికి పాతాళం పగలగొట్టి బయట పడ్డారు.

బ్రిటిష్ వారు వ్యాపారనిమిత్తం వచ్చి ఆపని చేసుకు పోకుండా భారతీయులలో అంతర్యుద్ధాలు తేసుకువచ్చి రాజనీతి

చూపించేరు. ఈనాడు వారి రాజనీతికి అర్థాన్ని తెలుసుకొనే స్థితికి జాతి ఎదిగింది. కాలికి చేతికి కడియాలు తగిలించి, బిరుదాలిచ్చి మభ్యపెట్టి (సర్, రావుబహదూర్ వంటి) జాతిని ప్రగతిగమించకుండా చేస్తున్నారు.

'వికసించే సంస్కారానికి / ఉరికుచ్చులు పాయిలకాదా" (8)

"ఉరికుచ్చు" వ్యక్తిగత ప్రతీకలుగా అలంకారంగా తలపించే ఈ కుచ్చులు దేశప్రగతికి ఉరి అనే భావం వ్యక్తం.

"పడమటింటి బొల్లి గద్దలు" (9) అంటూ సామ్రాజ్యవాదులకి ప్రతీక. భారతదేశం అంతఃకలహాలలో కొట్టుకుంటే బొల్లిగద్దల చేతుల్లో పడింది. ఒకప్పుడు భారతదేశం నాగస్వరం ఊదితే ఎంతటి పాములైనా పడగెత్తి ఆడేవి. నేడు కలహాలలో వీణ తెగింది. నాగస్వరం మూగబోయింది. విదేశీ శక్తులకు లోకువయ్యాయి.

"ఊరేగిన కీలుబొమ్మ
రాజులపై జాలి చూపి
బాహాగా అమ్మిన అంగడి
బజారిది సామ్రాజ్యము" (9)

రాజులు సంస్థానాధిపతులు భోగ సంభావాలు పుచ్చుకొని, పరాయి దేశస్థుల చేతుల్లో వ్యక్తిత్వం లేకుండా, దేశాన్ని రక్షించుకోకుండా నామమాత్రంగా మిగిలేరు. రాజబొమ్మలకి ఊరు దులిపి అప్పుడప్పుడు రంగులేస్తున్నారు. అంతమాత్రంగా జాగృతి కలుగదు. సంస్థానాధిపతులు, జమీందారులు చిన్నచిన్న ప్రలోభాలకి లొంగిపోతున్నారు. ఈ రాజులే ప్రభుత్వంలోని

మంత్రులౌతారు. వ్యవస్థ మారుతున్నపుడు కొత్తగాలి, కొత్తభావాలను ఆహ్వానించాలి. రంగమూర్తి నంత మాత్రాన పూర్వభావాలు మారవు. దేశం స్వాతంత్ర్యం కోసం చూస్తున్న తరుణంలో నాయకులు రంగులు మార్చిన బొమ్మలౌతున్నారు. "బొజ్జు" వస్తుగత ప్రతీక.

'లక్షలాది పేదల ప్రాణాలు
అక్షింతలుగా లక్షాధికార్ల పాలిట
లక్ష్మీదేవి ప్రత్యక్షము" (10)

అక్షింతలు → సాంప్రదాయ } ప్రతీకలుగా
లక్ష్మీదేవి → పౌరాణిక

శ్రీమంతులనికి పేద ప్రజల శ్రమశక్తి పిండితే సాధ్యమైంది. వాళ్ళ తరతరాలుగా సుఖజీవనం కొనసాగించుకోవాలంటే పేద ప్రజల దోపిడీద్వారా భవిష్యత్తుకు ఆశీస్సులు చెప్పుకొంటున్నారు.

" అనువీధిలో | ఆకార ప్రేత జీవాలు | కారు మేఘాల బారు" (11)

| | |
|---|---|
| అనువీధి | ప్రకృతి |
| ఆకార ప్రేత జీవాలు | వ్యక్తిగత |
| కారు మేఘాల బారు | ప్రకృతి |

భారత దేశం, భారత దేశప్రజలు, (రాజకీయ వ్యవస్థలో) సాంఘిక వాతావరణం వ్యక్తం. అసమయంలో మెరుపులా వచ్చారు బ్రిటిష్ వారు. మెరుపు ప్రకృతి ప్రతీకలో బ్రిటిష్‌వారంటే కొందరు భారతీయులకు ఆహ్లాదం, ఆకర్షణే కల్గిందని వ్యక్తం. అసలులో ప్రేతజీవుల్లా పడిఉన్న సామాన్యులు

మేతుకోసం మూగి "కుక్కల్లా" కన్పించేరు. కుక్క జంతుప్రతీకగా "ఛీ అని ఛీత్కరించినా" తిండికోసం వెంటబడే స్వభావం వ్యక్తం. తరిమి కొట్టడంలో కుపితైన బిచ్చగాళ్ళను లాహూపు పాదాలలో కసకస తొక్కింది. ఆహ్లాదాన్ని, ఆకర్షణని చూపించిన మెరుపే రక్తంచింది పోయింది. దానిలో బిచ్చగాళ్ళు ఒక్కటై పడగ ఎత్తిన పాములై మెరుపును మింగేసేరు. ఆకాశంలో పిడుగులు, రక్తమే కావచ్చు. కొత్త ప్రపంచంలో ఎర్రజెండా ఎగిరింది.

'మండుతోంది | మిన్నుకాల్చి మండుతోంది
పడమటింట ప్రేతభూమి | ఊరవతల కాటికాట్లో
రక్తం చూసినా పిట్టలు | కలకలించిన రోదనలా
గూళ్ళు చేరి దాసున్నవి | కళ్ళంలా లొంగి చూసి
ఊళ వేసే నక్కల దారి | . . _ _ . . "

పడమటింట రుద్రభూమి | రక్తం కక్కిన పులిలా
చచ్చిన సూర్యుడి దేహం | సంధ్యావాహకులెవరో
కాష్ఠంలా కాల్చినారు.

నీలి తరంగాల జలధి | నీలి ముసుగు మూసుకొంది
పడగ ఎత్తిన త్రాచులా | నివమెత్తిన శీతనగంలా
కాళనిశాచిని | ఉన్మాదంలో ప్రళయ తాండవం చేసింది" (12)

పిట్ట / నక్క } జంతుప్రతీకలు; జలధి / శీతనగం } ప్రకృతి ప్రతీక

అస్తమయ సూర్యోదయం పరోక్షంగా పశ్చిమ దేశాల యుద్ధోన్మాదానికి సంకేతం. పశ్చిమ దేశాలలో నవనాటకలన్నీ ఆకాశాన్ని అందుకొనే మంటలలో మండుతున్నాయి. పిట్టలు సామ్రాజ్యవాద దేశాలకి భయపడే దేశాలు కొంచెం పచ్చని పొలం చూడగానే ఊపిరి తీసింది పక్షి. పక్షి బ్రిటిష్ సామ్రాజ్యవాదులకి సంకేతం. బ్రిటిష్ సామ్రాజ్యంలో రవి అస్తమించడంటారు. కాని సంధ్యా వాహకు లెవరో (విప్లవకారులా?) చచ్చిన సూర్యుడి శవాన్ని కాల్చి వేశారు. బ్రిటిష్ సామ్రాజ్యంలో రవి లేడు. ఆవ్యవస్థ పరిసమాప్తమైంది. మంచుకొండలా స్తబ్ధంగా గడ్డ కట్టుకుపోయిన ప్రజావాహిని చీకటి రాత్రిలో ఉన్మాదం లో శివమెత్తినట్లు ప్రళయ తాండవం చేసింది. తెల్లవారితే పక్షి కొత్త సూర్యుణ్ణి కొత్త వ్యవస్థ ను తలచుకొంటూ కొలు మెలుసు మూసుకొంది. నవోదయం వచ్చింది. నేడు సూర్యుడు రక్తం కక్కిన పులి.

గులాబీ లాంటి దేశసంపదని బ్రిటిష్ వాళ్ళు దోచుకొన్నారు. వారిని ఆ గులాబీ ముళ్ళలోనే రక్తసిక్తం చేసి తిరిగి సంపాదించుకోవాలి. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో కాంగ్రెస్ వారు భారతీయులని బ్రిటిష్ వారికోసం పోరాడమని ఆదేశించేరు. కాని దానివల్ల భారతీయ మహిళలు ఎందరో మాంగల్యాలను పోగొట్టుకొన్నారు. ఇదే పోరాటం బ్రిటిష్ వారిమీదే సూటిగా చేసి ఉంటే ఫలితం వేరే విధంగా ఉండేదని అభ్యుదయవాదులు భావించేరు.

ముండ్ల గులాబి " ముష్కరులెవరో తస్కరించింది
భారత దేశానికి ప్రతీక.

ముండ్ల గులాబీ పూలన్నిటిని
గాయం చేసిన వారిని గాయం చేసే
రక్తసిక్త శిలాతే తామే ఊడమంది
గాల చెక్కల పోయమంది." (13)

కాల ప్రవాహం బ్రిటీష్ వారికి ప్రతికూలంగా ఉంది. భారతీయులలో స్వాతంత్ర్యం రావాలనే భావాలు బలోపేతమౌతున్నాయి. నటరాజులే విప్లవకారులు. ప్రళయకాల మేఘాలలా గర్జిస్తున్నారు. బ్రిటీష్ వాళ్ళు భారతీయుల వేడి చల్లార్చాలనే కొత్త కొత్త చట్టాలు ప్రవేశపెడుతున్నారు:

"నటరాజు గొంతులో / పాటలా / పుష్పించి
పురివిప్పి / పుష్కలావర్త మేఘాలు" (14)

పుష్పించిన పాట ప్రళయంగా విజృంభించింది. నటరాజు, పుష్కలావర్త మేఘం పురాణ ప్రకృతి ప్రతీకలలో విలయం ప్రళయం సూచనం.

"పశ్చిమాకాశాన మెరిసె విద్యుల్లతలు నర్తించె
నాడిబల్లి, కలవళ పడదె కాలాహినేడు" (15)

| | |
|---|---|
| పశ్చిమాకాశం<br>నాడికాబల్లి<br>కాలాహి | వైయక్తిక<br>జంతుప్రతీకలలో |

పాశ్చాత్య దేశాలలో కత్తుల విద్యుల్లతలు మెరుస్తున్నాయి. మెరుపులకి భారతీయులనే నెమళ్ళు నృత్యం చేస్తున్నాయి. ఇది వారికి ఢంకా బజాయించడానికి అనువైనకాలం. కాలమనే సర్పం కలవరం చెందక తప్పదు.

"సమరాస్త్రాలు | విసరించే
రణభేరి | నాలుకపై రక్తలావలు
అరుణరాగ | తరుణసంధ్య" (16)

రణభేరి, నాలుకపై రక్తలావలు, అరుణరాగ తరుణ సంధ్య ఇవన్నీ విప్లవానికి సంకేతాలు.

బ్రిటిష్ సామ్రాజ్యంలో నాయకులు సాయుధ విప్లవ పోరాటానికి సముఖంగా లేరు. నాయకుల మధ్య అభిప్రాయ భేదాలలో బ్రిటిష్ మరింత విజృంభించడానికి అవకాశమేర్పడింది. బ్రిటిష్ వారు స్వాతంత్ర్యమివ్వడానికి పెట్టిన షరతులు నచ్చుతాయని కొందరూ, నచ్చవని కొందరూ అహింసా వాదులు కాలాన్ని గడిపేస్తుంటే అభ్యుదయవాదుల్లో విప్లవమే గమ్యమనే ఆక్రోశం ధ్వనిస్తుంది.

"జాతినేతల మధ్య సంకోచమున్నది
. . . . . వలదురా పిరికితనము
కుహనా పాలనమిక కూలిపోవునిజమోయి
అరుణారుణ సైన్యము లరుగలి పాడాలోయి"
విలయతాండవ ఘోష | భావిభారత చరిత" (17)

అంటూ భవిష్యత్తుని నిర్దేశించారు.

"మూడు శతాబ్దాలనుండి | రాజిన నిప్పుల కుంపటి | మాదేశం
మూడు శతాబ్దాలనుండి దూకే చిచ్చుల పిడుగు నాదేహం" (18)

అని తెలిపిన ఆవేదన పెల్లుబుకుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యాధికారానికి అభ్యుదయకవుల ప్రతిఘటన ప్రత్యక్షంగా పరోక్షంగా కవితాబద్ధమైంది.

1. పలిపింజా, పరిపిండా, పుట, 1.
2. ,, ,, ,,
3. అవిటి పట్టుకు వస్త్రా, పలిపింజా, పరిపిండా, పుట 119.
4. పూజారికి - నరకానికి, ,, ,, పుట 53.
4. ఊరవతల, రుధిరజ్యోతి, శ్రీరంగం నారాయణబాబు, పుట 3
5. ఊరవతల, ,, ,, పుట 38
6. గాయికజాతి, దాశరథి కవిత దాశరథి పుట 89, 90
6A శిశిరాయన, సమాగరా, రామదాస్, పుట 18, 19.
7. ,, ,, ,, పుట 20.
8. ప్రజాశక్తి, సమాగరా, సుబ్రహ్మణ్యం, పుట 65, 66.
9. ప్రస్థానం, అగ్నిధార దాశరథికవిత, దాశరథి, పుట 95. 96
10. ,, ,, ,, పుట. 96
11. విజయముద్ర, సమాగరా, సుబ్రహ్మణ్యం, పుట 69.
12. ప్రేతభూమి, పలిపింజా, పరిపిండా, పుట. 57.
13. ఏమందిరా. రుధిరజ్యోతి, శ్రీరంగం నారాయణబాబు, పుట 15.
14. ఢంకా బజావ్ రుధిరజ్యోతి, ,, పుట 61.
15. ,, ,, ,, ,, ,,
16. ,, ,, ,, ,, 60
17. సోదరా, విశ్వాత్మ, స్వార్థ చిరంజీవి. పుట. 26.
18. నీవుకూడా వీలుంటే నడుస్తాను, అగ్నివీణ, ఆచెట్టి పుట 30.

(ii) **నిజాం :—** భారత దేశంలో తెలంగాణా సాయుధ పోరాటం 1946 నుండి 1951 వరకూ జరిగింది. సంస్కరణోద్యమంగా ప్రారంభమైన ఈ పోరాటోద్యమానికి 1930లో ఏర్పడ్డ ఆంధ్రమహాసభ వేదికను ఏర్పాటుచేసింది. మొదట సంస్కరణోద్యమంగా కనిపిస్తూ, సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రూపాలలో ఉద్యమరూపం క్రమ వికాసాన్ని పొందింది. తెలుగువారి అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ఈ పోరాటంలో ఆంధ్రభాషా సంస్కృతుల పరిరక్షణ గ్రంథాలయ ఉద్యమం, సాంఘిక దురాచారాల వ్యతిరేకత, తెలంగాణలో ఫ్యూడల్ వ్యవస్థ పోషకుడైన నిజాంగద్దె దించడం ప్రధాన విషయాలయ్యాయి.

రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిస్టులు ఓడి పోవడంతో, సామ్రాజ్య వలసవిధానాల మీద ప్రజల నిరసన చూపడం ప్రజల చైతన్యాన్ని నిదర్శనంగా భావించవచ్చు. 1945 నాటికి ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ అండదండలతో గ్రామీణ ప్రాంతాల్లో సహితం ప్రజలసమస్యలకు ప్రాధాన్యతనిస్తూ సమస్యలకు ప్రధానకారణం "భూమి" అని అర్థంచేసుకోవడం జరిగింది.

సామాజికోద్యమంగా బయలుదేరిన ఆంధ్రోద్యమం రాజకీయోద్యమంగా పరిణమించింది. ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు పార్టీల అండన తెలంగాణా ప్రజల చైతన్యానికి కార్చిచ్చులా విజృంభించింది. ఆ తరికి సాయుధ పోరాటం సాగింది. వీరి రాజకీయ చైతన్యం

ప్రగాఢమైన దశ ఈ సాయుధ పోరాట దశ. తెలుగువీరులు వెలుగుకత్తులై సమాధానం ఇచ్చారు దోపిడీ వ్యవస్థకు. నిజాం అమానుష వ్యవస్థ పీడననుంచి విముక్తి కోసం భూమికోసం భుక్తికోసం తెలుగుజాతి సమైక్యతకోసం ఈ ప్రజలు తమ గుండె నెత్తురులు తర్పణ గావించారు. 4000 మంది వీరులు ప్రాణాలు కోల్పోయారు. (1)

1946లో హైదరాబాదు సంస్థానంలో పోరాట స్వరూపం మరింత తీవ్రమైంది. ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతంలో నిర్బంధ చాకిరీకి వ్యతిరేకంగా, వెట్టికి వ్యతిరేకంగా, సర్కారు రైతాంగం నుండి నిర్బంధంగా ధాన్యం లెవీ సేకరణకు వ్యతిరేకంగా ఆంధ్రమహాసభ పోరాటాలు చేపట్టింది. (2)

1946లో కౌల్దారీ విధానం రద్దయి "దున్నేవానికే భూమి" అనే అభిప్రాయం బలపడసాగింది. భూమిని నిజాం చెరనుంచి విడిపించటానికి ప్రజలు రైతులు విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధపోరాటం చేపట్టారు. 5 సంవత్సరాలు (1946-51) కొనసాగిన ఈ పోరాటం అణచివేత, కొనసాగింపు దశలలో భిన్నాభిప్రాయాలు వచ్చాయి. ఈ పోరాటంలో సాహిత్యం ద్వారా దాశరథి, గంగినేని, ఆవంత్స, కాళోజీ సోమసుందర్ (ఆరుద్ర) మొదలైన వారంతా కావ్యాలు రచించారు.

ఈ కావ్యాలలో మూడు విధాల భావవ్యక్తీకరణ జరిగింది

1) నిజాం అమానుష ప్రవర్తన
2) నిజాంకు ఎదురు తిరగమనే ప్రబోధం
3) సాయుధ పోరాట చిత్రణ.

తెలంగాణా ప్రజ ప్రాణాలకు తెగించి అడవులు పడగొట్టి, మాగాణాలు తయారుచేశారు. ఎముకలు మసి అయ్యేలా పొలాలు దున్ని నవాబు భోషాణాలు నింపారు.

"తెలంగాణా రైతుబిడ్డ | ముసలినక్కకు రాచరికంబు దక్కునే" (3)

ముసలినక్క జంతు ప్రతీకలో జిత్తులమారితనంలో నిజాం సామ్రాజ్యాన్ని దోచుకుంటున్నాడు. నిజాం పాలనలో శ్రమ దోపిడి — ఫలితం నిజాంది అనే భావం వ్యక్తం.

"పగతేలు నిజాం కాటు | ఎగతేలు ఎర్రబావుటా
పగబట్టే తాచులా | పడగెత్తే తేలులా" (4)

తాచు, తేలు జంతు ప్రతీకలలో పగ, కసిలో నిజాంకి ఎదురు తిరగమని ప్రబోధిస్తున్నారు.

"దొంగ, ఊడేలు
కసాయి, కల్లపాము
తనెపెట్టి ఉండేంది" (5)

దొంగ, కసాయి
ఊడేలు, కల్లపాము | వస్తు, జంతు, ప్రతీకలలో

తెలియకుండా దెబ్బతీసే శత్రువు నిజాం ప్రవృత్తి వ్యక్తం.

"పాతకులూ | ఎద్రాపులు
పందికొక్కులి పందులు" (6)

పందులు
పందికొక్కులు | జంతుప్రతీకలలో

ఊరికే వచ్చిన తిండి తినడమే కాక, తెలియకుండా లోలోపల గోతులు తవ్వి దోచుకుంటున్న నిజాం అధికారుల వ్యక్తిత్వం వ్యక్తం.

"అంతిమ పతనమున్న తరుకు | ఆసన్నం అయినదనుచు
దారుణాభయ సంభ్రమాల | తెరిచూచు కన్నులలో
విలువిల్లాకంపరాన ఎలుకలు విలపిస్తున్నవి" (7)

ఎలుకలు జంతు ప్రతీకలలో భూస్వాములు, జీతగాళ్ళు. వీళ్లకి వ్యవస్థ ఏ తీరుగా మారుతుందో తెలియదుగాని "విప్లవాల గాళ్ళవాళ్ళే" ఈ సంగతి మాత్రం తెలుసు. విప్లవం శక్తి వ్యవస్థ మారుతుందని జీత సంపదను దాచాలని చూస్తున్నారు." గాదె కింద పందికొక్కులు" (జంతు) (8)

భూస్వామి నీడ "రాబందు నీడ" (9)

రాబందు జంతు ప్రతీకలలో శవాలని సహితం పీక్కుతినే గుణం ఉన్న భూస్వామి నీడ ఛదుల తీకుండా ఉకుప్ప కళ్ళ స్పందనే భావం వ్యక్తం.

మేధావులంతా "గాదె మీద పిల్లులంటి" లేకానివారు

"ఇటు లేదూ చెందనట్టి | ఋషి పత్నులు గబ్బిలాలు" (10)

గబ్బిలం జంతు ప్రతీకలలో ఒక Commitment లేని ఊగిసలాడే మేధావుల ప్రవృత్తి వ్యక్తం. పడకకుర్చీ పాలిటిక్స్ పకడ్బందిగా ఆడే" తత్త్వమే అంతా ఉంది. నిజానికి కామ్రేడులున్నాయి. లేములు ముంగురులు (ఆకారం)

"జగము ఋకుని బండి | ఈయనకీయుటే పతాక" (11)

ఋకుడు పురాణ
పతాక వస్తు ప్రతీకలలో

నిజాం ఋక్కించడానికి ఈ జగత్తే బండి నింపుకు పోవాలి.

ఇతని ధనదాహానికి అంతులేదు. అందులో ఇతన్ని ఉంచేవారు లేరని వ్యక్తం.

"కుబేరుడు వీడు | జగమొంతని పాతర" (12)

| | | |
|---|---|---|
| కుబేరుడు | పురాణ | ప్రతీకలుగా |
| పాతర | వస్తు | |

అంత సంపన్నుడు జగత్తంతా తనదే నంటాడు.

"దాటలేనాపల కిరీటి | జగమొంతని చేట" (13)

కిరీటి పురాణ ప్రతీకగా దుర్బలుల మీద వీరత్వం చూపడానికి అర్జునుడంత పరాక్రమాన్ని చూపిస్తాడు. జగత్తే ఈతనికి బానిసంటాడు.

"హిరణ్యాక్షుడితడు కాడు | కాని పేరు పెట్టుకొనాడు" (14)

హిరణ్యాక్షుడు పురాణ ప్రతీకగా నిజాం అధికార దర్పం, నిరంకుశ స్వభావం వ్యక్తం.

నిజాం స్వభావ చిత్రణ రెండు పక్కల చిత్రిస్తున్నారు. తనకు నచ్చినట్టు జరిగితే అతి మంచివాడు. మాట వినక పోతే రెండవ నరకం భూమి మీదే చూపిస్తాడు.

'కీచకుడు నైజాం' (15) పురాణ ప్రతీకగా నైజాం క్రౌర్యం, అధికార దర్పం నిరంకుశ పాలన వ్యక్తం.

"బూజెక్కిన సాంఘిక శాసనాల చీదించండోయ్" (16)

"నిజాంరాజు జన్మజన్మాల బూజు" (17)

బూజు వస్తు ప్రతీకగా పరిత్యజించే వలసినది వదిలించుకోవలసినది

అనే భావం వ్యక్తం.

కాలంతో పాటు వ్యవస్థ మారాలి అలా జరగనపుడు

"చీకటి దయ్యం వాకిటే | లోకానికి రాకైతే
ఆకాశం నిలువబోదు | అర్ధరాత్రి చెలువ లేదు" (18)

చీకటి దయ్యం — సంప్రదాయ
ఆకాశం
అర్ధరాత్రి } ప్రకృతి ప్రతీకలతో నిజాం రాజు నిరంకుశుడై

ప్రజలని పాలిస్తుంటే సహజ ప్రవృత్తి మారిపోతుంది. సూర్యోదయానికి స్వాగత సన్నాహాలతో రాత్రి ఎలువ కోల్పోతుంది. పాత భావాలని, పాత వ్యవస్థని ఆదరించే వాళ్ళ అస్తిత్వాలు వచ్చి నాశనమవుతారు. ప్రజాసహకారం లేని రాజ్యం, రాజు నిలవలేవు. దీపావళి సంప్రదాయ ప్రతీకలతో కన్నీటిని, చీకటిని ఛేదించుకొని నాయిక శక్తి విజయంతో వెలుగు దీపావళి జరుపుకోవాలనే ఆశాభావం వ్యక్తం.

"కుక్క మంచి మొక్కలు | బొక్క బొమ్మ భావెన్నియొ | కుక్క జన్మ
నయమురా" (19)

మనిషి పీడితకమా, నిస్సహాయత, నిర్లిప్తత నిజాం వ్యవస్థలో మనిషి జన్మకన్నా హీనాతి హీనమైన కుక్క జన్మ నయమనే భావం వ్యక్తం.

"ఆలుమగలు కలసి విరసి విసనీలు | చెలుపొంత పెంకిల నాకుమించి
భూమిబారిమువాని చీముపట్టు | పెరలి నోట పాము శవము నమిలివేసె నగ" (20)

("బలవంతమైన సర్పం చలిచీమల చేతచిక్కి చావదె సుమతీ")

చేను
పాము ? జంతు ప్రతీకలతో సామాన్యప్రజ శ్రమశక్తితో సాధించినది నిజాం దోచుకొంటున్నాడు. చివరికి చేతిలోనే చస్తాడనే భావం వ్యక్తం.

'పాపాత్ముడవతరించె | దినమణిని సంహరించె" (21)

దినమణి ప్రకృతి ప్రతీకలతో నిజాం నానా సాకులతో జీవను భులతు మద్దతిస్తూ విప్లవ వీరులని హతమారుస్తున్నాడు. సామాన్యుల జీవితాలని వెలుగురాకుండా చేస్తున్నాడని వ్యక్తం.

ఇంతకాలం బతుకులు నడవలేక ఈడుస్తూ బాధ జనం బలాబలం నడుపుకొస్తున్నారు. ఇక బానిసత భరించే శక్తిలేక బలంగా విరుచుకు పడుతున్నారు.

పువ్వుల్లాంటి జీవితాలని నలిపివేస్తున్న వ్యవస్థను నాశనం చేయడానికి చెల్లెళ్లను సమాయత్తం చేస్తూ

'ముళ్లకంచెను జీవితాలు ఈడ్చుకొంటూ నడవలేరు' (22) అంటారు. ముళ్లకంచెను వస్తుప్రతీకలతో జీవితం ఎక్కడ తాకినా బాధనే కల్గిస్తోంది. ప్రతి ఇంటిలో మండుతున్న అగ్నిమంటలు ఆర్పాలి.

"అగ్ని నాల్కల్ని, నరాల్లో నవచైతన్యం' వెలిగించాలి
ఈ విషాద అగ్నినావ అధిష్ఠించి | అతిక్రమించండి
ఈ దు:ఖ సముద్రం" (22) సముద్రం | ప్రకృతి
అగ్నినావ | వైయక్తి ప్రతీకలతో

అనంతమైన సముద్రం దుఃఖంతో నిండి ఉంది. దాని దాటడానికి విప్లవ మార్గం ద్వారానే సాధ్యమని స్పష్టం.

నిజాం నిరంకుశ పాలనలో ప్రజలని మృత్యు క్షేత్రంలో ముంచి వేశాడు. ఆ మంచుగడ్డల్లోంచే ప్రజలలో విప్లవ జ్వాలలు లేస్తాయి. కష్టజీవులదారి (ఆచలి) దుష్టుల కూడా తెలిసి కవి చెప్పాడు. ఏ ప్రపంచం కోసం అతని కలం మాత్రం విప్లవాగ్ని జ్వాలలు కురిపిస్తుంది. ఒకనాడు మహాత్ముడు అహింస బోధించాడు. నేటి పరిస్థితులలో ప్రజల ఆకలి విప్లవం ద్వారానే సాధ్యమవుతుంది.

పరిణామం జగత్తులో కనిపిస్తూనే ఉంది. ఎన్నో వ్యవస్థలు శిథిలమయ్యాయి.

"మాపు సాంతము కురిసిన మంచులోన
రేపు సాంతము మంటలు లేసినంట" (23)

మాపు, మంచు
రేపు, మంట | ప్రకృతి ప్రతీకలు

1) రాత్రి గడ్డకట్టుకొని మృత్యు క్షేత్రంలో ప్రజలున్నారు. చీకటి అజ్ఞానం (భూతకాలం)

2) రేపు ఈ మంచులోనే విప్లవ జ్వాలలు లేస్తాయి. తెలుసు జ్ఞానం (భవిష్యత్తు)

గతం భయంకర మృత్యు క్షేత్రంగా ఉంటే భవిష్యత్తులో విప్లవజ్వాలలు రెచ్చి ప్రజలని రక్షించాలని కవి కృషి చేస్తున్నాడు.

కవి ఆవేదన సామాన్యులదే. కవి చెవిలో మధురవీణ కఠోర ఝంకారం వినిపిస్తోంది.

"నిశాహిమానీతరుణీనితంబులంబు వీడిక రక్తపుష్పంబు తేలనో" (24)

రక్తపుష్పం వైయక్తిక ప్రతీకలా విప్లవాన్ని సూచిస్తున్నారు. తెల్లవారగానే కాంతి కడుపు నింపుకోవడానికి శ్రమపడుతోంది. స్త్రీ, స్త్రీ శ్రమశక్తి విలువ తెలియని నిజాంలాంటి ప్రభువులు శాపాలు కల్పించి బంగారు పక్షిమొలలా భాగాలు అనుభవిస్తున్నారు. శ్రమశక్తే ఎదురుతిరిగితే ఆ బంగారు పక్షులలా రెంబల త్యాగవలసి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

"నీవ సామ్రాజ్యంబున రుధిరజ్యోతి) | విలయాగ్నుల తుంకురు బాల్యు పెట్టువా" (25)

రుధిరజ్యోతి, విలయాగ్ని పురాణ ప్రతీకలలో శ్రమజీవులలా ప్రతీకాన్ని ప్రజ్వరిల్లచేసి విప్లవాన్ని ఆహ్వానించమని ఆజ్ఞ శక్తివంతమైనదని స్పష్టం. శ్రమశక్తి విలువ తెలుసుకొన్న ఒక కొత్త దృక్పథాన్ని "నవాస్త్రం" "మనుష్యతత్వము" కొల ప్రవాహంలా నిజాం రాష్ట్రానికి తెలంగాణకి ప్రతీక (26) మతం ఆశీమలుసుపతిని స్వార్థపరులు పేదవాళ్ళని హింసిస్తున్నారు. నిజాం రాజ్యంలో ఎక్కడా చూసినా దౌర్జన్యం, లాంచం నాట్యం చేస్తున్నాయి.

గెలిచినది ఖడ్గపాణి మొక్కలయి పోయి | మన్నుకలిసె గాడ్డల
కన్నులారి వీడి అసువు గెలిచెను | వాడికత్తి
దొడిపోయెను: మన్నిపాండి పోయె" (27)

| | |
|---|---|
| గడ్డి పార<br>పాడి ఆవు<br>వాడికత్తి<br>గొడ్డలి | ప్రకృతి<br>వస్తుప్రతీకలుగా |

హేతుకశక్తి, విజ్ఞానశక్తులు వ్యక్తం. శ్రామికుడికి తరాలుగా బరువులూ మీదలు పెరుగుతున్నాయి. అతడికి ఒక నవ్య భవితవ్యముంది నిరీక్షించాలంటున్నారు.

"బ్రహ్మరా తయిని (భ్రమపొందిన) ధోకా చెందిన నడిపీదా" (28)

బ్రహ్మరాత పురాణ ప్రతీకలూ శ్రామికుని మతమౌఢ్యం వ్యక్తం.

"నాపిల్లలనిల్లాలని / కిస్తీ మాఫీ నడుతే
యిల్లు మల్లిగ్యల్లు
నా చెడి శిడి వెత్తురులా
షవర్ బాత్ తీసుకొనే
భువనైక ప్రభువులు" (29)

కిస్తీ, షవర్‌బాత్:- వస్తుగత ప్రతీకలూ అధికారి లంచకోత, అధికారుల విలాసాలకి శ్రామికుడి శ్రమదోపిడీ వ్యక్తం.

జాతి తరాలుగా కలత నిద్ర పోతుంది.

"ఒళ్ళు తెరిచి తుళ్ళి పడిన సూర్యోదయమై
గతమంతా చీకటి పీడ కాలం ప్రసవించిన
సూత్నోదయమై / దిగంతముల తధపతివై తేజావా
ముందు వెనుక నీ శత్రుల భీషణ మారణ హోమంలా
ఊపిరిన నిపాణం / ఒస్తుల మరు భూములనుండి / ఒళ్ళిక్కుమై
చీచింది.

తూర్పున అరుణజ్యోతిపై | అంధవిశ్వ చెర విడుచు" (30)

తుళ్ళిపడిన సూర్యుడు
తూర్పున అరుణజ్యోతి | ప్రకృతి, వైయక్తిక ప్రతీకలు

వీరుడు కూలడే కాని మబ్బుమాటున ఉండిపోయాడు. పశ్చిమ దిశలలో అస్తమజ్యోతులు వెలుగుతున్నాయి. కుళ్ళి పడినట్లుగా మబ్బులు మాటున తరాలుగా పేరుకొన్న జడత్వం వదిలి వీరుడిలా జీవశక్తి తరలివస్తోంది. అస్తమించిన రక్తపాతం జరిగినా ఒక నూతన వ్యవస్థ ఏర్పడినప్పుడు అస్తమించిన వీరులు ఉదయిస్తారు.

"అస్తమించే రాక్షస శక్తుల విలయ విహారమున వైరుల్ని
హోరాహోరిగా పోరిన సోదరుడా | ఈ భువి నీకీనాటికి
నీరాజన మిస్తోందోయ్" (31)

రాక్షసశక్తి | పురాణ
నీరాజనం | సంప్రదాయ ప్రతీకలు

సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారులు, నిరంకుశులకి ఎదురు నిలిచిన వీరుడికే స్వాగతం లభిస్తుందనే భావం వ్యక్తం.

" ఈ చతుష్పాద సింహాసనం క్రింద మన బానిసల ఉష్ణ శోణితం పింఛియు
పాతాళ బలిపీఠమైన ఈ శిలపై | పాపాలను పసిగించు భువి భయపడు
తుంది" (32)

చతుష్పాద సింహాసనం | వస్తు
పాతాళ బలిపీఠం | పురాణ ప్రతీకలు

రాజకీయ వ్యవస్థలో వచ్చిన సింహాసనాలు నియంతలపాలబడి పాశవికంగా ప్రవర్తిస్తూ సామాన్య ప్రజని హింసిస్తూ అణచివేస్తున్నారనే భావం వ్యక్తం. నిజానికి కాలం తిరిగిపోయింది. అతడి నిరంకుశత్వంలో మరణించిన అభాగ్యులే అతణ్ణి శపిస్తున్నాయి. స్వామిత్వమే రక్తమాంసాలు కరిగించి దాచిన ధనంతో సింహాసనం ఎక్కి వైభోగం అనుభవిస్తున్నాడు. నిజాం పాలనలో భూమి పాతాళానికి తొంగచూస్తూ బలిపీఠమైంది. పిల్లలను బానిసలుగా పెట్టే బాకీలలో మునిగితే పిల్లలే వడ్డీకి నిక్షిప్తత పెరిగింది. ఈ పరిస్థితిలో సరిదాటే ఖడ్గాలవ్వాలని ప్రబోధిస్తున్నారు

పులిపంజాల్లాంటి పాలకుల అధికారంలో ఉన్న సామాన్యుడు పరుల ఇంటి అరుగుమీద పవళించే పాంథ సఖుడు" ఇతడికి చావు బ్రతుకుల గురించి ఆలోచించే సమయంకాదు. రాళ్ళు కొట్టి రంపమెత్తి ఊరుకడుతున్నారు. కాని అతడి స్థానం ఊరవతల చెట్టుక్రింద. ఒకప్పుడు స్వేచ్ఛగా ఉండేమనిషి నేడు జీవన్మరణ సమస్యలలో బందీ అయ్యాడు.

"ఎర్రబెండ భుగభుగలో | కాలి పోవు రెక్కలలో
తూలి పడే పక్షులార . . . . .
ఒడ్డున పడి విలవిల ఎగిరిపడే చేపలార
కప్పలార, తెప్పలార
పట్టుబడిన తెలివి పట్టు | పడిపోయిన తెలివి చుట్లు
ఎగసి విసరు ఈగలార | మాకు దుర్భర శాకమై
రండు తిరిగిరండు | కుపిత స్వాప్న కాంతయై | గర్జించి

ఎగసి పారేవల్లె | కరుసుకేటకేకటాలు| విస్తా విలయనర్తనలా" (33)

ఎర్రసెండే ప్రకృతి ప్రతీకలుగా సమాజవ్యవస్థ వ్యక్తం.

పక్షులు, బద్దన పడ్డ చేప, పట్టుబడిన తేనె పట్టు, వగచే ఈగలు

తుసిత ప్రాణులు ప్రస్తు జంతు ప్రతీకలతో

స్వేచ్ఛలేని జీవనసరళి సమస్యగా, శ్రమఫలితాన్ని పొందలేని సామాన్యుడి జీవితం వ్యంజితం. ఇకపైన దెబ్బతిన్న బెబ్బులిలా ఎదురుతిరగమని ప్రబోధిస్తున్నారు.

కిరీటం| విలయనర్తన వస్తు| పురాణ ప్రతీకలలో

విలయం ప్రళయంలోనే పునాదివ్యవస్థ నాశనమై నవోదయం వస్తుందనే ఆశాభావం వ్యక్తం.

పంట పండించే రైతుకు గంజినీళ్లు కూడా కరువవు తున్నాయి. గ్రీష్మకాలంలో ఎండలకు భూమి వేడికి పోతూ, రైతులకు పనిలేక కలుపు మందుతూన్న సమయంలో యూ వానాకాలం వస్తుంది. విత్తులు మొలకలు నాటే సమయం నిజాం కర్కశ పాలనకి "కూలివారికి కూడా శిక్షలు పడుతున్నాయి. నిజాం కాలంలో స్త్రీకి, భూమికి రక్షణ లేదు. అసహాయంగా నిలబడిన స్త్రీని, భూమిని రక్షించుకోవడానికి గొడ్డళ్ళు, నాగళ్ళు త్రిప్పడమే కర్తవ్యమని కర్షకుడు చైతన్యవంతుడై కార్యశీలుడవుతున్నాడు. సాయుధ విప్లవ పోరాటానికి "కూలికారు" "కూలివారు" కలసాయని ఉద్బోధిస్తున్నాడు

"కూలికారు వచ్చి రండి రాక్షసుడు రావణుడు పీడించబడిక
జానకిని తెరాగమ్మ కానరాదు రండి ఎర్రని ఎండలలో నెరియపైవచుళ్ళ
చిచ్చిన సుదుటి యిసుగురులద్ది ఎదురుచూస్తోంది భూమి
రండి రాముల్లార రండి రారండి రండి రైతుల్లార రండి రారండి' (34)

రావణుడు — జానకిని చెరపట్టేడు

నిజాం — అసహాయులైన స్త్రీలని చెరపట్టేడు

జానకి — రాముడి భార్య, భూమి

రాముడు — రైతు పురాణా ప్రతీకలలో

రాముడు బాణంతో ఎదురు తిరిగి జానకిని విముక్తి చేసేడు. రైతు నాగలి, గొడ్డలి (వ్యవసాయ పనిముట్లు) తీసుకొని భూమిని, స్త్రీలని నిజాం రాక్షసుల నుంచి విముక్తి కల్గించాలి.

నిజాం భూమిని స్త్రీలను చెరపట్టి రైతుని సాయుధ పోరాటానికి సమాయత్తం చేసేడు. యిసుగురులు ఇంతు ప్రతీకలో కొత్త వ్యవస్థ వస్తుందనే ఆశాభావం వ్యక్తం.

నిజాం తనకి కాలమై పోయినా ఇంకా గర్జిస్తూనే ఉన్నాడు. భారతదేశం స్వాతంత్ర్యం పొందింది నిజాం తన పరిపాలనలో ఉన్న భాగాన్ని మాత్రం విలీనమవనివ్వలేదు. భారత ప్రజ నిజాం మీద తిరగబడడానికి సిద్ధంగా ఉన్నా నిజాం తన బలం ప్రదర్శిస్తున్నాడు.

నిజాం వ్యవస్థలో వీరులు మృతులవుతున్నారు.

వీరందరికి త్యాగజ్యోతి ఎర్రని శుభోదయాన్నిస్తుందని త్యాగం వృథా కాదని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాడు అభ్యుదయకవి.

"పామరుల శిరస్సులలో బంతులాడు పాలకులను
ప్రగతి చక్రఘట్టనలో సంహరించవలెనురా" (35)

నిజాం వ్యవస్థలో పాలకులు సామాన్యుల జీవితంలో బంతులాడు కొన్నారు. చక్రఘట్టన పురోగా ప్రతీకలో ఎదైనా వ్యూహాన్ని పన్ని చతురంగా సంహరించాలని ప్రబోధిస్తున్నారు.

ఎటుచూసినా దేశంలో అగ్నిజ్వాలలే కనిపిస్తున్నాయి

భారతమాత ఫాలంపైన సామాన్యప్రజల వహ్నిజ్వాల చైతన్యం వెలుగుతోంది. భూతకాలంలో ఎందరో పరదేశీయులు భేతాళుల్లా మాయలతో ప్రవేశించి దేశాన్ని బలిన్నివ్వడానికి పూనుకొన్నారు. ఈనాడు భారతమాత పుత్రులు తమకు జరిగిన అన్యాయాన్ని తెలుసుకొన్న మార్తాండులు. ఆ కీర్తికి మంచుగడ్డల్లాంటి సామ్రాజ్యవాదులు కరిగినీరై పోతారు.

"భూతకాలపు భేతాళుడు
పాతాళపు పర్రలలో
ఇరుక్కొని మరణించెను" (36)

భేతాళుడు — పాతాళం
సంప్రదాయప్రతీకలు
పురాణప్రతీకలు

దేశాన్ని మాయావులు చేజిక్కించుకోవాలని చూసి అధోలోకాలు పట్టిపోయారని వ్యక్తం.

"వర్తమాన మార్తాండుని మార్తాండుడు | ప్రకృతి ప్రతీకలుగా
కృశానిదాఘంలాగా సాంద్రహిమం |
సామ్రాజ్యపు సాంద్రహిమం
రాలి గాలులుగా కలిసెను" (37)

సామ్రాజ్యవాదులని విప్లవవీరులు అమలిన దీప్త జ్ఞానంలా, వెలుగులా విప్లవ జ్వాలలుగా రూపం తీసుకుంటా చేశారు.

"భవితవ్యపు మానవానికి (38) మానవం పురాణ ప్రతీకలుగా నవభారత నిర్మాణం సాధన చిత్ర ముద్రలుగా తూలికనదని వ్యంజితం

"స్వకుక్షింభర రక్షస్తతి | పక్షాలను విరగ్గొట్టి | సమిధలుగా వేల్చండోయ్
సమతా జమదగ్ని కుమారులార | శ్రమజీవుల సమభావుల | అమృత
సిద్ధి సమూర్ధాగమనానికి అమిత దుఃఖ సముద్రాలు మధించండి" (39)

| | | |
|---|---|---|
| సమిధ, | — వైదిక | |
| అమృతం | పురాణ | |
| సముద్రం | ప్రకృతి | ప్రతీకలుగా |

నవభారత నిర్మాణం జరగాలి. దానికి యజ్ఞకర్తలు భారత యువకులూ దానికి స్వార్థ పరులనే సమిధలుగా తేవాలి. దుఃఖ సముద్రమథనం చేయాలి. అప్పుడే అమృత సిద్ధి లభిస్తుందని వ్యక్తం.

"ఓంకార మంత్రం మొరిసింది| హిమాద్రి శిఖరం, శాలిశృంగం విప్పుకొండ
శైశిలశిలయు | విప్లుల వర్షం కురిసే . . . వజ్రకవాటం పగిలింది" (40)

హిమాద్రి శిఖరం
శాలి శృంగం     ప్రకృతి
    వస్తు ప్రతీకలుగా
వజ్రకవాటం

ఏకీకరణంగా అడ్డుకట్టుకొని పోయిన జాతిని కదిలించిన మార్గమే సరైన దారి. బానిసత్వంలో మగ్గిన వారికి గాయాలు తెంచుకోవలసిన సమయం ఆసన్నమైంది. విప్లవజ్వాలల్లో జాతి (హిమాద్రి దేశశిఖరం) విప్పుకొండలవుతాయి.

"భైరవమంత్రం పాడింది| ప్రళయం విలయం పలికింది" (41)

భైరవ మంత్రం సంప్రదాయప్రతీకలో ప్రళయం, విలయమే సరైన మార్గమని ప్రబోధిస్తున్నారు.

చరిత్రలో మొఘలులకి ఎదురుతిరిగిన రోజులున్నాయి. వినాంకి ఎదురు తిరిగేవ రోజులూ వస్తాయి.

"నాడి మంచుగుబ్బలు చీల్చి | అనంత భానువీధి నా పయనం" (42)

మంచుగబ్బలు } ప్రకృతి ప్రతీకలుగా స్వేచ్ఛ అడ్డుకట్టకు
భానువీధి } పోయింది. చైతన్య వీధులలో పయనించే విప్లవ వాణి చరిత్రలో అభాతమౌతుంది. జడమైన వ్యవస్థను ఛేదించేదే చైతన్య దృక్పథం. విప్లవ దృక్పథం అనే భావం వ్యక్తం.

నిజాం మనుషులు సామాన్యుని పీక్కుతినడానికి సిద్ధంగా ఉన్నారు.

"గద్ద చూపుల నక్కల తోడేలు చూడండి" (43)

తోడేలు జంతు ప్రతీకలుగా నిజాం మనుష్యుల స్వభావం వ్యక్తం.

"ఎన్నెన్నో నోములు నోచి కన్నాను నాన్న
ఎన్నెన్నో వ్రతాలు చేసి పొందినా బిడ్డా" (44)

నోము వ్రతం సంప్రదాయ ప్రతీకలుగా తెలంగాణా మాతృమూర్తి తన బిడ్డలు బలియైన వాళ్ళని భావం వ్యక్తం.

"మూసారా నీచుడైన నిజాం కీచకుని
నా సంతతి పొట్టు పెట్టుకొన్న పిశాచిని" (45)

కీచకుడు
పిశాచి | పురాణ సంప్రదాయ ప్రతీకలుగా నిజాం నిరంకుశత్వం, క్రూరత్వం పీడన వ్యక్తమౌతాయి. తెలంగాణా మాతృభూమి నిజాం కింద శతాబ్దాలు ఊడిగం చేసేకంటే ఆక్షణం రణపతాక నెత్తడమే ధర్మంగా భావిస్తోంది.

నిజాం పరిపాలనపై వ్యతిరేకత జ్వాలలూ నాలుగు దిక్కులా వ్యాపించాయి. ప్రజలను హింసించి వారి నెత్తురు తాగేడు. మూడు కోట్ల చేతులు నిజాంని పెద్దరికం గద్దె నుంచి తొలగించడానికి ఎదురుచూస్తున్నాయి.

"చరిత్ర బంగారం అరిగి
కిరీటాలు వెలకారిగ
ధరాధిపులు నశిస్తుంటే" (46)

బంగారం
కిరీటం } వస్తు ప్రతీకలుగా
ఆధిపత్యానికి వ్యవస్థలా

ప్రమత్తత ఫలితం దారితీసినట్టే రాజరికపు వ్యవస్థ నశించి, సామాన్యుడు ప్రమత్తత ఫలితం అందుకోగలుగుతాడనే భావం వ్యక్తం.

"చుట్టూ సముద్రం పారి
నట్టనడి గడ్డను ముంచి
అంతా ఏకం చేస్తుం
దంతా ఒకటౌతుంది" (47)

    సముద్రం ప్రకృతి
    నడిగడ్డ వస్తు ప్రతీకలుగా

నిజాం రాక్షస రాజు రావణుడిలా భారతదేశం మధ్యలో కాలు కట్టుకొని కూర్చున్నాడు. చుట్టూ ఉన్న ప్రజలు చైతన్యవంతులవుతున్నారు. ఉత్సాహంతో ఉద్రేకంతో అనంత జనవాహిని ఉరకలేస్తూ వస్తున్నారు.

"గుట్టల్ని, పుట్టల్ని ముంచుతూ
చుట్టూ సముద్రం పారింది" (48)

గుట్టలు పుట్టలు వస్తు ప్రతీకలుగా రజాకార్లని దేశముఖ్‌లని ప్రజాచైతన్య శక్తి ఎట్లా ముంచివేసిందో. ఇక కాలు కాపాడుకోవడం నిజాంకి సాధ్యంకాదు.

"నాలుకలు చాస్తూ సంద్రం
శిలను నాకేస్తున్నది
కూలిపోతుంది హిమాచలం
రాలిపోతుంది సూర్యగోళం" (49)

    సంద్రం
    హిమాచలం
    సూర్యగోళం ప్రకృతి ప్రతీకలుగా

ప్రజావాహినికి ఆకలివేస్తే ఎంత ఎత్తైనా ఎంతకఠినంగా చేసిన పైనా ఆగదు. అన్యాయం, అధర్మం హిమాచలమంత ఎత్తు పెరిగింది. నిజాం పాలనలో పీడితాళి ఓడి భరించలేక ప్రజావాహిని నాలుక చాచింది

నడిగడ్డ కడుపులోని
నయులుకుండా ఒయ్ స్త్రైపై
సముద్రాన్ని కమ్మంటూ
పైకలు చేస్తున్నవి రా! .... లంకాద్వీపపు రాజా (50)

నదులు — ప్రకృతి — ప్రతీకలుగా
లంకాద్వీపురాజు — పురాణ

నిజాం జీవనదుల్లాంటి తెలంగాణా ప్రజలకాందర్ని ఆనకోటలతో బంధించేడు వారు కూడా ప్రజావాహినికి స్వాగతం చెబుతున్నారు.

"ముత్యాల రత్నరాశి
కుప్పలుతు ఒడెవచ్చినది
ఉత్పత్తిన ఒంఘనది" (51)

రత్నరాశి వస్తుప్రతీకలుగా

సముద్రంలోని రత్నాలు దొరుకుతాయి. ప్రజాశక్తి (సముద్రం) రంగుల రత్నరాశి లక్ష్మి స్వాతంత్ర్యమిచ్చింది. భారతీయులు ఉద్రేంత నిలుపైన దీక్షతోండా తమ హృదయాలు ఇచ్చి సంపాదించుకొన్నారని భావం వ్యక్తం.

"మోసంలో ప్రభవించిన
ఆషాఢభూతి ఉబ్బాలు" (52) ఆషాఢభూతి వస్తుప్రతీకలుగా

నిజాం అధికారుల మోసప్రవృత్తి వ్యక్తం.

"ముచ్చికకు కిరీటాలు
పిచ్చిపిచ్చి సెంటార్లు" (53)

కిరీటం వస్తుగత ప్రతీకలుగా రాచరిక వ్యవస్థ అది ముచ్చికకే కావడం, వ్యవస్థ మౌల్యత్వం కోల్పోవడం సూచన

ప్రజాకేదాక పెనుపెల్లువ పెల్లువ ప్రకృతి ప్రతీకలుగా
ఉప్పొంగిన ప్రజాచైతన్యం వ్యక్తం

"ఆ చీకటి నిరంకుశుల
అంతిమ పతనముహూర్తాయు
ఆవర్తనాల పైన
ఉరుడెంబే సాక్షివ్వరు" (54)

నక్షత్రాలు పురాణ ప్రతీకలుగా నిరంకుశులని చెప్పి చెండడానికి వచ్చే భీమసేన్యులని ప్రశ్నిస్తున్నారు.

"భారతమొక వృద్ధ వట వృక్షము సుడిగాడ్పు మీరు
హేమంత ఋతు దురంత ధ్వాంతచ్ఛవి మీరలు
కంఠాలు పాంచజన్యాలు భీమగదా దండపు పనసు పెత్తె కెత్తె" (55)

| | |
|---|---|
| వటవృక్షము, సుడిగాడ్పు | ప్రకృతి |
| భీమగదా దండమ్ము, పాంచజన్యం | పురాణ ప్రతీకలుగా |

సమయమ్మిపోయిన పాత వ్యవస్థను తీవ్రమైన విప్లవోద్యమం వచ్చి ఛేదించి కొత్తవ్యవస్థకుతు వీరుల కంఠాలు విప్లవనినాదాలు స్వాగతం పలకాలి ఉద్యమాలను ఉండించడానికి భారతంలో భీముడిలా వీరులు ముందుకు రావాలని ప్రబోధిస్తున్నారు.

"ఊడేళ్ళ పాతికేళ్ళ పట్నామీముటరా
చిరుతలకు రయితలకు నీ స్రమిస్తుంటది" (56)

ఊరి దేశ్ముఖ్, జాగీర్దారులు    జంతు

పాలేళ్ళు, రైతులు    వస్తు ప్రతీకలుగా పిడుగులు పిడికిళ్ళు

రెండు వర్గాలు సూచిస్తున్నారు.

"భస్మాసురుడు వీడు త్రిభువనయోధుడు
బతుకులెండదికిన పాపాలకర్త" (57)

భస్మాసురుడు, బకుడు పురాణ ప్రతీకలుగా నిజాం దృష్టి దేనిమీద పడితే అది తప్పక దక్కించుకుంటాడు. నిజాం సామ్రాజ్యాన్ని సర్వనాశనం చేస్తున్నాడు. దేశ్ముఖ్లు, పటేళ్ళు, మొదలైన వాళ్ళని ప్రజాధనంగా భక్షింపజేస్తూ దౌర్జన్యాన్ని పురికొల్పుతున్నాడు.

"మా శిలపు దక్కా మళిలో
నాలుగున దుశ్శాసనుడా
మా పాపల నెత్తురు తర్బత్ పీల్చిన ఓ కంసధ్వంసా (58)

నిరాశ్రయులు మా బాళ్ళురా... దేశ్ముఖ్లు మీకేమి సహాయులుగా నెత్తురు ఊడ్తారు. దుశ్శాసనుడు, కంసుడు - పురాణ ప్రతీకలుగా నిజాం దుర్మార్గం స్త్రీలను అవమానించిన పైశాచిక అవగతమౌతాయి. పసిపాపలు సైతం నిరంకుశంగా హతమార్చే నిజాం కరకుపత్రాల వ్యక్తం

ఉద్రిక్త అవధులు దాటి స్త్రీలు సైతం తమ చేతుల్లో ఆయుధాలు తీసుకొని నిజాంకి ఎదురుతిరగడానికి సన్నిద్ధులయ్యారు

"తీతెండి వడిసెలను రాళ్ళు రువ్వండి
పోపొండి యిలవాడి కళ్ళు కుప్పండి

కండలరుగ ఉందరము
వంగి పాటు పడితిమి
అంసుళ్ళమున చెమటల్| మడుగులుగా కూడగా
క్రిందమీద తెలియగ | వంత చింత తీరుగక
మందిరాల మండపాల | రాబందులు కులుకగా" (59)

రాబందు జంతు ప్రతీకలో శ్రామికుడి శ్రమఫలితం పీక్కుతింటున్న నిజాం నైజరి వ్యక్తం

"పగవాడి వెన్నులో
బల్లెములు పొడవండి
భీమన్నవై పద్మ
వ్యూహాలు చీల్చండి" (60)

భీమన్నుడు, పద్మవ్యూహం } పురాణ ప్రతీకలలో సాహసంతో ముందడుగవేసి శత్రువు పన్నాగాలు ఛేదించమని వ్యక్తం.

"కంచుగద చేపట్టి| బెదిరించి ఊడగొట్టి
గడకొట్ట కదిపట్టు | వాసవెత్తి బుసకొట్టు" (61)

కంచుగద వస్తుప్రతీకలో భారతంలో భీముడు సూచితం. భీముడంత పరాక్రమంతో ప్రతీకారం తీర్చుకోమని ప్రబోధం

"మహిషాసురుని బిడ్డలే మాటువేస్తున్నారు
దుర్గవై భర్గవై చండసింహందూకి
చించి చెండాడండి నిజాంని తెగవేసి
నవరాత్రి చేయండి" (62)

మహిషాసురుడు, దుర్గ } పురాణ ప్రతీకలలో మహిషాసురుని మర్దించిన చండసింహం, నవరాత్రి

దుర్గల్లాగా నిజాంని అంతంచేసి పండుగ చేసుకొమ్మని ప్రబోధిస్తున్నారు.

"ఉదుటై భేదుటై | శ్రద్ధటై రుద్రుటై" (63)

భద్రులు, రుద్రులు పురాణ ప్రతీకలుగా కాదు(ంలూ) నిలయాన్ని తీసాలని సూచిస్తున్నారు.

సమాజములో రథం సక్రమ మార్గాన నడవడంతోడు స్వామితుడి తీతపాతి లోకం ఆగిపోతుంది.

"లక్ష్మీ నిలయాలలోన | నిరసించు కుచేలురకెక్కు పోయగా" (64)

కుచేలుడు పురాణ ప్రతీకలో పేదలతుల సంపద వ్యక్తం.

"ఎప్పుడో నశియించె మురారి ప్రశాంతి | రామాయణ కంటిలో

దినదినలు మసి యైపోలి" (65) రామాయణ పురాణ ప్రతీకలో విలయంలో ఆదర్శాలు ఎప్పుడో మసి అయిపోయాయి. ప్రభుత్వం స్వామితుడి మీద తుపాకీ ఎక్కుపెడుతుంది. ఆతని చూపుల్లో తీరాయిగా మండుతున్న ఆదర్శాలు ఆపటి నిలుపలేదు.

"శివక్షేత్రము వీడి విచ్చు లోకాన లయాగ్నికీలలు కక్కునూ" (66)

స్వామితుడి కన్నీరు ప్రవాహంలా పొంగి ప్రవహిస్తుంది. కన్నీరు దిగమ్రింగి దాచుకొంటున్నాడు. శివక్షేత్రం పురాణ ప్రతీకలో ఎప్పుడో జ్ఞాన క్షేత్రం తెరుచుకుంటుంది. ఆశ పకులు జీవన మార్గ గమ్యాన్ని తెల్సుకొన్నప్పుడు లోకంలో విలయం వస్తుంది.

(నవజగత్తు లో గాడులు తీసి ఇళ్ళ చెలియలికట్టి తేని సముద్రం ఎప్పుడూ జాగృతి సుడిలో విగ్రహం లేదు — సర్వమత సమానత్వం

కొర్పులా చక్రవర్తి పతంతిదు — అధికారానికి స్వస్తి జరిగింది

కుక్కలా గమిస్త్రాడు — అవసరాలు అరికట్టబడింది

శిబిరం కాపాడుతూ సూర్యా కుచూతీదు — అందరూ ఏకమయ్యారు విలయానికి జంపిద్దామన్నారు.

"ఎర్రని మందారాలు మహాపర్వత శ్రేణులు" (67)

పర్వత శ్రేణి ప్రభృతి ప్రతీకలలా నాయకుల (విలువనిష్ఠవంతులు) నిశ్చలత్వం దృఢత్వం, కాఠిన్యం, వ్యక్తం.

"అంగారిన మేఘంమీద | వెన్నెల తరంగం | అలికిందలే చూడారా" (68)

వెన్నెల తరంగం ప్రభృతి ప్రతీకలలో నిశ్చల వరతూ అంగారిన నాయకుల మేఘంలా కాంతి వ్యవస్థ వచ్చిందన్న ఆనందం ఉత్సాహం వ్యక్తమవుతున్నాయి.

నిజాంపాలనలో స్త్రీలకు రక్షణ లేనట్లే అనాథలకి రక్షణలేదు.

"ఆకలాక ప్రవాసనాలు | ఎంగిలాకులస్తాయి
ఇనుపకమ్ములస్తాయి | న్యాయమూర్తి గుండాల్లో
నల్లని అక్షర పంక్తులు నిషిద్ధులకు ఉరిపుస్తులు" (69)

నిజాం కాలంలో ధర్మం, న్యాయం, చట్టం ఏదైనా సామాన్యుల్ని అణగదొక్కే పాలు చేసేదే అయ్యింది. వెట్టిచాకిరి — మిగిలేది ఎంగిలాకు తిరగబడితే — సంకెళ్ళు న్యాయం అడిగితే — ఉరిశిక్ష.

"తడుపాక బాదం ఆకు మా చెంపల తూపుల్లా తమ్మలమల్లు" (70)

బాదం ఆకు — తమ్మలమల్లు ప్రభృతి ప్రతీకలలో రక్షణ ఇవ్వలేని సమాజం అనాథల్ని సృష్టించింది. అవ్యవస్థలో బాధలు కాతి తడుపులా తనిడాకొంటలా

పుచ్చుకునేలా చూస్తున్నారు.

సాయుధ గెరిల్లాల పోరాటం జరుగుతుంది. విద్రోహకారులని చూస్తే తెలంగాణాలో ఎక్కడైనా 'బండికట్లు' ఎదురౌతాయి. అమాయకులను మట్టు పాలు చేసినందుకు "బదిలీ చెల్లు!"(71) ప్రాణఫలం తీర్చుకున్నారు. బదిలీ చెల్లు వైయక్తిక ప్రతీకలో గెరిల్లా నాయకుల వ్యక్తం.

"ఇక్కడేకదా నీవు భాషాజీవిని చెరబట్టింది"(72)

గ్రంథాలయాలలో చలిమంటలు వేసుకున్నారు. ప్రజ మాతృభాష చదువుకోని నిర్బంధంగా ఉర్దూ చదువుకోవాల్సి వచ్చింది.

"ఏ కాన్తా కంఠం పెల్లున పగిలిందో
ఏ స్కంధం మృత్యువును కంఠస్థల మంచిందో
శతకోటి రావణుల కాష్టాలు నీకోసం మండుతున్నాయి"(73)

రావణాసురుడి కాష్టం పురాణ ప్రతీకలో నిజాం బలగాంతో తప్ప చితి ఆరేటిది కాదని వ్యక్తం.

నిజాంకి శిక్షా పత్రాన్ని సమర్థించేది అభ్యుదయకవి. సాయుధ విప్లవ పోరాటంలో కామ్రేడ్స్ ఎంతో జాగరూకతతో ఉన్నారు. నిజాంతో చేతులు కలిపి భూస్వాముల జీవితముక్తి కోసం పాటుపడే వారిని నిజాంకి అప్పగించి లాభాలు పొందుతామనుకుంటున్నారు. విప్లవ వీరులతో కలిసి-నట్లు నటిస్తూ ప్రక్కలో పాములా నిజాంకి వార్తలు చేరవేస్తున్నారు. అలాంటి వారికి విప్లవ వీరుల హెచ్చరిక.

"చెబుతున్నాను విను! వైతరణిలో కాలుజారుతుంది

అమాంతంగా పాతాళంలోకి పడిపోతావు

స్వయం కృతాపరాధంలోకి దిగజారిపోతావు" (74)

వైతరణి పాతాళం పురాణ లోకాలలోకి స్వార్థ పరుల పతనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

"భీకరాగ్ని జ్వాలా మాలికల కాళిక" (75)

కాళిక పురాణ లోకాలలో ప్రజానీకం అన్యాయాన్ని అధర్మాన్ని మట్టుపెట్టడానికి అగ్నిజ్వాలలు కురిపిస్తారు. ప్రజానీకానికి ఎదురు తిరగడానికి నిజాంశక్తి చాలదని వ్యక్తం.

"పట్టపగలు నడిరోడ్డున నల్లతాచు పాములు
చెట్టు చాటున కోరలు చాచిన క్రూరమృగాలు
కమ్ములలో నాదిరి పసిగడుతున్న అడవిపందులు
నదీగర్భంలో తుంప్రు చిమ్ముతున్న భారీజంతువులు . .
. . . కనిపెట్టి కాలు ముందు పెట్టండి" (76)

తాచుపాములు

క్రూరమృగాలు, అడవిపందులు, మొసళ్ళు జంతుప్రతీకలలో ఉన్నవ వీరులని పట్టుకోవడానికి నిజాం ఏర్పరచిన గూఢచారి ముఠాలు, ఉన్నవాన్ని చల్లార్చడానికి, ఉన్నవ వీరులని పట్టుకోవడానికి వస్తున్న వలలు గమనించుకోమని హెచ్చరిస్తున్నారు

"కలుపుకోసం వచ్చిన కాపులు కష్టజీవులు
జనం నాడి తెలుసుకోవచ్చిన సిలువాలూ, భామలు

చెప్పండి ప్రాణ మిత్రులారా సర్వం సిద్ధంగా ఉందని" (77)

విప్లవ వీరులు దేశ పరిస్థితులెలా ఉన్నాయో తెలుసుకుంటూ ఉంటారు. కాకులు నెలబాలులు, భానులు అంటు ప్రకృతి ప్రతీకలుగా వార్తలు అందజేయడానికి కొందరయితే విప్లవాన్ని విజయవంతం చేసి ప్రవాసమలదాయానికి వెలుగిచ్చే వీరులు కొందరు. విప్లవ వీరులకి పరిస్థితి తెలియజేస్తున్నారు.

"తెలుగు గడ్డ మీద దీర్ఘ హేమంతమంతమై
నవయుగోజ్వల సౌఖ్య వాసంత మరుదెంచు" (78)

దీర్ఘ హేమంతం వాసంతం ప్రకృతి ప్రతీకలుగా నిజాం పరిపాలనా కాలంలో తెలుగు గడ్డ మనుష్యులను గడ్డ కట్టించింది ఆ వ్యవస్థను సమాప్తమొందించి సౌఖ్యాన్ని తెచ్చే కాల మొస్తుందని వ్యక్తం చేస్తున్నారు.

"రావణులు మారీచ కీచకులు వంచకులు
యుగధర్మ మెదురీది భస్మమై పోయారు
హిట్లర్లు టోజోలు జార్లు గారింగులు
యుగధర్మ మెదురీది మట్టిలో కలిశారు" (79)

రావణుడు, మారీచుడు, కీచకుడు – పురాణ ప్రతీకలుగా నిజాం వంచకుడు నియంత నిరంకుశుడు అనే భావాలు వ్యక్తం. హిట్లర్లు, టోజోలు, జార్లు గారింగులు చారిత్రక ప్రతీకలుగా యుగధర్మాన్ని కాదన్నందుకు నాశనమయ్యారు నిజాంకి అదే గతి వ్యక్తం.

"భస్మాసురుడికి పట్టే భరతంబు పట్టింది" (80)

భస్మాసురుడు పురాణ ప్రతీకలో నిజాం ప్రజలని హింసలలో అంతు చూడాలనుకుంటున్నాడు.

చివరికి తన అంతం తానే చూసుకొని శిలకి తెచ్చుకుంటున్నాడు.

"తెల్ల నెత్తురు తాగి కైపెక్కిన బెబ్బులులు" (81)

తెల్ల బెబ్బులులు జంతు ప్రతీకలుగా సాధుత్వానికి క్రూరత్వానికి సంఘర్షణా వ్యక్తం. లేడి సాధు జంతువు. తెల్ల నెత్తురు తాగి కైపెక్కిన బెబ్బులులా నిజాం పీడిత ప్రజలను దోచి ఆ సంపదలో విలాసాలలో తేలుతూ కైపెక్కి ఉన్నాడని ప్రబోధం.

"అమరవీరుడతడు అమృతమే తాగాడు" (82)

అమృతం పురాణ ప్రతీకగా మరణంలేని గెల్లా వీరుడు ప్రజాహృదయాల్లో అమరుడనే భావం వ్యక్తం.

"మరణించిన మన తమ్ముల అంతరాత్మను తెలుపుతాయి
దేహానికి ఉక్కుకవచమై రక్షాబంధనమై, దీక్షా కంకణమై' (83)

చిరకాలం నిలుస్తాయి. ఉక్కుకవచం, రక్షాబంధనం, దీక్షాకంకణం వస్తు సంప్రదాయ ప్రతీకలుగా విప్లవ వీరుల త్యాగనిరతిలో విజయం తలిగినా ఉద్యమం ఫలించింది కొందరు వీరులు అభిమన్యుడిలా బలైపోయారు. అయినా ఉద్యమం ఆగిపోకుండా పోరాటం సాగించాలనే ఆకాంక్ష యొక్క పట్టుదల వ్యక్తం.

"నాజీ నైజాం రాక్షస రాజ్యాన్ని
పోలీసుల దౌర్జన్యాల రక్తంలో
మన తమ్ముల ఆత్మల శాంతికి
దోసిళ్ళతో తర్పణం ఇద్దాం!!" (84)

తర్పణం వైదిక ప్రతీకగా నిజాం రజాకార్లతో పాటు పోలీసుల జులుం కొండా ప్రజలను భరించారు. విప్లవ సందేశాలను అందించిన అన్నదమ్ముల ఆత్మశాంతికోసం

మిగిలిన వీరులు కార్యోన్ముఖులవుతున్నారు.

"గాఢనిద్రలో కూర్కిన సింహాలన్నీ
నేటికి జూలుదులిపి మీసరాంచెన్" (85)

సింహం జంతు ప్రతీకలో తమకు జరిగిన అన్యాయాలు తెలుసుకొని స్వేచ్ఛకై మత్తును వదుల్చుకొని చైతన్యవంతులై బానిసలు బండేలు ఒకటయ్యారు.

"సాధరణబానిసలే / కష్టితులగు సైనికులగు / క్షణంలోనే మెరుపులై /
విశ్వంలో వెలుస్తారు" (86) మెరుపు ప్రకృతి ప్రతీకలో నేడు సాధారణమైన వారే సాహసులై శక్తివంతులై విలయాన్ని ప్రళయాన్ని తెస్తారు.

రక్కసుల "రక్కసులను ప్రళయకాలకాళికలై" (87)

కాళిక పురాణ ప్రతీకలో నారీమతల్లులు ఉగ్రరూపంలో అన్యాయాన్ని చెండాడుతారని వ్యక్తం.

"ఈ యాగం ఫలిస్తుంది / రాక్షససంహారోత్సవ
మహాక్రతువు ఫలిస్తుంది / ప్రయత్నాలు ఫలిస్తాయి" (88)

యాగం క్రతువు వైదిక ప్రతీకలలో ప్రయోగ తూర్చిన విప్లవ సమరం విజయవంతమవుతుందని వ్యక్తం.

"ఈ తెలంగాణా యందు దీపావళివి
భీకరశుభదినాలు" (89) దీపావళి వైదిక ప్రతీకలో విప్లవం సూచ్యం.

"నాడు మానవతీ నిలయసంబులందు నాగసర్పాలు తలెత్తి సాల్చునాడు" (90)

నాగసర్పాలు జంతుప్రతీకలో నిజాం రాజ్య పరిపాలన రూపుమాపడానికి స్త్రీలలా వీరులెన్నో పగబట్టారని వ్యక్తం.

"తరతరాల స్వప్నాల సుందర ఫలము/ స్వైర భారత భూమి చూపబడెనో తీరా

విషము కక్కించినాడు నాల్కించినాడు మా నిజాం రాజు జన్మజన్మాల బూజు" (91)

స్వాతంత్ర్యం సంపాదించామన్న సంతృప్తి పొందనివ్వకుండా నిజాం వ్యవస్థని విఘ్న కల్లోలం చేయుస్తున్నాడు. బూజు వస్తుగత ప్రతీకలా వదిలించుకోవాలసిన వాడని వ్యక్తం.

"నిజాం నృపతి తాళము తీసిన పెద్ద పెద్ద బంగారు।

బొక్కసాల పసికట్టను తెల్లదళారి/ అంతలా చేరయు తాగె" (92)

భారతీయులను ఎదుర్కోడానికి నిజాం అందించిన ధనాన్ని అందుకొని బ్రిటిష్ వ్యాపారులు ఆయుధాలు అందించారు.

"పరమ నిశాత ధారలను పచ్చని గడ్డి వదిల్చినట్లు

రాజరికపు లేకుల చెట్టును చల్లగ ధీరగా కరమెత్తినట్టి

నుస్సరవేడి వీరుడు" (93)

పచ్చిగడ్డి, పరమ నిశాత ధార ప్రకృతి వస్తు ప్రతీకలుగా నిజాం వ్యవస్థని వీరుడు తొలగించగలిగాడు. వీరుడికి విజయం లభించింది. సంఘం సూర్యుడు ప్రజలకు తెలుపుతున్నాడు.

"రాలిపడిన తారకల పండ్లూడిన

ఆకాశపు బోసికలు దివాలాలు

అందులా నిరసించే తెలుసుల దివాంధాలు" (94)

దివాంధాలు జంతుప్రతీకలుగా సంఘం సూర్యుడు ప్రసరించే చైతన్యవంతమైన శక్తిని లక్ష్యపెట్టని చూడలేని నిజాం అతని అనుచరులు వ్యక్తం.

"కల్పతరువు క్రింద పెరిగిన గడ్డి మొక్కలకు
భూమిలో ఆహారం తీసుకునే భయం / ఉండదని ధీమాగా
నిటారుగా నిలుచుని పలాయి!" (95)

కల్పతరువు గడ్డి మొక్క పురాణ ప్రకృతి ప్రతీకలతో సత్య సమృద్ధిని చేకూర్చి నిజాం రైతుని మీద ఆధారపడ్డ వాళ్ళని సూచిస్తున్నారు.

"నేలమీదకి ఎగిరొచ్చిన రబ్బరు బంతి / కసికొద్దీ పైకెగిరి లేస్తుంది"
" గండుపిల్లి చావబాదితే ముందు నీ రెండు కళ్ళు పీకేస్తుంది" (96)

Newtons third law of motion as " To every action there is an equal and opposite reaction" అనే వైజ్ఞానిక విషయంతో చర్య — ప్రతిఘటన వ్యక్తం చేస్తున్నారు. గండు పిల్లి జంతు ప్రతీకలతో రెచ్చిపోయినపుడు వచ్చే తీవ్రమైన తిరుగుబాటు సూచిస్తున్నారు.

నిజాం పరిపాలనలో దౌర్జన్యాలు శాసనవీరులలో పక్షిప్రతీక నిరసిస్తున్నారు. వారి జీవితాలకి భద్రత లేదు.

"పడగలు విప్పి ఆడుతున్న విషభుజంగాల మధ్య
నివసిస్తున్నట్లు తలలు తెంచుతుంది. ప్రతి పక్షి
కళ్ళు బయటపెట్టిన పులిపంజాల మధ్య చిక్కి
పక్షుల బతుకు భయంకరంగా నిర్వహిస్తున్నది" (97)

విషభుజంగం, పులిపంజా జంతుప్రతీకలతో భయంకరమైన క్రూరమైన నిజాం దౌర్జన్య ప్రవృత్తి వ్యక్తం. నిజాం పాలనలో అన్యాయపు మెట్లనుంచి విజయానికి వెళ్ళే దారినిండా "ముళ్ళకరాళ్ళు, తేళ్ళు, గండుచీమలు, పడగెత్తిన పాములు" (98) వస్తు జంతు ప్రతీకలతో బాధించే మార్గం వ్యక్తం.

1) తెలుగు నవలల్లో సామాజిక చైతన్యం, సంపత్‌కుమార పి. పుట 264.
2. తెలంగాణా విమోచనోద్యమం - తెలుగు నవల, వరవరరావు పుట 38.
3. రైతుబిడ్డ, అగ్నిధార, దాశరథి కవిత, దాశరథి పుట 15.
4. తెలంగాణా సమరగీతం, సర్పయాగం, రెంటాల పుట 24.
5. తెలంగాణా సమరగీతం సర్పయాగం రెంటాల పుట 25
6. సాగర సంగమం
7. ” త్వమేవాహమ్ ఆరుద్ర పుట 65.
8. ” ” ” ”
” ” ” ” 65
9. ” ” ” ” 69
10. ” ” ” ” 7.
11. రణన్నినాద చిత్రఫలకం, భువనఘోష కె.వి. రమణారెడ్డి పుట 43.
12. ” ” ” ” 43.
13. ” ” ” ” 43.
14. ” ” ” ” 43.
15. తెలంగాణా సమరగీతం సర్పయాగం రెంటాల పుట 27.
16. తె ” ” ” ” 28
17. ముక్తఛాయ, రుద్రవీణ దాశరథికవి, దాశరథి పుట 127.
18. దీపావళి అగ్నిధార దాశరథికవిత దాశరథి పుట 100.
19. శ్వాసాంకువు భువనఘోష కె.వి. రమణారెడ్డి పుట 28.
20. శ్వాసాంకువు, భువనఘోష కె.వి. రమణారెడ్డి పుట 28.
21. శ్వాసాంకువు ” ” ” 28.
22. పాలపిట్ట, ఉదయిని, గంగినేని వెంకటేశ్వరరావు పుట 33, 34, 35.
23. హిమజ్వాల, అగ్నిధార, దాశరథికవిత దాశరథి పుట 68.
” ” ” ” ” 68.
24. ” ” ” ” ” 68.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 25. | ఉస్సురనిదవు, | అగ్నిధార, | దాశరథికవిత, | దాశరథి | పుట 69. |
| 26. | 'మల్లీ'తుమ్మలు | ,, | ,, | ,, | పుట 79. |
| 27. | ,, | ,, | ,, | ,, | పుట 79 |
| 28. | నిరుపేదా | ,, | ,, | ,, | పుట 86. |
| 29. | నిరుపేదా | ,, | ,, | ,, | పుట 86. 87 |
| 30. | తరతరాలకలతనిదు), | అగ్నివీణా, | అనిసెట్టి | . | పుట 48. |
| 31. | ,, | ,, | ,, | | ,, 48. |
| 32. | తీవండి తీవండి మానవులారా | అగ్నివీణా | అనిసెట్టి | | పుట 46. |
| 33. | రండు రండు తీసుకుందు | అగ్నివీణా | అనిసెట్టి | | పుట 26, 27 |
| 34. | ఈ అలికారు వచ్చింది రండి | ,, | ,, | | పుట 51 |
| 35. | మృత్యుసంగీతం | అగ్నివీణా | అనిసెట్టి | | పుట 89. |
| 36. | అనలదాహం | అగ్నిధార | దాశరథికవిత | దాశరథి | పుట 106. |
| 37. | ,, | ,, | ,, | ,, | ,, . |
| 38. | ,, | ,, | ,, | ,, | ,, 107 |
| 39. | ,, | ,, | ,, | ,, | ,, 107 |
| 40. | అనలపతాకం | పులిపంజా | పురిపండా | పుట | పుట 26. |
| 41. | ,, | ,, | ,, | ,, | ,, |
| 42. | ప్రస్థానము, | భువనఘోష | కె.వి.రమణారెడ్డి | పుట | పుట 28. |
| 43. | తెలంగాణా | ఉదయని | గంగినేని | . | పుట 4. |
| 44. | ,, | ,, | ,, | | పుట 46 |
| 45. | ,, | ,, | ,, | | పుట 46 |
| 46. | పల్లెపల్లె క్షేత్ర, | అగ్నిధార, | దాశరథికవిత, దాశరథి | | పుట 110, 111 |
| 47. | నడిగడ్డ | అగ్నిధార | ,, | | పుట 108 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 48. | నడిగడ్డ | అగ్నిధార | దాశరథి కవిత | దాశరథి | పుట 108 |
| 49. | " | " | " | " | పుట 108 |
| ౫0. | " | " | " | " | పుట 109 |
| ౫1. | " | " | " | " | పుట 109. |
| ౫2. | సాగరసంగమం | త్వమేవాహమ్ | | ఆరుద్ర | పుట 63. |
| ౫3. | " | " | | " | పుట 65. |
| 54. | " | " | | " | పుట 73. |
| 55. | శ్రీవాత్రపు | భువనఘోష | | రమణారెడ్డి | పుట 28. |
| 56. | " | " | | " | పుట " |
| 57. | " | " | | " | " " |
| 58. | " | " | | " | " " |
| 59. | " | " | | " | " " |
| 60. | తెలంగాణా సమరశంఖారం, | సర్పయాగం | | రెంటాల | పుట 24. |
| 61. | " | " | | " | " 25 |
| 62. | " | " | | " | " 26 |
| 63. | " | " | | " | " 26 |
| 64. | మల్లెంచు రథములు, | అగ్నిధార, | దాశరథి కవిత్వ, | దాశరథి | పుట 70, 71 |
| 65. | " | " | " | " | " 70 |
| 66. | " | " | " | " | పుట 70, 71. |
| 67. | పాలుపాట | యుద్ధపర్వం | ఉదయని, గంగిశెట్టి | వ | పుట 40, 41 |
| 68. | " | " | " | " | పుట 43 |

| | | | | |
|---|---|---|---|---|
| 69. | ఎవరికివ్వాలనీయువిరు, | ఖడ్గసృష్టి | ఆరిసెట్టి | పుట 82 |
| 70. | " | " | " | " 80 |
| 71. | శిక్షా పత్రం | ఉదయిని | గంగిశెట్టి | పుట 63 |
| 72. | " | " | " | " 63 |
| 73. | " | " | " | " 64 |
| 74. | " | " | " | " 62 |
| 75. | " | " | " | " 64 |
| 76. | బహిరంగలేఖ II | " | " | పుట 68 |
| 77. | బహిరంగలేఖ I | " | " | పుట 53 |
| 78. | బానిసల దండయాత్ర | వజ్రాయుధం | సోమసుందర్ | పుట 45 |
| 79. | " | " | " | " 46 |
| 80. | " | " | " | " 45 |
| 81. | " | " | " | " 51 |
| 82. | " | " | " | " 53 |
| 83. | " | " | " | " 59 |
| 84. | " | " | " | " 59 |
| 85. | " | " | " | " 61 |
| 86. | " | " | " | " 61 |
| 87. | " | " | " | " 62. |
| 88. | " | " | " | " 62, 63. |
| 89. | ముక్త్యాల | కుదిరితే | దాశరథిరచిత, దాశరథి | పుట 127. |
| 90. | " | " | " " | " 127 |
| 91. | " | " | " " | " |
| 92. | " | " | " " | " 128 |
| 93. | " | " | " " | " 128. |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 94. | ప్రజాస్వామ | తెలంగాణా | కుందుర్తి | ఫిబ్ | 25 |
| 95. | రాయబారం | " | " | ఫిబ్ | 27. |
| 96. | " | " | " | " | 29. |
| 97. | అజ్ఞాత | " | " | ఫిబ్ | 41. |
| 98. | ఉపసంహార | తెలంగాణా | కుందుర్తి | " | 91. |

పెట్టుబడిదారీ వర్గం:- బాలసారి పెట్టుబడిదారి వ్యవస్థలో కడుపు-చేత పట్టుకొని పల్లెవిడిచి పట్నాలకి పరుగులు తీసే శ్రామికుడికి ప్రతీక. పెట్టుబడిదారి వ్యవస్థలో గ్రామీణ జీవన విధానం, కులవృత్తులు, స్వయంపోషకమైన గ్రామీణ వ్యవస్థ దెబ్బతిన్నాయి. ఫ్యూడల్ వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు, శ్రామికులు పెట్టుబడిదారీ వ్యవస్థలో పట్టణాలకి తరలించబడతారు. పెట్టుబడిదారు తన సంపదను పెంచుకొంటూంటే కడుపుకు సరిపడా తిండిలేని శ్రామికుడు రోజు రోజుకి మరింత అగాధానికి పోతున్నాడు. సంపన్నుడికీ, శ్రామికుడికీ మధ్యదూరం బూర్జువా వ్యవస్థలో ఎక్కువగా కనిపిస్తుంది. అందువల్ల పీడక పీడిత వర్గాలేర్పడతాయి. తిండికోసమే, పుట్టినపాటినుంచి పెనవేసుకొన్న తల్లిని పల్లెను వదిలి బాలసారి పట్నానికి ప్రయాణమయ్యాడు. తల్లి ఏదోవిధంగా ఇక్కడే రోజు గడపకూడదా? అనే ప్రవృత్తి కలిగింది. దారి కూడా తెలియని బాలసారి మూడురోజులు నడిచినడిచి జ్వరంతో ఆధారం కనబడక అయోమయంలో కడలిసముద్రంలో నావలా అయ్యాడు

"మబ్బుపట్టి, గాలికొట్టి
వానవస్తే, వరదవస్తే | చిమ్మచీకటి క్రమ్ముకొస్తే
దారితప్పిన బాలసారికి | ఎంతకష్టం." (1)

మబ్బు, గాలి, వాన, వరద ప్రకృతి ప్రతీకల ద్వారా (మబ్బు) అతని గమ్యం ఒక స్థిరరూపంలో లేదు. ఒక్కో నిమిషంలో మనస్సు ఎందుకు బయలు దేరేమో? అని ఊగిసలాడుతూంది (గాలి) కానీ కాలే కడుపు ముందుకు నడవమంటుంటూ జ్వరంతో బాధపడుతూ కష్టాలపాలయ్యాడు.

అతడి కన్నీటి వాన లాగే ఉధృతమై వరదై అతడిని ముంచెత్తుతోంది. తనకోసం ఎదురుచూసే తల్లి సన్నంగా తల్లి కళ్ళు వర్షిస్తున్నాయి. కళ్ళు మండుతూ జ్వరతీవ్రతతో భరింపరాని శిరోవేదనతో ఉన్న బాలుసారికి ఆఖరి ఘడియలు ఆసన్నమయ్యాయి.

"సుద్దిచీకటిలోన గూబలు
ఘూంకరించేయి / వాన విలసి మబ్బులో ఒక
మెరుపు మెరిసింది / వేగు·జామును తెలియజేస్తూ
కోడి కూసింది / విడిన మబ్బుల నడుమనుండి
వేగుచుక్క వెక్కిరించింది" (2)

గూబ జంతు ప్రతీక ద్వారా వెలుగు చూడలేని పెట్టుబడిదారీ వ్యవస్థ సూచిస్తున్నారు. వాన వెలవడం ప్రకృతి ప్రతీకతో బాలుసారి మరణంతో అతడి కష్టాలు తీరేయని వ్యక్తం. మెరుపు ప్రకృతి ప్రతీక ద్వారా సామాన్యులలో జాగృతి వస్తుందనే ఆశాభావం. కోడికూత (జంతు ప్రతీక) మరొక కొత్త ఉదయాన్ని సూచిస్తోంది. విడిన మబ్బులు, వేగుచుక్క ప్రకృతి ప్రతీకల ద్వారా స్పష్టమైన వ్యవస్థని, అదే సామ్యవాదం అని సూచిస్తున్నారు. సామ్యవాద వ్యవస్థే మార్గదర్శకం కార్మికుడు తన కష్టాలనుండి విముక్తుడవటానికి. ఇలా బాలుసారులు ఎందరో దిక్కులేని మరణానికి కారణమైన పెట్టుబడిదారీ వ్యవస్థని వెక్కిరించింది మార్గదర్శి ఐన వేగుచుక్క.

వర్గ వ్యవస్థగల సమాజంలో పెట్టుబడిదారు సమస్త సంపదలనుభవిస్తున్నాడు. శ్రామికుడు కనీస అవసరాలకే కరువు వాచి పేదగానే మిగిలిపోతున్నాడు. వృద్ధాప్యంలో భద్రత లేని సమాజంలో భిక్షమెత్తుకోవడమే తప్ప మరొక మార్గం లేదు. ఒకొక్కడు పుట్టింది మొదలు గిట్టేవరకు కనీసావసరాలు సమకూరక భిక్షాటనే వంశ పారంపర్యంగా జరుగుతోంది. సమాజంలో ఇటువంటి లోపాలని పెట్టుబడిదారు ఎంతవరకు పరిష్కరించగల్గుతున్నాడు?

భిక్షువృద్ధురాలు, ఆకలి కుంపటి, భిక్షమెత్తుకోవడానికి కూడా శక్తిలేక ఇంతకన్నా కనాకష్టంగా ఉంది. ఆమె రూపం. చలినుంచి కాపాడుకోవడానికి సరైన బట్టలేదు. ఏళ్ళతరబడి జీవితంలో ఏ మార్పులేక బండరాయిలా పడి ఉంది.

"ఆ స్త్రీ మరణిస్తే
ఆ పాపం ఎవ్వరిదని
శిశిరగాలి ప్రశ్నిస్తూ
వెళ్ళి పోయింది." (3)

శిశిరగాలి ప్రకృతి ప్రతీక. సమాజంలో వాతావరణాన్ని సృష్టించిన (పెట్టుబడిదారు, శ్రామికుడు, సంపదలు, ఉత్పత్తి సాధనాలు ఒకరి చేతిలో ఉండిపోవడం. రాజకీయం, మతం, ధర్మం, న్యాయం అన్నీ అనుకూలంగా మార్చుకోగల వర్గన్యాయాలు) సమాజానికి ప్రతీక.

"ఎముక ముక్క కొరుక్కు తింటూ
ఏమీ అనలేదు కుక్క
ఒక ఈగను పడతోసుకు
తొందరగా తొలగె తొండ"
"ఇది నా పాపం కాదని
ఎగిరి వచ్చి ఎంగిలాకు!" (A)

కుక్క, ఈగ, తొండ ఎంగిలాకు జంతు, వస్తు ప్రతీకలలో పెట్టుబడి దారు స్వార్థపరుడై ఇతరులని పట్టించుకోని ప్రవృత్తి. బలహీనులని దోచుకుతినే ప్రవృత్తి.. సమాజంలో విభాదాలకి అసమానతలకి ఉపయోగ మవ్వని ప్రవృత్తి వ్యక్తం

పీడితులు తమకు జరిగిన అన్యాయాన్ని పీడకుల వర్గస్వభావాన్ని విదితమయ్యేలా చెబుతున్నారు.

శ్రామికులంతా కలిసి వస్తుసముదాయాన్ని తయారు చేస్తున్నారు. అవన్నీ పెట్టుబడిదారు ఉత్పత్తిశక్తులు తనవేనన్న భావంతో అధికారంగా స్వాధీనం చేసుకుంటుంటే శ్రామికులు అన్యాయం అంటారు. బూర్జువా కర్మ సిద్ధాంతాన్ని వల్లెవేస్తాడు.

"ఎద్దుల్లాగ పనిచేసి మమ్మల్ని
మొద్దుల్ని మొరటుల్ని చేసి
ముద్దకి కూడా దూరం చేసేడు
ఘోరం ఇది దారుణం ఇ. దంటే

Contn.

ఆచారం| అడుగు దాటరా" దంటాడు" (5)

ఎద్దు జంతు ప్రతీకలలాగా నిద్రాగంధ లేకుండా నిరాటయంత్రంగా పని చేసుకుపోయేది ప్రవృత్తి వక్రం. శ్రామికుడు వెయ్యి పుట్లు పండించి వడ్లు బస్తాలకెత్తించి భూస్వామి ఇంటికి పంపిస్తున్నాడే కాని తన కడుపు ఎందుకు నిండడం లేదు తెలుసుకోలేక, తెలుసుకొన్నవాడు మతం అధికారం, అనే అడ్డంకులు భూస్వాములు కల్పించి అడుగు ముందుకు వెయ్యనీకుండా చేస్తున్నారు. అనాదిగా జరుగుతోంది దానికి మార్పు అవసరం అంటాడు. "వాడు" పెట్టుబడిదారుకి, భూస్వామికి వ్యక్తిగత ప్రతీక. కడుపునిండని శ్రామికుడు పనిచేయలేనని పనిముట్లు క్రిందపడేస్తే దౌర్జన్యం అంటాడు. కర్మ, ఆచారం, దౌర్జన్యం ఈ మూడు శ్రామికుణ్ణి బంధించే బంధనాలు. ఈ మూడింటికి లొంగని కార్మికుడికి విప్లవం వస్తుంది. అది ఉత్పత్తి శక్తులని, సాధనాలని ఆస్తులుగా ఉంచుకొని శ్రామికుణ్ణి పీడిస్తున్న పీడకులకి, కడుపునిండని శ్రమదోచుకోబడుతున్న శ్రామికుడికి మధ్య.

శ్రమ జీవులు కలిస్తే లవణ సముద్రం. వీరి సంఘటిత శక్తిలో ప్రపంచంలో చంద్రుడు లాంటి ఆహ్లాదకరమైన భవిష్యత్తు వస్తుంది.

"లవణ సముద్రం పెంచిన
భవితవ్యం – అమృతకిరణ
చంద్రబింబం – పౌర్ణమి" (6)

సముద్రం } ప్రకృతి
చంద్రుడు } ప్రతీకలుగా

సముద్ర మథనంలో చంద్రుడుదయించాడనీ పౌరాణికాంశాన్ని గుర్తుకు తెస్తున్నారు. ప్రాచీన నివాసులు మాత్రం చీకటింటి తలుపులు తీస్తున్నారు.

"ఎగిరిన చిన్నచిన్న పర్వతాలు
రాబందులు" (6)

పర్వతాలు రాబందుల
ప్రకృతి జంతు ప్రతీకలుగా
సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారులు

బలాన్ని చూపిస్తూ ప్రజలను పీక్కు తింటూంటే శవాలుగా మార్చి వందుకు శవాల ప్రాణాలు పోరాడుతునే ఉన్నాయి. దేశం కోసం పోరాడేరు వీరులు. భారత దేశంలో నాయకులు దేశాన్ని సర్వజన సుఖమయం చేయకుండా సమాధిరాళ్ళనే ఎత్తుగా సింహాసనాలు వేసుకుంటున్నారు. వీరుల సమాధుల ముందు నమ్రతలో పాలించడానికి బదులు ఆశాలకే దొంగిలిస్తున్నారు. కొత్త రకం నాయకులు. సామాన్యుణ్ణి వెలుగులోకి వచ్చి జ్ఞాన దీప్తిని వెలిగించుకోనివ్వకుండా చీకటిలో మూసేస్తున్నారు. తరాలుగా మంటను మింగిన మానవులకి హద్దు తుపాకి గుళ్ళే.

ఓ ప్రాచీదిక్ నివాసులార!
రైతులార! రుద్రులార! మరచక్రం గిరగిర తిప్పే కూలీల్లార
వీరభద్రులార! మీకేనా, చీకటింటి తలుపులూని పిలుస్తోంది
రక్తకషాయం కిరకిర! (7)

రుద్రులు వీరభద్రులు పురాణ ప్రతీకలుగా రైతులు కూలీలు ఉద్యమం ద్వారానే వెలుగు తెచ్చుకోగలరని వ్యక్తం చేస్తున్నారు.

పెట్టుబడిదారి వ్యవస్థలో బొచ్చె చేతికి వచ్చిన భిక్షమెత్తే నరుడు అవతారుడవుతాడు.

"నటరాజు ప్రళయంగా తాండవిస్తాడు
బొచ్చె నగ్నవుతుంది / బిచ్చం అగ్నిఅవుతుంది
అందాక వచ్చేండి విరగబడి వచ్చేండి" (8)

శ్రామికుడి శ్రమ తగ్గ ఫలితం అందటంలేదు. శ్రామికుడి శ్రమశక్తిలో కులాసా జీవితానికి అలవాటుపడి, శ్రామికుడి ఆక్రందనని వినిపించుకుంటున్నాడే కాని కార్యాచరణ చేయడంలేదు. నటరాజు తాండవం పురాణ ప్రతీకలో శ్రామిక శక్తికి జరుగుతున్న అన్యాయానికి పరిహారం శివపుడు ప్రళయం విలయం సూచిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిందన్న ఆనందంలో గీతాలు పాడుకుంటూ ఉంటే కారునల్లని చీకటి కమ్మింది. నల్లదొరల దోపిడి అచ్ఛిన్నంగా సాగేందుకు నేటి పరిస్థితులు అనుకూలిస్తున్నాయి. సామాన్యుడు తెల్లదొరల బానిసత్వం నుంచి నల్లదొరల బానిసగా మారాడు.

"నాతల్లుల ఆత్మహత్యలకి / కారణభూతులు / కసాయి దొంగలు
గాదికింద పందికొక్కులు / నట్టింట నల్లత్రాచులు" (9)

పందికొక్కులు
నల్లత్రాచులు | జంతు ప్రతీకలలో

సంపదని దొంగతనంగా అనుభవిస్తున్నారు. ఇంత భయంకర సర్పాలుంటే సామాన్యుడి జీవితం ఎలా ఉంటుందో వర్ణింపజేస్తుంది.

"ఈ చీకటి | పెను చీకటి | ఇదిగో విముక్తికి కూత
ఇదిగదిగో | వేగు చుక్క | కోడికూత వేగు చుక్క" (10)

చీకటి, వేగుచుక్క | ప్రకృతి
కోడికూత | జంతు ప్రతీకలుగా ఆశాభావం వ్యక్తం

కొత్త వ్యవస్థ వస్తుందనే కొత్త వెలుగు కొత్త మార్గం సూచిస్తున్నారు ఆ మార్గమే అభ్యుదయ పథం.

స్వాతంత్ర్యం రాకముందు స్వాతంత్ర్యం పొందిక జీవం సుభిక్షమవుతుందని ప్రజలు ఆశలు పెంచుకున్నారు. కాని స్వాతంత్ర్యం పొందిక

"మతాల రంగు ముసుగులా| ధనికుల కాలికి మసిముచ్చుల
తెల్లబట్టల నల్లని దొంగలు| సమభావం సంక్షేమం
సమాధి చేసిన సమాధిగాళ్ళు | పోరికరిచిన పరాన్నభుక్కులు" (11)

సమాజంలో ఉన్నారంటూ అభ్యుదయకవి ప్రజా సంక్షేమాన్ని ఆశిస్తూ నల్లదొరలకు బానిసలు కావద్దని ప్రబోధిస్తున్నారు.

నల్లదొంగలు
పరాన్నభుక్కులు | వైయక్తిక జంతు | ప్రతీకలుగా

కొందరు నాయకులు స్వార్థపరులై లంచాలు తింటూ మోసాలు చేస్తూ సమభావాన్ని సమాధి చేస్తున్నారు. దేశ సంపద ప్రజలందరికి దక్కితే అడ్డదారులు తొక్కి వీరు ఆ సంపదని దోచుకొంటున్నారు. పెట్టుబడి దారుల ఆశలు వేరుపురుగులై సామ్రాజ్యాలు కూల్చివేశాయి. ప్రజలు చైతన్యంతో

ముందడుగు వేయడమే

"అగ్నిపర్వతం బద్దలవడం" (12) (ప్రకృతి ప్రతీక)

"ప్రాణత్యాగంలా | రక్తంలా | బలిలా | కరశృంఖలలా
నవోదయం నాట్యమాడింది | పెట్టుబళ్ళ ప్రభుత్వాలకు
వర్తక సామ్రాజ్యాలకు | ఏనాటి హేతుక విప్లవ శంఖం | వినబడ్డది" (2)

నవోదయం ప్రకృతిగత ప్రతీకలూ పాతవ్యవస్థకూలి కొత్తవ్యవస్థ వచ్చిందని వ్యక్తం. ఇది సాయుధ పోరాటం ద్వారానే సాధ్యమైంది.

నవసామ్రాజ్యాలకు పాడమంది భరతవాక్యం.

భరత వాక్యం సంప్రదాయ ప్రతీకలూ ప్రజలకు సమానత్వం ప్రకటిస్తే చేసినపుడు సామ్రాజ్యాలు శిథిలమౌతాయి. నవసామ్రాజ్యాలకు వ్యవస్థ అవసానదశకు చేరుతుందనే భావం వ్యక్తం.

1. బాటసారి, మహాప్రస్థానం, (శ్రీశ్రీ), పుట 42.
2. ,, ,, ,, పుట 43.
3 భిక్షువర్షీయసి, ,, ,, పుట 44
4. ,, ,, ,, ,, 45.
5. వాడు, ,, ,, ,, 78.
6. కహాళం, రుద్రవీణ, దాశరథికవిత, దాశరథి, పుట 138.
7. ,, ,, ,, ,, ,, 140.
8. నవ్వొంటి. సర్పయాగం, రెంటాల 44
9. కోమూహాళీశం, పులిపంజా, పురిపండా, పుట 8.
10 ,, ,, ,, ,,
11. చైత్రరథం, పులిపంజా, పురిపండా, పుట 109.
12. తరువాత నయాగరా, ఆంజనేయులు. పుట 50,52

# 4

# అభ్యుదయకవులపై యుగకర్త శ్రీశ్రీ - మహాప్రస్థాన ప్రభావం

మహాప్రస్థానంలో శ్రీశ్రీ ప్రారంభించిన నవకవితా ముద్ర తర్వాత అభ్యుదయకవుల మీద ఈ విధంగా గుర్తించవచ్చు.

1) పౌరాణిక ప్రతీకల ప్రయోగం — శివుడు

2) ప్రకృతి ప్రతీక - సముద్రం

జంతు ప్రతీక - గండభేరుండం

జంతుప్రతీక సర్పం-అభ్యుదయకవులు ప్రయోగించిన విధానం

3) కొత్త సృష్టి "పుడమితల్లికి పురిటి నెప్పులు"

యుగకర్త శ్రీశ్రీ బాటలలో అభ్యుదయకవులు.

4. అభ్యుదయ కవులపై మహాప్రస్థాన ప్రభావం

5. అభ్యుదయ కవిత్వంలో స్త్రీ పాత్ర చిత్రణ.

1) శివుడు :- జీవుల్లెందరో ఉన్నారు. వారి భార్యలతో సహా వారి కుటుంబాలున్నాయి. సాంప్రదాయ సాహిత్యంలో రకరకాల జీవుళ్ళకు రకరకాల కోరికలు కోరిన వారున్నారు. కాని భయంకర ప్రళయతాండవం చేసే విలయశంకరుణ్ని పదేపదే ఆవాహింపజేసిన ప్రాచీన కవులెవ్వరూ లేరు! ప్రస్తుత వ్యవస్థ సమూలంగా విధ్వంసం చేసి సమసమాజ వ్యవస్థను స్థాపించదలుచుకొన్న శ్రీశ్రీకి విలయ శంకరుడు ఆరాధ్యుడయ్యాడు. మార్క్సిస్టు సిద్ధాంత ప్రామాణికులైన అభ్యుదయకవులందరూ శ్రీశ్రీని అనుసరిస్తూ విలయశంకరుణ్ని తమ కవిత్వంలో విప్లవ కవిత్వంలో విప్లవ చైతన్యాంశగా భావించేరు.

"ఆంగికం భువనం యస్య వాచికం సర్వవాఙ్మయమ్
ఆహార్యం చంద్రతారాదితం వందే సాత్త్వికం శివమ్" (1)

నటరాజమూర్తి శివుణ్ణి ధ్యానించే శ్లోకం. హిందూ వేదాంతం శివుణ్ని ఎక్కడెక్కడో ఎదో కాలంలో ఉన్న అలౌకిక మూర్తిగా భావించేరు. సకలచరాచర విశ్వమే శివుడు. చరాచర విశ్వంలోని లయాన్విత చైతన్యగతులే శివుని నాట్యలయలు. ఈ విశ్వంలో సకలమూ క్రమబద్ధంగా ఉన్నంత వరకూ శివుని నాట్యం లాస్యం. అది ఆనంద తాండవం సృష్టి స్థితికి భౌతిక వాతావరణమే కాక సృష్టిలో ప్రతికోటి మానసిక భావసంచలనం కూడా కారణమని మనవారు భావిస్తారు. హిందూ ఆధ్యాత్మిక తత్వం మానవుని భౌతిక జీవితం కంటే నైతిక జీవితానికి ప్రాధాన్యతనిస్తుంది. ఈ కారణం చేతనే సృష్టిలో అధర్మం పెరిగినపుడు గ్రహసంచారక్రమం గతి తప్పుతుందని అది ప్రళయానికి హేతువౌతుందని అదే శివుడి ప్రళయ తాండవమని వ్యాఖ్యానించారు. ఈ ప్రతీకను అభ్యుదయ

కవులు గ్రహించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలాగా పాలకవర్గంలాగా క్రమం పెరిగిపోతున్నప్పుడు వ్యవస్థ వినాశనానికి హేతువని సూచిస్తూ, అందుకు ప్రతీకగా ప్రళయశంకరుడి విలయం, తాండవం కవులు గ్రహించారు. అభ్యుదయ కవులందరికి ధ్యేయం ~~ఈ~~ వ్యవస్థ నశించి మరొక వ్యవస్థ ఆవిష్కరించడమే కనుక అభ్యుదయకవులందరిలోనూ ప్రళయతాండవ శివుడు ప్రతీక మనకు దర్శనమిస్తాడు.

"To begin with there are two principal and antogonistic kinds of dance, corresponding to the benign and wrathful manifestations of the God. Tandava the fierce, voilent dance fired by an explosive sweeping energy, is a delirious out burst, percipitating havoc. on the other hand 'Lasya' the gentle lyric dance, is full of sweetness and represents the emotions of tenderness and love. Shiva is the perfect master of the two."(2)

శివుడు సకల చరాచర విశ్వానికి ప్రతీక

విప్లవ వీరుడి విశృంఖల శివతాండవానికి ప్రతీక

సంఘటిత శక్తితో సమసమాజం సిద్ధించడంకోసం విప్లవోన్ముఖులై ముందుకు రావాలని ప్రబోధించారు.

"హరోం హరోంహర హరహర"(3) అనికదలండి

సమాజంలో విప్లవ జ్వాలలు రగుల్తోంది. (ప్రళయసమేత)కల్లోలాన్ని "జడలు

వచ్చినట్టు" వర్ణించడంలో శివుడి జటాజూటం సూచ్యం. అనాగరిక గ్రామిక వర్షం రెచ్చిపోయి విప్లవాన్ని జడిపిస్తోంది.

"జడలు విచ్చిన సుడులు రేచ్చిన
కడలి నృత్యాల, శివమెత్తిందా!" (4)

శివుడి మూడవ కంటిలో అగ్ని ఉంటుందని, శివుడు మూడవ కన్ను తెరిచినపుడు అంతటినీ ఎదుటివారు భస్మమౌతారనేది పురాణాలలో చెప్పబడింది. నుదుటి కన్ను అనడంలో జ్ఞాన నేత్రం అనే అర్థం ఉంది. జ్ఞాన నేత్రం తెరుచుకొన్నపుడు ధర్మభంగాన్ని సహించలేక విప్లవం కురిపిస్తుంది.

"నటధూర్జటి నీలాక్షి కదిలిందట" నటధూర్జటి నాట్యశంకరుడు నీలాక్షి పరిశాంతతగా చేసే నాట్యం విలయతాండవమే. (శ్రీ)(శ) నీలాక్షి కదిలిందట" అనే ప్రత్యేక ప్రయోగం విలయతాండవ మహత్తును సూచిస్తోంది.

సామాన్య ప్రజకు న్యాయం చేకూరని వ్యవస్థలో విప్లవమే శరణ్యం.

"అంతా చేయి కలిపి / అంతా "హర" "హర" అంటూ
అన్ని ఒడగను పడండి" (6)

కడుపు నిండని శ్రామికులు భూమిని సస్యశ్యామలం చేస్తున్నారు. భూమికి కోపం రావడమే కరువు కాటకాలు. ఇదే భూదేవత ప్రళయ వర్ణన.

"పగలు భయానకంగా ప్రళయ రుద్ర నర్తన చేయకముందు
సకల గోళాలు ఢీకొంటాయో! పునఃసృష్టి జరుగుతుందో లేదో" (7)

సమాజంలో ధర్మం, న్యాయం గతులు తప్పినపుడు విలయం వస్తుంది.

"అన్యాయం, అజ్ఞానం నిరంకుశత్వం| శివతాండవమాడిన రాజ్యంలో
నిద్రాముద్రిత మానవ జాతిని నిగళచ్ఛేదన మొనర్చినది" (8)

విలయశిఖలా ఉన్నతమైన కవిత్వం రాసే కవులుండాలి.

"విలయశిఖల ప్రళయతాండవం
చేసే శివుడు| వినకపాట పాడే కవులుంటే కావాలంటూ" (9)

ఒక కొత్త వ్యవస్థ కోసం ధర్మయుద్ధం చేసే మానవుడు నేడు జగత్తులో కొత్త జీవుల కోసం విప్లవం తెస్తానంటున్నాడు

"పగిలిన ఉరికొయ్య, పడిపోయిన తెరచాటు| నిప్పుమిత్రి విప్లవగానములు
చిమ్ముతూ లేచి| ఈ జగతి లో నూత్న జగత్తు పెకలిస్తాను" (10)

ఇన్నాళ్ళు జరుగుతున్న తప్పులను తప్పిళ్ళను ఎదురించితే అది ఆశ్రీ వ్యాపించింది. భవిష్యత్ ఆశాజనకం అవడానికి నేడు ప్రతి మానవుడు శివుడై విప్లవాగ్ని ప్రజ్వలింపజేస్తున్నాడు.

"ప్రతి ఒకడు శివుడే నేడు| "భూత" కాలగర్భమున మరిగి| కాలకూట
మాయికలా| "నేడు" ప్రళయ రుద్రుని| త్రితాళ్ళమిళ్ళ దమనమతా|
"భావి" మధుర ఆశ్చ వెగము" (11)

తెలంగాణా సాయుధ విప్లవ పోరాటంలో పోలీసులు ప్రజల నోటిని బందూకులతో నొక్కి ఒకరి భార్యని రాత్రి అంతా, మిగిలిన వీరుల ఆచూకి చెప్పమని కాళ్ళూడాట్టా బాధిస్తూ ఉంటే సంఘటితమైన ప్రజలు బుసుకు పోయారు. వారిలా ఏ సాహసి లాఠీలు బందూకులు మోతలు చెప్పించవీలు ఎన్ని బాధలు పెడితే అంత 'ఎర్రజెండాలు' ఆయుధాలుగా పోలీసులకు ఎదురు చూపిన

ఆ సాహసి రుద్రుడిలా ముందుకు వచ్చి తుపాకీ గుళ్ళకు బలైపోయాడు.

"రామ్మూర్తి కాచి ముందుకొచ్చి | రుద్రుడి వలె ఆవీరుడు
తురిసెను తుపాకీ గుళ్ళ | ఒరిగెను పడుచు వాళ్ళు" (12) (అరుణ),

రుద్రుణ్ణి రౌద్రరూపానికి ప్రతీకగా చెప్పారు. పౌరాణిక ప్రతీకగా ప్రయోగించ లేదు. తీరాయిగా ఉంచి పేరుతు స్థిరైన ప్రాయికజాతి మేల్కొంది. సమాజంలో శాంతికి సహనానికి దహనక్రియ జరిగింది. సమాజం కల్లోలకల్లోల స్థితికి చేరుతుంది.

"విశ్వరుద్రపాలనలో | విష్ణుశక్తి ఎరిసింది | పరతంత్ర ప్రాకారాలు |
ప్రళయవృష్టి కురిసింది" (13) లయరుద్రుడు సృష్టిని సమస్థితిలో ఉంచవలసిన వాడు. ఆ సమయం ఆసన్నమైందని మేల్కొల్పుడం.

"త్రినేత్ర లయరుద్ర మహానుభావా | ప్రియవిశ్వత్రాయిక జీవా" (14)
ప్రజలు ఇన్నాళ్ళూ హాలాహలాన్ని మింగినట్టు తమ బాధలు కష్టాలు ఓర్పుగా చెప్పారు. ఇక విషం తప్పినపుడు

"శివనేత్ర మహాజ్వాల వచ్చులా | కానలయగ్ని కీలకలు కప్పుమురా
జనరా! క్రుపాదరా" (15) అనడంలో విలయం వచ్చి నూతన వ్యవస్థ వస్తుందని సూచన.

సమధర్మం నశించిన వ్యవస్థలో "రగిలిన ప్రళయజ్వాల కోలాహలము" (16) వ్యవస్థ కరువుమంటల్ తీర్చ తీసినపుడు విప్లవం వస్తుంది. "అరణి లేకలికలు | భైరవనాట్యం చేసెను" (17) అసంఖ్యాక ప్రజావాహిని నిష్ఠాసులు సంఘటితమైనపుడు వారిలో కనిపించేది విలయకాలరౌద్రమే.

"అనితర సాధ్యముగు | ప్రజాశక్తి సైన్యాన్ని

విలయకాల తాండవంలా | విప్లవ చైతన్యంలా | ప్రయోగిస్తాం దదిగో" (18)

తెలంగాణా కెరట్ల నాయకుడు మృత్యువుకు వెరవని వాడు.

"ఇతడెవరు? ఇతడెవరు? ప్రళయకాల మహా |

రుద్రుడై ఇతడెవ్వరు భద్రుడై ఇతడెవ్వరు!" (19)

బాధా శిల ప్రవాహం "తువిలవాఘు కొటుంటై" ముందుకొస్తుంటే ప్రళయ కాల నర్తనలా పృథ్విలో విలయం వస్తుంది.

"విశ్వవిలయ నర్తనలా | పృథ్విప్రళయ మహాద్భుత

భయంకరావాహ్ని తుములు" (20)

సుశిక్షితులైన ప్రజ యుద్ధరంగంలో విస్ఫులింగాలై జ్వలిస్తారు.

"సాధారణ మానవులై | శిక్షణగా సైనికులై | విలయ విస్ఫులింగాలై

జగత్తులో జ్వలిస్తారు" (21)

ప్రజలభూమి భూస్వాముల చేతిలో ఉంటే అసలే ప్రజ సహించరు.

"ఇపుడు ప్రజలు శివ మూర్తులు | అవసరమైనపుడు స్మశానాలు సందర్శిస్తారు

న్యాయం ఢమరుకంలా నాట్యం చేస్తుంది" (22)

తమకు జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటించిన ప్రజ విప్లవసైన్యమై విజయాన్ని పొందుతుంది.

"నిజం తెలిసి శివమెత్తిన | ప్రజావిజయ సారథి . . .

క్షీరాంబుధివా, శివసాయం నటనంలా "చకచకనడిచే విప్లవ సైన్యం

జయిస్తుంది!" (23)

ప్రజలు సంఘటిత శక్తిగా విప్లవపోరాటం జరిపే విప్లవుడు ప్రళయకాల రుద్రుడిగా అవుతారు. హాలాహలం వచ్చింతరువాతే అమృతం సిద్ధిస్తుంది.

"సప్తపయోధుల సంగమగర్భం | సమస్తలోకం ఘూర్ణిల్ల
ప్రళయకాలరుద్రాగ్ని జ్వాలలు | హాలహలమై ధరహాంగ" (24)

ప్రజని పరిపాలించే వారు నిరంకుశులైనపుడు ప్రతిఘటన తప్పదు.

"రాజమహల్ కాలిసుందెగ | ప్రజాపాలన చేయాలన్నది
నరుడు శివుడై నటించినీయు | తాండవములు సాగించినాడు
దారిచూపి తప్పుకొంది" (25)

మంచుకొండలా స్తబ్ధతలో ఉన్న వాతావరణంలో కార్యదీక్షతో ముందుకు సాగే విప్లవవీరులకు విలయం శివనృత్యమై అంతటా వ్యాపిస్తోందని ప్రబోధం.

"హిమవద్గిరి శిఖరపై | గౌరీశంకర శృంగం
కాంచనగంగా శిఖరం | శివనృత్యం చేస్తుంది" (26)

నిజాంకి ప్యూడల్ వ్యవస్థకి ఎదురుతిరగడంలో ప్రజాశక్తి " రుద్రుడై భద్రుడై క్షుద్రుడై, రుద్రుడై" (27) ముందుకు సాగమంటున్నారు.

యుగధర్మం వినాశనమౌతుంటే ధర్మాన్ని నిలబెట్టడానికి దేవతలు అవతారాలు దాల్చారు. ఇక్కడ విప్లవవీరుడు శివుడుగా అవతరిస్తానంటున్నాడు.

"నరుడనై మృత్యుంజయుండనై శివుడనై... వస్తాను వస్తాను" (28)

కుందనపు కుర్చీలో కూర్చున్నలోకం కొందరు ప్రజలు బొచ్చె ఎందుకు పట్టె

వలసి వస్తుందో ఆలోచించక తప్పకుంటుంది. కాని ఒకరోజు

' బడ్డ మొత్తి ఎత్తి / బూడ్డి పట్టి పట్టి / సముద్రాలు ప్రళయంగా
తాండవం చేస్తాడు " (29)

2) <u>సముద్రం</u> :—

సముద్రం భూమికి రక్ష సకల భూ, జల, చర జీవరాశులకి రక్ష. ప్రళయభీకర బడబాగ్నిని, ప్రచండ కల్లోలాలని గర్భంలోనే దాచుకొని పైకి గంభీరంగా ఘోషిస్తూ చెలియలి కట్టని అతిక్రమించకుండా ఉంటుంది సముద్రం. బడబాగ్ని పైకి వస్తే భూగోళానికి మహాప్రళయం. జన స్వభావం ఇలాంటిదే. ఎన్ని బాధలు కల్లోలాలు, గర్భాన దాచుకొని గంభీరంగా, మౌనంగా ఘోషిస్తూ ఉంటారు ప్రజలు. ప్రజలు ఆవేశం రెచ్చిపోయినపుడు శాంతాన్ని సుతిమెత్తని హద్దులను అతిక్రమించి తిరగబడితే మహార్ణవం. అందుకే ప్రజలకు సముద్రం ప్రతీక.

సముద్రం కెరటాల్తో ఘోషిస్తూ ఉంటుంది కెరటాలు ఎన్నో తారతమ్యాలుగా ఉంటాయి అయినా సముద్రంలోని అంతర్భాగాలే ప్రజల్లో తరతమ భేదాలున్నా అదంతా ఒక సంఘటిత శక్తి. ఇది ప్రజలకి సముద్రానికి ఉన్న రూపసామ్యం.

బడబాగ్ని రత్నాలు లోతు, ఘోష ఉద్భృతం మొదలైనవి గుణసామ్యాలు. ప్రతీకలో రూపం గుణం మిళితమైనప్పుడు వాస్తవ భావం పరిణతను అందుతుంది.

"నోరెత్తి హోరెత్తి / వాసలు సాగరము / కలకత్తేలురములు
కదలదు కాండ" (30) ప్రజా సముద్రం హోరుహోరున
ఘోషిస్తుంది తాని పెట్టుబడిదారీ ప్రభుత్వం చెప్పిన ఏమిగులా
కదలడంతిదు. "పుట్టిన ప్రతి వాడి పోరవస్తున్న పొంగిన సముద్రమై
పోరలి వస్తున్నాం" (31)

విప్లవవాదికి సమయమాసన్నమైంది.

"మహా సముద్రంలా పొంగులు వారే / జనత హృదయాంతర
వాహినిలాంటివి చూడు" (32)

పైకి సముద్రంలా గంభీరంగా ఉన్నా లోలోపల కల్లోలంలా ఉంది.

"కలుతీరమందు మసులు కవోష్ణ రక్త ఫేనమ్ములు / ఆకాశ్రుతం నురగలు
ఆవలమేలు ఎరుపెక్కగ / మహాజన సముద్రమ్ము / ఘోరంతగా తరంగలింపు
ఆ కెరటాలలోని దొడ్డుబహారి కవుతుంది క్రైతాంగం" (33)

సముద్ర గర్భంలా నుడిగుండాలు చెలరేగినప్పుడు ఉంతాకీడీ తీవ్రమవుతుంది
నురగలు కెలల అంచులపైన పిశాలిటాయి. విప్లవ సమయంలో తమ
హక్కులు ప్రకటించిన జనసముదాయంలా కాందర్య్య బులితీసుకుంది
ప్రభుత్వం. వారి కవోష్ణ రుధిరం ప్రజాసముద్ర తరంగాలపై నురగలై
తేలింది. ఆ నురుగులా ప్రజా సముద్ర ప్రతిఫలనమే ఒకే ఒక వెలిది
కల్లోమైంది. విజృంభణ మరింత తీవ్రమైంది.

"మట్టి సముద్రం పొంగి / నల్ల నడిగడ్డను మింగి
ఉంతాపికం చేస్తుం / దంతా ఏకం చేస్తుంది
ఒకటౌతుంది" (34)

జనసముదాయం చైతన్యమైనప్పుడు నిరంకుశ సామ్రాజ్యాలు నిలవవు

"అశ్రుబిందువులందున ఉద్భవించు| సప్తజలధి సంఘటములు
శక్తికాదది| హసిత చంద్రుని కనిపెంచి ఆకసమున|
పెద్ద చేసినది జగంబె హసింప|" (35)

సంఘటిత నాయక జనసముదాయం తమ్ములనిలచి కాలానికి ప్రతి అశ్రుబిందువులో సప్త సముద్రాలు దాగి ఉన్నాయి. ప్రతి బిందువులో సంఘటిత <u>శక్తి</u> ప్రజ్వలిస్తుంది. అందుకే "హసిత చంద్రుణ్ణి" కూడా సామ్రాజ్యాన్ని పెంపొందించుకొనగల్గేరు.

"మన్యం సముద్రాలు| చెలరేగిన అవమాన ఋణాన్ని
బాలలకు| రాజులకాన్నై ప్రభుత్వ భవనాల
రాజధాని నగరాలు" (36)

మన్యం ప్రజలు ఆటవికులు అమాయకులు వారిని అవమానించినందుకు ఋణాన్ని చెలరేగి ప్రభుత్వ భవనాల్ని నాశనం చేసింది.

"ఈ సముద్రం చుట్టూ చెలియలి కట్టలేదు" (37)

సంఘటిత ప్రజాశక్తిని ఆపడం సాధ్యం కాదు.

'ప్రపంచాన్ని పరిధికి రంగంగా మలిచిన సాగరం' (38)

ప్రపంచం మొత్తాన్ని బీభత్సానికి, విస్ఫోటనానికి, ఎదురుతిరిగే తుఫాను ఉధృతానికి సమాయత్తం చేస్తూ ఆన్ని పర్వతాన్ని కదిలించే పరిధికి రంగంగా తన గీతం మ్రోగించుకుంటాడు కవి.

"ఏడు సముద్రాలు ఏకంగా ఏడుస్తున్నాయి"
(39)

2) జంతు ప్రతీక గండభేరుండం:—

హంసలాగా గండభేరుండ పక్షి కవిసమయమా! వాస్తవమా? అన్నది సందిగ్ధమే. ఈ రెండూ మనం సాహిత్యపరంగా గమనించగల్గే పక్షులు కాని ఇద్దర్నీ రాజాంశల్ని సామర్థ్యంలో చూపించే ప్రతీకలుగా ప్రయోగిస్తాం. గండభేరుండ పక్షి జానపద గాథల్లో దివ్యపక్షిగా ఆపదలలో ఉన్న ఆర్తులకు సహాయపడే రక్షణా ప్రధాత్రిగా మనకు కనిపిస్తుంది. మనకు పరిచయమైన జానపద గాథల్లో ఇది సప్త సముద్రాలు దాటగలదు. దేవలోకాల్లో ఎగరగలదు. శిష్ట సాహిత్యంలో గరుత్మంతునికి జానపద రూపంగా గండభేరుండం కనిపిస్తుంది.

డా॥ సుప్రసన్నగారు తమ వ్యాసంలో గరుడోపాఖ్యానం మొత్తం ప్రతీకాత్మకమని సోదాహరణంగా నిరూపించారు. దాన్లో గరుత్మంతుడు ఊర్ధ్వంగా ఎగిసిపోయే సాత్త్విక చైతన్యానికి ప్రతీకగా సర్పాలు తామస దురహంకారానికి ప్రతీకలుగా పేర్కొన్నారు. అంతేగాక గరుడోపాఖ్యానం మహాభారత కథకి సూక్ష్మరూప ప్రతీకాత్మకమని కూడా పేర్కొన్నారు. యమ, ఇంద్ర), వాయు, సూర్యాది దేవతల కుమారులైన పాండవులు ఊర్ధ్వ చైతన్యానికి నాగకేతువులైన కౌరవులు తామస దురహంకృతికి ప్రతీకలని ధర్మ సంస్థాపనార్థం జరిగిన యుద్ధమే మహాభారతమని పేర్కొన్నారు.

గరుడుని జన్మవేళలో మహాభారతం ఆతన్ని సూర్యుని వంటివాడుగా పేర్కొంది.

"త్వముత్తమః సర్వమిదం చరాచరం గభస్తిభిః భానురివావభాసః
సమాక్షిపన్ భానుమతః ప్రభాముషః త్వమన్తకః
సర్వమిదం ధ్రువాధ్రువమ్" (ఆ 23-20) (40)

మొదటం సారిగా శ్రీశ్రీ "ప్రచండ భేరుండ గరుత్పరిరంభణంలాగా పట్టిన గానం" (41) అంటూ కవితకు ప్రతీకగా గండభేరుండాన్ని ప్రయోగించాడు. గరుత్మంతుని రెక్కలగా ధ్వనించే మహాప్రళయ భేరుంభలా కవిత సమాజంలో చైతన్యం రగిలించాలనేదే శ్రీశ్రీ ఆశయం.

ఆయన బలాధిక్యంతో మాతృదాస్య విముక్తి కావించిన వరపుత్రుడు గరుత్మంతుడు. దుర్మార్గులైన సర్పనాయకుల దాస్యం నుంచి తల్లికి విముక్తి కలిగించి తాను విముక్తుడై స్వేచ్ఛగా ఎగిరిపోయిన ఘనుడు. ఈ భావం ప్రతిధ్వనించేలా "విలయావర్తపు బలవత్ ఘూర్ణవత్ పరివర్తనలో" (42) అని శ్రీశ్రీ కోరాంటే గరుత్మంతుడు ప్రసాదించిన అమృతంలా లభితమైన గడ్డి పరకకైతం సర్పనాయకుల నాలుకలు చీల్చి వారి ఆటలు కట్టిస్తుందని శ్రీ రంగం నారాయణబాబు భావిస్తారు. "మోత్ర వర్గం వాడు మా అన్న" (43)

"సుడుల తిరుగుతూ.... గరుడ ఘోషాఘన పక్షాంచలముల |
ఉవిచార్లా కల్లోలంబుల్లం | సంగీత ప్రఫుల్లం" (44)

గరుత్మంతుని బలిష్ఠమైన రెక్కల అంచులవల్ల సృష్టించబడే వాయు గుండాల వంటి ఉల్లకల్లోలాలలో నిండేదే కవి కవితా హృదయం. ఉత్పాదము కవితా ధ్యేయం.

సమాజం సామాన్యుడికి అఘాతమైనపుడు " నరుడనై, మృత్యు భయంలా శివుడనై, విషసర్పాలకు గరుడనై గాయపడిన బతుకులకు శీయాళుడనై" అవతరిస్తాను (45)

2) జంతు ప్రతీక సర్పం:-

సర్పాన్ని పగ, ప్రతీకారం, క్రోధం, కసి మొదలైన భావానికి సంకేతిస్తారు. సర్పం ఆదిగా ప్రజల్లో ఒక విధమైన గౌరవం భయం ఏర్పరచుకున్నారు. దానికి ముఖ్యకారణం పాముకాటుల్లో విషం మానవుణ్ని మృత్యుముఖంలోకి తీసుకువెళ్ళగలిగేంత శక్తివంతమైంది కావడమే.

జానపద గాథల్లో "ఎన్నెన్నో నమూనాలు పాముల చుట్టూ అల్లబడినవియు వాని ప్రాధాన్యం తెలిపినవియు కాన్పించును దానికంతయు ప్రధానకారణము హైందవగతమైన సర్పనిష్టమను దైవభావనయే యని చెప్పవచ్చును" (46)

ఈ దైవభావం కూడ ఒక విధమైన భయభావం చేతనే ఏర్పడవచ్చు. అభ్యుదయకవిత్వంలో సర్ప ప్రతీక గుణాన్ని ఆశ్రయించుకొని ప్రతీకరించారు. "పతితులార, భ్రష్టులార, బాధాసర్పదష్టులార" (47) ప్రజలు బాధా సర్పదష్టులు

"త్రాచులవలెను తేళులవలెను ధనంజయుల వలె సాగండి" (48) ప్రజలు పగలా ప్రతీకారంలా ముందుకు నడవాలని ప్రబోధం.

నాగేయం " ఖడత మీద పడగబట్టిన పెనుసర్పం" (49)

నాగేయం "కుబుసం వదలిన సర్పం" (50)

"సంఘప్రాణ మూలాన్ని కాటేయడానికి కాచారు / విషభుజంగం పడగలాంటి అభయహస్త మెత్తింది" (51) విషభుజంగం - నిజాం

"నరుడనై విషసర్పాలకు గరుడనై" (52) విషసర్పాలు అభ్యుదయ విరోధక శక్తులు

"అసియం అనయం / ఆగ్నేయనేత్రం
పగబట్టి తిన్నంటి సర్పాల శౌర్యం" (53)

"విషభుజంగమ్మట / జీవితమా / జన్మవాసనలు / మరచించి దైవజ్ఞి విస్మరింప / నాగస్వరమూదమంది" (54) జీవితాన్ని కాటేసేది ఛాందస భావాలు, మూఢ విశ్వాసాలు. అవే జన్మవాసనలు అభ్యుదయ భావాలే నాగస్వరం.

"పుట్టల్లో నక్కి ఉన్న నల్లత్రాచు పాముల్లా" (55)

త్రాచుపాములు తెలంగాణా విప్లవ వీరుల్ని కాటేశాయి. నిజాం నిక్రుతే త్రాచులు వాటినుండి జాగ్రత్త అని ప్రబోధం.

"నల్లమల అడవి / నల్లత్రాచు కోరలు విప్పింది" (56)

"వాడు పక్కలా పగబట్టిన పాము వంటివాడు" (57) భద్రతలేని వ్యవస్థ. "పగలు తీచు పడగెత్తిన పగతీర్చుకొనే పాము" (58) నిజాం ప్రభుత్వం పట్ల "పగ" ప్రతీకార జ్వాలపై పడగెత్తిన పాముల్లా విజృంభిస్తారు.

"నాడు మానవతే నయనమ్ములందు / నాగసర్పాలు తలెత్తి నాట్యమాడే" (59)
ఎదిరించిన వీరుని ఖడ్గం / పగబట్టిన పాముకు / చూపించిన విప్లవ మార్గం" (60)
"పడగలు విప్పి ఆడుతున్న విషభుజంగాల మధ్య / నివసిస్తున్నట్లు కలలు"

గంటూంది ప్రతిపత్తి" (61)

3) కొత్త సృష్టి – "పుడమి తల్లికి పురిటి నొప్పులు" యుగకర్త శ్రీశ్రీ జాడలలో అభ్యుదయకవులు.

కొత్త సృష్టి:– సమసమాజ వ్యవస్థ ప్రభవించబోయే ముందు 'ఈ పుడమి' "ఈ వ్యవస్థ" సంఘర్షణకు లోను కాక తప్పదు. ఈ సంఘర్షణ అత్యంత బాధాకరమైనా, అవశ్యకమే. ఈ బాధ తరువాతే అత్యంత ఆనందమైన ఫలితం లభిస్తుంది. ఆ ఆశయాలకే ప్రాణాలొడ్డి సంఘర్షణకు సిద్ధమవుతున్నారు ప్రజలు. ఇది ఒక రకంగా ప్రసవ వేదన వంటిది ప్రసవవేదన ఎంత దుర్భరమైనా, బిడ్డను చూచి ఆనందించే తల్లి ఆ వేదనను మనసారా ఆహ్వానిస్తుంది క్రొత్త సృష్టికోసం. అదే విధంగా నవసమాజం కోసం కొంత సంఘర్షణ తప్పదు. కష్టాలు కన్నీళ్ళు ఎదురౌతున్న ప్రజ సంఘర్షించిన తరువాతనే కొత్త సృష్టిని సాధించుకోగల్గుతారు. అభ్యుదయ కవి దృష్టిలో ఆ కొత్త శిశువే సమసమాజం – నవసమాజం.

"పుడమి తల్లికి పురిటి నొప్పులు | కొత్త సృష్టిని స్మరింపించేయ్" (62)

అప్పుడే ప్రసవించిన శిశువు నెడద నిడూని | రుధిర ప్లావాలు కాంచే
జవరాలి మనః ప్రపంచపు హావర్తాలు" (63)

"వీడు పుడమి సూనికందు" (64)

"నాకాన్పునొప్పులివే మీకాతిథ్యం విరుగుడు" (65)

"చరిత్ర నీకోసం ప్రసవ బాధ పడుతున్నది.
భవిష్యత్తు నీకోసం పడిగాపులు పడుతున్నది. (66)

"మంత్రసాని-చరిత్ర మలుపుల| కాలగతులకి గర్భవతులకి పురిటి నీళ్ళుపోస్తుంది
ప్రభవించే నూతన జగతికి పురుటి బిడ్డ సమధర్మానికి|
పురిటి నీళ్ళు పోస్తున్నది చరిత్ర మంత్రసాని మలిసిల్లె" (67)

"పుడమి తల్లి కటికవలసి| మలిచూలు నెలతప్పింది
గర్భచ్ఛేదన కేవలా విడిచిన పాతిమలుపుసురి తప్పింది" (68)

"తెలుగుతల్లి పసిడి కాన్పు| కొత్త పంటను ధరిస్తుంది
నవజీవనం సుమిస్తుంది| ఈ యోగం ఫలిస్తుంది" (69)

"భావితని భవిష్యత్తు- శిల్పితని శిల్పులకై
నవ్య కుసుమించే ఆశీపును ప్రసవించేందుకు
భూమాత చేదుమందు తింటుంది" (70)

"చారెడు నీల పరుచుక పురిటి బిడ్డ కన్ను తెరచు" (71)

"అర్ధరాత్రి కలవరిస్తుంది- ఊడిదను స్పర్శిస్తుంది" (72)

"పసరు బాలెంత మొగమిత్తి నవ్విన తృప్తి
భూమాత కీనాడు" (73)

"పుడమి తల్లి ప్రసవిస్తుంది| ప్రభాతం పసిడి వెలుగు
సరికొత్త సమాజం శిశువును చూసి మెరుస్తుంది" (74)

"పుడమితల్లి కడుపులా సరికొత్త సమాజం శిశువు" (75)

"నెరియలు, పరియలుగా| బుద్ధమైన భూజీవిత
పునఃసృష్టి చేయుటకై పురిటిల్లు ప్రవేశించింది" (76)

"మానవతా మందిరాన మంటలు రగిలించకము
ప్రథమ తల్లి ప్రకటిల్లు ఉదిదగా మార్చకము" (77)

"విప్లవానంతరం కొత్త స్వేచ్ఛ కొత్త స్వేచ్ఛ విజయముద్ర
పైకి చిందిన | హ్యూరక్తం | ప్రకటనాకిటు | పేదజీవుల | విజయముద్రగ
ఎగురుతున్నవి" (78)

"కట్టుతెగిన | కాలభైరవుడు | గాలి | పండుటాకుల | మోడుటాకుల |
మరణాశయ్యలు | పరిచాడు | కొత్త సృష్టికై పిలిచాడు" (79)

"బూజు పట్టిన రాజ్యభారం | మోయజాలక దాన పదుల
రొజు చుండే జీకమేతెడు | రాజులరాజులు నిండినట్లే
కల్లగాదిది - కైతగాదిది - కాలదేవత గర్భవేదన" (80)

4). అభ్యుదయకవుల పై 'మహాప్రస్థాన' ప్రభావం:—

'చంద్రుని దర్శించిన తీరు'

"ఆకాశపుటెడారిలో కాళ్ళు తెగిన ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి" (81)

"నల్లని త్రాచుకోరలు తెల్లని మనూబికుండలు
గగనమున్నన తారలు" (82)

"నేనుకూడా ఈ సృష్టికి రసికాళి పెద్దపుండు
అర్ధమరేతిరి మింటిన్ అలరారే చుక్కలు
పగలంత తామసిపుల దిగజారే చెమటబొట్లు" (83)

సమాజంలో ముందు జరిగిన అన్యాయాలు ఇకపై సాగవన్నారు.

"చిరకాలం జరిగిన మోసం | బలవంతుల దౌర్జన్యాలు

ధనవంతుల పన్నాగాలు | ఇంకానా ఇకపై చెల్లవు (84)

"బంధించే ఇనపగొలుసుల అధికారం నాశనంటూ
ఉరికొయ్యే దండనీతి మహారాజుల భూషణమంటూ
సామాన్యుల కాళ్ళ తురాయి కొరడాలు తుపాకి గుండ్లు
ఇవన్నీ రాచరికాలా ఇవన్నీ ఇకపై నిలవవు" (85)

"కూలికి తెచ్చిన బాంబులు పురికించిన హానివాన
ఇంకానా అసంభవం ఇది అంతిమ పోరాటం" (86)

"వలసరాజ్య విధానాలు ప్రజ ఇంక సహించబోదు
ఫాసిస్టుల దురాశలు కుతంత్రములు సాగవు" (87)

"ఒక వైపున అధికోత్పత్తి | మరోవైపు డొక్కలు కరువు
కట్టిన ఆర్థిక సౌధాలు సాధనాల వ్యక్తిగత తత్త్వం
చాలన్నది సాగవంది" (88)

పరతంత్రం బలగాంటు తమ వీరం పాలించే
రాజనీతి సాగబోదు

శ్రమశక్తి గుర్తింపు:—

"కర్షక వీరుల కాయం నిండా | కాలువ కట్టే ఘర్మ జలానికి
ఘర్మ జలానికి ధర్మ జలానికి ఘర్మ జలానికి ఖరీదు కట్టేదోయ్" (90)

"శ్రామిక జన శాలంటా | ఎండిన ఘర్మజలం
చల్లని చేతులలో ఉడికిందట" (91)

"నేను సైతం ప్రపంచాగ్నికి | సమిధనొకటి ఆహుతిచ్చాను" (92)

"ఇనుములో ఆత్మనది పాత్ర వహించినది | కదలలేని గోడలు
పాడలేని తీరు కట్టాను నేను కదిలాను నేను" (93)

కవిత్వం సమాజానికే:- "నా రచనల్లో లోకం ప్రతిఫలించి నా తపస్సు ఫలించింది" (94)

"ఉదయించే మహా జగతి నా తపః ఫలప్రపంచం" (95)

"వర్గరహిత స్వర్గమ్మును | స్థాపించుటకు తల్లీ |
ఇది నా ఆలాపల కోరిక | ఇది నా తీరని తపస్సు" (96)

సమాజంలో వాస్తవిక దృశ్యాలు:-

"దారి పక్క చెట్టు క్రింద ఆరిన కుంపటి విధాన" (97)

"కూటికోసం కూలికోసం పట్టణంలో బ్రతుకుదామని
తల్లిమాటలు చెవిన పెట్టక బయలుదేరిన బాటసారికి" (98)

"ఆకలేసి తల్లడిల్లి కళ్లు మూసిన | రోడ్డు పక్కన దిక్కులేని
కళేబరాలు ఏ వ్యవస్థకు ప్రతిబింబాలు" (99)

"అవని అంతట అడుగడుగున ప్రత్యక్షమయ్యే
ఆగర్భ దరిద్రులు బిచ్చగాళ్ల గుంపులు
ఏ వర్గ సమాజ సహస్ర శీతాలు" (100)

"శ్రమనిష్ఫలమై జననిష్ఫలమై నూతిని గోతిని వెదికే వాళ్లు" (101)

అని శ్రీశ్రీ భావిస్తే

కన్నబిడ్డలను పీతులాగా గొంతులు నులిమి | ఆత్మహత్యకొడిగట్టిన
అనుంగుతల్లి హృదయం ఏ వ్యవస్థ నిర్దాక్షిణ్యంగా పెరికి
వెనకేసింది" (102)

అన్నారు గంగినేని

"కడుపు దహించుకుపోయే పడుపుకత్తె రాక్షసరతిలా
అర్థనిమీలితనేత్రాల భయంకర బాధల పాటల పల్లవి" (103)

అని (శ్రీశ్రీ) భావిస్తే

"తల్లి గర్భంలో కెవ్వున కేకవేసి చనిపోయిన పసికందుకు
హేతువు ఏ రాక్షసుడో" (104) అని గంగినేని భావించారు

సమసమాజానికి కావలసింది చైతన్యం:-

"పదండి ప్రాణం వినబడుతోందా
మహాప్రపంచపు జలపాతం" 105

"అగణిత కార్మిక హృదయాంతర్గత
వినబడుతోందా నాదిక" (106)

"కనబడుతోందా మీ గుండెలపై చిచ్చుల పిడుగులు
విచ్చిన కోరలు గరళం కక్కే సర్పాలు" (107)

కళేబరం - జడత్వం:-

"కలి కళేబరంలా కదలదు కాండ" (108)

"అమ్మనది కాల్చిన నగరం కళేబరంలా కదలదేం" (109)

"చీకటి పిశాచి చచ్చెను, తొలికిరణ నూతన వెలె
మెరుపుగా ఉదయం పడెను" (110)

"చావులాంటి జడత నుంచి కార్మిక కన్నులు తెరుచుక
మేలుకొనెను జడత" (111)

గతనిరాసనం:— "అంతా తమ ప్రయోజకత్వం
తామే భువికధినాథులమని స్థాపించిన సామ్రాజ్యాలు
నిర్మించిన కృత్రిమ చట్టాలు" (112)

"రాజులు ఏకచ్ఛత్రంగా ఏలిన సామ్రాజ్యం
ఇదే నా గత కాలపు సమాజ పద్ధతి" (113)

"తరతరాల మత్తు మతం తమకేదో మైకమిస్తే
కొందరు ఒప్పుడు నడుమే వంచుకొని తులాగ
తలవంచి ఆ తత్వానికి బలి పశువుగ మారి" (114)

"ఈ పాత భవనాలు ఎవరి నెత్తురుతో కట్టారో
ఈ రాజుల చరితలు ఎవరి నెత్తుటి వ్రాసారో" (115)

"నరజాతి చరిత్ర సమస్తం పరస్పరాహరణోద్యోగం
నరజాతి చరిత్ర సమస్తం రణరక్త ప్రవాహ సిక్తం" (116)

అని యుగకర్త శ్రీశ్రీ

"మనిషిని మనిషి జాతిని జాతి దోచుకున్న పురాతన గాథలివి" (117)

అని ఆంజనేయులు

"నరచరిత్ర కిరాతక ప్రళయ సమర సంఘర్షణా
జారిన వీరుల రక్తం ఆరని వనితల దుఃఖంగా" (118) అనిసెట్టి

స్పష్టం చేశారు

"ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం" (119) అని

(శ్రీశ్రీ) భావిస్తే ఏ దేశ చరిత్రకైనా ఈ ఘోరం సంభవించే
నవనవలాడే పాటలే ఎడారులై పోతున్నవి (120) అన్నారు అనిసెట్టి.

"బలవంతులు దుర్బల జాతిని బానిసల నొనరించారు
నరహంతలు ధరాధిపతులై చరిత్రమున ప్రసిద్ధికెక్కిరి" (121)

అని శ్రీశ్రీ భావం అయితే

ఒక రాజును గెలిపించుటకు ఒరిగిన కంఠాలెన్నో
శ్రమజీవుల పచ్చినెత్తురులు తాగని ధనవంతులెందరో (122) అని

దాశరథి భావించారు. "పూర్వం ఒక నాడు ఒక రాజు ఇంకొక రాజును
దండెత్తి ఓడించెను ఓడిన రాజు వారసులు
విజేత రాజును బలిగొని అతని రాజ్యం ఆక్రమించిరి" (123)

విశ్వకాముకులారా వినండి:-

"చీనాలో టిబెట్టాలో, చిలీ జీవపు గనిపనిలో
పిల్లాండు పిడకల్లాని ఉరిగాలిన ఆర్తులందరు....
చాటున్నారాక గొంతుకలో" (124)

"పసిఫిక్ రంగంలో బర్మా అడవుల్లో మాస్కో గిల్లల్లో...
ప్రతి అలువు ప్రసవించిన యుద్ధాస్త్రులు మకాసం" (125)

"భారత సింహళ బర్మా వియత్నాం ... జగాన్ని మార్చిన
విశాల విశ్వ కాముక భూతం" (126)

కాలానికి కత్తులవంతెన:-

"వైకింగులు, క్రైస్తవమూలులు, సిథియన్లు, పారసీకులు
పిండారీలు థగ్గులు కట్టిరి కాలానికి కత్తులవంతెన" (127)

"కాలపు కంఠంలా కరకు కత్తులు గుచ్చి మొరంగు నెత్తురల్
కాలువ కట్టి తెచ్చి తనకాళికలకు బలియిచ్చి
ఎన్నో కాలాలు వరములు లాంఛనధరులరా (128)

"జగత్తులా నిష్కలయస్వం చేయించిన నియంతలారా
కాలానికి కళ్లెముకట్టిన కర్మవీర ప్రభువుల్లారా" (129)

వాతావరణం:— "స్వర్గ నరకముల ఛాయ దీపాళి
తెలినలి తలుపుల తెరిచి మెసుకాని
సర్వనిలయ హేమంత వసంత
ద్యాంత కాంతి విక్రాంతి శిఖలా" (130)

"తెలుగుగడ్డకు దీక్ష హేమంతమంతమై
నవ యుగాల్వల స్వాప్నావాసంత మరుదెంచు" (131)

లోహరాక్షసుల పదఘట్టన: "లోహరాక్షసుల పదఘట్టనచే కాన ప్రాంతాలు
కనబడే వాట్లు" (132)

"లోహపాద మెట్టి జ్ఞానజీవి తాండవిస్తుంది" (133)

"మీ అడుగుజాడలకోసం లోహపు పాదాలు అడవుల గాలిస్తున్నవి" (134)

"రాజున్నుల రథచక్రపు ఘట్టనలో పల నలిగే దీనులార" (135)

బలవత్తర - నరజాతి విముక్తి:—

నేడే ఈనాడే ఈనాడే
జగమంతా బలవత్తర
నరజాతికి పరివర్తన
నవజీవన శుభసమయం
అభ్యుదయం (136)

"జగచ్ఛత్రములక బలివితర్ధిగా చేసిన నరహంతల పాలన
శాంతిమూర్తి కలవాలపు మెరుగుల్లో పరిగిందో" (137)

"గడచిన చరిత్ర యుగసంధుల్లో కలకాలం కలలు కన్న
మా నరజాతికి విముక్తి కిదే" (138)

హరింద్ర దర్శనః— "అరణ్యమున హరింద్ర దర్శన" (139)
"గిరిశిరస్సు పై హరింద్ర దర్శన" (140)

విన్నది:— "విన్నానమ్మా విన్నానన్నా విన్నాను" (141)
"కుతంత్రాలలో సుద్దులాటలు
ఎన్నాం కన్నాం విన్నాం కన్నాం" (142)

కదం తొక్కుతూ:— "కదం తొక్కుతూ పదం పాడుతూ...
బాటలనడచి పేటలు కడచి
కోటలన్నిటిని దాటండి" (143)

"తరంగాలకి పదం పాడి ఇదే మాట చెప్తాను
ఎదల్లోన రాదల్లోన పాదల్లోన గదుల్లోన
ఇదే మాట ఇదే మాట పదే పదే చెప్తాను" (144)

రహస్యం:— "ఉరితీయబడ్డ శిరస్సు చెప్పిన రహస్యం" (145)
శ్మశానంలో ప్రేతాలకు చెవిలో చెప్పిన రహస్యం (146)

జగన్నాధ రథ చక్రాలు:—
"జగన్నాధ రథ చక్రాల్ రథచక్ర ప్రళయ ఘోష
భూమార్గం పట్టిస్తాను" (147)
"ఇదే రథాలు ; జగన్నాధ రథం
ఇదే పిల్లకి గుండెలపై ప్రధనం" (148)
"మునివాకిట ధ్వనిస్తున్నది జైత్రరథం ప్రగతిరథం" (149)

ఈ విధంగా ఒకే విధమైన భావసంచలనాన్ని అభ్యుదయ కవులు వ్యక్తం చేశారు.

2) అభ్యుదయ కవిత్వంలో స్త్రీ పాత్ర చిత్రణ:-

అభ్యుదయకవిత్వంలో ఆనాటి సమాజస్థితిని బట్టి స్త్రీల స్వాతంత్ర్యాన్ని సమస్యలే చాలు చేసుకొన్నా తెలంగాణాపోరాటం కవులు స్త్రీలను సాయుధ పోరాటంలో పురుషులతో పాటు సమానంగా విప్లవకాముకులై చైతన్యవంతులై సమాజసమస్యల పరిష్కారానికి ముందడుగు వేసినట్లు చిత్రించారు.

"కడుపు దహించుకుపోయిన పడుపు కత్తె రాక్షసరతిలో
అక్షతయోని తన శీలాల భయంకర బాధల పాలు పల్లవి" (150)

"సమ్మె కట్టిన కూలీల బాధలు బడుల ఆకలి బొబ్బల
హాహాకారం, ఆర్తారావం" (151)

"ఎవరి పిల్లలయితే మీరు...
పిల్లలను వదులుకొని తల్లులు దిగవిడిచేరా" (152)

"మాతృభూమి పిలుస్తుంది మారుపలుకవేమిరా" (153)

"మా తల్లి విరాజగుత్తు నా పేరు భరిస్తాతు" (154)

"మానభంగమైన మానిని పగబూడిద చిమ్ముతీవిల చేతులెత్తి శపించేలు" (155)

పూలకుర్చు గడుపుకొనేందుకు లోకం మర్యాదకోళ్లో
అనాలిని త్రాకట్టును పెట్టిన జీవితం" (156)

విప్లవస్థాయిలోని స్త్రీలు విప్లవాన్ని ఆహ్వానించి అభినందించే తత్వం "ప్రియుడి ప్రియురాలికి" (157) తల్లి కుమారుడికి ప్రేయసి ప్రియుడుకై అంతకు చేయూతలతో ఘనంగా చిత్రించబడుతుంది.

"నిరుపేదల పలాయితల ఏళ్ళ కోడవతేమ...
నిజాం రాజ్యకింద నేల లేలవండి" (158)

"ధనవంతులు బంగరు పళ్లెరాలలో అంబలి పోసి త్రాగు సమయంబులు
దగ్గరే తెమల్చి నీ నవాస్సెంబున కురుక్షేత్ర విలమాల్ల కుంకుమబొట్టు పెట్టన్" (159)

"లక్షీమిసుల వృద్ధురాలు ఆ పల్లెయని చూడగ
కేవలమొక వ్యక్తి కాదు సతమతమగు (శ్రి)తాంగపు చరిత్ర యే
ఆమె రూపు" (160)

"రక్కసులకు (ప్ర)ళయకాల కాళికలై భయపెట్టే నారీమతల్లులు" (161)

మా తెలుపు ఉకాలమణి వలచిన ఓ దుశ్శాసనుడా మాపాల
నెత్తురు షర్బత్తు తాగిన కంసధ్వంసా సు(ప్ర)శాంతి జీవసరసి
కలచిన ఓ చెంఘీజ్ ఖాన్" (162)

అంటూ నిజాం వ్యవస్థ నిరంకుశ పాలనపై వారి దురాగతాలపై స్త్రీలు సైతం పాల్గొన్నారు.

1. అభినయదర్పణం (నందికేశ్వర ప్రణీతమైంది) అనువాదం: పోణంగి శ్రీరామ అప్పారావు, పుట 4
2. Myths and Symbols in Indian Art and Civilization Author Zimmer, (Ed) Joseph Campbell p.No. 171.
3. మహాప్రస్థానం, మహాప్రస్థానం శ్రీశ్రీ పుట 12.
4. నిజంగానే? " " పుట 89.
5. జగన్నాథ రథచక్రాలు " " పుట 96
6) ఉదయిని, గంగినేని పుట 84.
7. తెలంగాణా, ఉదయిని, గంగినేని పుట 45.
8. కైతిమాత్ర, విశ్వపాత్ర, నార్ల చిరంజీవి పుట 22.
9. కావాలి, రుధిరజ్యోతి, శ్రీరంగం నారాయణబాబు పుట 20.
10. వచ్చాను వచ్చాను వ్యాసపంక్తివారికి, రక్తరేఖ, అలిసెట్టి పుట 10.
11. ఒంటిబకడు శివుడు కాదు రక్తరేఖ, అలిసెట్టి పుట 13.
12. సాగరసంగమం, త్రివిక్రమ్ సాహస్. అరుణ పుట 119.
13. శ్రామికజాతి రక్తధార దాశరథి కవిత, దాశరథి పుట 90.
14. రుధిరబిందువులు రుద్రవీణ దాశరథి కవిత దాశరథి పుట 147.
15. మల్లెమరణం రక్తధార " " పుట 71.
16. సమధర్మం వజ్రాయుధం సోమసుందర్ పుట 9.
17. మానవఘోష " " పుట 17
18. ఫాక్టరీ " " పుట 29.
19. బానిసల దండయాత్ర " " పుట 53.
20. ఒక్కడు శివుడు కాదు రక్తరేఖ అలిసెట్టి పుట 27.
21. బానిసల దండయాత్ర, వజ్రాయుధం సోమసుందర్ పుట 61

22. భూమిదాన తెలంగాణా కుందుర్తి పుట 64.

23. జయస్తంభి నయాగరా ఆంజనేయులు పుట 39-41

24. సముద్రమథనం సంఘర్షణ రెంటాల పుట 17.

25. ప్రస్తుత్ " " పుట 24.

26. సహస్ర " " పుట 45.

27. తెలంగాణా సమరగీతం సర్వమంగళం రెంటాల పుట 26.

28. సంభవామి యుగేయుగే " " పుట 41

29. నవ్వండి " " పుట 44.

30. ఒక రాత్రి మహాప్రస్థానం (శ్రీశ్రీ) పుట 54.

31. తేవండి తేవండి మానవులారా అగ్నివీణ అనిసెట్టి పుట 47.

32. యుద్ధ పర్వం ఉదయిని గంగినేని పుట 61.

33. సాగరసంగమం జ్వాలాతోరణం ఆరుద్ర పుట 73.

34. నదీగర్జ అగ్నిధార దాశరథి కృష్ణమాచార్య పుట 108.

35. రసనమూర్తి రుద్రవీణ " " పుట 117.

36. మన్నెంలో నయాగరా ఆంజనేయులు - పుట 33.

37. యుద్ధ పర్వం ఉదయిని గంగినేని పుట 39.

38. నాగీతం నయాగరా రామదాసు పుట 10.

(పసిఫిక్ రంగం ప్రకృతి ప్రతీక విస్ఫోటానికి ఉత్పన్న అగ్నిపర్వతాలకి ప్రతీక)

The pacific is characterized by its volcanic activity About 11,000 miles (63,75,000 sq.miles area) wide between panama & china sea, was a border of volcanic activity or partly of which the ridge trench arcs of Islands, The border is sometime called wring of the fire. It is largest of the Earths oceans.

39. నీలిమంటలు యుద్ధ పర్వం ఉదయిని గంగినేని పుట 24.

| | | | | |
|---|---|---|---|---|
| 40. | గరుడోపాఖ్యానం — మహాభారతం, సహృదయచక్రం, సుప్రసన్న | | | పుట 55. |
| 41. | కవితా-ఓకవితా | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 35 |
| 42. | " | " | " | పుట 34. |
| 43. | గడ్డి పరక | రుధిరజ్యోతి | శ్రీరంగం నారాయణబాబు | పుట 31. |
| 44. | ఉద్వేగ | భువనఘోష | కె.వి. రమణారెడ్డి | పుట 16. |
| 45. | సంభవామి యుగే యుగే | సర్పయాగం | రెంటాల | పుట 41 |
| 46. | జానపద గేయగాథలు | నాయని కృష్ణకుమారి | | పుట 167. |
| 47. | జగన్నాథ రథచక్రాలు | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 93. |
| 48. | మహాప్రస్థానం | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 17 |
| 49. | నాకాఘ్నం | సంఘర్షణ | రెంటాల | పుట 13 |
| 50. | పులిపంజా | పులిపంజా, పురిపండ | | పుట 1 |
| 51, | రామబాణం | తెలంగాణా | కుందుర్తి | పుట 27 |
| 52. | సంభవామి యుగే యుగే | సర్పయాగం | రెంటాల | పుట 41. |
| 53. | మలయ ప్రభంజనం | వజ్రాయుధం | సోమసుందర్ పుట | పుట 77 |
| 54. | ఏమంది? | రుధిరజ్యోతి | శ్రీరంగం నారాయణబాబు | పుట 15 |
| 55. | యుద్ధ పర్వం | ఉదయిని | కుందుర్తి | పుట 68. |
| 56. | తెలంగాణా | " | " | పుట 62 |
| 57. | యుద్ధ పర్వం | " | " | పుట 46 |
| 58 | ఎందుకు తల్లీ | అగ్నివీణ | అనిసెట్టి | పుట 19. |
| 59. | మొక్కభూమి | రుద్రవీణ | దాశరథి కవిత, దాశరథి | పుట 127 |
| 60. | మన్నెంలో | నయాగరా | ఆంజనేయులు | పుట 36. |

| | | | | |
|---|---|---|---|---|
| 61. | ఉజ్ఞాత | తెలంగాణా | కుందుర్తి | పుట 41 |
| 62. | వేతాళం | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 24. |
| 63. | తలుపా పికలుపా | " | " | పుట 32. |
| 64. | ప్రవాహ ఘన | త్వమేవాహం | ఆరుద్ర | పుట 47. |
| 65. | " | " | " | పుట 47. |
| 66. | శ్రీ రాయనామా | వజ్రాయుధం | సోమసుందర్ | పుట 14. |
| 67. | ఆకలినాలుకలన్ని | " | " | పుట 40. |
| 68. | బోనాత్పన్ని | తెలంగాణా | కుందుర్తి | పుట 15. |
| 69. | జానపల దండయాత్ర | వజ్రాయుధం | సోమసుందర్ | పుట 62. |
| 70. | మలయ ప్రభంజనం | " | " | పుట 70. |
| 71. | యుగవాణి | సంఘర్షణ | కెంటూల | పుట 56. |
| 72. | విరాసముద్రం | ఉదయ్యపర్వం | శ్రీ దయాని, గంగినేని | పుట 5 |
| 73. | ఎంత చక్కటి కమలు ఈ రాత్రి విప్పినది | రేనెట్టి | శివారెడ్డి | పుట 21 |
| 74. | ప్రతిధమన | తెలంగాణా | కుందుర్తి | పుట 52. |
| 75. | ఉజ్ఞాత | " | " | పుట 37. |
| 76. | రథోత్సవం | సర్వ మార్గం | కెంటూల | పుట 49. |
| 77. | మంగళశిలా | " | " | పుట 83. |
| 78. | విజయముద్ర | నయాగరా | సుబ్రహ్మణ్యం | పుట 72 |
| 79. | రక్తధ మందిరం | రుధిరజ్యోతి | శ్రీరంగం నారాయణబాబు | పుట 72. |
| 80. | నగ్న సత్యాలు | సాగరఘోష | రాఘవరెడ్డి | పుట 22. |

81. ఒకరాత్రి మహాప్రస్థానం (శ్రీ)(శ్రీ) పు 54

82. కవి రుధిరజ్యోతి శ్రీరంగం నారాయణబాబు పు 11.

83. త్వమేవాహమ్ ఆరుద్ర. పు 59.

84. దేశచరిత్రలు మహాప్రస్థానం (శ్రీ)(శ్రీ) పు. 75.

85. ఉదయతార పొడిచింది వసంతం [illegible], పు [illegible]

86. సాగర సంగమం త్వమేవాహమ్ ఆరుద్ర పు 56

87. " " " పు 55

88. తరువాత నయాగరా ఆంజనేయులు పు 53.

89. ప్రజాశక్తి " సుబ్రహ్మణ్యం పు 64

90. ప్రతిజ్ఞ మహాప్రస్థానం (శ్రీ)(శ్రీ) పు 88.

91. నాగీతం నయాగరా రామదాసు పు 15.

92. జయభేరి మహాప్రస్థానం (శ్రీ)(శ్రీ) పు 21.

93. యంత్రభూతపు తనువులు ఈ రాత్రి ఒప్పినది [illegible] [illegible] పు 21

94. కవితా – ఓ కవితా మహాప్రస్థానం (శ్రీ)(శ్రీ) పు 36.

95. ఉదయిని గంగినేని పు 25.

96. [illegible] వజ్రాయుధం సోమసుందర్ పు 21.

97. భిక్షువర్షీయసి మహాప్రస్థానం (శ్రీ)(శ్రీ) పు 44.

98. బాటసారి " " పు 42

99. తెలుగునేలలు [illegible] ఉదయిని గంగినేని పు 4.

100. " " " "

101. ప్రతిజ్ఞ మహాప్రస్థానం (శ్రీశ్రీ) పే. 39.

102. తెలుసుకోదలు, ఆరణ్యపర్వం తీవయ్యరి, గంగశీవి పే. 4.

103. తలుతా ఒకలుతా మహాప్రస్థానం (శ్రీశ్రీ) పే. 38.

104. తెలుసుకోదలు ఆరణ్యపర్వం తీవయ్యరి, గంగశీవి పే. 1

105. మహాప్రస్థానం, మహాప్రస్థానం (శ్రీశ్రీ) పే. 17.

106 భగత్సింగ్ వజ్రాయుధం సోమసుందర్ పే. 23.

107. శైశలి ఫలవాణా పరమందా పే. 59

108. ఒకరాత్రి మహాప్రస్థానం (శ్రీశ్రీ) పే. 54

109. నిజంలేని నిజం యుద్ధపర్వం తీవయ్యరి గంగశీవి పే. 66

110. భగత్సింగ్ సోమసుందర్ వజ్రాయుధం పే. 23.

111. త్రిమూర్తివాహు శివధా పే. 60

112. జీవచరిత్రలు మహాప్రస్థానం (శ్రీశ్రీ) పే. 75

113. శిరసాలు నయాగరా రాందాసు పే. 27.

114. త్రిమూర్తివాహు శివధా పే. 59.

115. స్వాగతాలు మధ్యతరాత్రం పార్ణ ఒకరంటలు పే. 5

116. జీవచరిత్రలు మహాప్రస్థానం (శ్రీశ్రీ) పే. 73

117. తరువాత నయాగరా ఏల్చూరియలు పే. 5

118. ప్రశ్నగా మిగిలిన కవితా దిక్సూచి చెరసెట్ల పే. 5

119. జీవచరిత్రలు మహాప్రస్థానం (శ్రీశ్రీ) పే. 73.

120. ఓ మోహమున వి.నాలుగ్రామ దిక్సూచి చెరసెట్ల పే. 22.

121. జీవచరిత్రలు మహాప్రస్థానం (శ్రీశ్రీ) పే. 73.

| | | | | |
|---|---|---|---|---|
| 122. | ? | అగ్నిధార | దాశరథి కవిత, దాశరథి | పుట 102 |
| 123. | మహాగీతం | రుద్రవీణ | దాశరథి కవిత, దాశరథి | పుట 142. |
| 124. | దేశచరిత్రలు | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 75 |
| 125. | [illegible] | నయాగరా | రామదాసు | పుట 122. |
| 126. | ప్రస్తావన | తెలంగాణా | కుందుర్తి | పుట 9. |
| 127. | దేశచరిత్రలు | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 74. |
| 128. | కాలపుకంఠం | అగ్నివీణ | దాశరథి కవిత, దాశరథి | పుట 64. |
| 129. | జలుస్తుంది | నయాగరా | ఏల్చూరి | పుట 39 |
| 130. | జ్వాలాతోరణం | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 25 |
| 131. | బానిసల దండయాత్ర | వజ్రాయుధం | సోమసుందర్ | పుట 45 |
| 132. | ప్రతిజ్ఞ | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 39. |
| 133. | మన బెంగాల్ | అగ్నివీణ | అనిసెట్టి | పుట 34. |
| 134. | [illegible] | ఉదయిని | గంగినేని | పుట 53. |
| 135. | చెరసాల | నయాగరా | రామదాసు | పుట 28. |
| 136. | అభ్యుదయం | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 23. |
| 137. | [illegible] | నయాగరా | ఏల్చూరి | పుట 38. |
| 139. | నవకవిత | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 26. |
| 140. | మహాగీతం | రుద్రవీణ | దాశరథి | పుట 141. |
| 141. | కవితా ఓ కవితా | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 26. |
| 142. | మహాగీతం | రుద్రవీణ | దాశరథి కవిత, దాశరథి | పుట 141 |

| | | | | |
|---|---|---|---|---|
| 143. | మహాప్రస్థానం | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 17. |
| 144. | పడిపడి లేచాను | రుద్రవీణ | దాశరథి కవిత, దాశరథి | పుట 100 |
| 145. | కవితా ఓ కవితా | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 33. |
| 146. | అవతరిస్తాను | సర్వయాగం | శింగాల | పుట 5 |
| 147. | జగన్నాథ రథచక్రాలు | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 96. |
| 148. | జైత్రయాత్ర | రక్తరేఖ | అలిశెట్టి | పుట 22. |
| 149. | చైత్రరథం | [illegible] | [illegible] | పుట 109. |
| 150. | కవితా ఓ కవితా | మహాప్రస్థానం | శ్రీశ్రీ | పుట 33. |
| 151. | " | " | " | " |
| 152. | పక్షిపిల్లలాంటి మీరు | రక్తరేఖ | అలిశెట్టి | పుట 80. |
| 153. | [illegible] | ఉదయిని | గంగినేని | పుట 85. |
| 154. | శాసనాలు | రక్తరేఖ | అలిశెట్టి | పుట 68. |
| 155. | ఆకలికాదు పక్షి రాకండి | " | " | పుట 51 |
| 156. | బాడుగ గాజులు | వజ్రాయుధం | సోమసుందర్ | పుట 32. |
| 157. | [illegible] | ఉదయిని | గంగినేని | పుట 15 |
| 158. | తల్లి అనసూయకి | అరణ్యపర్వం | ఉదయిని, గంగినేని | పుట 47. |
| 159. | ఓ స్వతంత్ర దివస | అగ్నిధార | దాశరథి కవిత, దాశరథి | పుట 69. |
| 160. | సాగరసంగమం | [illegible] | [illegible] | పుట 83 |
| 161. | బానిసల తండ్రయిల | వజ్రాయుధం | సోమసుందర్ | పుట 62. |
| 162. | [illegible] | భూమాఘోష | కె. రమణారెడ్డి | పుట 28. |

# 5

## అభ్యుదయ కవిత - మార్క్సిస్టు దృక్పథం

అభ్యుదయకవిత్వం మార్క్సిస్టు దృక్పథంతో, వాస్తవికత శాస్త్రీయ వర్గస్వభావం, సమసమాజ స్థాపన ముఖ్యలక్షణాలుగా వస్తుంది. శ్రామిక జీవులు శ్రమవిలువను పొందేలా చేయడం, శ్రమ విలువను రక్షించడం, పెట్టుబడిదారీ సమాజాన్ని సమూలంగా పెకలి తీసి వర్గ రహిత సమసమాజాన్ని స్థాపించడం మార్క్సిస్టు సిద్ధాంత లక్ష్యం. ఈ సిద్ధాంతాన్ని ప్రపంచానికందించినవారు కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్, డార్విన్ పరిణామసిద్ధాంతం హెగెల్ భావవాదం ఆధారం చేసుకొని మార్క్స్, ఎంగెల్స్ గతితార్కిక చారిత్రక వాద సిద్ధాంతాన్ని రూపొందించేరు.

భౌతిక జగత్తులోని పదార్థాల పరిణామక్రమాన్ని తర్కబద్ధంగా వివరించేది గతితార్కిక భౌతికవాద సిద్ధాంతం. "గతితర్కం" అంటే ప్రకృతి సమాజం, ఆలోచనావిధానం అభివృద్ధి వీటికి సంబంధించిన సాధారణ నియమాల విజ్ఞాన శాస్త్రమని "ఎంగెల్స్" నిర్వచించేడు. ఈ సిద్ధాంతానికి ప్రధాన నియమాలు మూడు.

1. అభివృద్ధి యొక్క ముఖ్యమైన గతితార్కిక నియమం విరుద్ధ శక్తుల ఐక్యత పోరాటం. ఐతే ఈ వ్యతిరేకతల మధ్య ఐక్యత కొన్ని షరతులకు లోబడి ఉంటుంది. పరివర్తనశీలమైంది. సాపేక్షమైంది. సమాజంలో మార్పులు ఆలోచనలలో మార్పులూ వ్యతిరేకాల

పోరాటు ఫలితమే" పరస్పర విరుద్ధ శక్తుల మధ్య సంఘర్షణా ఫలితంగా మరొక నూతనశక్తి ఆవిర్భవిస్తుంది. ఈ సూత్రం మానవ సమాజానికి అన్వయించుకొన్నపుడు అణిచివేస్తున్న అణిచివేయబడుతున్న వర్గాలకు నిరంతరం జరిగే సంఘర్షణా ఫలితంగా ఒక నూతన వ్యవస్థ ఏర్పడుతుంది అదే అభ్యుదయం"

2. రెండవ నియమం పరిమాణాత్మక మార్పులు గుణాత్మకంగా గుణాత్మక మార్పులు పరిమాణాత్మకంగా రూపాంతరం చెందుతాయి. నీరు ఆవిరిగా మారడం. నీటిలో ఒక గుణాత్మకమైన మార్పు జరిగింది. ఇదే విధంగా పరిమాణంలో కూడా మార్పు వెంటనే గుర్తించడానికి వీలు కాక పోవచ్చు. ఒక దశలో పరిమాణాత్మక మార్పులు ఒక ఉదుటున జరగవచ్చు. అప్పుడు ఆ వస్తువు - , భిన్న వస్తువుగా మార్పు చెందుతుంది. దానిని సమాజానికి అన్వయించుకొన్నపుడు "ప్రజలు నిరంకుశ పాలన లోని అణిచివేత కొంతవరకు మాత్రమే భరించగలరు. అది తీవ్రమైనపుడు ప్రజలలో సహనమే తిరుగుబాటుగా పరిణమిస్తుంది

మూడవ నియమం అభావం యొక్క అభావంగా పిలువబడుతుంది. అంటే క్రిందస్థాయిల్లోంచి ఉన్నత స్థాయిల్లోకి, సామాన్యమైన వాటినుంచి సంక్లిష్టమైన వాటికి అభివృద్ధి చెందడం మార్పు" పూర్వ అస్తిత్వ రూపాలను అభావం చేయని అభివృద్ధి ఏరంగంలోనూ జరగదు" వ్యతిరేకతల వైరుధ్యత పోరాటాల తప్పనిసరి ఫలితమే. అభివృద్ధి క్రమంలో నూతన గుణానికి

చూటప్పడం కోసం పాతగుణం అభావం చేయబడుతుంది.

ఉదా:- విత్తు, చెట్టు. చెట్టు పెరిగే సరికి విత్తు నాశనమౌతుంది. మళ్లీ ఉత్పత్తి అప్పు కొత్తగింజలు పరిమాణంలోనూ, గుణంలోనూ భిన్నంగా పోతే మూలకం మాత్రం కాపాడబడుతూ ఉంటుంది.

విరోధ వైరుధ్యసూత్రం రెండు వినాశ శక్తుల సమ్మేళనం వల్ల ఒక నిర్మాణాత్మక శక్తి ఏర్పడుతుంది.

" — × — = +

ఉదా:- ఒక నిరంకుశ ప్రభువుకు, అతని చేత అణచివేయబడుతున్న ప్రజలూ నశిస్తే — వినాశం. ఆ నిరంకుశ ప్రభువు అణచివేయాలని ప్రయత్నించే విప్లవ నాయకుడూ నశిస్తే — వినాశం

ఈ ప్రజలూ విప్లవ నాయకుడూ సమ్మేళనం చెందితే నూతనవ్యవస్థా నిర్మాణం జరుగుతుంది. అదే + నిర్మాణాత్మకం అలాగే ఒక వ్యవస్థలో అస్తవ్యస్థాల కారణంగా భావసంచలనం ఏర్పడుతుంది. ఈ భావ సంచలనం ఆ వ్యవస్థను నాశనం చేస్తుంది. ఇది అభావం. ఇలా నాశనమైన వ్యవస్థలోంచి మరొక కొత్త వ్యవస్థ పుట్టుకువస్తుంది. అప్పుడు మళ్లీ మొదటి భావ సంచలనానికి భిన్నమైన మరో భావ సంచలనం చెలరేగే ఆస్కారం ఉంటుంది. ఇదే అభావంలోంచి అభావం.



గతితార్కిక భౌతికవాద దృక్పథాన్ని చరిత్రకు అన్వయించి అధ్యయనం చేయడమే గతితార్కిక చారిత్రక భౌతిక వాద దృక్పథం.

చరిత్ర అంటే దండయాత్రలు, రాజమహలాలు, విలాస జీవితాల చరిత్రకే పరిమితం కాదు. ప్రతియుగంలోనూ నిరంకుశాధికారాన్ని బాధ చేయబడ్డ ప్రజలు ఎదుర్కొంటూనే ఉన్నారు. ప్రజల యొక్క తిరుగుబాట్లు ఫలితంగా నూతన వ్యవస్థ, నూతన సామ్రాజ్యాలు ఏర్పడుతున్నాయి. అది బాహాటంగా కనబడకపోవచ్చు. కాని తారీకులు దస్తావేజుల వెనుక దాగిన వాస్తవ చరిత్ర ఇదే. దానిని అర్థం చేసుకోవడమే గతితార్కిక చారిత్రక భౌతికవాద దృక్పథం. తిరుగుబాట్లు సాయుధ పోరాటరూపంలోనే జరుగవలసిన అవసరం లేదు. అవి తత్వాల్లో మతపరంగా కూడా జరిగాయి. క్రైస్తవమతం, రోమన్ సామ్రాజ్యాన్ని కూల్చివేసింది. ఆంధ్రులలో బౌద్ధ జైనాలు మగధరాజుల్ని వెనక్కి తరిమి కొట్టాయి. తర్వాత వర్ణ వర్గ విరహిత సమసమాజ కృషికి వీరశైవం (బసవేశ్వరుడు) వీరవైష్ణవం (రామానుజుడు) చాలా కృషి చేసాయి.

" మార్క్సిజమును అధ్యయనం చెయ్యాలనుకుంటే ప్రపంచాన్ని, సమాజాన్ని, సాహిత్య కళలను పరిశీలించటంలో గతితార్కిక భౌతిక చారిత్రక భౌతిక దృక్పథాలను ఉపయోగించాలి" (2)

ప్రధానంగా ప్రకృతిలో భిన్న వస్తువులూ, సంఘటనలూ ఒక దానితో ఒకటి సంబంధం కల్గి ఉంటాయి.

"The dialectical method therefore holds that no phenomena in nature can be understood, if taken by itself isolated from surrounding phenomena, inasmuch as any phenomena in any realm of Nature may become meaningless to us if it is not considered in connection with the surrounding conditions but divorced from them." (3)

సృష్టిలో ప్రతి వస్తువు మార్పు చెందుతూ ఉంటుంది. చలిస్తూ ఉంటుంది.

"All nature is in constant state of coming into being and going out of being, in constant flux, in a ceaseless state of movement and change." (4)

మానవుడి జీవితం సామాజిక పరిణామక్రమంలో ఎనవేసు కాని సాగుతుంది. ఈ పరిణామ వికాసంలో ప్రధాన పాత్ర నిర్వహించేది "శ్రమ" సామాజికాభివృద్ధికి దోహదపడే శాస్త్రాలు కళలు. కళలలో ప్రధానమైన సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేస్తూ సమాజం ద్వారా ప్రభావితమౌతుంది. సమాజ స్వరూపాన్ని సరించి కళాస్వరూపాలు కూడా ఆయా యుగాలలో మార్పులకు లోనవుతూ ఉంటాయి. ఈ విషయాన్ని మార్క్స్, ఎంగెల్స్‌లు మార్క్సిస్టు దృక్పథంలో నిరూపించారు.

సాహిత్యంలో మార్క్సిస్టు సిద్ధాంతం ప్రతిఫలింపజేసే రచయితకు సమకాలీన పరిస్థితులని విశ్లేషించే దాలు అవగాహన కావాలి. ఈ విభేదాల కారణంగా అంతర్గతంగా చెలరేగుతున్న సంఘర్షణను అతడు ఎత్తి చూపగల్గాలి. ఈ సంఘర్షణ ప్రాథమిక వర్గ చైతన్యానికి దారి తీసిన సమసమాజ స్థాపనగా ఫలించాలి. అప్పుడే మనం సాహిత్యం మార్క్సిస్టు దృక్పథంలో సృష్టించబడిందని నిర్ద్వంద్వంగా నిర్ణయించుకోవచ్చు.

"జీవితం పట్ల క్రియాశీల దృష్టిని పెంచి శ్రమసంబంధాన్ని దాని మహత్తర ప్రమాణాన్ని జీవితపు మహత్తరపు భావాన్ని అర్థం అయ్యేటుండా అడ్డగించే ఆంతరికమైన, బాహిరమైన దౌర్జన్యాలని జయించే ఎటువంటి తమ సామర్థ్యం పట్ల ఆత్మశక్తి పట్ల వాళ్ళకు విశ్వాసాన్ని కలిగించేందుకు. రచయిత ప్రయత్నించడం. ఇది సూక్ష్మంగా ప్రాథమిక ప్రపంచాని కలవరమైన రచయితను గురించి నా అభిప్రాయం"(5) అన్నారు గోర్కీ.

సాహిత్య సృష్టి ఏదైనా సామాజికమైనదైతే దానికి సామాజిక చరిత్ర గతికి సంబంధించిన పరిజ్ఞానం ఉండాలి. మార్క్సిస్టు పరిభాషలో దానిని "చారిత్రక" గా అనువదించారు. రాంభట్ల కృష్ణమూర్తి గారు"

మానవ సామాజిక చరిత్రలో మొట్టమొదటి ది ఆదిమ సమాజం. అందులో మానవుడు పశుప్రాయుడు. మేధ అంతగా వికసించని వాడు. సంఘటితంగా రక్షణోపాయాలు అన్వేషించుకోవడం మాత్రమే అతడు చేయగలిగింది.

రెండవ దశ ఆదిమ కమ్యూనిస్టు సమాజం.

ఇది మానవజాతి చరిత్రలో ఆదర్శవంతంగా భావిస్తున్నారు మార్క్సిస్టులు. ఈ దశలో మానవుడి మేధ బాగా వికసించింది. వ్యవసాయం తెలిసింది. స్వార్థం పెచ్చు పెరగలేదు. సమిష్టిగా శ్రమ సమిష్టిగా శ్రమ ఫలితాన్ని అనుభవించడం తరువాత దశ బానిసయుగం.

ఈ దశలో బంగారంలాంటి విలువైన లోహాలు కనిపెట్టేడు మానవుడు. ఆర్థిక బలంతో సేనలను సమకూర్చుకున్న వాళ్లు మరో రాజ్యాన్ని దోచుకొని ఆ ప్రజలని బానిసలుగా చేసుకొని పరాక్రమవంతులుగా చరిత్ర ప్రసిద్ధి కెక్కేరు.

తర్వాత దశ భూస్వామ్యయుగం. కొంత కాలానికి బానిసలు తిరుగుబాటు చేసేరు. వారిని సమాధాన పరచడానికి కొంత భూమి వారి స్వాధీనం చేసి స్వాతంత్ర్యం ఇవ్వవలసి వచ్చింది. పోతే ఈ స్వాతంత్ర్యం నామమాత్రమే అయింది. ఎందుకంటే బానిసలకిచ్చిన భూమి చాలా స్వల్పం. ఎక్కువ భూమికి అధిపతులైన ధనికులు భూస్వాములై సన్నకారు రైతులను యథేచ్ఛగా పీడించేరు.

తర్వాత వచ్చింది పారిశ్రామికయుగం అప్పులతో వడ్డీలతో, భూస్వాముల ఆగడాలతో సన్నకారు రైతులు చితికిపోయి తమకున్న కొద్దిపాటి భూమిని తెగనమ్ముకొని పరిశ్రమలలో కూలీలుగా మారిపోవలసివచ్చింది. ఇక్కడే వారికి తమ సంఘటిత శక్తి వల్లనే విముక్తి కల్గుతుందనే జ్ఞానోదయం కల్గింది. యూనియన్ లు ప్రారంభమయ్యేయి. "ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే మార్క్స

మెలుపు అందరికీ అందింది. ఇదీ క్లుప్తంగా అగ్నిశ్వాస.

సాహిత్యకారుడికి రచన "అగ్నిశ్వాస"కి ప్రాతిపదికగా ఉండాలి. అంటే అతని సృజన ఈ గతితార్కిక చారిత్రక భౌతికవాద పునాదులపై నిర్మించబడాలి.

ప్రపంచాన్ని నాల్గువైపులా పరిశీలించి ఆలోచించి అర్థం చేసుకొని మార్చడానికి ప్రయత్నించే దృక్పథమే మార్క్సిస్టు దృక్పథం.

"సాహిత్యం ఒకేది సమాజాన్ని చిత్రించాలి. సమాజంలోని వ్యక్తుల జీవితాలను, కష్టసుఖాలను చిత్రించాలి. అభ్యుదయ రచయిత సమాజాన్ని చిత్రించాలంటే ముందు అతనికి సమాజం అర్థం కావాలి. మరి మార్క్సిస్టు దృక్పథం లేకుండా బూర్జువా సమాజం ఎవరికైనా అర్థమౌతుందని అనుకోవడం తప్పు. కనుక అభ్యుదయ రచయితకు మార్క్సిస్టు దృక్పథం, మార్క్సిస్టు పరిజ్ఞానం అవసరం. (7)

అనిసెట్టి "అగ్నివీణ"లో ఇచ్చే సంగీత సందేశం మూఢ విశ్వాసాలలో, అధికారుల అనుచితాలలో, మతం పేరిట అత్యాచారాలలో, బూర్జువా వ్యవస్థ దోపిడిలో నలిగి ప్రాణం ఖాళీగా మారిన సామాన్యులకు, లోకం చీకటిలో మునిగిపోతుంటే, లోకాన్ని కాంతిమయం చేసి, అభ్యుదయ భావాలున్న మానవుడి ఆశలకు ఊపిరిపోస్తూ ఉన్మత్తాన్ని హింసని ద్వేషిస్తూ, సమధర్మాన్ని స్థాపిస్తూ అనేకమంది సోదరులకు అనామకంగా అజ్ఞాతంగా మిగిలిపోయిన వీరులకు 'అగ్నివీణ'

ద్వారా అభినందన సందేశమిచ్చేరు.

దీనిని బట్టి కవి ఆదర్శం అభ్యుదయ భావాలతో నిండినదే, అనిసెట్టి పరదేశ పీడనని గర్హించేరు. సమకాలీన సమాజంలో నిజాం నిరంకుశ అధికారానికి వ్యతిరేకంగా తీయగా పలుకించాల్సిన కవితను అగ్నిలా మోగించారు. ఫ్యూడల్ నిరంకుశ భావాలకి వ్యతిరేకత "శాసనాలు" "తరతరాల కలతనిద్ర" లో అంతర్జాతీయ దృక్పథం వ్యక్తం చేశేరు.

వద్దునాకు వర్ణాలుగ / నరులకు చీల్చే న్యాయం
వద్దు నాకు భూమికి / హద్దులు కాలిచే న్యాయం
నలభై కోట్ల విప్లవ కంఠం నా గీతం
- - - నా రక్తం ధారపోసి / నవలోకం స్థాపిస్తా [2]

నలభై కోట్ల ప్రజావిప్లవ కంఠంలాగే అభ్యుదయకవి కంఠం అగ్నివీణ అంతటా సమరు ప్రబోధ గీతం లాగా మారుమోగింది. ప్రబోధ కావ్యంగా ప్రజల కష్టాలు గుర్తించి వాటిని దాటడానికి ముందుకు రమ్మని, ఎదురు తిరగమని ప్రబోధం చేశేరు.

'అయోధ్యామన బెంగాల్ ప్రజ" "మద్రాసు మహానగరం" లలో సమాజస్థితి వ్యక్తం చేశేరు. జీవకారుణ్యభావాలు, ఆదర్శభావాలు గల దేశం వల్లకాడుగా మార్చి పౌరులను అస్థిపంజరాలుగా చేసిన వ్యవస్థ మీద విరుచుకుపడ్డారు. ప్రజలను విప్లవం వైపు సమాయత్తం చేయడానికే నారక్తం ధారపోసి / నవలోకం స్థాపిస్తా అనడంలో ఆ నవలోకమే సమసమాజవ్యవస్థ. అనిసెట్టి కమ్యూనిస్టు ఉద్యమంలో

పని చేసిన క్రియాశీలి. "బాధా జీవ ప్రవాహ

పరమాణువులారా రండు రండు తే.బి" అని[9]

ప్రబోధించేరు. ఆధారం లేకుండా బ్రతుకే గండమై పోతున్న బాధా జీవులను ఒడ్డున పడి గిలగిల విలవిలపడే చేపల్లారా

పట్టుబడిన తేనెపట్టు లేని చుట్టు ఎగసి, వగచిన ఈగలారా"[10]

తేనెటీగలలాను ప్రతీకరించడంలో జీవన్మరణ సమస్యని శ్రమవిప్లవాలపై పోయినపుడు ఎగిరే వడన సూక్తం. "ఊరు లకారు వస్తే రారండి" లా పురాణ ప్రతీకలు ప్రత్యేకత కల్గి ఉన్నాయి. నిజాం ప్రభుత్వంపై ప్రజలపోరాటం "భూమి సమస్య" కారణంగా వచ్చింది. అసెట్టి నిజాంని రాక్షసుడిగా రాముణ్ణి రైతుగా జానకిని భూమిగా ప్రతీకరించేరు. ఇది ఒక విశిష్టమైన ప్రతీకా ప్రయోగం.

త్యాగమే నా హామీలా ఆయుధ నాద కంఠంలా ఇలా పలికించేరు. ఈ పలుకులు "చెడిన జీవిత సారమాధురి చెప్పెదన్

భువి దించెదన్

విడిచి పుచ్చిన పుష్పగంధము వేగమే మరలించెదన్

ఒడిసి పోయిన వారికోసము సాహస నివదించెదన్

కడకు మానవ సాహ్య సంఘపు కావ్యమున్ విరచించెదన్"[11]

పాతవ్యవస్థ సామాన్యుడికి జీవితంలో మాధుర్యం లేకుండా పోయింది. శోభావంతమైన జీవితం ఉత్సాహలోకంలో మంచిచేసే సాధ్యమయ్యేలా వ్యవస్థ తయారైంది. కాని ఆ మాధుర్యాన్ని భూమి-

మీదకు తీసుకువచ్చి సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా చేస్తానంటున్నారు. ఆనాటి వ్యవస్థలో జాతి అన్యాయాన్ని, అక్రమాన్ని ఎదుర్కొనేందుకు సాహసంగా ముందుకు రాలేని స్థితిలో ఆత్మవిశ్వాసం కరువై ఉంది. అటువంటి జాతికి తన కవిత్వం ద్వారా అభ్యుదయ సాహసాన్ని నివదిస్తానంటున్నారు. మానవులకు కావలసిన సామ్యవాద సిద్ధాంత సారంలో, సామ్యవాద లక్ష్యాలలో, సాంఘిక జీవనానికి సంబంధించిన కావ్యాలు వ్రాస్తానన్నారు. త్వమేవాహమ్ తీసుకొంటే అందులో కవి

(1) సమసమాజ ఆకాంక్షలో వర్గరహిత సమాజాన్ని ప్రబోధించేరు.

(2) సమకాలీన సంఘటనలకు ప్రతిస్పందించి నిజాం నిరంకుశపాలన ఖండించడం, నిజాం దురాగతాలు తెలంగాణా పోరాట ఉద్యమం కళ్ళకు కట్టేట్లు 'సాగరసంగమం'లో కవితాబద్ధం చేశేరు.

(3) అంతర్జాతీయ దృక్పథంలో ఫాసిస్టుల దురాగతాలు, స్పెయిన్ అంతర్యుద్ధం వలస విధానాన్ని, సామ్రాజ్యవాదాన్ని ఖండించడం "త్వమేవాహమ్"లో కవి అంతర్జాతీయ దృక్పథానికి నిదర్శనాలు.

(4) మధ్యతరగతి జీవితం, సమాజ వాస్తవిక చిత్రణ త్వమేవాహమ్ లో వ్యక్తం.

(5) త్వమేవాహమ్, షేదనాశకలం, అధ్యాస్తులో వర్గ సంఘర్షణా సిద్ధాంత దృక్పథం + టెక్నిక్ (చమత్కారం) కలిపి వచ్చేలా కవిత్వంలో చూపించేరు. సిద్ధాంతం కవితా దృక్పథానికి

సంబంధించింది. టెక్నిక్ ఒక చమత్కారానికి సంబంధించింది. వస్తువు రూపం రెండు భిన్నమైన దర్శనాలు. ఈ రెండూ ఆరుద్ర కావ్యంలో మిళితమైపోయి సరళ, సుబోధం కావలసిన అభ్యుదయకవిత పాఠకులని ఒక గందరగోళంలో ముంచివేస్తుంది.

అభ్యుదయకవిత్వం నాటికి సర్వపరిష్వంగాల నుంచి వదిలించుకోవాలని, వ్యాకరణాల సంకెళ్ళు తెంచుకోవాలని అభ్యుదయ కవులు ఆరాటపడ్డారు. కాని కవితాబద్ధం చేసేటప్పటికి అనేక నూతన ప్రయోగాలు కవిని బంధించి వేసేయి. ఇక్కడ వ్యాకరణాలు ఛందస్సు కాకపోవచ్చు. వస్తువు అభ్యుదయ దృక్పథంలో కూడింది. అది వ్యక్తీకరించబడానికి ఉపయోగించే రూపం మీద మోజు పాఠకునికి అవగతం అవడానికి ఆసరాకోసం వెతుక్కునేలా చేసింది.

పైథాగరస్ సిద్ధాంతం సుమతీ శతకంలోని పద్యంలోని భావం కలబోసిన చమత్కృతి.

పెట్టుబడిదారులు శ్రామికవర్గం సంఘర్షించుకున్నంత వరకు సమసమాజ ఆవిష్కరణ ఏదో ప్రయత్నమే ఉంటుంది. ప్రయత్నమే రెండువర్గాల మధ్య సంఘర్షణ. ఎప్పుడైతే శ్రామికులు విజయం సాధిస్తారో పెట్టుబడిదారీ వర్గంపై విజయం సాధించి పరిశ్రమలు ఉత్పత్తి శక్తులు స్వాధీనం చేసుకుంటారో అప్పుడు పెట్టుబడిదారీ వర్గమనేది లేకుండా ఆవర్గం కూడా శ్రామికవర్గంలో విలీనం కావడం తప్పదు. అప్పుడే సమసమాజ ఆవిష్కరణ.

అలాంటి సందర్భంలో ఒకనాటి పెట్టుబడిదారీ వర్గంలో (ఈనాటి శ్రామిక వర్గంలో) శ్రామికవర్గానికి సంఘర్షణ ఎక్కడ? ప్రస్తుత పెట్టుబడి దారీ వర్గం అంతరంగా శ్రామిక వర్గంలో విలీనం కావాలన్నదే అరుద్ర ఆకాంక్ష. అలా విలీనమైనప్పుడే సమసమాజావిష్కరణ జరుగుతుందనేది పైథాగరస్ సిద్ధాంతం ద్వారా సాధించిన చమత్కృతి.

అరుద్ర ప్రతీకలు శాస్త్రపరిజ్ఞానంలో ప్రయోగించేరు. కాలం, పైథాగరస్ సిద్ధాంతం, వృక్షశాస్త్ర సిద్ధాంతం ఊహలు రంగులు ప్రతీకలుగా శ్రామికవర్గం పెట్టుబడి దారీ వర్గం సమసమాజ ఆకాంక్ష వ్యక్తం చేశేరు.

ప్రజల బాధలు కష్టాలు నష్టాలు కథావస్తువులయ్యాయి. కాళోజీ నాగొడవలో సమాజస్థితికి, ప్రజల ఆవేదనకి స్పందించే ఆర్ద్రతా స్వభావం ఉన్న కాళోజీలో వర్గదృష్టి, సమాజంలో సామాన్యుడి స్థితిగతులు ఉత్పత్తి సంబంధాల మీద ఆధారపడి ఉంటాయనే మార్క్సు దృక్పథం కవికి లేదనిపిస్తుంది. కవి సమాజ పరిస్థితిని అర్థంచేసుకొని మార్గాన్ని చూపాలేకాని "తప్పుదిద్దగలేను దారిజూపగలేను | తప్పుచేసినవాని దండింపగలేను | కష్టపడువారలను కాపాడగలేను" (12) ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు" అంటారు. అంతే అన్నపు రాసులొక చోట, ఆకలి మంటలు ఒక చోట వంటి సామాజిక వ్యత్యాసాలు అవగాహన చేసుకొని భావ వైష్టాన్ని ప్రజలకందించే ప్రయత్నంలో సరైన భావాలని కావ్యంలో వ్యక్తీకరించలేదనిపిస్తుంది.

ప్రతీక ప్రయోగం అక్కడక్కడా కనిపిస్తుంది. కుందుర్తి తెలంగాణాలో కమ్యూనిస్టు పార్టీ సారథ్యంలో ప్రజలు జరిపిన పోరాటాన్ని చిత్రించారు. చారిత్రక పరిణామంలో మరిపాతబడి పోయిన ఫ్యూడల్ వ్యవస్థ మీద తిరుగుబాటుగా తెలంగాణా ఉద్యమాన్ని కవి భావించియున్నారు.

విప్లవోద్యమాన్ని సమగ్రంగా విస్తరింపజేసి భారత గాథగా వర్ణింపజేస్తూ, రచించిన కావ్యం. విప్లవోద్యమంలో ప్రజల కష్టాలు, కన్నీటిగాథలు సహజంగా చిత్రించారు. సమకాలీన సమాజాన్ని అర్థం చేసుకున్న కుందుర్తిలో జాతీయ భావాలు, మార్క్సిస్టు చైతన్యం కలబోసుకున్నాయి.

చరిత్ర కృష్ణుడై అర్జునుడు ప్రజలైతే వారిని కర్తవ్యోన్ముఖులను చేయడం ఈ కావ్యం యొక్క ఉద్దేశం. గీతోపదేశం భారతానికి ప్రాణమైనట్లుగా విప్లవ ప్రబోధం ఈ కావ్యానికి ప్రాణం అనే ఉద్దేశ్యంతోనే భారతంలా దీనిని 18 పర్వాలుగా విభజించారు.

పోరాటం ప్రధాన వస్తువుగా ప్రజల స్థితిగతులు చిత్రించిన ఈ కావ్యంలో ప్రతీకలకు ప్రాధాన్యం ఇవ్వలేదు.

గంగినేని వెంకటేశ్వరరావు "ఉదయిని" కావ్యం పోరాటం ప్రధానవస్తువుగా ప్రత్యక్ష సంబంధం కల్గిన చైతన్యంతో వ్రాసినది. ప్రజల పోరాట చైతన్యాన్ని, నిజాం వ్యవస్థ మీద ప్రజలు ప్రతిఘటిస్తూ అణగబడ్డ విధానం సహజధోరణిలో వ్యక్తం చేశారు.

సమాజం ఇలా ఉంది, లోపాలు ఇవి. ప్రజలు కష్టాలు ఇవి అని స్పష్టంగా వ్యక్తమైన కావ్యం ఉదయించి.

"నీ నెత్తిన జెండా ఎరుపు
నా కావ్యారాశి ఎరుపు
నా స్వప్న స్వర్గం ఎరుపు" (14) అనడంలో కవి

రాజకీయ పక్షం కమ్యూనిస్టు పార్టీ అని, కావ్యం విప్లవాన్ని ప్రబోధించేరు. కవి ఆశయం కమ్యూనిస్టు రాజ్యం అని స్పష్టం చేసేరు. కవి తన కవిత పలుకై తీరుని, దానిని ప్రజలు అందుకొని సరైన మార్గంలో నడచినపుడు కల్గే ఫలితాన్ని తెలియజేసేరు.

సామాన్యుడు పరాధీనుడు. సంకెళ్లలో మగ్గుతున్నాడు వారి నికృష్ట జీవితానికి కారణమైన నియంతల గురించి ఏ చివరి మాటలు రాస్తారో వాటి కథలు, గాథలు ఈ కవి రచించేవి.

"క్రాంతిని కలిస్తాను
శాంతిని వచిస్తాను
అసత్యాలను హతం చేస్తా। సత్యాలను త్రవ్వి తీస్తా।
సమాజంపై బీభత్స సమాజంపై
సమరం ప్రకటిస్తా। మనుష్యాలను చదువుతాను।
మానవులను రచిస్తాను." (15)

సమాజంలో పాతవ్యవస్థ శిథిలమై కొత్త వ్యవస్థ సమయం ఆసన్నమైంది. కవి క్రాంతదర్శి అందుకే తాను కొత్త కాంతిని, కొత్త శక్తిని

ప్రజలందరి కంఠం పిలిచి తెచ్చి చాటి చెప్పగలిగే శక్తి వంతుడు కవి. అందుకే జనుల మనుల గొంతే ఆతని రాతల్లో పలుకుతుంది. కవి పరిధిం తప్పితల్లో" ఆటకానాటక రంగమల్లేవు | లేదయింటే మహాజగతి.

నా తపఃఫలప్రపంచం" (16) అంటాడు.

గార్కీ ఇలా అంటాడు. "We live at time when the old way of life is being radically refashioned and sense of dignity is awakening in man, who is realizing that he is a force actually changing the world" (17) ఇదే మార్క్సిస్టు సాహిత్య లక్ష్యం కూడా.

సిద్ధాంత నిబద్ధత, వర్గపోరాట చైతన్యాలతో కూడిన ఈ కావ్యం ఉద్యమ కావ్య స్థాయికి చేరుతుంది.

నా మహాకవిత ఎర్రగత్తెరు పోరులా
ఓరిగే దారల సంపు, నా లక్ష్యశత్రువుకి
పాలకుల గుండెలు పగిలే బుల్లెట్లు నా మాటలు.
నా పేరు కమ్యూనిస్టు, నీ భవిష్యత్తును.

కవి కమ్యూనిస్టునని చెప్పడమే కాకుండా, తన చుట్టూ జనుల దరిద్రుల పీడిత జనసందోహాలకు విముక్తి భవిష్యత్తే కమ్యూనిజం అని అంటుంది

స్పష్టం చేశారు. ఉదయిని కావ్యంలో ప్రతీకల ప్రయోగం చాలా స్వల్పం.

పులిపంజాలో చిరకాలంగా వాంఛిస్తున్న విప్లవానికి సంకేతమైన పులిపంజా తెరుచుకొంటోంది అంటారు కవి. గుండెలు పగిలిన బానిసల సంక్షోభం విప్లవంగా చెలరేగింది.

నాగేయం | మీకవచం
మీ ఖడ్గం నాగేయం | కుబుసం వదిలిన సర్పం | నా గీతం
పులిపంజా |

ఈ అభ్యుదయకవి గేయంలో ప్రభాతస్తుతి కవచం, ఖడ్గం, ఏనుగు, రథం గుర్రాలు అవసరం తీర్తుండానే మనసుల్లో చెలరేగే పిడుగుల ధ్వనితో భూమంతా ఒక మహాయజ్ఞవేదికగా మార్చివేస్తాయి. ప్రతీకార వాంఛను బయటపెడతాయి. దీని ద్వారా కవిత ప్రబోధాత్మకమైనది అని కవి స్పష్టం చేస్తున్నారు. తెల్లవారినుంచి దేశవిముక్తి కల్గించే వీరసైనికులకు కవిగీతం కవచమే కాదు ఖడ్గం కూడా. కావలసిన ధైర్యాన్ని (కవచం) సమకూరుస్తూ ముందడుగు వేయిస్తుంది.(ఖడ్గం ఉపయోగించైనా సరే)

పులిపంజాలో సామ్రాజ్యవాదుల, పెట్టుబడిదారుల వ్యతిరేకత, సమసమాజం రావాలనే ఆకాంక్ష, అందుకు ప్రజలను సమాయత్తం చేసి, దివిటీ పట్టుకువచ్చి విప్లవశంఖం పూరించే ప్రబోధం వ్యక్తమవుతాయి. ముఖ్యంగా పులిపంజాలో కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యం నల్లదొరల పాలై సామాన్యుడి జీవితం మెరుగ పడదనే వాస్తవికతా దృష్టి చిరువుకొన్న వారిలో ఉండే

బానిసత్వ లక్షణాలు అతి స్పష్టంగా వ్యక్తం చేశారు. అభ్యుదయ భావాలు, ప్రగతి మార్గంలో పయనించే ఆశయం మార్క్సిస్టు భావచైతన్యం, ప్రబోధం ఉన్న కావ్యం 'పులిపంజా' బురుజు మీద బొల్లిగద్ద, బురుజు క్రింద కృకలాసం ప్రతీకలు ప్రత్యేకత తెల్పినవి.

భువనఘోషలో కవి కవిత్వాన్ని గురించి ఇలా పేర్కొన్నారు.

అర్థముక్త లక్ష్యాధిక నిర్ధన| ముఖద్వారమీ కవిత| స్వేచ్ఛామ భాగ్య
కుందమల లలిత| మలయమారుత జీవాంతరములు|
బాధాగాథోద్భూత విలాపము| తెలువరిచేసిన బువ, నా కవిత|
సహస్రదళముల కలువ పంతం పట్టిన నాలుగు మూలాల
నగలొండిగిటి వసంతం నా కవిత| నవలోడుసు యువ
ప్రాంతీన చిరకాంక్షితం| మహా విప్లవితం| దరిదాపైన ప్రభాతం
ఆపతిరెవరు పాటల పూటను| దాగనిది సంగీతం (20)

1) సంపదలు దోచుకోబడ్డ నిర్భాగ్యుల ఘోష ఈ కవిత
2. స్వేచ్ఛకోసం చేసే యజ్ఞ కుండం ఈ కవితా యజ్ఞం
3. దీనుల విషాదాన్ని గానం చేసేది
4. మేఘధ్వని రగిల్చేది
5. "వసంతం" "సమసమాజవ్యవస్థ" నాలుగు మూలాల తెచ్చేది.
6. తీవ్రగతి గల్లనది
7. అన్యాయానికి అక్రమానికి ఎదురునిలిచే ఉగ్రభయంకర కాళి
8. నరులకి వరప్రసాదం

౧. మాతృదేశానికి విముక్తి కల్గించే పరాక్రమం కల్గింది.

భువనఘోషలో వస్తువు నిజాం వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ పోరాటానికి సంబంధించినది. నిజాం నిరంకుశ పాలన, ప్రజలలో ఉద్యమ చైతన్యాన్ని ప్రబోధించడం, ఇందులో ప్రధానాంశాలు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలకి, అక్రమాలకి, అధర్మానికి స్పందించి రూపొందిన కావ్యం. ఉద్యమస్ఫూర్తి, ప్రబోధం అడుగడుగునా "భువనఘోష"లో వ్యక్తం. భువన ఘోష కావ్యంలో ప్రతీక అక్కడక్కడ ప్రయోగించారు.

"నీవు జీవితాన్ని అర్పించి। హృదయాన్ని మథించి నరుడా
తాడితులకు పీడితులకు। కార్మికులకు। కలిసేను
కర్షకులకు కూలీలకు। బానిసలకు తలిసేను
సాపాత్రుల కలిసేను। సహోదరుల చెమటొప్పిన" (21)

కావ్యాలను రాస్తాను అంటారు 'వసంతం' లో రాంషా. అరుణతార పొడిచిందిలో నవోదయానికి ప్రబోధం, "సంఘాయిలి" లో తాడితుల విముక్తి లక్ష్యం, పీడితజన స్వర్గం బీజ ఋభజనకి స్పందన సమకాలీన తెలంగాణా పోరాటోద్యమానికి బలిపోవాళ్ళకు పెళ్ళగొట్టం, ఇంకా బానిస బతుకులా, వద్దు అని, స్వాతంత్ర్యం తర్వాత త్యాగాలు చేసినవారే రాచరికపు రథానికి సాధులవుతున్నారనే భావాలు వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిందన్న సంతోషంలో ఏమరిపాటు వహిస్తే హంగతో దొరలే తాయ స్వరాజ్యం వచ్చాక దేశాన్ని సరైన విధంగా నిర్మించుకోవాలన్న తపన కవిలో వ్యక్తం. స్వరాజ్యం ఉన్నా లేకపోయినా సంపన్నుడి స్థితి ఒకటే.

సామాన్యుడి స్థితిని పట్టించుకోవాలని అభ్యుదయ భావం వ్యక్తం చేశారు.

సమాజ స్థితిని, కవిత్వ ప్రక్రియాన్ని విశ్లేషించిన రెండూ కావ్యంలో ఉద్యమ కావ్య స్ఫూర్తి కలుగదు. అభ్యుదయ భావాలున్నా భావ సంచలనం వరకే వ్యక్తమౌతున్నాయి.

కంటిలోన వత్తిడికాని| రాళ్ళరాత్రి పడకగదిని
బంధురినా జీవంతి| నాకోసం తెరచియుండు
ప్రియురాలుగ స్వప్నంలా| అయితే నాకా
తిరిగిరాయైన తీరు| అధివాతలపాత్రకైన (22)

భావకవిత్వానికి వ్యతిరేకంగా చెబుతున్నా చెప్పేవిధానం ( అభ్యుదయ వేగం లాగ పరుగుతీయుతున్న తాదాత్మ్యాన్ని) ఒక్కసారి కొండ మీద నుంచి క్రిందికి తోసినట్టుగా వ్యక్తమౌతుంది

వజ్రాయుధంలాగ కవి తన లోపలికోరికను ఇలా వ్యక్తం చేశారు. వజ్రాయుధం (పురాణ) ఇంద్రుని ఆయుధం తిరుగులేని శక్తి కల్గింది. సామ్రాజ్యవాదులని, పెట్టుబడిదారులని, భూస్వామ్య వ్యవస్థని, నిజాం నిరంకుశత్వాన్ని, ఛేదించుకొని పీడిత ప్రజలకు న్యాయం చేసేది ఈ అభ్యుదయకవి వజ్రాయుధం.

"అమ్మా చెబుతాయినమ్మా| నీ చేతులు బంధించిన| సంకెళ్లను త్రెంచాలని
నీ సంతతి పెచ్చెలోన| ఊపిరి పీల్చాలని
దినమంతా రక్తం ధారపోసి| పరిశ్రమించే దీనుల
ఒక్కటిగా| సమీకరించుటకోసం తల్లీ
నిర్దయగా పరాన్నభుక్కుల| హతమార్చుటకోసం తల్లీ
వర్గరహిత స్వర్గమును| స్థాపించుటకోసం తల్లీ

ఇది నా లోపలి కోరిక! ఇది నా తీరని తపస్సు (23)

స్థూలంగా వజ్రాయుధంలో వస్తువు పోరాటానికి సంబంధించింది. సమాజ వాతావరణం అభ్యుదయపంథా వైపు నడిపించిన ఈ కావ్యంలో వర్గ యుద్ధం వీరగాథా కథనం ప్రబోధం, అంతర్జాతీయ దృక్పథం నవసమాజ భావన వ్యక్త మయ్యాయి. కవిత "తీరని తపస్సు" అంతా వర్గరహిత స్వర్గం, శ్రామికజన సౌభాగ్యం కోసమేనని పేర్కొన్నారు. తీరని తపస్సు అనడంలో కవి తపస్సు సమసమాజావిర్భావంతో ఆగిపోయేది కాదు. అతడి సిద్ధాంతం "కొనసాగడం" సిద్ధాంత నిబద్ధతకు సంబంధించినది. మార్క్సిస్టు దృక్పథంలో వ్యవస్థలో మార్పు రావాలని ఆకాంక్షించారు. పీడిత జన పక్షం వహించి కవిత్వం రాశారు. సోమసుందర్ వస్తువులో ఉన్న స్పష్టత రూపంలో ప్రవహించింది ప్రతిఫలించింది, సుబోధకమైంది. గతితార్కిక భౌతికవాద దృష్టి కల్గిన ఈ కవిలో మానవుడి మీద అచంచల విశ్వాసం అన్యాయానికి తిరుగుబాటు దృక్పథం ఆద్యంతం వజ్రాయుధంలో గమనించవచ్చు.

ఫాక్టరీ (24) అనే గేయంలో పెట్టుబడిదారు, శిభాబితా, స్వభావ చిత్రణ ఫాక్టరీ ప్రతీకలో వ్యంజింపజేశారు. కార్మికుల్ని యాంత్రికంగా, తూలతోనిటోగగా ప్రతీకరించడం ప్రత్యేకత. ఒక నాటికి ఆ వ్యవస్థ, అంతర సామ్రాజ్య ప్రభావానికి సైన్యాలైతే, విలయకాల తాండవంలో విప్లవ చైతన్యంలో పురోగమిస్తున్నప్పుడు పటాపంచలౌ తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఆకలి నాలుకలు' లో దుశ్శాసన కర్కశ పాలన, కుబేరలోకం, కుచేలలోకం మొదలైన పురాణ ప్రతీకలు

విశిష్టమైనది.

తేళ్ళ నెత్తురు తాగి
కైపెక్కు బెబ్బులులు (25)

తేళ్ళు, బెబ్బులులు జంతు ప్రతీకలుగా, సామాన్యప్రజ వారి రక్తాన్ని తాగే నిజాం దేశభక్తులు రజాకార్లని స్ఫురింపజేశారు. పాడు భయంకర స్వభావాలు ఈ ప్రతీకల ద్వారా సరళంగా సుబోధమవుతాయి.

మలయా

భూతకాలపరిపాలకులతిరథులు
మహారథులు
నిశ్శబ్దంగా మునిగిన కర్మలుగా, వికీర్ణులుగా
పాతాల పాతాళం బొందడిలూ దిగబడిపోతున్నారే?
అహిరావణ, మహిరావణులై ఇహలోకం పరిత్రా జేస్తున్నారే" (26)

అంటూ పురాణ ప్రతీకల ద్వారా జపాన్ ఫాసిస్టులని, బ్రిటిష్ సామ్రాజ్యవాదులని సూచించటం నవ్యత.

'సర్పయాగం" లో రెంటాల విలాపాసనాన్ని అర్థించేరు. ప్రపంచ ప్రజల బాధల గాధల సప్తపదిని, పీడిత తాడిత సంక్షోభిత మానవ మనోవ్యధల పంచదశిని అభిషిస్తున్నానన్నారు. ఈ ప్రపంచంలో కల్లోలానికి కారణం ఆకలిబాధలు. దానికి అమరగీతం వంటిది తన కవిత అంటారు. అనంత కోటి జీవుల దీనాలాపంలా బాధ.

ప్రజలను పీడించే అసమసంఘ వ్యవస్థల మరణశాసనం రక్తాక్షరాల శిలాశాసనం(27) రాస్తున్నానంటారు.

వర్గసంఘర్షణా లేనిలోకం ఒకటుందని వ్యక్తిగత లో నవలోకాన్ని సృష్టిస్తామన్నారు. భూతలంలో సమధర్మం స్థాపిస్తాం" అంటూ ఎలుగకరుణాఘడిగా" నిదానా జగత్తుకు పిలుపునై సంపన్నుడిలా సామాన్యుడి గెలుపునై వస్తాను విజయాన్ని తెస్తాను"(28) అని హామీ ఇస్తారు.

నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు జరిపిన పోరాటానికి ఉత్తేజితులై" పగలేయి నిజాంకోట, ఎగరేయి ఎర్ర బావుటా" అంటూ విరుచుకుపడ్డారు.

'పల్లకీ బోయీలలో పల్లకీ ఎక్కేవాడిదీ మోసే వాడిదీ స్వభావ చిత్రణా సాంఘిక స్థితి వర్గాలతోడా అతిసరళమైన పదాలలో వ్యక్తం చేశేరు. (శ్రీశ్రీ) మహాప్రస్థానంలో జగన్నాథ రథ చక్రాలని మీకోసం భూమార్గం పట్టిస్తానంటే "రథోత్సవం"లో రెంటాల స్వర్గారోహణకు సర్వజనాన్ని ఒక్కరినీ వదలకుండా తీసుకువెళ్తారు. సమకాలీన సమాజ స్థితిని స్పందించి అనేక గేయాలు రచించేరు.. అంతర్జాతీయ దృక్పథంలో మారణహోమాలు జరిపే సామ్రాజ్యవాదులు, వలసరాజ్యపాలకులను నమ్మి వారిమధ్యనలిగి పోవద్దని కొరియా మలయా జనాల్ని ప్రబోధించేరు.

అభ్యుదయ కవిగా విప్లవ గీతాలు రచించి మార్క్స్ మహర్షి అని (తపస్సులో సాధించి ఫలితాన్ని ప్రజలకందించినాడనే అర్థంలో) లెనిన్ మార్గదర్శి అని ప్రబోధించేరు.

"ఎర్ర జెండా పాట| గెలుపు జెండా పాట| పాతపడని పాట, బాట చూపే పాట" (30) పొలాల్లో రైతులనీ, గనుల్లో కూలీలనీ సర్వ శ్రామికులనీ ఉద్దేశించిన పాట అయినప్పటికీ "హిరోషిమా" లాంటి భయంకర విలయాన్ని సంప్రదాయపు ముసుగుల్లోంచి చూపిస్తూ "మంగళగీతం"లా పఠితను చదువుతున్నది అభ్యుదయ కవిత్వమైనా ఏకకాలంలా పాతకొత్తని కలబోసి అందించారు.

సర్పయాగం ప్రతీక విశిష్టమైన ప్రయోగం

అది ఫలవంతమవడానికి నిర్వర్తించవలసిన విధులు భావాత్మకంగా, ఉద్యమం అంటే ఒక యజ్ఞం అనే విధంగా వ్యక్తం చేశారు. యజ్ఞం అంత కష్టతరమైనది ఉద్యమం, ఉద్యమం ఫలవంతమవడానికి ఎన్నుకొన్న సామగ్రి, ఇలా జరిగితే తప్ప మానవుడికి విముక్తి లేదనిపిస్తుంది. "సర్పయాగం" గీతం మొత్తం కావ్యానికి మకుటం వంటిది

సంఘర్షణా కావ్యంలో రెంటాల

"నా గేయం జడత మీద పగబట్టిన సర్పం
లోకంలో శోషించే| పతితుల ప్రాణాలన్నీ
నా పాటల వృక్షంపై పక్షులుగా విశ్రమించు" (31) అనడంలో

జాతిని మేల్కొల్పే స్ఫూర్తి కల్గించేదిగా కవి కవిత వ్యక్తమౌతోంది. ప్రబోధం, సమాజస్థితి వ్యక్తమైన ఈ కావ్యం జాతికి మేలుకొలుపు. ఈ కావ్యంలో భావవ్యక్తీకరణకు ప్రతీకలు సాధన కాలేదు.

దాశరథి 'అగ్నిధార' 'రుద్రవీణ' కావ్యాల పేర్లలోనే ఒక విశిష్టత గోచరిస్తుంది.

1. కవి భావజాలం నాగసర్పముల చూడ్పున ప్రతీకారాన్ని పగని తీర్చుకోమంటుంటే రుద్రవీణ వాయించి పశ్చిమ దేశాలలో ఆ భావజాలంలోనే నాట్యం చేస్తాయి. (అనగా బ్రిటిష్ వాళ్ళ మీద పగ ప్రతీకారం సాధించే గీతాలే రాస్తాడు.)

2. ఈ వ్యవస్థలో పుట్టిన బిడ్డకు వర్షంలో తడిసిపోతే కప్పడానికి బట్టలేదు. పౌరుడికి భద్రత లేదు. అందుకే కవి రుద్రవీణ మీద గీతాలు పాడి పసికందుకు పెద్ద దనాన్ని కల్గిస్తాడు. అంటే కొత్త సృష్టికి, కొత్త వ్యవస్థకి ఊపిరి ఇచ్చేది కవి కవిత్వం.

3. కూలీలు సమ్మె చేస్తున్నారు. గంజినీళ్ళయినా లేవు. ప్రాణాలు పోయినా సరే సమ్మె చేయాలని పట్టుబడుతున్న, అతలంలో ఉన్న పేదలను గురించి రుద్రవీణ మీద విప్లవ గీతాలు పలికిస్తానన్నారు.

4. "రససమాధిలో" అతి సామాన్య విషయాన్ని కూడా అందంగా చెప్పగల్గే విధంగా తన కవిత్వం ఉంటుందన్నారు. సాంప్రదాయ కవిత్వానికి అవపోసన పట్టి నాజూకైన కొత్త భావాలు వెదజల్లేలా తన కవిత్వం సాహిత్యంలో మెరుస్తుందన్నారు.

5. ప్రపంచంలో నాయిక శక్తి ఆహ్లాదమూర్తియైన వెలుగుని సాధించి అందరికీ మార్గమయ్యేలా, ప్రజలంతా సంతోషించేలా చేసింది. దానికి సముద్ర మథనం చేయాల్సి వచ్చింది. (పరిణామాలు మంచి చెడూ

రెండూ వచ్చాయి) ఐతే ఇక్కడ కవిత కూడా ప్రపంచ కార్మికులని ఏకమవ్వాలా చేసి అందరికి మార్గదర్శకమయ్యే సామ్యవాద భావాలు పెంచి ప్రపంచానికి ఆనందాన్ని కల్గిస్తుంది

దాశరథి ప్రధానంగా కవి పండితుడు. విప్లవ భావాలున్నా వారి అభివ్యక్తి కళాత్మకంగా ఉంటుంది. వారిలో పాండిత్య సాంగత్యం కూడా ప్రత్యక్షమౌతుంది. నిజాం నిరంకుశ పాలన పట్ల ఎంత కోపం ఉన్నా నిజాం నిరంకుశ పాలనలో అణగారిపోయిన వారి ప్రజల పట్ల ఎంత సానుభూతి ఉన్నా ఆయన కవిత్వంలో కరుకుదనం కంటె ఆర్ద్రతే అభివ్యక్తి అధికంగా చోటు చేసుకొంది. దానికి కవి సహజ వ్యక్తిత్వం కారణం కావచ్చు.

ఉ॥ 'సగము దేహాన పర్వత స్వామి పుత్రి
కాలకాములు మంగళాంగముల దీర్చ
సగము దేహాన ఐనా గభుగభుగముల
నాకు తనిపించె సంధ్యా పినాకపాణి" (32)

ఈ చరాచర జగత్తులో సౌందర్య లావణ్య కళామయ అర్ధప్రవృత్తి అంతా పర్వత పుత్రిక శంకరుని సగభాగం అయ్యిందంటే మిగిలిన సగభాగం విలయమూర్తిగా విషజ్వాలలు విరజిమ్ముతూ నృత్య భీకర ప్రళయాగ్నులలో అసుర శక్తులను హతమారుస్తోంది. ఇది శంకరుని నిరంతర నాట్యస్వరూపం. ఈ మూర్తినే కవి వర్ణిస్తున్నారు. విలయశంకర్ణి విప్లవ జ్వాలలకు విప్లవ వీరుడికి ప్రతీకగా చెప్పుకొంటారు. కాని అర్ధనారీశ్వర

ప్రవృత్తి ఉన్న శంకరుణ్ణి చెప్పడమే ఇక్కడ దాశరథి ప్రత్యేకత.

సృష్టిలో "అసురశక్తులు" వాటిని విధ్వంసం చేసే 'విలయమూర్తి" మాత్రమే కాక సర్వమంగళ కలిపిన అర్ధ సౌందర్య స్నేహమయమూర్తి కూడా ఉందని హెచ్చరిస్తున్నారు దాశరథి. ఇది దాశరథిలో మానవతా వాదానికి గొప్ప నిదర్శనం. బహుశా జాతీయకవి అనడానికి ఇదొక కారణం కావచ్చు. చెట్టుకొమ్మలకి చెదపడితే ఆ కొమ్మ విరిచి ఆ చెట్టుకాపాడవచ్చు అనే తత్వం దాశరథిది.

అగ్నిధార, రుద్రవీణ, కావ్యాలలో కలిచెప్పిన కవితాతత్వం పరిశీలిస్తే రెండూ కూడా సమకాలీన సమాజంలో తెలంగాణా పోరాటాన్ని వాడిగా చిత్రించిన కావ్యాలు. తెలంగాణా పోరాట కవిత్వానికి చెందిన కవితావస్తువులలో నిజాం పాలనలో ఉన్న ప్రజలకి వర్గచైతన్యం, సమసమాజ స్థాపన, అభ్యుదయ పథానికి ప్రబోధం. నిజాంని ఎదుర్కోవాలనే ప్రబోధం, బ్రిటిష్ వారికి ఎదురుతిరగమనే ప్రబోధం వ్యక్తమౌతాయి. ఉద్యమ చైతన్యంలో ఉద్యమంలో పాల్గొనడం, కవిగా ప్రజలని ముందుకు నడపాలనే ఉద్యమస్ఫూర్తి, సమాజస్థితికి స్పందన జాతీయపోరాట చైతన్యం ఈ పరిస్థితులన్నీ కవిని ముందుకు నడిపాయి. భావవిప్లవం, ఉద్యమచైతన్యం ప్రబోధం ప్రధానంగా ఉన్న ఈయన కవిత్వంలో అభ్యుదయ భావాలున్నా కవిత్వం మంత్రంగా మోగించాలనేదిగా కాలేకపోయింది. వస్తువు సమకాలీన సమాజానికి చెందినదే అయినా పాండిత్య ప్రకర్ష చూట్టు చేస్తూ మానవతావాదాన్ని ప్రచారం చేసారనిపిస్తుంది. "నడిగడ్డ" 'రసనమాధి'లలో

ప్రతీకల ప్రయోగం ప్రత్యేకత కల్గినవి.

నయాగరా కావ్యంలో వస్తువు సామ్యవాద కవితా సిద్ధాంతానికి చెందినది. గతచరిత్ర నిరాసం, వర్గ సంఘర్షణా ప్రాధాన్యం అంతర్జాతీయ దృక్పథం వీరగాథా కథనం సమకాలీన సమాజంలో మన్నె విప్లవం సీతారామరాజు దేశభక్తి (ఇది భావకవిత్వపు కాల్పనిక దేశ భక్తి కాదు) అహింసా సత్యాగ్రహాలంటూ అభ్యుదయవాదులని చల్లార్చ చూస్తున్నారు కాంగ్రెస్ వాదు. అభ్యుదయ వాదుల దృష్టిలో సాయుధ విప్లవం, మన్యం విప్లవం వంటివే దేశానికి కావలసినవని భావించేరు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో మన్నె విప్లవానికున్న ప్రాముఖ్యత ఏ సత్యాగ్రహానికి లేదని నిరూపిస్తున్నాడు అభ్యుదయకవి. (శ్రీశ్రీ) ప్రపంచం కోసం ఆరాటపడుతున్న సమయంలో ప్రపంచంలో పాటు అప్పటి పరిస్థితులలో భారత దేశ విముక్తికోసం తాపత్రయ పడ్డారు నయాగరా కవులు.

సమసమాజాన్ని ఆకాంక్షిస్తూ కవిత్వం సమాజాన్ని సంస్కరిస్తూ, అభ్యుదయ పథం వైపు మళ్లించాలనే ఆశయం నయాగరా కవులలో ముఖ్యంగా కన్పిస్తూ.

'సాగీతం'లో కవి విప్లవగీతం ఎంత చైతన్యవంతమైనదో ఎంత శక్తివంతమైనదో చెబుతారు. 'ఈ రాజున'లో సామాన్యుడి ఆనాటి సీత గురించి చెబుతూ ఆనాటి సీతకు ఎదురుతిరిగిన ప్పుడు ఎంతటి భవిష్యత్తు ఉందో చెబుతారు. 'చెరసాల'లో గతకాలపు

సమాజపు తీరు ఇదిమారినపుడు కర్షకుల కార్మికులు, దీనులు నవజగత్తులో "ఉదయపతాకాన్ని" ఎగురవేస్తారని సూచించారు. 'మన్యంలో' కాంగ్రెస్ జెండ అహింసా సత్యాగ్రహాలకన్నా, చిరుగాలి తరంగమైనా, మన్య విప్లవం అభ్యుదయ చరిత్రలో ఒక ఝంఝానిలవీచిక అంటారు. "జయిస్తుంది" విప్లవ సైన్య విజయం వర్గరహిత లోకం సమసమాజం ఇవన్నీ విప్లవ సైన్యం ద్వారా సాధ్యమనే ప్రబోధం. 'తరువాత' లో సంఘ కొత్త స్వరూపం ఠాకూర్ "చండిసింగ్"లో ధైర్యశాలియైన విప్లవ వీరుని దేశభక్తి.

'ప్రజాశక్తి' లో సంఘటిత శక్తిని ఏ శక్తి ఆపలేదని "విజయముద్ర" కొత్త సమాజం విజయముద్ర అని చెబుతారు.

నయాగరా కావ్యమంతా అభ్యుదయ భావాలు, మార్క్సిస్టు దృక్పథంలో సమాజాన్ని అర్థం చేసుకొన్న చైతన్యస్ఫూర్తి ప్రగతిపథానికి మార్గాలు, కావ్యమంతటా నయాగరా జలపాతంలా ఉధృతంగా ప్రవహిస్తాయి.

'సాగితం' గేయంలో ప్రకృతి ప్రతీకలు వైయక్తిక ప్రతీకలు విశేష భావాలని వ్యక్తం చేసేది.

విప్లవాత్మ ప్రబోధకావ్యంలో నార్ల చిరంజీవి

"రవికుంకని మహాసామ్రాజ్యపు | పునాదిసందెలు కదిలించేసే
ఇదొక చారిత్రిక విజయం | చరిత్రలో మరిక కనిపించదు" (34)

పీకలు నొక్కి, పొట్టలు మొట్టే నిరంకుశమైన అత్యాచారాలకు అన్యాయాలకు ప్రజలు ఊరుకోరు ప్రాయశ్చిత్తం చేస్తారని హెచ్చరించారు. సమస్యలను

రాబందులను విస్తృత చరిత్రలూ విస్తరింప జేయడానికి సంసిద్ధంగా ఉన్నారు ప్రజలు.

ప్రజలు ఎందుకు ముందడుగు వేయడంలేదో తెలుసు. అందుకే సోదరులకు ప్రబోధిస్తున్నారు. ఊరికే కూర్చుంటే స్వేచ్ఛ ఉట్టిపడదు కలిసి పని చేయాలి. తలలు నెరిసినా తలపులలో మార్పు రావడం లేదు. మనలో మనమే ఒకరినొకరు అర్థం చేసుకోలేక పోతున్నామనే ఆలోచనకవిలో ఉంది. అందుకే "మనలోని కక్షలవి| పేదలకు శిక్షలై రాకాసిమూకలకు రాదారి వేయుటే" (35) అనే వాస్తవికతని వెల్లడించారు.

డబ్బు అధికారం ఉన్నవాళ్ళు, చిన్నచిన్న సంస్థానాధిపతులు, జమీందారులు వీరమధ్య ఒకరికి ఒకరికి పొత్తులేదు. అందుకే రాకాసిమూకకి రాదారి దొరికింది. నేడు నిరంకుశత్వాన్ని నిర్మూలించి పరాన్న భుక్కులని పరిమార్చే విప్లవ సైనికులు వస్తున్నారు. నవ్య జగత్తును నిర్మించడానికి కాని' జాతినేతల మధ్య సంకోచమున్నది| మనపైన బాధ్యత మరికొంత పడ్డది" అని ప్రజానీకానికి అభ్యుదయకవి ప్రబోధించేరు.

"మనసు చిల్చువారలన్| మనసు గాల్చు క్రూరులన్
దయను జూపబోకురా| ధర్మమిదియె వీకురా|" (36)

ఏ బండి ముందుకు అంటూ కవి ఆత్మ విప్లవాత్మ అని వ్యక్తం చేసేరు.

"ఇది సహస్రాబ్దాల యుగారంభం
ఇది ప్రజావిజయ సంరంభం రక్తపిపాసుల రాక్షసరూపాలు
దురదృష్టాలకు మధ్యలో లొంగించవోయ్! అన్నార్త ప్రజలు ఏకమత్యంతో
సమైక్య ప్రజాస్వామ్యం సాధించవోయ్! కదలి పొంగిన పాట
కదలి తీసివాడా! నాగేటి విసిరించు! నాజ్యోతి వెలిగించు" (37)

కావ్యం మొత్తంమీద సమసమాజ ఆకాంక్ష, అంతర్జాతీయదృక్పథం, భూరియంత్రాలు ప్రభుత్వపరం, పాలనాధికారాలు ప్రజల వశం కావాలనే ఆకాంక్ష, బ్రిటిష్ వారిని విప్లవంతో ఎదుర్కోవాలనే భావం, జాతిస్వేచ్ఛ వ్యక్తమౌతాయి. పరాధీన జాతుల విముక్తికై భూమాతల స్వర్గాన్ని సాధించిన రష్యాని అభినందించారు. చైతన్యం పుష్కలంగా ఉన్న కావ్యం విప్లవాత్మం.

భావకవిత్వానికి తిరుగుబాటుగా, సామాన్యమానవుణ్ణి సమాజాన్ని వాస్తవిక దృష్టితో చూడాల్సిన ఆవశ్యకతను గుర్తిస్తూ అభ్యుదయ కవిత్వం వచ్చింది. అభ్యుదయకవిత్వ ఆరంభదశలో సమాజ వాతావరణం అల్లకల్లోలంగా ఉంటే భావకవిత్వంలోలా మానవుడి వ్యక్తిగత స్పర్శ కాకుండా సమగ్రదర్శనం కావలసిన అవసరాన్ని గుర్తించిన వారిలో శ్రీరంగం నారాయణబాబు ఒకరు.

రుధిరజ్యోతి కావ్యంలో ప్రధానంగా భావకవిత్వం నుంచి అభ్యుదయ మార్గం వైపు కవిత్వాన్ని మలుపుతిప్పాలని సామాజిక

వాతావరణం ఎంత దుర్భరంగా ఉన్నా పదే పదే కవితాయుద్ధం చేశారు. వర్గసంఘర్షణా దృక్పథం కన్నా కవిత్వంలో మార్పు తేవాలన్న ఆశయం ఎక్కువగా గోచరిస్తుంది. బ్రిటిష్ పరిపాలనా వ్యవస్థపై నిరసన వ్యక్తం చేశారు.

'గడ్డిపరక గేయంలో వర్గసంఘర్షణా, చైతన్య ఫలితం వ్యక్తం చేశారు. కపాల మోక్షంలో శివుడు చేతికి తగిన బ్రహ్మపాత్రిక విప్లవ వీరుడిదే అనడంలో శివుడు సకల చరాచర విశ్వానికి ప్రతీక

శివుడి ఆకలి - సమస్త విశ్వానికి ఆకలి. అతడి బ్రహ్మపాత్రిక సకల విశ్వం ఆకలి తీర్చేది. దానికి అర్హత పొందినది విప్లవవీరుడి కపాలం. విశ్వమానవాళి ఆకలి లేకుండా సుభిక్షంగా ఉండాలంటే ప్రస్తుతం విప్లవవీరుల త్యాగం అవసరం. వారి త్యాగమే విప్లవం ఫలితమే సర్వజనావళి ఆకలి లేకుండా చేసేది.

"రుధిర జ్యోతుల| జ్వాలనాలలనా| ప్రియుండ
విప్లవ ఋషిని| విద్రోహక కవిని"(38) అంటారు.

రుధిరజ్యోతిని ప్రేమిస్తాడు. విప్లవాన్ని కవితా తపస్సులో సాధించి ఋషి అయ్యాడు అంటే విప్లవం అర్థాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకొన్నాడు. విద్రోహకవి అంటే కవిత్వాన్ని విప్లవదృష్టితోనే రాస్తాడు.

"ఈ ప్రపంచం| జీవనవైతరణి| దాటేందుకు| నీ కోసం
నే చేసిన | గోదానం | నా గీతం"(39) చనిపోయిన వ్యక్తి కోసం

గోదానం ఇస్తే తోకపట్టుకొనైనా వైతరణి దాటి స్వర్గానికి చేరుకుంటుందని సంప్రదాయం.

ఎక్కడ అభ్యుదయకవి గీతం సమాజాన్ని గమనించు.
సమాజం బీభత్స స్థితిలో ఉంది. సమాజ అస్తవ్యస్త స్థితిని దాటి సమసమాజం సిద్ధించుకొనేందుకు అభ్యుదయకవి గీతం ఉపయోగి సాధ్యమౌతుంది

కవిత్వం సమాజపరం కావాలనే అభ్యుదయ దృక్పథం మార్క్సిస్టు చైతన్యం తనివిస్తున్నా కవిత్వపు తీరుని చర్చించడం భావవిప్లవాన్ని తీసుకురావడం వరకే ముందడుగు వేసేలనిపిస్తుంది. కవిత్వంలో వస్తువులో, దృక్పథంలో మార్పుకోసం చూస్తూ, ఇమేజరీ, అధివాస్తవికత కుల జోలి కవిత్వాన్ని అందించారు దానిలో భావకవిత్వంలా కాకుండా అభ్యుదయకవిత ఇలా ఉండాలి, జీవవాతావరణం ఇది. వర్గసంఘర్షణ తప్పదు. శ్రామికవర్గం పురోగమిస్తుంది అంటూనే తప్ప సమయత్నం చేసే ధోరణి కనిపించదు. కార్మికజగత్తును విప్లవకార్యోన్ముఖులను చేయగల్గే ఆవేశపు ఉరవడి తక్కువ. కవిత్వంలో ప్రౌఢత ఉంది. శిల్పవ్యామోహం, ప్రధానమైన కవితా చైతన్యాన్ని కొంతవరకు మింగివేసిందని చెప్పుకోక తప్పదు. ఇందులోని అధివాస్తవికకవితాధోరణి అస్పష్టతకు దారితీసింది. కవితారీతి లో వస్తువులో, శిల్పంలో, శైలియంలో, వస్తువాత్మక పరిణామం రావాలని పరితపించిన వారిలో ప్రథముడు శ్రీశ్రీ.

అయినా ఆ బాటలో తొలిదటి మైలురాయి శ్రీరంగం నారాయణబాబు.

శ్రీరంగం నారాయణబాబు పౌరాణిక గాథలన్నీ ప్రతీకాత్మకాలనే అవగాహనలోనే పౌరాణిక ప్రతీకలని ప్రయోగించారు. ఇవి సూక్ష్మ పరిశీలనకు గాని అందవు. ప్రతీకలు సర్వసాధారణం పైనవి కాక పురాణాంతర్గత గాథలకు సంబంధించినవి కాబట్టి "గోదానం" "వైతరణి"

"తత్త్వమసి" "కపాలమోక్షం" మొదలైనవి మెదడుకు పని చెబుతాయి. అర్థం కానపుడు మేధాసంబంధ విశ్లేషణ మానసిక రసానుభూతికి అడ్డుపడుతుంది. మార్క్సిస్టు దృక్పథం ఉన్నా పై కారణాల వల్ల నారాయణబాబును తాత్త్వికకవిగా భావించే అవకాశముంది.

"ఏకవ్యక్తైనా సరే అతని చుట్టూ ఒక సమాజం, ఆ సమాజానికొక చరిత్ర, ఆ చరిత్రకొక పరిణామం వుంటాయి. సామాజిక చారిత్రక పరిణామంలోనే కవి యొక్క సాహిత్య స్థానం నిర్ణీతమవుతుంది. కవి ప్రగతిశీల ప్రతిభాశాలి అయితే ఆగమనాన్ని అతడు మరింత వేగవంతం చేస్తాడు. సామాజిక పరిణామానికి విప్లవ పంథాలో వేగం సాధించిన మహాకవి గురజాడ అప్పారావుకి నేను నమస్కరిస్తున్నాను" (388) ఇది గురజాడ గురించి శ్రీశ్రీ అన్నమాట. ఇది నిస్సంశయంగా శ్రీశ్రీకి కూడా వర్తింపజేయవచ్చును.

యుగకర్త గురించి శ్రీ పింగళి లక్ష్మీకాంతం గారు "ఎవడు సూత్రధారుడై కావ్యసరస్వతిని నూత్నవేషములతో అలంకరించి రంగమున ప్రవేశపెట్టునో ఎవడు క్షీణదశయందున్న వాఙ్మయమును నూతన మార్గములను జూపి శక్తివంతము చేయునో అతడు యుగకర్త అనిపించుకొనును. అతని కాలములో అతడే సాహితీ సింహాసనమున పట్టభద్రుడై యుండును. ఆయా కాలములందు వాఙ్మయమున శైలిలో, ప్రక్రియలో, వస్తుస్వీకారములో కలిగెడి రూపపరిణామములకు అతడే కర్తయును కారకుడును అయి యుండును" (388) అంటారు. యుగకర్తయైన శ్రీశ్రీ జాతిని ఒకడుగు ముందుకు వేయించినవాడే 'యుగకర్త' అంటాడు. అంతవరకూ భావకవుల ప్రకృతిలో ఇరుక్కుపోయిన సాహిత్యాన్ని అంతకంటే భిన్నమైన సామాజిక చైతన్యంతో, సామాజిక ప్రయోజనాన్ని ఆశించి 'పదండి ముందుకు' అంటూ ఇటు ప్రజల్ని ఆటు సాహిత్యాన్ని ముందుకు నడిపించాడు శ్రీశ్రీ.

కాలపరిణామగతిలో యుగధర్మం ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. ఆ మార్పుల స్వరూపాన్ని అర్థం చేసుకొని ఆ కాలం సమాజానికి ఏది అవసరమో అది ప్రతిఫలించే సాహిత్యాన్ని సృష్టించినవాడు యుగకర్తగా ఆరాధింపబడతాడు. ఎందుకంటే ఆ సాహిత్యం అప్పటివరకూ అవ్యక్తంగా ఉన్న ప్రజాహృదయాల భాష అవుతుంది. ఆ హృదయాలలో ప్రతిఫలిస్తుంది. ఈ విషయం స్పష్టమయ్యాక తరువాత సాహితీస్రష్టలు కూడా ఆ మార్గాన్ని అవలంబిస్తారు. అలాంటి యుగకర్త శ్రీశ్రీ.

పాతప్రక్రియలను ఎదిర్చి సరికొత్త ప్రక్రియారూపాన్ని సాహిత్యంలో ప్రవేశపెట్టేరు భావకవులు. అంతటితో ఆ ప్రవాహానికి అడ్డుకట్ట పడింది. అప్పటి బ్రిటిష్ పరిపాలన ఇనుపచట్రంలో అంతకుమించి గొంతులు తీసే అవకాశం లేకపోయింది. అందుకే ఆధునిక కవితాయుగం సరిగ్గా ప్రారంభమైనా భావకవులంతా ప్రణయగీతాలు, అస్పష్ట ఆత్మాశ్రయగీతాలు అల్లుకొని ఆనందించేరు. అదే సాహిత్యంలో గొప్ప పరిణామమనుకొన్నారు. పరపరిపాలన ఉక్కుపాదాలక్రింద నలిగిపోయిన భారతీయులలో సహనం చల్లగిల్లింది. మార్క్స్ విలువ ప్రకారం సంకెళ్ళు తప్ప పోగొట్టుకొనేదేమీ లేదనే స్థాయికి చేరుకొన్నాక ప్రతిఘటన అనివార్యమైంది. నాయకులలోనిది అర్ధంలో ఓటు చేసి వాళ్ళు పదవులు వదిలి వేశారు. ఈ అవకాశాల వినియోగించుకొని అవసరాన్ని గుర్తించి ప్రతిఘటనకు మార్గం చూపగలిగేడు శ్రీశ్రీ. ఈ మార్గంలో ప్రవహించిన అతడి కవితలు "అభ్యుదయం" అనే పదానికి ఒక సరికొత్త అర్థాన్ని సృష్టించేయి.

అభ్యుదయానికి ప్రగతి, పురోగమనం అనే అర్థాలు శ్రీశ్రీ కల్పించినవే. అభ్యుదయానికి శ్రీశ్రీ ఇచ్చిన నిర్వచనం

"కానీవాడే, కానీవాడే! జగమంతా బలివితర్ది
నరజాతి పరివర్తన! నవజీవన శుభసమయం! అభ్యుదయం" (40)

'జగమంతా బలివితర్ది' అనటంలో కొన్ని త్యాగాలు అవసరమనే సూచన ఉంది. అభ్యుదయ కవితా ప్రస్థానానికి శ్రీశ్రీ మహాప్రస్థానం తొలి విజయఢంకా మోగించింది. కవితలలో చైతన్యం ఉరకలెత్తింది. అది సమాజంలో ప్రతిఫలించింది. సమాజంలోని ఉద్రిక్త సంచలనం కవితకు మరో కొత్త ఒరవడి కలిపింది. అలా సాగింది అభ్యుదయ కవితా ప్రస్థానం.

